సమావేశము - V
వాల్యూము - I
నెం. 3

వెల రూ. 135.00
17 మార్చి, 2025
సోమవారం.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి నెం.
1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	జీరో అవర్	...	23
3.	వాయిదా ప్రతిపాదనలు	...	30
4.	ప్రభుత్వ బిల్లులు	...	31

1. 2025, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (2025 సం.పు. ఎల్.ఎ.బిల్లు నెం.1) పరిశీలన మరియు ఆమోదం
2. 2025, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల (రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ) బిల్లు ప్రవేశపెట్టుట
3. 2025, తెలంగాణ వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల (విద్యాసంస్థలలో సీట్లు మరియు రాష్ట్ర సర్వీసులలో నియామకాలు లేదా పదవుల రిజర్వేషన్) బిల్లు ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం
4. 2025, తెలంగాణ వెనుకబడిన తరగతుల(గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలలో సీట్ల రిజర్వేషన్) బిల్లు ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం
5. 2025, తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు దర్మాదాయముల (సవరణ) బిల్లు ప్రవేశపెట్టుట

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె. వినోద్‌కుమార్
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఆర్. రమణయ్య
		శ్రీ సిహెచ్. నాగరాజు
		శ్రీ పి. వెంకటేశం
		శ్రీ మహమ్మద్ హామీదుద్దీన్
		శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశము - మూడవ రోజు)

సోమవారం, మార్చి 17, 2025

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్స్ ఇచ్చిన మెంబర్స్ టైమ్‌ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడవల్సిందిగా కోరుతున్నాను.

ప్రశ్న నెం.806 (1)

మెస్/డైట్ ఛార్జీల పెంపు

శ్రీ జాటోత్ రామ్‌చందర్ నాయక్, ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం మెస్/డైట్ ఛార్జీలను పెంచిన విషయం వాస్తవమేనా;

ఆ) అయినచో, ఒక్కో విద్యార్థి కోసం గతంలో ఖర్చు చేసిన మొత్తమెంత మరియు ప్రస్తుతం పెంచిన మొత్తం వివరములెవ్వి;

ఇ) అట్టి చార్జీలు పెంపు వలన ప్రయోజనం పొందిన విద్యార్థుల సంఖ్య మరియు ఈ సంవత్సరంలో ఖర్చు చేసిన మొత్తమెంత;

ఈ) ఆ వివరములెవ్వి?

గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణా భివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు(శ్రీమతి దనసరి అనసూయ సీతక్క)

అ) అవునండి

ఆ) డైట్ చార్జీలు

వరుస సంఖ్య	కేటగిరి	మునుపటి రేట్లు	01/114/2024 తేది నుండి పెంచిన రేట్లు	వ్యత్యాసం
1	3 నుండి 7వ తరగతి వరకు	బోర్డర్‌కు నెల ఒక్కంటికి రూ.950/-	బోర్డర్‌కు నెల ఒక్కంటికి రూ.1330/-	380
2	8 నుండి 10వ తరగతి వరకు	బోర్డర్‌కు నెల ఒక్కంటికి రూ.1100/-	బోర్డర్‌కు నెల ఒక్కంటికి రూ.1540/-	440
3	ఇంటర్ నుండి పి.జి వరకు	బోర్డర్‌కు నెల ఒక్కంటికి రూ.1500/-	బోర్డర్‌కు నెల ఒక్కంటికి రూ.2100/-	600

ఇ) లబ్ధి పొందిన విద్యార్థుల సంఖ్య: 7,65,705 మంది. 01/11/2024 తేది నుండి 2025 ఫిబ్రవరి వరకు ఖర్చు చేసిన మొత్తం రూ. 49951.66 లక్షలు.

ఈ)

వరుస సంఖ్య	తరగతి	సంఖ్య	2024 నవంబర్ నుండి ఫిబ్రవరి 25 వరకు
1	3వ తరగతి నుండి 7వ తరగతి వరకు	277877	14783.06
2	8 వ తరగతి నుండి 10వ తరగతి వరకు	259328	15974.60
3	ఇంటర్ నుండి పి.జి వరకు	228500	19194.00
	మొత్తం	765705	49951.66

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా. నేటి బాలలే రేపటి పౌరులని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పారు. దేశం ప్రగతి పథంలో సాగాలన్నా, ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నా ఆ ప్రగతి కేవలం పటిష్టమైన విద్యావ్యవస్థ, ముఖ్యంగా విద్యార్థులు, యువత పాత్ర కీలకంగా ఉంటుంది. మెరుగైన సమసమాజం ఏర్పడాలన్నా, అలాంటి సమాజంలో ఆర్థిక సమానత్వం రావాలన్నా తప్పకుండా విద్యావ్యవస్థ మీద ఏ ప్రభుత్వమైన పూర్తిగా దృష్టి సారించాల్సిన అవసరమున్నది. స్వామి వివేకానంద గారు చెప్పినట్లు ఈ దేశ ప్రగతి కోసం ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, మనో ధైర్యంతో, గుండె నిబ్బరంగా ఉండే యువకులు కేవలం వంద మంది చాలు. యువకులు ఈ దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తారు. అలాంటి యువకుల్లో పేద, బడుగు, బలహీన వర్గాలు, దళిత, బహుజన, గిరిజన విద్యార్థుల విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సాగుతోంది. అలాంటి ప్రభుత్వ పాఠశాలల్లో పేద, బడుగు, బలహీన వర్గాల, నిరుపేద కుటుంబాల విద్యార్థుల్లో అక్షర జ్ఞానం వెలిగించాలని, అక్షర జ్యోతి వల్లనే సమసమాజం ఏర్పాటు, ఆర్థిక సమానత్వం ఏర్పాటు అవుతుంది. ఈనాడు నిరుపేద కుటుంబాల విద్యార్థులు దాదాపు ఏడు లక్షలపై చిలుకు మంది హాస్టళ్ళల్లో, గురుకుల పాఠశాలల్లో చదువుతున్నారు. దాదాపుగా ఈ సభలో ఉన్న మేధావులందరూ కూడా గతంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేసిన వారు ఎక్కువ మంది ఉన్నారు. అలాంటి వారు ప్రపంచ దేశాలతో పోటీ పడాలి, అన్ని భాషల్లో వారు పరిపూర్ణత సాధించాలి, అనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం వడివడిగా ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ముందుకు సాగుతున్నారు.

అదే విధంగా, గురజాడ అప్పారావు గారు తిండి తింటే కండ కలుగునోయ్, కండ కలవాడే మనిషి అని చెప్పారు. విద్యార్థుల్లో కేవలం అక్షర జ్ఞానం, మనో వికాసమే కాకుండా వారిలో ధైర్యాన్ని నింపే విధంగా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలనే మంచి ఉద్దేశంతో గత ఏడు సంవత్సరాల క్రితం ఎప్పుడో పెంచిన మెస్, డైట్ ఛార్జీలు ఈ ప్రభుత్వం, మన ప్రజా ప్రభుత్వం రేవంత్‌రెడ్డి గారి సారథ్యంలో విద్యార్థిని, విద్యార్థులకు 40% డైట్ ఛార్జీలు, 200% కాస్మెటిక్ ఛార్జీలు అందించడం హర్షణీయమైన, అభినందిచాల్సిన విషయం.

10.10 ఉ. ఆర్థికంగా ఉన్నవారి పిల్లలు కార్పోరేట్ స్కూళ్లలో చదువుతున్నారు. కార్పోరేట్‌స్కూళ్లలో చదివే పిల్లలతో సమానంగా పోటీపడే విధంగా నిరుపేద కుటుంబాల పిల్లలను ఆశ్రమ గురుకుల పాఠశాలల్లో కూడా తయారు చేయాల్సిన అవసరం, ఆవశ్యకత ఉంది. అందుకే ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే మెస్ చార్జీలు, డైట్ చార్జీలు పెంచి విద్యార్థులను విద్య వైపు, పోటి పరీక్షల వైపు సాగనంపే ఒక మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వాన్ని నిందించడం మన ఉద్దేశ్యం కాకపోయినా కూడా సంవత్సర కాలంలో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైనారు. ఏది ఏమైనా గత ప్రభుత్వం విస్మరించిన విద్యావిధానాన్ని మన ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నందుకు వారిని అభినందిస్తూ ఈ రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలు , వసతి గృహాలు మొత్తం ఎన్ని వాటిలో పెంచిన డైట్ చార్జీల వివరాలు తెలియజేయాల్సిందిగా కోరుతూ ఒక్కొక్క విద్యార్థి కోసం గతంలో ఖర్చు చేసిన మొత్తం ఎంత ప్రస్తుతం పెంచిన వివరాలు ఎంత, అట్టి చార్జీల పెంపు వల్ల ప్రయోజనం పొందిన విద్యార్థుల సంఖ్య, మరియు ఈ సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా ఈసభ ముందు ఉంచినట్టుగా, ఇప్పుడు ఈ నాలుగు నెలల కాలంలో నవంబరు నుండి మనం తీసుకున్న నిర్ణయం ఏదైతే ఉందో డైట్ చార్జీలు పెంచాలని, దాంట్లో డైట్ చార్జీలు 40 శాతమైతే, 16 సంవత్సరాల తరువాత ఇందిరమ్మ రాజ్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన 212 శాతం కాస్మొటిక్‌చార్జీలు పెంచడం జరిగింది. ఈ హాస్టల్స్‌లో చదవుకునే వారంతా.. నేను హాస్టల్ విద్యార్థినే, నేను ఎస్టీ మహిళా కళాశాల, ములుగులో చదువుకున్నాను. ఇలాంటి హాస్టల్స్ నుండి వచ్చినా, ఆనాడు అవకాశాలు తక్కువ ఉన్నా

కూడా ఎంతో మంది పట్టుదలతో చదువుకొని ఎంతో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. అదేవిధంగా ముఖ్యంగా ఒకప్పుడు ఎస్సీ,ఎస్టీ,బీసి, మైనారిటీ వర్గాలే ఉండేవి. ఈరోజు ఓసిలలో కూడా పేద విద్యార్థులు పెద్ద ఎత్తున్న హా స్టల్స్‌కు రావడం జరుగుతుంది. సరైనటువంటి పౌష్టికాహారం, సరైనటువంటి తిండి గానీ లేకపోతే చదువుకునే సమయంలో అర్థాకలితో చదువుకోవాలంటే నిద్ర వస్తుంది, చదువుకోవడం కుదరదు. కాబట్టి పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు 40 శాతం డైట్ చార్జీలు, 212 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం కూడా జరిగింది. ఈ రోజు పిల్లలందరి భవిష్యత్తు మన చేతిలోఉంది కాబట్టి ఖచ్చితంగా పిల్లలకు మన ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. ఈ యొక్క విద్యార్థులే మనదేశ మానవ వనరులు. వారి సమున్నత జీవితాలు, నాలెడ్జ్‌ను పెంచడం కోసం మా ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకొని , అక్కడక్కడ కొన్ని ఘటనలు జరిగితే కూడా వెంటనే జరిగిన ఘటనలకు సంబంధించి కల్తీ ఆహారం కానీ ఇతరత్రా జరిగినప్పుడు వాటి మీద యాక్షన్స్ కోసం సంబంధిత ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఉమెన్ ఐఏఎస్ ఆఫీసర్లను కూడా హాస్టల్స్‌లో నైట్ హాల్ట్ చేయమని చెప్పడం జరిగింది. వివిధ హోదాలలో ఉన్న పొలికల్ లీడర్లు కూడా నైట్ హాల్ట్ చేస్తున్నారు. ఇవన్నీ కూడా అంతిమంగా పిల్లల యొక్క భవిష్యత్తు కోసమే. పిల్లలకు మంచి ఆహారం, మంచి విద్య అందించాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాము.

అదేవిధంగా పెంచిన డైట్ చార్జీలు మొత్తంగా చూస్తే.. 499 కోట్ల 51 లక్షల 66 వేల రూపాయలను ఈ నాలుగు నెలల కోసం పెంచడం జరిగింది. ఇందులో ఇప్పుడు దాదాపు 7లక్షల 65 వేల 705 మంది విద్యార్థులు చదువుతున్నారు. తరగతివారీగా కూడా అడగడం జరిగింది, మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు 2 లక్షల 77 వేల 807 మంది విద్యార్థులు చదువుతున్నారు. నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు ఉన్న లెక్కలకు సంబంధించి 1లక్షా 47 వేల 83మంది విద్యార్థులున్నారు. ఎనిమిదవ తరగతి నుండి పదవతరగతి వరకు 2 లక్షల 59 వేల 328 మంది విద్యార్థులు చదువుతున్నారు, ఇంటర్ నుండి పీజీ వరకు 2 లక్షల 28 వేల 500 మంది విద్యార్థులు, ఓవరాల్‌గా హాస్టల్స్‌లో విద్యార్థులు 7లక్షల 65వేల 705 మంది చదువుతున్నారు. వీరందరి సంక్షేమం మన బాధ్యత.

ఇంకొకటి చూస్తే సెంట్రల్ గవర్నమెంట్ నుండి గతంలో మనకు క్లాస్-1 నుండి , 8th వరకు స్కాలర్‌షిప్‌లు ఉండేవి. కానీ 2022 లోనే సెంట్రల్ గవర్నమెంట్ దాన్ని ఎత్తి వేయడం జరిగింది. ఏక్‌భారత్, శ్రేష్ఠ భారత్, త్రిభాష అవి, ఇవి అని చెబుతున్నారు కానీ విద్యార్థులకు ఇచ్చే డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడం వల్ల మన స్టేట్ గవర్నమెంట్ మీద పెద్ద ఎత్తున భారం పడినప్పటికీ, విద్యార్థులే మన భవిష్యత్తు అని ఆలోచించి ఎన్ని కోట్ల రూపాయల ఖర్చయినా సరే వెచ్చించి డైట్ చార్జీలు, మెస్ చార్జీలు, పాఠశాలలను, హాస్టళ్లను, ఆధునీకరించడం ఇలాంటివన్నీ చేస్తూ, రాబోయే కాలంలో ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్‌ల కంటే ప్రభుత్వ కళాశాలల్లోనే, ప్రభుత్వ హా స్టళ్లలో, ప్రభుత్వ బడులలో, పెద్ద సంఖ్యలో విద్యార్థులు వచ్చే విధంగా మన ప్రభుత్వం కృషిచేస్తుంది. సెంట్రల్ గవర్నమెంట్ పరిస్థితి చూస్తే.. బొట్టు పసే కానీ బోనం పస లేదనట్టుగా విద్యావ్యవస్థ మీద కేంద్రప్రభుత్వ తీరు ఉంది. బీజేపి ఎమ్మెల్యేలు కూడా ఇక్కడ ఉన్నారు కాబట్టి ఏదైతే పీజీ, పిహెచ్‌డి,1st క్లాస్ నుండి 10th వరకు స్కాలర్‌షిప్‌లు రద్దు చేశారో వారందరిని కూడా ఖచ్చితంగా పరిగణలోకి తీసుకొని, త్రిభాష కాదు ఇక్కడ ఈ చదువుకొనే విద్యార్థులకు డైట్ చార్జీలు, విద్యార్థులను మరింత బలోపేతం చేయడం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించే విధంగా బీజేపి శాసనసభ్యులు చొరవ తీసుకోవాలని కోరుతూ, రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దాం, ప్రభుత్వ విద్యాలయాలను బలోపేతం చేద్దాం, చిన్న సన్నకారు కుటుంబాల నుండి వచ్చే పేద విద్యార్థులకు కూడా ప్రభుత్వ విద్యపట్ల పూర్తిగా నమ్మకాన్ని కల్పించి బడులలో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే విధంగా చర్యలు తీసుకోవడానికి అన్ని పక్షాలు సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి :- అధ్యక్షా ఇది మా నియోజకవర్గ సమస్య. మేడమ్ గారు హాస్టల్స్ గురించి, స్కూళ్ల గురించి చాలా విషయాలు చెప్పారు. నిన్న మా నియోజకవర్గంలో జోతిరావుఫూలే బీసీ హాస్టల్‌లో ఆరవ తరగతికి చెందిన విద్యార్థి బాత్‌రూమ్‌లోకి ఒక తాడు తీసుకొని పోయి ఉరివేసుకొని ఇప్పుడు ప్రాణాపాయ స్థితిలో నీలోఫర్ అసుపత్రిలో జాయిన్ కావడం జరిగింది. రెండు రోజుల నుండి కోమాలోనే ఉన్నాడు. నిన్న రాత్రే స్పృహలోకి వచ్చాడు. నేను నిన్న రాత్రే హాస్టల్‌ను సందర్శించాను. అక్కడ ప్రిన్సిపల్ లేడు. అక్కడ ఏమైందని అడుగగా.. సార్ మాకు అడిషనల్ కలెక్టరు, ఆర్‌డీం గారు ఈ విషయం బయటకు పొక్కకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని చెప్పి ప్రెజర్ చేశారు. అందుకే మేమేమి చెప్పలేక పోయాము. నేను ఒక స్థానికా ఎమ్మెల్యేను. దుబ్బాక హెడ్‌క్వార్టర్ పక్కన ఒక హాస్టల్ ఉంటుంది, మరి మా వరకు ఈ విషయం 24 గంటల వరకు ఎందుకు రాలేదని అడిగితే.. మాకు కలెక్టరు ఆఫీసు నుండి ప్రెజర్ ఉన్నది అందుకే చెప్పలేదని సమాధానం రావడం జరిగింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 83 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎక్కడపోయినా ఏ హాస్టల్ కు పోయినా పరిస్థితి చాలా ఘోరాతి,ఘోరంగా ఉంది. ఫుడ్ పాయిజనింగ్ గానీ, పాముకాటులు గానీ, సరైనా మెయింటెనెన్స్ లేక, స్టాఫ్ సరిగా రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఇది వాస్తవం.

10.20 ఉ. చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారు, ఇది వాస్తవం. నేను ఎంపిగా ఉన్నప్పుడు గానీ, ఇప్పుడు గానీ ఏ నియోజకవర్గానికి వెళ్లినా, ఆయా ప్రాంతాల్లోని ప్రతి మండలాల్లో ఉన్నటువంటి హాస్టల్స్‌ని సందర్శిస్తుంటాను. గతంలో కూడా చేశాను, ఈ సంవత్సరంలో కూడా సందర్శించడం జరిగింది. ఇప్పుడు చూస్తే ఏ హాస్టల్‌లో చూసినా పరిస్థితులు తలకిందులు అయ్యాయి. మొన్న నీలోఫర్ ఆసుపత్రిలో జాయిన్ అయి ట్రీట్‌మెంట్ తీసుకుంటువంటి ఆరవ తరగతి చదువుతున్న అబ్బాయి, అంత చిన్న పిల్లోడికి ఉరి వేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. అందుకని ఈ అంశాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ విషయం బయటకు పొక్కకుండా అధికారుల మీద ఎందుకు ప్రెజర్ వేస్తున్నారు. అధికారులు దీనిని ఎందుకోసం ఆపారనేది చెప్పాల్సిన అవసరం ఉంది.

ఆగమేఘాల మీద మంత్రులు ఇన్‌వాల్వ్ అయి అతనిని నిమ్స్ ఆసుపత్రికి పంపించి, యశోదకు పంపించి, చివరికి ఈరోజు నీలోఫర్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నారు. ఆ పిల్లవాడు మూడు రోజుల నుండి కోమాలో ఉన్నాడు. ఆ వార్త ఎక్కడ కూడా రాకుండా గవర్నమెంటే ఆ హాస్టల్ ప్రిన్సిపాల్‌కి, ఆ స్టాఫ్‌కు చెప్పి ఎట్టి పరిస్థితుల్లో ఈ వార్త బయటకు రావద్దని చెప్పి దబాయించడం జరిగింది. స్టాఫ్‌ను దబాయించడం అంటే ఇంతకంటే ఘోరమైన పరిస్థితి ఇంకోటి లేదు. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ జె. ఆది నారాయణ(అశ్వారావుపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. నేను ఆశ్రమ పాఠశాలలో చదివిన విద్యార్థిగా, ఈరోజు ప్రశ్నోత్తరాల సందర్భంగా, చర్చలో భాగంగా నేను చదివినటువంటి ఆశ్రమ పాఠశాలను ఈ స్థాయికి తీసుకువచ్చినటువంటి ఆశ్రమ స్కూల్ వ్యవస్థపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా సంతోషం. ఈరోజు ఎన్నో ఏండ్ల తరువాత ఆశ్రమ పాఠశాలల్లో, అదేవిధంగా వసతి గృహాలలో డైట్ చార్జీలు పెంచినందుకు నా ఆదివాసి గిరిజన విద్యార్థులందరు కూడా చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దానిలో భాగంగా మీరు అనుమతినిస్తే ఒక రెండు లైన్లు కలిగిన చిన్న పాట పాడాలని అనుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా, నా ఆదివాసి గిరిజన జాతి అంతా కూడా ఆశ్రమ పాఠశాలల్ని ఒక దేవాలయంగా భావిస్తున్నటువంటి తరుణంలో....

ఆలయం, ఆలయం దేవాలయం. ఇది గిరిజన ఆశ్రమ విద్యాలయం.

ఆలయం, ఆలయం దేవాలయం. ఇది గిరిజన ఆశ్రమ విద్యాలయం.

గిరికోనలలో వెలసిన విద్యాలయం. వనవాసి విద్యార్థుల జ్ఞానజ్యోతి నిలయం.

గిరికోనలలో వెలసిన విద్యాలయం. వనవాసి విద్యార్థుల జ్ఞానజ్యోతి నిలయం.

ఎల్లలు లేని విద్యార్థికి కన్నతల్లి, ఎల్లలు లేని విద్యార్థికి కన్నతల్లి.

కల్లలు ఎరుగని గిరిజన విద్యాలయం, కల్లలు ఎరుగని గిరిజన విద్యాలయం.

ఆలయం, ఆలయం దేవాలయం. ఇది గిరిజన ఆశ్రమ విద్యాలయం.

ధన్యవాదాలు అధ్యక్షా, ఈ తరుణంలో ఆశ్రమ పాఠశాలల నుండి విద్యార్థి లోకమంతా ఒక చిన్న మనవి కోరుతున్నది. గురుకులంలో గానీ, కస్తూర్బాలో గానీ ఏదైతే ఇంటర్ మీడియెట్ అప్‌గ్రెడేషన్ చేయడం జరిగిందో, అదేవిధంగా ఎన్నో ఏండ్ల తరబడి, ఆశ్రమ పాఠశాలల వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి కూడా ఈరోజు వరకు కూడా ఇంటర్ మీడియెట్ అప్‌గ్రెడేషన్ కాలేదనేది కూడా నా ఆదివాసి గిరిజన విద్యార్థులందరు కోరుతున్నారు. కాబట్టి, ఆశ్రమ పాఠశాలలని ఇంటర్ మీడియెట్ వరకు అప్‌గ్రెడేషన్ చేయాలని ప్రత్యేకంగా మీద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి విన్నవిస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్) :- అధ్యక్షా, గురుకులాలకు సంబంధించిన అంశంలో గౌరవ మంత్రివర్యులకు నేను ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ప్రభుత్వ పక్షాన గురుకుల విద్యాలయాల్లో డైట్ చార్జెస్ గానీ, కాస్మోటిక్ చార్జెస్ గానీ పెంచడం, నాణ్యమైన విద్యను అందించేటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పి వారు చెప్పినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇటీవల అనేక గురుకుల పాఠశాలల్లో, మోడల్ స్కూల్స్‌లో, కెజిబివిల్లో సందర్శించినప్పుడు చాలామంది విద్యార్థినీ, విద్యార్థులు కూడా వేకువ జామునే లేచి చన్నీళ్లతో స్నానం చేయడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిసింది. కొన్ని, కొన్ని హాస్టళ్ళలో సోలార్‌కు సంబంధించిన విద్యుత్‌తో వేడినీళ్లు అందుబాటులో ఉన్నాయి. కానీ, మెజారిటీ మోడల్ స్కూల్స్‌లో గానీ, గురుకులాలల్లో గీజర్స్ లేకపోవడం వల్ల ఇబ్బంది ఎదురు అవుతుందని విద్యార్థినీ, విద్యార్థులు చెబుతున్నారు. కాబట్టి, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గురుకులాలకు ఒకే రూపంలో నిధులు మంజూరు చేసినట్లయితే వేకువ జామునే లేచి స్నానాలు చేసి మంచిగా చదువుకోవడానికి వేడినీళ్లు అందించిన వారం అవుతాము. మేము పాఠశాలలు సందర్శించినప్పుడు చాలామంది పిల్లల తల్లితండ్రులు అడుగుతున్నారు. కాబట్టి, ఆ కోణంలో ప్రభుత్వం ఆలోచన చేసి రాష్ట్రంలోని అన్ని గురుకులాలకు సోలార్ పవర్‌ను మంజూరు చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- అధ్యక్షా, సభ్యులు శ్రీ కొత్తకోట ప్రభాకర్ రెడ్డి గారు చెప్పిన విషయం మా దృష్టికి వచ్చింది. వ్యక్తిగత కారణాల రీత్యానే ఆత్మహత్యకు పాల్పడినాడని. వెంటనే ఆ అబ్బాయిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇప్పుడు నీలోఫర్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నాడు. అబ్బాయి కూడా కోలుకుంటున్నాడని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలో కూడా పెద్దఎత్తున జరిగాయి. నేను గతంలో మాట్లాడినప్పుడు గానీ, ఇప్పుడు మాట్లాడినప్పుడు గానీ విద్యార్థుల విషయంలో రాజకీయాల కంటే వాళ్ల భద్రత, వాళ్ల ఎడ్యుకేషన్ వాటిని మనం ఎట్లా బలోపేతం చేయాలనే ఉద్దేశంతోటే అప్పీల్ కూడా చేయడం జరిగింది. మేము ఉన్నప్పుడు బాగుంది, మీరు ఉన్నప్పుడు బాగా లేదంటే ఎట్లా. ఒక విద్యాలయం మీరు కట్టిపోతే, మేము రాగానే కూల్చలేదు కదా. ఒకవేళ మీరు టాయిలెట్స్ కట్టి ఉంటే, మేము వచ్చినాక కూల్చలేదు కదా. మీరు నీళ్లు ఇచ్చి ఉంటే, మేము వచ్చినాకా వాటిని డైవర్ట్ చేయలేదు కదా. గతంలో లేనటువంటివి మేము ఇప్పుడు ఇవ్వాలని, డైట్ చార్జెస్ గానీ, కాస్మొటిక్స్ గానీ, అమ్మ ఆదర్శ పాఠశాలలు గానీ, రెసిడెన్షియల్ స్కూల్స్ బలోపేతం చేయడం గానీ, మౌలిక వసతుల కల్పన గానీ, ఇవన్నీ కూడా చేయడం జరుగుతుంది.

గత ప్రభుత్వంలో కూడా 2014 నుండి 2023 వరకు నాదగ్గర ఉన్న డేటా ప్రకారం వివిధ కారణాల రీత్యా 114 మంది చనిపోవడం జరిగింది. హాస్టల్ వాళ్ల తప్పులు–ఒప్పులు ఏమైనా ఉన్నా కూడా కొన్ని వారి, వారి పేదరికం వల్ల గానీ, ఇతరత్రా ఉన్నప్పుడు వాళ్ల పరిస్థితిని బట్టి లోకల్‌గా కొంత ఫండ్ మొబిలైజ్ చేసి కూడా గవర్నమెంట్ నుండి కూడా కొంత ఇచ్చి వారిని ఆదుకోవడం జరుగుతోంది.

గత ప్రభుత్వంలో ఇదే ఆసిఫాబాద్ జిల్లాలో నలుగురు, ఐదుగురు చనిపోయారని వచ్చింది. ఏదేమైన ఇది జరగకుండా ఉండాలనేదే నాయొక్క విజ్ఞప్తి. అందుకనే చిత్తశుద్ధిగా పాఠశాలలను బలోపేతం చేయాలి, అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావాలి. అంటే, రూపాయి లేకున్నా కూడా కష్టపడి అయినా ప్రైవేట్ వైపు మొగ్గుతున్నారు కాబట్టి, మా అంగన్‌వాడీ సెంటర్లల్లో ప్రీ స్కూల్స్ పెట్టి వారికి యూనిఫామ్స్ ఇచ్చి నర్సరీని కూడా ప్రారంభించాము. ఇంగ్లీష్ విద్య మీద మక్కువతోని ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతున్నారని పిల్లలు ఆడుకునే 57 రకాల వస్తువులను కూడా ఇచ్చి తొలి ఒడి అమ్మ అయితే, మలి ఒడి అంగన్‌వాడి కావాలనే లక్ష్యంతోటి నర్సరీని కూడా అంగన్‌వాడీలల్లో పెట్టి గతంలో ఎప్పుడు లేని విధంగా యూనిఫామ్స్ ఇచ్చి, మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం జరిగింది.

అదేవిధంగా ఆది నారాయణ గారు, ఆది శ్రీనివాస్ గారు మాట్లాడినట్లుగా ఆశ్రమ స్కూల్స్‌ని గతంలో మామూలుగా కాలేజెస్‌గా అప్‌గ్రేడ్ చేశారు. కానీ, మొన్న సిఎం గారు ఆదేశిస్తూ జగ్గన్నపేట నా గ్రామం సార్. గతం నుండి అక్కడ స్టాఫ్ గానీ, దానికి పూర్తిస్థాయిలో పర్మిషన్స్ లేకపోవడంతో మొన్న ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మా ములుగులోని తాడ్వాయి, ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆశ్రమ పాఠశాలలు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. తప్పకుండా ఆశ్రమ పాఠశాలలు అన్నీ కూడా రాబోయే కాలంలో కాలేజెస్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుంది.

అదేవిధంగా ఆది శ్రీనివాస్ గారు చెప్పినట్లుగా – చలికాలంలో, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండేటువంటి పిల్లలకు అయితే వేడినీళ్లు లేక ఇబ్బంది పడేపరిస్థితి ఉంటుంది. దీనిని కూడా పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా తప్పకుండా సోలార్ పవర్ ద్వారా వారికి వేడినీళ్లు అందించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఇందాక దుబ్బాక ఎమ్మెల్యే గారు చెప్పినట్లుగా కలెక్టర్లు గానీ, మరెవరైనా కావాలని తొక్కిపట్టినట్లుగా ఉంటే ఖచ్చితంగా నివేదిక తెప్పిస్తాము. ఎందుకు, దానికి అంత అవసరం ఏముందీ, అవసరం లేదు. జరిగిన విషయం జరిగినట్లుగా చెప్పుకొని లోపాలు జరగకుండా. ఒకవేళ మానుండి లోపాలు జరిగితే మేము సరి చేసుకోవాలి. అంతేగానీ, దాచిపెట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, ఆ జిల్లాలో ఎమ్మెల్యేలుగా మీరే ఉన్నారు. మాజీ మంత్రులు మీరే ఉన్నారు. ఏమి జరిగిందనే దానిమీద మేము నివేదిక తెప్పించుకొని ఖచ్చితంగా ఆ విద్యార్థి ప్రాణాలు కాపాడుతాము.

10.30 ఉ. **MR. SPEAKER**:- Question No. 772(2) has been postponed at the request of the Member. Now, Question No.993.

ప్రశ్న నెం.993 (3)

విదేశీ ఉపకారవేతనాల చెల్లింపులో జాప్యం

– సర్వశ్రీ గంగుల కమలాకర్, అనీల్ జాదవ్, కొనింటి మాణిక్ రావు–ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విదేశీ విద్య పథకం క్రింద ఎంపికై విదేశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత;

ఆ) వారికి చెల్లించవలసిన పెండింగు వాయిదాల సంఖ్య ఎంత;

ఇ) ఇప్పటి వరకు ప్రస్తుత ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనారిటీ, ఇబీసీ విద్యార్థులకు మంజూరు చేసిన విదేశీ స్కాలర్‌షిప్‌ల సంఖ్య ఎంత, ఆ వివరాలేమిటి;

ఈ) వారికి సకాలంలో సదరు స్కాలర్‌షిప్‌లు అందకపోవడం వల్ల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఉ) అయితే సదరు వాయిదాలను ఎప్పటిలోగా చెల్లించడమవుతుంది?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున గౌరవ పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు (శ్రీమతి దనసరి అనసూయ సీతక్క)

అ) 1913.

ఆ) 1వ వాయిదా – 725 మంది విద్యార్థులు

2వ వాయిదా – 118 మంది విద్యార్థులు

ఇ) రూ. 167.28 కోట్ల మొత్తాన్ని ఇప్పటి వరకు 1333 మంది విద్యార్థులకు మంజూరు చేయడమయింది.

ఈ) అట్టి కేసులేవీ నివేదించబడలేదు.

ఉ) బిల్లులను త్వరలోనే క్లియర్ చేయడమవుతుంది.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్ అధ్యక్షా. బడుగు, బలహీనవర్గాలకు సంబంధించిన ప్రశ్న అధ్యక్షా. కానీ, ప్రభుత్వం నుంచి ఇలాంటి సమాధానం వస్తుందని మేము ఎక్స్‌పెక్ట్ చేయలేదు. అధ్యక్షా, తమరి ముందే క్వశ్చన్ ఉంది. నేను అడిగిన క్వశ్చన్ ఏంది? గౌరవ మంత్రి గారు ఇచ్చిన ఆన్సరేంది? దానిమీద నెగ్లిజెన్స్ ఆఫ్ ద గవర్నమెంట్ కరెక్టు కాదు అధ్యక్షా. విదేశీ విద్యా పథకం క్రింద ఎంపికై విదేశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత? అంటే, 1913 అన్నారు. ఈ 1913 సంఖ్య ఏంది? అధ్యక్షా, అర్థంకాలేదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాములో ఒక్క బీసీల్లోనే 2,230 మంది విదేశీవిద్య అభ్యశిస్తున్నారు. ఎస్సీలు ఎంతమందుండాలి? ఎస్టీలు ఎంతమందుండాలి? మైనారిటీలు ఎంతమందుండాలి? మరి మొత్తం కలిసి 1913 పాయింటేందో అర్థం కాలేదు నాకింతవరకు. దయచేసి, గౌరవ మంత్రిగారి క్లారిఫికేషన్‌లో ఇదొకటి రెక్టిఫై చేయండి. క్వశ్చన్ క్లియర్‌గా, విదేశీవిద్య పథకం క్రింద ఎంపికై విదేశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత? 1913 అని ఇచ్చిను. దీనికి కొంత క్లారిటీ ఇవ్వాలి.

రెండవది, అసలు డ్యూసే లేవన్నరు. కానీ మీరే చెప్తున్నారు, త్వరలో క్లియర్ చేస్తామని. There is a confusion. కాబట్టి, దయచేసి మాకు సమయమివ్వండి. ఈ సభ ద్వారా నాకు తెలిసిన ప్రకారం, ఈ క్వశ్చన్ ద్వారా, రాష్ట్రం మొత్తం కూడా మా బిడ్డల బ్రతుకు ఏమైతది? ఆశాజనకంగా ఉంటదా? డబ్బులు వస్తాయా? లేవా? అని చూస్తున్నరు కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు లేకున్నా కూడాను, on behalf of the ముఖ్యమంత్రి గారు Finance Minister గారున్నారు కాబట్టి, క్లారిటీ ఇచ్చి, తెలంగాణలో ఉన్న బడుగు బలహీనవర్గాల వారు ఎదురుచూస్తున్న విషయంలో కూడా క్లారిఫై చేయాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా, దయచేసి, నాకు సమయమివ్వాలి.

అధ్యక్షా, చిన్నప్పుడు నేను కూడా గ్రామీణ ప్రాంతాల్లో పెరిగాను. చిన్నప్పుడు గ్రామాలలో విమానాన్ని చూసి మీది మోటార్ అనేవారు. విమానాన్ని కిందికెల్లి చూస్తూ, విమానం గంత చిన్నగుంటదా నాన్నా? ఎప్పుడైనా చూయిస్తవా? నన్ను ఎయిర్‌పోర్టుకు తీసుకపోతవా? ఆ విమానం ఎట్లుంటదో చూద్దాం అనంటే, ఛల్ ఊకోరా! మనకంత ఆయిస్తు ఉన్నదారా! కూలిపని చేసుకునేటోళ్లమని, ఆరోజు ఆ తండ్రి అన్నడు. నేను కళ్ళముందు చూసినా. అలాంటి పేద బిడ్డను కేసీఆర్‌గారు విదేశాలకు..., ఎయిర్‌పోర్టు చూయించుడు కాదు అధ్యక్షా, విమానంలో కూర్చుండబెట్టి, ఆ విమాన టికెట్టిచ్చి, వీసా ఛార్జెస్ రూ.20 లక్షలిచ్చి, విదేశీయానం పంపి, హయ్యర్ స్టడీస్ చదువుకొని ఇక్కడొచ్చి మళ్ళా ఇదే హైదరాబాదులో ఆ బీసీ బిడ్డ ఉద్యోగం చేస్తుండు అధ్యక్షా. గర్వకారణం. మనం చూసినం.

అధ్యక్షా, భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకం మొదలుపెట్టలేదు. 2016వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ప్రవేశపెట్టారు. గర్వపడాలి. వెనకబడ్డ కులాలుగానీ, బడుగు బలహీనవర్గాలుగానీ గర్వపడాలి. ఇప్పటివరకు తెలంగాణ వచ్చినంక, ఏ రాష్ట్రమూ కూడా ఇంతవరకు ఇటువంటి ఓవర్సీస్ పథకాన్ని మొదలుపెట్టలేదు. అధ్యక్షా, 2016-17వ సంవత్సరంలో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారు, ఒక గొప్ప పథకం... అదే విదేశీవిద్య. పేదలకు, నిరుపేదలకు, బడుగు బలహీనవర్గాలకు చెందాలని, విదేశీవిద్య ఉండాలనిచెప్పి, ప్రతి సంవత్సరమూ 300ల మంది విద్యార్థులను సెలెక్ట్ చేశారు. దానికి మనం మొదటగా జనవరి మాసంలో అప్లికేషన్లు కాల్‌ఫర్ చేస్తాం, దాన్ని స్ప్రింగ్ సెషన్ అంటారు. దానికి ఏప్రిల్, మే లోపల రిజల్ట్ అనౌన్స్ చేసి, పిల్లలకు డైరెక్టుగా డబ్బులిచ్చి పంపిస్తాం. ఆ 150 మంది తరువాత రెండవ విడత సెప్టెంబరులో కాల్‌ఫర్ చేస్తాం, దాన్ని ఫాల్ సెషన్ అంటాం. ఆ స్ప్రింగ్, ఫాల్ సెషన్స్ కలిసి సంవత్సరానికి 300ల మందిని సెలెక్ట్ చేస్తాం.

అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఒక ఆన్సర్‌లో మేము 1333 మందిని సెలెక్ట్ చేసినం అన్నారు. అధ్యక్షా, నేను ఈరోజు ఛాలెంజ్ చేస్తున్నాను. ఇంతవరకు తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత బీసీలకు ఇచ్చిన సెలెక్షన్ సున్నా, గుండు సున్నా. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్టీలకు సెలెక్షన్ చేసిన లిస్ట్, గుండు సున్నా. మైనారిటీలకు ఇచ్చింది మాత్రం, గుండు సున్నా. కేవలం ఇచ్చింది, మొన్న జనవరి 2025లో ఎస్సీల కోసం కాల్‌ఫర్ చేసింది, 105 మంది మాత్రమే, ఈరోజు కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత విదేశీవిద్య కొరకు సెలెక్షన్ అయ్యింది అధ్యక్షా. నేను చెప్పను అధ్యక్షా. ఈరోజు తమరు ల్యాప్‌టాప్‌లో ఇ–గవర్నెన్స్ యాప్ ఓపెన్ చేస్తే, నిన్న పొద్దున్న ప్రింట్ తీసుకున్నాను అధ్యక్షా. (గౌరవ సభాపతికి ప్రింటెడ్ కాపీలను చూపిస్తూ) ఇది ప్రింట్ అధ్యక్షా. ఇందులో ఏమున్నది? బీసీలది..., లాస్ట్ రిజల్ట్ ఆఫ్ ద బీసీ అంటేఫిబ్రవరి 2023. అంటే, 2023 ఫిబ్రవరి తరువాత ఇంతవరకు సెలెక్షన్ లిస్టే ఫైనల్ కాలేదు అధ్యక్షా. ఇది తమరికి పంపిస్తాను అధ్యక్షా. ఫిబ్రవరి 2023 అంటే, కేసీఆర్ ప్రభుత్వమున్నప్పుడు, ఆరోజు స్ప్రింగ్‌లో తీసుకున్నది అధ్యక్షా. దాని తరువాత, (ప్రింటెడ్ కాపీలను గౌరవ సభాపతికి చూపిస్తూ) ఇది ఎస్టీలకు సంబంధించినది అధ్యక్షా. 27.01.2025న ఎస్సీలకు సంబంధించిన సెలెక్షన్ లిస్ట్ మాత్రమే వేశారు. మైనారిటీలది లేదు, ఎస్టీలది కూడా..... 2023దే అధ్యక్షా. అంటే, ఇంతవరకు కేసీఆర్ గారు ఆరోజు అనౌన్స్‌మెంట్ చేసిన లిస్ట్‌ను ఇప్పటి వరకు కూడా ఫైనల్ చేయలేదు అధ్యక్షా. కొత్తవాళ్ళని పిలవలేదు. ఏ ఒక్కరికీ కూడా సెలెక్షన్ లిస్ట్ రాలేదు. ఇది క్లియర్‌గా గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ యాప్‌లో ఉన్నదే అధ్యక్షా. ఇది తప్పైతే కాదు. నిన్న పొద్దున్నైతే కాలేదు. నేను సాయంత్రం ఓపెన్ చేయలేదు అధ్యక్షా. తమరు ఇది (ప్రింటెడ్ కాపీలను గౌరవ సభాపతికి చూపిస్తూ) చూడండి అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

మీరు మీ ఆన్సరియ్యండి. నేను మొదలే చెప్పాను. ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి మీరు డైరెక్షన్ ఇయ్యండి.

మీరు (ఎ) ప్రశ్నకు ఇచ్చిన సమాధానం, 1913. కేసీఆర్ గారి ప్రభుత్వమున్నప్పుడు 2016వ సంవత్సరంలో ప్రారంభిస్తే, సుమారు ఎనిమిది సంవత్సరాల్లో 1050 మంది విద్యార్థులను, ఎస్సీ ఎస్టీ పిల్లలను ఈరోజు విదేశాలకు పంపించిను. దానికి రూ.180 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

(బకాయిలు కూడా చెప్పండి – ట్రెజరీ బెంచెస్)

అన్నీ చెప్తా. ఎన్ని బకాయిలో కూడా చెప్తా. మైనారిటీలకి సంబంధించిన విద్యార్థులను ఆరోజు కేసీఆర్‌గారి ప్రభుత్వంలో 2,751 మంది విద్యార్థులను రూ.439 కోట్లు పెట్టి విదేశాలలో చదివించిను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- (మైకు లేకుండా) ఎంత పే చేసిన్రో కూడా చెప్పండి.

శ్రీ గంగుల కమలాకర్:- అదికూడా చెప్తా. మొత్తం అది కూడా ఉన్నది. నాకు టైమియ్యాలి మీరు. బీసీ బిడ్డలకు కేసీఆర్ గారు 2,123 మంది బిడ్డలను విమానం ఎక్కించి, అక్కడ చదివించుకొని, రిటర్న్ పంపించారు. అలాగే పేదలుగా ఉన్న బ్రాహ్మణులను కూడా..., ఫస్ట్ టైమ్ ఇన్ ఇండియాలో, పేద బ్రాహ్మణులను కూడా.., పేద బ్రాహ్మణులుగా ఉన్న 780 మంది బ్రాహ్మణ బిడ్డలను కూడా ఈరోజు రూ.77 కోట్లు పెట్టి విదేశాలకు పంపించారు అధ్యక్షా. మొత్తం ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో 6,700ల మంది బడుగు, బలహీనవర్గాల బిడ్డలు ఆరోజు విదేశాలలో తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం చదివించింది. సుమారు వెయ్యి కోట్ల రూపాయలను ఎనిమిది ఏళ్ళలో ఖర్చు చేసింది. ఇది కేసీఆర్ గారి రికార్డు అధ్యక్షా.

మరి మీ ప్రభుత్వం వచ్చిన తరువాత, 15 నెలలయ్యింది. ఈ 15 నెలలలో ఇంతవరకు ఏ ఒక్క బీసీ బిడ్డ అయినా మీరు విదేశీ యానానికి అనుమతినిచ్చారా? సెలెక్షన్ అయ్యిందా? ఇంతవరకు సెలెక్షన్ కాలేదు. నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నా. అధ్యక్షా, లిస్ట్–1, లిస్–2 ఉంటాయి. గతంలో మొదటిసారి రూ. 10 లక్షలు మంజూరు చేసిన తరువాత ఫస్ట్ సెమిస్టర్ మార్క్స్ అప్‌డేట్ చేసిన తరువాత వారికి రెండవసారి రూ. 10 లక్షలు వస్తాయి. ఈరోజు మొదటి

రూ.10 లక్షలు తీసుకుపోయి, అమెరికాలో సెటిల్ అయిన బిడ్డ, రెండో రూ.10 లక్షలు రాకపోతే అర్ధాంతరంగా చదువుని మధ్యలో ఆపేసి ఏడ్చుకుంటూ ఇంటికొచ్చిన పరిస్థితి కనబడుతోంది అధ్యక్షా. మీరు వారి తల్లిదండ్రులకు భరోసా ఇయ్యాలి. వెనువెంటనే రెండవ విడత బకాయిలున్న రూ.10 లక్షలతోపాటు, మొదటి లిస్ట్‌లో ఉన్న రూ.10 లక్షల తోపాటు, మొత్తానికి మొత్తంగా, ఇదే గౌరవ మంత్రి సీతక్క గారు డిసెంబరు మాసంలో ఏమి చెప్పారంటే, మాకు 3 నెలల సమయముందిగా, మార్చిలోగా కంప్లీట్ చేస్తామని చెప్పారు అధ్యక్షా. 3 నెలలైపోయింది. ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల కాలేదు. మళ్ళీ మార్చి వస్తోంది, ఇంకా నిధులు రాలేదు. నేనేమంటున్నా, ఈ బీసీ బిడ్డలు, ఎస్సీ బిడ్డలూ, ఎస్టీ బిడ్డలంతా కూడా ఇంత చిన్న విషయానికి మమ్మల్ని ఎందుకు ఇబ్బంది పెడుతుండ్రు అనుకోవచ్చు.

10.40 ఉ. దయచేసి వెనువెంటనే ఒక క్లారిటీ ఇచ్చేసి, తొందరలోనే ఒక గ్రీన్ ఛానల్‌ను పెట్టుకొని బడుగు, బలహీన వర్గాల బిడ్డల యొక్క రూ.20 లక్షల డ్యూస్ పూర్తి చేయండి. ఇంకొక విషయం గౌరవ మంత్రిగారూ, నేనప్పుడు బీసీ మినిస్టర్‌గా ఉండింటిని... చాలామంది డిమాండ్ ఏంటంటే, మరి విద్య కొరకు విదేశాలకు పంపిస్తున్నారు, మరి లోకల్‌గా మంచి ప్రిస్టీజియస్ కాలేజెస్ ఉన్నాయి కదా? ఐ.ఐ.టిలున్నాయి కదా? ఐ.ఐ.ఎం.లున్నాయి కదా, మరి మా పరిస్థితి ఏంది అని అంటే? ఆరోజు కేసీఆర్‌గారు పిలిచి, విదేశీ విద్య ఎంత చదువుతారో, స్వదేశంలో కూడా.. జి.ఒ. నెం.10 తీసుకొని, స్వదేశంలో ఐ.ఐ.టి. ఖరగ్‌పూర్‌కానీ, ఐ.ఐ.టి., ఢిల్లీగానీ మీరెక్కడైనా చదువుకోండి, ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలతోటి... సంవత్సరానికి రెండు లక్ష రూపాయలిస్తామని చెప్పి జి.ఒ.నెం.10 తీసుకువచ్చాం. ఇప్పుడు జి.ఒ. నెం.10 ఎక్కడుంది? ఎందుకు ఈ జి.ఒ. నెం.10ని ఇంప్లిమెంట్ చేస్తలేరు? 2023లో తీసుకొచ్చిన జి.ఓ.. బడుగు, బలహీన వర్గాల బిడ్డలు, ఇండియాలో చదివించుకోవాలంటే వారికి రెండు లక్షల రూపాయల జి.ఒ.ను ఇమీడియట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. ఈ జి.ఒ.లన్నీ కూడా తమరి ద్వారా ప్రభుత్వానికి పంపుతాం. దయచేసి వెనువెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన గతంలో పెండింగ్ ఉన్న బిల్స్‌తోబాటు ఇమీడియయట్‌గా స్ప్రింగ్ సెషన్, ఫాల్ సెషన్ రెండింటినీ కంటిన్యూ చేయాలి. మీరు 300 ఇస్తారా, 600 ఇస్తారా తెలియదు కానీ, ఈరోజు ప్రజానీకానికి వెనువెంటనే నిధులు రిలీజ్ చేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మిస్టర్ స్పీకర్:- శ్రీ అనిల్ జాదవ్ గారూ..

శ్రీ అనిల్ జాదవ్:- ఈరోజు విదేశీ విద్య మీద జరుగుతున్నటువంటి చర్చలో భాగంగా ఏదైతే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారైనటువంటి కేసీఆర్‌గారు ప్రవేశపెట్టిన...

మిస్టర్ స్పీకర్:- అనిల్ జాదవ్ గారూ.. ప్రశ్నకు పరిమితమై మట్లాడండి. పాత ప్రభుత్వం ఏం చేసిందనే విషయం తరువాత మీరు మాట్లాడుదురు. ప్రశ్న మాత్రం అడగండి. ప్లీజ్..

శ్రీ అనిల్ జాదవ్:- అధ్యక్షా, విదేశాలలో పై చదువులు చదువుకునేందుకు విద్యార్థులు, చాలామంది సోదరులను ఎవరినైతే 2023-24లో పంపిచామో, అందులో భాగంగా ఆ విద్యార్థులను చదువుకు పంపించిన తరువాత ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం ఏదైతే ఉందో, వాళ్ళ పై చదువుల కొరకు స్కాలర్‌షిప్పులు అందించాల్సింది పోయి... గత సంవత్సరం నుండి వాళ్ళ పై చదువుల విషయంలో మూడు సంవత్సరాల గ్యాప్ వస్తుంది, దాదాపుగా అప్పుడు పంపించినటువంటి 19మంది విద్యార్థులకు ఇప్పటి వరకు కూడా స్కాలర్‌షిప్ పంపిస్తలేరు. వారంతా మన రాష్ట్రంలోనో, పక్క రాష్ట్రంలోనో చదువుకోవడానికి పోలేదు. వారు పోయింది విదేశాలకు, ఆక్కడ వారికి ఎలాంటి సౌకర్యాలు లేవు. అమాయక గిరిజన ఒ.బి.సి., అదే విధంగా ఎస్సీ, దళిత విద్యార్థులు, గిరిజన విద్యార్థులు ఏమీ తోచని పరిస్థితుల్లో అక్కడ రోడ్ల మీద తిరుగుతూ, వారి కుటుంబాలకు ఫోన్లు చేస్తూ, ఈ ప్రభుత్వం 19 మంది పిల్లలను ఎటూ కాకుండా చేసింది. వారి చదువులకు ఎవరు బాధ్యులు? ఈ ప్రభుత్వం బాధ్యత వహించాలి. 19 మంది పిల్లలు ఈరోజు విదేశాలకు

వెళ్ళి వాళ్ళు చదువుకోడానికి కూడా ఫీజు కట్టలేకపోతున్నారు. వాళ్ళకు డిగ్రీలో మూడు సంవత్సరాల గ్యాప్ ఉందని చెప్పి 19 మంది పిల్లలు ఈరోజు చదువు ఆపేసి, వాళ్ళు అమెరికాలో రోడ్ల మీద తిరుగుతున్నారు. అక్కడి నుండి వాళ్ళ తల్లిదండ్రులకు ఫోన్లు చేసి డబ్బులు పంపమని కోరుతున్నారు. అమాయక గిరిజన పిల్లలు డబ్బులు ఎక్కడి నుండి చెల్లిస్తారు అధ్యక్షా? ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం వారి విదేశీ చదువులకు 25 లక్షల రూపాయలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అక్కడున్నటువంటి పిల్లలకు కూడా అవకాశం కల్పిస్తలేరు. 19 మంది విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. వాళ్ళు ఫోన్లు చేస్తా ఉన్నారు, వాళ్ళ తల్లిదండ్రులకు ఫోన్ చేస్తా ఉన్నారు, ప్రజాప్రతినిధులకు ఫోన్ చేస్తా ఉన్నారు. చాలా మంది అమాయకులు అక్కడ నిషేస్తున్నారు. తక్షణమే వాళ్ళను ఆదుకోవాలి.

అదే విధంగా, ఆశ్రమ పాఠశాలల విషయంలో కూడా చిన్న క్లారిఫికేషన్ అధ్యక్షా. మా పిల్లలు ఏదైతే ఆశ్రమ పాఠశాలల్లో, మా సోదరుడు ఆదినారాయణగారు ఇప్పుడే మంచి పాట పాడిండు. చాలా సంతోషం. కానీ, ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో, గిరిజన పిల్లలందరూ అక్కడ అవకాశమున్నా చదువుకోలేని పరిస్థితి. అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు. హాస్టల్ నుంచి పిల్లలు బయటపోతున్నా పట్టించుకునే నాథుడు లేడు. ఎందుకంటే, అక్కడున్నటువంటి టీచర్స్ స్ట్రెంగ్త్ ఏదైతే ఉన్నదో, చాలా తక్కువైపోయింది. పిల్లలకు తగ్గట్టు ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయులుంటే తిండి, భోజనాలు సరిగా లేవు. అక్కడ గోడలు దూకి కూడా పిల్లలు బయటకు వెళ్ళే పరిస్థితి. ఎందుకంటే, అక్కడ సౌకర్యాలు లేక ఇంటికి వెళ్ళిపోవాలని చెప్పి, గోడ దూకి బయటకు వెళుతున్నారు, రోడ్ల మీదకు వస్తున్నారు. కాబట్టి వారిని ఆదుకోవాలి.

అదే విధంగా, మొన్న వాంకిడిలో ఒకమ్మాయి చనిపోయింది. నా నియోజకవర్గంలో కూడా ఒక గిరిజన బిడ్డ మొన్ననే మరణిస్తే, నిద్రలో చనిపోయిందని చెప్పేసి అధికారులు చెబుతా ఉన్నారు. అంతకు ముందు కూడా ఎలాంటి రోగాలు, ఏమీ లేవు, మంచి ఆరోగ్యంగా ఉండే అమ్మాయి, నా ఇచ్చోడ మండల గురుకులంలో దాదాపు 9వ సంవత్సరం చదువుతున్నటువంటి అమ్మాయి, లాలీత్యా అనే అమ్మాయి మొన్ననే అకస్మాత్తుగా నిద్రలో చనిపోయింది. పోస్టుమార్టం చేశారు. అక్కడ పాము కాటుతో చనిపోయిందని చెప్పి డాక్టర్లు అంటున్నారు, అధికార్లు ఫిట్స్ వచ్చి చనిపోయిందని అధికార్లు అంటున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్:- జాఫర్ హుస్సేన్‌జీ..

SRI JAFFAR HUSSAIN:- Hon'ble Speaker Sir, I thank you very much for giving me the opportunity to speak on this question with regard to delay in payment of overseas scholarships. Since the time this scheme has been launched, I would like to know the total number of students who have applied for overseas scholarship from Minorities, BCs, SCs and STs categories. It would be proper if you could please provide us the data year-wise. What is the target and achievement of the Overseas Scholarship for Minorities, BCs, SCs and STs categories? Please provide us the data year-wise.

There is one more question Sir. As on date, how many applications are due for the overseas scholarships in Telangana State? Please provide us the data relating to the Minorities, BCs, SCs and STs categories. Sir, if you provide us the data year-wise, we would know about it. The students who are pursuing their education abroad have not received their second instalment. Kindly release the same as early as possible so as to enable the students who have completed their studies to collect their Certificate and come back and seek employment here. I thank you very much for giving me this opportunity.

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రిగారు..

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- ఈ క్వశ్చన్ పెట్టి రాజకీయం చేయాలనే తపన బాగా కమలాకర్‌గారిలో కనపడింది. వాస్తవానికి నేను మాట్లాడిన దానిలో ఏదో తప్పు ఉన్నదని మాట్లాడారు. చదువుకునే విద్యార్థుల

సంఖ్య చెప్పడం జరిగింది. 1913 మంది చదువుతున్నారని చెప్పడం జరిగింది. మరి అందులో ఏం తప్పుందో నాకర్థం కాలేదు. ఒకసారి మీ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను.

మేము ఈ సంవత్సరం క్లియర్ చేసినవి అంటే, 07.12.2023 తర్వాత అంటే ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత ఎంపికచేయబడ్డవి.. ఎస్సీ కింద 210 మంది, దరఖాస్తులు 676 వచ్చినాయి. దాంట్లో 210 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. బీసీ సంక్షేమ శాఖకు 300 మంది విద్యార్థులను సెలెక్ట్ చేయడం జరిగింది. మైనారిటీ శాఖ ద్వారా 500 మంది విద్యార్థులను సెలెక్ట్ చేయడం జరిగింది. అదే విధంగా, ఎస్టీ శాఖ ద్వారా వంద మంది విద్యార్థులను సెలెక్ట్ చేయడం జరిగింది. వచ్చినటువంటి ధరఖాస్తుల ఆధారంగా దాదాపుగా మొత్తం 1,110 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. అదే విధంగా, ఫీజుకు సంబంధించి గతంలో ఉన్నటువంటి రూ.25 కోట్లు, తరువాతవి రూ. 142 కోట్లు అన్నీ కలిపి రూ. 167 కోట్లు పూర్తిగా చెల్లించడమైంది. మరి వీళ్ళు ఏ అప్‌డేట్‌లో ఉన్నారో నాకు తెలియదు.

అదే విధంగా, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కూడా ఏదైతే 2023 వరకు... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో రూ. 4,332 కోట్లు బకాయి ఉంటే, ఆ బకాయిలను, తరువాత బకాయిలు కూడా ఈ 1,108 మాత్రమే ఉన్నాయి. వాటిని కూడా క్లియర్ చేయాలని ఆర్థిక శాఖా మంత్రి చెప్పడం జరిగింది. రెండు, మూడు రోజులల్లో వాటిని క్లియర్ చేస్తారు. మేము ఏ సంఖ్య తప్పు చెప్పినాం? ఎందుకు అంత ఆగమైపోతున్నారు? గతంలో విదేశాలకు ఏ ఎస్టీ, ఏ ఎస్సీ, ఏ బీసీ పోలేదన్నట్లుగా..OK, ఇదొక అవకాశం, చదువుకోడానికి, దానిని మేము కంటిన్యూ చేస్తున్నాం. ఎత్తేస్తే మీరు నెత్తీ, నోరు కొట్టుకోవాలి కానీ, మేము ఆ పథకాన్ని ఎత్తేయలేదు కదా?

(అంతరాయం)

10.50 ఉ. మీరు వెబ్‌సైట్‌లో చూసుకోండి. మేము కమలాకర్ గారి లాగానో లేకపోతే ఇంకొకరు లాగానో ప్రయివేటు స్కూళ్ళ నుంచి వచ్చిన వాళ్ళం కాదు. మేము గవర్నమెంటు స్కూళ్ళల్లో చదివాము, గవర్నమెంటు హాస్టళ్ళ నుంచి వచ్చాము, మేము సుత్తి లేకుండా సూటిగా మాట్లాడతాము. తప్పయితే తప్పని ఒప్పుకుంటాము, ఒప్పైతే ఒప్పంటాము. తప్పు మాట్లాడుతుంది, తప్పు మాట్లాడుతుంది అంటున్నారు, నేను ఏమి తప్పు మాట్లాడానో చెప్పమనండి అధ్యక్షా. ఇంత మంది విద్యార్థులు చదువుతున్నారు, ఇన్ని వాయిదాలుగా చెల్లిస్తామని.. ఇప్పటికి రూ.165 కోట్లు చెల్లించడం జరిగింది. ఇంకా 25 కోట్ల రూపాయల డ్యూ ఉంది. అది కూడా తొందరలోనే చేస్తాము.

అదేవిధంగా గతంలో కంటే ఎక్కువ వచ్చిన అప్లికేషన్ల ఆధారంగా 1100 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఆ వివరాలు వెబ్‌సైట్లో ఉన్నాయి. మీరు కూడా చూసుకోండి. మా అనిల్ జాదవ్ గారు హాస్టల్లో సంఘటన అయింది అని మాట్లాడారు. హాస్టళ్ళో పిల్లలకు ఏదైనా జరిగితే.. మీరు అక్కడ ఎం.ఎల్.ఏగా నేను ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్నాను. వాళ్ళకి ఏదైనా అయితే.. వాళ్లకేమీ కావద్దనే కదా మనందరం మొత్తుకునేది. ఇప్పటికీ కూడా ఎవరైనా కావాలని గానీ, నెగ్లిజెన్స్ వల్ల కానీ పిల్లలకు హానీ చేస్తే ఖచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయా వార్డెన్లకు, ఉద్యోగులకు, అక్కడ బాధ్యత తీసుకున్న ప్రిన్సిపల్స్ అందరికీ కూడా హెచ్చరిక చేస్తున్నాము.

విద్యార్థులకు అంబేద్కర్ స్కాలర్‌షిప్ ఏదైతే ఉందో.. సెలక్షన్ ఇపుడు అయింది. తొందరలోనే వారందరికీ ఈ యొక్క ఫలాలు అందుతాయి. రూ.165 కోట్లు విడుదల చేశాము. నిధుల పెండింగు లేదు. మీ ప్రభుత్వాలలోనే పెండింగు పెట్టిపోయారు. మేము ఆ పెండింగులన్నీ క్లియరు చేసుకుంటూ వస్తున్నాము. అది ముచ్చట.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, నేను తమరిముందు ఏదైతే స్టేట్‌మెంట్ ఇచ్చానో దానికి కట్టుబడి ఉన్నాను. నిన్న 12 గంటలకు, ఎందుకంటే నాకెవరూ చెప్పరు కాబట్టి 12 గంటలకు వెబ్‌సైట్‌లో ఓపెన్ చేసి రిపోర్టు డౌన్‌లోడ్ చేస్తే అందులో ఏ ఒక్కరూ సెలెక్టు అయినట్టు లేదు. 2023వ సంవత్సరం నుంచి ఏ ఒక్కరూ సెలెక్టు కాలేదని మీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పెట్టారు. అర్థరాత్రి ఏమైనా లిస్టు అప్‌లోడ్ చేస్తే

అది నాకు తెలవదు. కానీ నిన్న మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా గవర్నమెంటు పోర్టల్‌లో ఉన్నది డౌన్‌లోడ్ చేశాను. ఒక్క బి.సి., ఒక్క ఎస్.టి, ఒక్క మైనారిటీ పిల్లలను కూడా ఇంత వరకు సెలక్షన్ చేయలేదు. కాబట్టి దీనికి కట్టుబడి ఉన్నాను. దానికి సీతక్కగారు క్లారిటీ ఇవ్వాలి. అమలు చేస్తే ఎంతమందికి అమలు చేశారో లిస్టు ఇవ్వండి? ఇప్పుడు ఇవ్వండి మేము ఇక్కడే ఉంటాము.

మిస్టర్ స్పీకర్:- కమలాకర్ గారూ.. ..

శ్రీ గంగుల కమలాకర్:- కొంచెం మా ఆవేదన కూడా వినండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు స్పష్టంగా జవాబు చెప్పారు.

శ్రీ గంగుల కమలాకర్:- సరే, క్లారిటీ ఇవ్వమనండి అధ్యక్షా. బి.సి., ఎస్.సి., ఎస్.టి, మైనారిటీ నిధులు మొత్తం ఫస్ట్, సెకండ్ ఫేజ్‌లల్లో ఎంతలోపల క్లియరు చేస్తారు. ఖచ్చితమైన డేట్ మీద్వారా గౌరవ మంత్రిగారు అమలు చేయాలి. జి.ఓ.నెం.10.. చాలా ఇంపార్టెంట్. దయచేసి జి.ఓ.నెం.10ని ప్రక్కకు పెట్టకండి. దాన్ని అమలుచేయండి. స్వదేశంలో ఉన్న విద్యార్థులకు ఐ.ఎ.ఎం కాలేజీలల్లో చదివే అర్హత ఉంటుంది కాబట్టి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఇవ్వడమనేది మంచి పథకం. ఈ పథకాన్ని ఎప్పటి వరకు అమలుచేస్తారో.. ఇంపార్టెంటు ఇస్స్యూ కాబట్టి, బడుగుబలహీన వర్గాలకు చెందిన ప్రశ్న కాబట్టి గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, క్లియరు చేసిన లిస్టు కూడా కమలాకర్‌గారికి ఇస్తాను. పాతవి పెండింగు బిల్లులు ఎంతమందివి క్లియరు అయ్యాయో వారి పేర్లు ఇస్తాము. అది కూడా ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీలు ఎవరెవరికి ఇస్తామో మొత్తం వివరాలు ఇవ్వడం జరుగుతుంది. నిధులు మంజూరు కాకపోతే, వాళ్ళ లిస్ట్ తయారు కాకపోతే కాలేదని చెపుతాను, లిస్టవుట్ అయింది కాబట్టి మీ చేతికి ఇవ్వడం జరుగుతుంది. గతంలో లిస్టవుట్ కాలేదు, అప్పుడు నేనే సమాధానం ఇచ్చాను. విద్యాశాఖను సి.ఎం గారు చూస్తున్నారు. ఆరోజు ఇంకా కాలేదు, చేస్తామని చెప్పాము. ఈరోజు అయింది, ఇస్తామని చెపుతున్నాము. 165 కోట్ల రూపాయల పాత బకాయిలు ఇచ్చాము. ఇంకా 25 కోట్ల రూపాయల పెండింగు ఉంది. అది కూడా తొందరలోనే క్లియరు చేస్తాము. క్లియర్ అయిన లిస్టు కూడా పంపిస్తాను సార్. జి.ఓ.నెం.10 కూడా తప్పకుండా నేను, విద్యాశాఖను సి.ఎం గారు చూస్తున్నారు కాబట్టి వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళి తొందరలోనే మీకు సమాధానం ఇవ్వడం జరుగుతుంది. థాంక్యు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- నిన్న ఆదివారం. ఇప్పుడు వెబ్‌సైట్ ఓపెన్ చేసి చూడండి.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- నిన్న ఆదివారం. సార్ ఇప్పుడు అప్‌లోడ్ అయ్యాయి. నేను చెప్పిన సంఖ్య ప్రకారం ఇప్పటివరకు బి.సి సంక్షేమ శాఖలో 310 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. గతంలో కంటే ఎక్కువ బి.సి., ఎస్.సి., ఎస్.టి, మైనారిటీలది వారి అప్లికేషన్ల ఆధారంగా, వారి రిజర్వేషన్ల ఆధారంగా అన్నీ వివరాలు తీసుకున్నాము. పేర్లు వెబ్‌సైట్‌లో పెట్టేస్తాము. అంత ఆతృత పడాల్సిన అవసరం లేదు. ఏదైనా సమస్య ఉంటే అది పరిష్కారం కాకుంటే బాగు, సమస్య పరిష్కారం కాకపోతే దాన్ని రాజకీయం చేయొచ్చని అని వాళ్ల ఆలోచన. ఎడ్యుకేషన్ దగ్గర రాజకీయం వద్దు అని నేను మస్తు సార్లు చెపుతున్నాను. అగో ఆయనైతే (శ్రీ గంగుల కమలాకర్ గారిని ఉద్దేశించి) బీటెక్, రాంటెక్ కాలేజీలల్లో చదువుకుని వచ్చిండు. ఆయనకు నాలెడ్జ్ ఉంది. నేను ఎస్.టి బాలికల హాస్టల్లో ఎండాకాలం, వానా కాలం చదువులెక్క నాది అయింది. అయినా కూడా సమాజాన్ని చదివినాను కాబట్టి కొంచెం సమాజ జ్ఞానం, పబ్లిక్ ఇచ్చిన జ్ఞానంతోటి ఈ స్థాయిలోకి వచ్చాను సార్.

ప్రశ్న నెం.724 (4)

కామారెడ్డి జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధి

శ్రీ కె.మదన్ మోహన్ రావు, ఎం.ఎల్.ఏ.:- గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం రిజర్వాయర్‌ను ఎకో–టూరిజం, జల ఆధారిత వినోదాత్మక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వము వద్ద ఏదేని ప్రణాళికలు వున్నాయా;

ఆ) చారిత్రాత్మక సాంస్కృతిక గుర్తింపు వున్న లింగంపేట గ్రామంలోని ప్రాచీన మెట్లబావి అయిననాగన్నబావిని పునరుద్ధరించి, పరిరక్షించాలనే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా;

ఇ) అయితే, ఆ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ పర్యాటక, సాంస్కృతిక శాఖామంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు)

అ) లేదండీ. అయితే, ఈ అంశం ప్రభుత్వ చురుకైన పరిశీలనలో వుంది.

ఆ) సదరు స్థలం తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖకు చెందిన పరిరక్షక స్మారకం కాదు. అయితే, సదరు స్థలం ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని దాని అభివృద్ధి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఇ) ప్రాసెస్‌లో వుంది.

శ్రీ కె. మదన్ మోహన్ రావు:- అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. నా ఎల్లారెడ్డి నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ పుణ్యక్షేత్రాలు, పర్యాటక అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. టూరిజం గురించి మనం మాట్లాడటం జరిగింది. ప్రపంచ యావరేజ్ టూరిజం 15 నుంచి 20 శాతం అభివృద్ధి చెందితే, ఇండియా యావరేజ్ టూరిజం 11 శాతం ఉందని నేను నా లాస్ట్ స్పీచ్‌లో చెప్పాను సార్. తెలంగాణ ఆరు శాతమే ఉండిపోయింది.

గత గవర్నమెంటులో నా ఎల్లారెడ్డి నియోజకవర్గం చాలా వెనుకబడి, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమానికి నోచుకోలేదు. పోయిన గవర్నమెంటులో పరిపాలన ఎలా జరిగిందంటే ఒక ప్రొవెర్బ్ ఉన్నది, మా గ్రామాలల్లో చెప్పుకుంటారు సార్. "జిస్ కా లాఠీ – ఉస్ కా భైంస్" అంటే ఎవరి చేతిలో కర్ర ఉంటే వానిదే రాజ్యం, వానిదే బర్రె. ఆ విధంగా గత ప్రభుత్వంలో జరిగింది.

ఎల్లారెడ్డిలో పోచారం ప్రాజెక్టు – 1916వ సంవత్సరంలో నిజాం ప్రభుత్వం మొదలుపెట్టినపుడు, it is not only Reservior, ఎల్లారెడ్డి నియోజకవర్గం నాయుడుపేట మండలంలో రిజర్వాయర్‌ను 1916వ సంవత్సరంలో మొదలుపెట్టి 1922వ సంవత్సరంలో పూర్తి చేశారు. రిజర్వాయరే కాకుండా దాని ప్రక్కన అభయారణ్యాలు ఉన్నాయి. ఆరోజు నిజాం గారు ఒక బంగ్లా., అదొక ఆర్కిటెక్చర్ వండర్. అట్లాంటి ప్రాంతాన్ని ఎటువంటి ఆదరణ లేకుండా పూర్తిగా కొలాప్స్ చేశారు. మా టూరిజం మంత్రిగారిని నేను రిక్వెస్టు చేస్తే.. ఎందుకంటే నాకు కూడా కొంత అనుభవం ఉన్నది. నేను ప్రపంచంలోని చాలా దేశాలు తిరిగాను. ఎంత అందమైన ప్రదేశాలు ఉన్నాయి. నేను ఎం.ఎల్.ఎ గా గెలిచిన తరువాత మా ప్రాంతం గురించి చెపుతున్నాను. మా ప్రాంతం వెనుకబడలేదు. మనల్ని వెనుకేశారు. మా మంత్రిగారు కూడా వచ్చి చూశారు. ప్రత్యేకంగా బోట్లు ఏర్పాటు చేసి మంత్రిగారికి చూపించాము. తొమ్మిది ఎకరాలు అందమైన ఐలాండు అక్కడ ఉన్నది సార్. The first Reservior in Aleru, 2.2.. its not only reservior Sir. ట్రెక్కింగ్ అనేది బ్యూటిఫుల్ టూరిజం. పోయిన గవర్నమెంటులో చాలా అభివృద్ధి చేశామని మాట్లాడుతున్నారు కదా సార్. ఎక్కడ అభివృద్ధి జరిగింది సార్? 9 ఎకరాల ఐలాండు ఉన్నది, నేను ఎక్కడా చూడలేదు సార్, అలాంటి ఐలాండ్‌ని.

11.00 ఉ. పర్యాటక మంత్రిగారు కూడా ఈ మధ్య అక్కడికి వచ్చారు సార్. వారికి స్పెషల్‌గా బోట్ ఏర్పాటుచేసి, ఆ ప్రాంతమంతా చూపించాము. It's not only reservoir Sir. ట్రెక్కింగ్ అనేది beautiful tourism. గత ప్రభుత్వంలో చాలా డెవలప్ చేశామని మాట్లాడుతున్నారు గాని, ఎక్కడ డెవలప్ అయింది సార్? అక్కడ 9 ఎకరాల్లో island ఉన్నది, అంత అద్భుతమైన ప్రాంతం నేనెక్కడా చూడలేదు. కాబట్టి ఆ ప్రాంతాన్ని ఈ గవర్నమెంట్‌లో దయచేసి మా పోచారం ప్రాజెక్టును Eco-Tourismగా, not only boating, fishing, trecking Sir. మంచి wild dogs ఉన్నాయి సార్. ఆ రోజు నిజాంగారు పోచారం ప్రాంతాన్ని ఒక అభయారణ్యంగా, ఒక వండర్ అనిపించేలా నిర్వహించారు. దాన్ని సఫారిగా కూడా

చేయాలి సార్. కర్నాటకలో ఆనాడు ఇందిరా గాంధీగారు Lion Reserve, Tiger Reserve గా చేశారు. కబినీ ఉంది. అక్కడికి నేను కూడా మొన్న పోయి వచ్చాను. మన దగ్గర తెలంగాణలో ఎంత బ్యూటిఫుల్‌గా ఉంది? I am requesting Sir. దయచేసి ముఖ్యమంత్రిగారిని, పర్యాటక శాఖ మంత్రిగారిని స్పెషల్‌గా కోరుతున్నాను. గత ప్రభుత్వంలో మమ్మల్ని ఎటూ పట్టించుకోలేదు. బాగా వెనకేశారు. కనీసం ఇప్పుడన్నా ఏదైనా చేయాలని కోరుతున్నాను. కాటేజీలను నిర్మించడానికి కూడా అవకాశం ఉంది. డెస్టినేషన్ వెడ్డింగ్‌కి ఉదయ్‌పూర్‌కి ఎందుకు పోవాలి సార్? అక్కడిదాకా ఎందుకు పోవాలి? 9 ఎకరాల్లో, 2 టిఎంసీల చక్కటి island ఉన్నది మన దగ్గర. డెస్టినేషన్ వెడ్డింగ్స్ అక్కడ కూడా చేసుకోవచ్చు. So, I am requesting.

తరువాత లింగంపేట మండలం. నాగన్న బావి. మినిస్టర్‌గారు కూడా వచ్చారు. This is the amazing step-well Sir. ఆరోజు లింగంపేట గ్రామాన్ని పాపన్నపేట వెంకటనర్సింహా రెడ్డి, లింగమాయమ్మ గార్లు దీనిని నిర్మించారు. ఈ బావిని మొన్న నేను ఎమ్మెల్యే అయిన తరువాత కలెక్టర్‌గారిని కలిసి Infosys Foundation నుండి స్పెషల్ ఫండ్ తీసుకొచ్చి దీన్ని మొత్తం ఈ రోజు డెవలప్ చేశాం సార్. 46 మీటర్ల పొడవు, 26 మీటర్ల వెడల్పు, 12 మీటర్ల లోతు ఉంటుంది. ఆరోజుల్లోనే రూమ్స్ కట్టారు అక్కడ. 200 సంవత్సరాల క్రిందటనే మెడిటేషన్ సెంటర్ లాగా రూమ్స్ కట్టారు. ఆరోజుల్లో హోటల్స్ లేవు. కాశీకి పోవాలనా, పుణ్యక్షేత్రాలకు పోవాలన్నా పాదాచారుల కొరకు Multi-purpose బావిగా దాన్ని ఏర్పాటుచేసి, లోపల మెడిటేషన్ సెంటర్ కూడా పెట్టి, మొత్తం ఐదు అంతస్తులుగా నిర్మించారు. నేను ఎమ్మెల్యే అయిన తరువాత , గత 8 నెలలుగా 200 ట్రక్కుల చెత్తను తొలగించడం జరిగింది. మంత్రిగారు కూడా వచ్చి చూశారు. లోపల రాతి నిర్మాణం చూస్తే, it is a wonder Sir. క్రేన్స్ లేవు, ఏమీ లేవు. అంత beautiful structureను 100 మీటర్ల లోతులోకి వెళ్లి, ఎలా నిర్మించారని మంత్రిగారు కూడా అన్నారు. దయచేసి మీ ద్వారా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. మాది వెనుకబడ్డ ప్రాంతం. టూరిజం గురించి మాకు కొంత ఫండ్స్ కేటాయిస్తే కాటేజీలను నిర్మించి, ఈ ప్రాంతాన్ని డెవలప్ చేసుకుంటామని నేను అడుగుతా ఉన్నాను సార్.

మూడవది-త్రిలింగేశ్వర స్వామి. ఇది తాండూరు గ్రామం, నాయుడుపేటలో ఉంది. 900 సంవత్సరాల క్రితం ఆ నాడు చాళుక్యుల చేత నిర్మించబడింది. గత ప్రభుత్వంలో కాకతీయులు అని మాట్లాడేవాళ్లు. మరి అదే కాలంలో నిర్మించబడిన వండర్స్ ఉన్నాయి ఇక్కడ. Sun-light phenomina Sir. సూర్యకాంతి ప్రభావం ప్రతి రోజూ east లో వచ్చే కాంతి, సాయంత్రం వరకు, అక్కడ మూడు లింగాలుంటాయి. ఆ లింగాల మీద డైరెక్ట్‌గా సన్ లైట్ పడుతుంది. It is amazing Sir. ఇప్పటికీ అర్థమయితలేదు సార్. మధ్యాహ్నం 12 గంటలకి సూర్యకాంతి మధ్య భాగంలో పడుతుంది, సాయంత్రం 6 గంటలకి సూర్యుడు అస్తమించినా కూడా, ఆ కాంతి, కిరణాలు ఆ లింగం మీద 150 మీటర్ల మేరకు ప్రసరిస్తుంటాయి.

మనం ఎక్కడికో న్యూజిలాండ్‌కి పోతాం, ఆస్ట్రేలియాకి పోతుంటాం. అక్కడ ఉండే చిన్న చిన్న లేక్స్ చూస్తుంటాం. మా ప్రాంతంలో Sun ray wonder అని చెప్పదగిన ప్రాంతం ఉంది. ఒక ప్రత్యేకించిన రోజున సూర్యరశ్మి వస్తుంది. మొత్తం ఒక లైట్‌లాగా, మ్యాజిక్ లాగా వస్తుంది. దయచేసి దీన్ని డెవలప్ చేయాలని కోరుకుంటున్నాను. మరొక విషయం, Alignment with famous temples. 78 లాంగిట్యూడ్‌లో ఈ ప్రాంతంలో ఒక టెంపుల్ ఉంది సార్. దాని పక్కనుండి మంజీరా రివర్ వెళుతుంది. ఒక లింగం లాగా, river flows like a Lingam shape Sir. ఇంత బ్యూటిఫుల్ ప్లేస్ ఉంది. మా దగ్గర వీరన్న గుట్ట అని 4000 సంవత్సరాల క్రితం గీయబడిన పెయింటింగ్స్ ఉన్నాయి సార్. నేను పర్సనల్‌గా ఆ పెయింటింగ్స్‌ని చూశాను. గత పదిసంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతం మొత్తం పట్టించుకోలేదు. ఈ సారైనా దయచేసి పట్టించుకోవాలని కోరుతున్నాను. తరువాత నంది విగ్రహం, కాలభైరవ స్వామి. ఈ ప్రాంతంలో కాలభైరవ స్వామి గురించి తెలవని వాళ్లు ఎవరూ లేరు. దీనిని దక్షిణ కాశీ అంటారు. ఎందరో ముఖ్యమంత్రులు వచ్చి వెళ్లారు. మీరు కూడా మంచి భక్తులు, నాకు తెలుసు.

వైద్యారోగ్య శాఖ మంత్రిగారు కూడా మంచి భక్తులు. కాని, గతంలో బంగారు తెలంగాణ అని చెప్పారు, కాని ఈ కాలభైరవ స్వామి దేవాలయం దగ్గర మహిళలకు బాత్‌రూంలు లేవు. కనుక నేను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోరుతున్నాను. నా చిన్నప్పుడు ఆ ప్రాంతంలో కాలికి రబ్బరు చెప్పులు వేసుకుని, తిరిగాను. కొబ్బరిముక్కల ప్రసాదం తిని పెరిగాను. ఆ స్వామి దయవలన ఈరోజు నేనిలా, మీ ముందు నిలబడి, మాట్లాడగలుగుతున్నాను సార్. మరి మీరు కూడా భక్తులు. దయచేసి ఈ అద్భుత ప్రదేశాన్ని, వేల సంవత్సరాల క్రితం నిర్మించబడిన దేవాలయాన్ని, ఎంత మహిమ అంటే సార్, ఆ విగ్రహం ముందు నిలబడితే మీకొక positive energetic vibration కలుగుతుంది. గత ప్రభుత్వంలో ఎవరూ కూడా దీనిని పట్టించుకోలేదు. కాలభైరవ స్వామి విగ్రహం గొప్ప శిల్ప కళా నైపుణ్యంతో కూడా ఉంటుంది. I beg you Sir. Please consider this. మా దేవాదాయ శాఖ మంత్రిగారిని కూడా నేను అడిగినప్పుడు, వారు కూడా నాకు మంచి పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చారు సార్. ముఖ్యమంత్రిగారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తాను. దయచేసి మీరు కూడా మాట్లాడాలని కోరుకుంటూ, దీనితోపాటు దక్షిణ కాశీగా వెలుగొందుతున్న సంతాయిపేట దేవాలయం. ఒకప్పుడు ఈ ప్రాంతంలో ఏనుగుల సంత ఉండేది. ఏనుగుల ద్వారా ఉక్కు అమ్మకాలు జరిపించేవాళ్లు. పాండవులు ఈ ప్రాంతానికి వచ్చినట్లు కూడాచెబుతుంటారు. ప్రతి శివరాత్రి సందర్భంగా రెండు లక్షల మంది భక్తులు వస్తుంటారిక్కడికి. కాని ఎలాంటి వసతులు లేవు. ఎంత ఘోరం అంటే, కనీసం ఒక బాత్‌రూం కూడా లేదు. అది కూడా ఏర్పాటుచేయాలని మీ ద్వారా దేవాదాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే మా పర్యాటక శాఖ మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. Special Tourism Areas అని ఒక మ్యాప్ తయారుచేశారు. ఆ మ్యాప్‌లో కొన్ని నియోజక వర్గాల పేర్లను చేర్చడం జరిగింది. ఆ సర్క్యూట్‌లో మా నియోజకవర్గంలో ఉన్న కాలభైరవ స్వామి మరియు త్రిలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఈ Special Tourism Areas లో add చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో పర్యాటక రంగాన్ని టోటల్‌గా పక్కకు పెట్టారు. కొన్ని దేశాలు సింగపూర్‌గాని, న్యూజిలాండ్,ఆస్ట్రేలియాగాని total economy ఈ పర్యాటకం మీదనే బతుకుతున్నాయి. అలాగే తెలంగాణలో కూడా మంచి ప్రదేశాలున్నాయి. దయచేసి వాటిని అభివృద్ధి చేయాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను థాంక్యూ.

డా. పాల్వాయి హరీష్ బాబు:- ధన్యవాదాలు అధ్యక్షా. మొదటిసారి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో టూరిజం పాలసీని కూడా తీసుకువచ్చారు. మంత్రివర్యులకి ప్రత్యేక ధన్యవాదాలు. కాని టూరిజంని మనం ఇండస్ట్రీగా గుర్తించి, ప్రైవేట్ పెట్టుబడులను మనం ఆకర్షించగలిగితేనే ఈ పర్యాటక రంగం మనకు అక్కరకొస్తుంది. ఇవ్వాళ నిరుద్యోగిత తాండవిస్తున్న ఈ తరుణంలో మనకు టూరిజం ద్వారా మనకు ఉపాధి దొరుకుతుందనేది మనందరం అంగీకరించవలసిన విషయం. కాబట్టి ఈ ప్రైవేట్ పెట్టుబడులను ఎలా ఆకర్షించాలి అనేది మీరు మొన్న టూరిజం పాలసీలో చెప్పారు గాని, దాన్ని గ్రౌండ్ లెవెల్‌కి తీసుకువెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రత్యేకంగా నేను మా జిల్లా గురించి అడగదలచుకున్నాను, ఎందుకంటే మాది చాలా వెనుకబడిన జిల్లా,ఆదివాసుల జిల్లా. Huge forest potential ఉన్న జిల్లా. కాని మాకు నామమాత్రంగా కూడా ఉపాధి దొరకడం లేదు, ఈ పర్యాటక రంగం నుండి. కాబట్టి huge potential ఉంది, దాన్ని exploit చేయాల్సిన అవసరం ఉంది. మా పక్కనే మహారాష్ట్ర ఉంది. మాకు, మహారాష్ట్రకు సారూప్యత ఉంటుంది, సామీప్యత ఉంటుంది. Same demography, same culture and same forest eco-system ఉంటుంది. వాళ్లేమో తాడోబా టైగర్ రిజర్వ్ అని చంద్రాపూర్-గడ్చిరోల్ జిల్లాలో పెట్లుకుంటే, ఇవ్వాళ ప్రతి వారాంతం హైదరాబాద్ నుండి వందలాది మంది తాడోబా టైగర్ రిజర్వ్‌కి పోయి, forest tourism ని వాళ్లు exploit చేస్తున్నారు.

11.10 ఉ. చాలా మంది గిరిజనులు అక్కడ గైడ్స్‌గా పనిచేయడం వల్ల ఉపాధిని పొందుతున్నారు. Forest villas కూడా ఏర్పడ్డాయి. ఇంటీరియర్ ఫారెస్ట్‌లో Forest villas, hotels, restaurants, general safaris ఏర్పడి

బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. మా ప్రక్కనే ఉన్న మహారాష్ట్రలో బీజేపి ప్రభుత్వం ఉన్నందున జనరల్ సఫారీని అక్కడి ఎమ్మెల్యేలతో మాట్లాడి ఇప్పించాలని మాకు ఎంతోమంది పైరవీలు చేస్తూంటారు. ఆ అవకాశం మనం ఎందుకు అందిపుచ్చుకోవద్దనేది నా ప్రశ్న? టూరిజం పొటెన్షియల్ వల్ల ఉపాధి మరియు స్థానిక వ్యాపారాలు పెరిగే అవకాశాలున్నందున ఆ వైపుగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా రూరల్ టూరిజం కూడా ముఖ్యమైనదే కాబట్టి, మంత్రిగారికి నేను తెలియజేసేదేమంటే ఫారెస్ట్ టూరిజంతోపాటు, రూరల్ టూరిజంను కూడా మనం ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. గిరిజనుల జీవనశైలి గురించి చాలా మంది తెలుసుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు కాబట్టి, వారికి మనం Avenues కల్పించవలసిన అవసరం ఉంది. అదే విధంగా మా జిల్లాలో ఉన్న చింతల మదర వాటర్ ఫాల్స్, ఉల్లిపిట్ట, మిట్టే, దుదారి, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ రోడ్డు ప్రక్కన బ్రహ్మాండమైన నీటి వనరులతో అడా ప్రాజెక్టు కూడి ఉంది. అక్కడ బ్యాక్‌వాటర్‌తో గయాకింగ్, వాటర్ స్పోర్ట్స్ వంటివి ఉంటాయి. మీ నియోజకవర్గంలోనే దరూర్ మండలంలో కొండా విశ్వేశ్వర రెడ్డి ఎంపీగారి చొరవతో వాటర్ బోట్ యాక్టివిటీస్ కోసం వారాంతపు సెలవుదినాలైన శని, ఆదివారాల్లో ఎంతో మంది పర్యాటకులు రావడం వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. మొన్న నేను వెళ్లి చూసి రావడం జరిగింది. అటువంటి దానిని మనం కూడా రిప్లికేట్ చేసే విషయంలో గౌరవ మంత్రిగారు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గతంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హరిత బడ్జెట్ హోటల్ నిర్మాణానికి నిధులు సరిపోక మధ్యలోనే ఆగిపోయినందున మరొక రూ.8 కోట్లు నిధులు మంజూరు చేసి దానిని పూర్తి చేయాలని, మాకు గిరిజన జిల్లాలో ఆర్ & బి గెస్ట్‌హౌజ్ కూడా లేనందున ఆ లోటును కూడా తీర్చినవారవుతారని విజ్ఞప్తి చేస్తున్నాను.

మా దగ్గర సిర్పూర్‌లో ప్రాణహిత పరివాహక ప్రాంతం జీవ వైవిధ్యానికి పెట్టని కోట. కాబట్టి, పాలరాపు గుట్టలో అంతరించిపోయిన లాంగ్‌బిల్డ్ వల్చర్స్‌ని చూడడానికి ఎక్కడెక్కడి నుండో వస్తున్న పర్యాటకులకు స్టే చేయడానికి వసతులు లేవన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. సిద్ధేశ్వరమ్మగుట్ట, కంకాళమ్మ గుట్ట వంటి చాలా పర్యాటక ప్రదేశాలున్నందున జిల్లాల వారీగా రివ్యూ మీటింగ్స్‌ను కండక్ట్ చేసి మేమందరం మా సలహాలు, సూచనలు ఇచ్చి సపోర్ట్ చేస్తామని, వాటిని అమలు చేయాలని, పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం లేదా మొత్తం ప్రైవేటు ద్వారా అయినా కూడా చేస్తే ఉపాధి అవకాశాలకు ఆస్కారం ఏర్పడుతుందని మీద్వారా తెలియజేస్తూ, సెలవు తీసుకుంటూ, ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ జూపల్లి కృష్ణారావు(గౌరవ మద్యనిషేధ మరియు ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):- అధ్యక్షా, పోచారం, నాగిరెడ్డిపల్లి మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అంశానికి సంబంధించి, నాగన్న బావి దగ్గరికి నేను స్వయంగా వెళ్లి చూడడం జరిగింది. వాస్తవానికి అది చాలా అద్భుతమైన ప్రాంతం. వందల సంవత్సరాల క్రితం ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే గొప్పగా పర్యాటకులను ఆకర్షించేది. పోచారం రిజర్వాయర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో ఈ మధ్యనే టూరిజం పాలసీని తీసుకురావడం జరిగింది. పోచారం, నాగిరెడ్డి పల్లికి సంబంధించి Basic infrastructure like access road, parking, rest rooms, boating, trekking, signages, children play equipment వీటన్నింటి ఏర్పాటు కోసం నిధులను మంజూరు చేయడానికి సంబంధించిన ఫైల్ ప్రాసెస్‌లో ఉంది.

అదేవిధంగా నాగన్న బావికి సంబంధించి కూడా Food court, lighting and ceiling Arrangements కోసం ఫైల్ ప్రాసెస్‌లో ఉంది, త్వరలోనే నిధులు మంజూరవుతాయి. పోచారంలో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ క్రింద ఎకో టూరిజం శాంక్చురీ ఉన్న దానిని టిఎస్‌ఎఫ్‌డిసీ ద్వారా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని కూడా చేస్తాము. ఈ ప్రాంతాల్లో

ఎక్కడెక్కడ దేవాలయాలు ఉన్నా ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని కూడా చేస్తున్నాము. గత పది సంవత్సరాల నుండి వాస్తవానికి టూరిజం పాలసీలు లేవు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈరోజు ఉన్న నిరుద్యోగ పరిస్థితిల్లో టూరిజం డెవలప్‌మెంటును పెద్ద ఎత్తున చేయవలసిన అవసరం ఉన్నందున శాసనసభలో చర్చించి, కేబినెట్ ఆమోదాన్ని పొందడం జరిగింది. ప్రభుత్వ పెట్టుబడులతోపాటు, ప్రైవేటు రంగాన్ని కూడా ఆకర్షించే విధంగా చేసినప్పుడే పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తే టూరిజమ్‌ను అభివృద్ధి చేయగలుగుతాము. గతంలో ఒక పాలసీ లేని కారణంగా ఈ విషయంలో చాలా నిర్లిప్తతతో ఉంది. ఖచ్చితంగా ప్రభుత్వ పరంగా పెద్ద ఎత్తున దీనిని ప్రమోట్ చేసే కార్యక్రమం చేసి రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని అంతర్జాతీయ పర్యాటకులను రప్పించే పద్ధతిలో త్వరలోనే Shortly we are going to do this in a big way even by attracting the investors and also the tourists. టూరిజం డిపార్ట్‌మెంట్ ద్వారా, ఫారెస్ట్ ద్వారా, ఎండోమెంట్ ద్వారా టెంపుల్ టూరిజం, మెడికల్ డిపార్ట్‌మెంట్ ద్వారా మెడికల్ టూరిజం వీటన్నింటిని కలగలిపే పాలసీ తీసుకురావడం జరిగింది. తప్పకుండా మీ ఆశలు నెరవేరేటటువంటి తరుణం ఆసన్నమైంది.

అదేవిధంగా, గౌరవ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబుగారు వారి నియోజకవర్గానికి సంబంధించి ఇంతకు ముందు మాట్లాడినట్లుగా, నీ, నా అనే తారతమ్యం లేకుండా ఎక్కడెక్కడైతే రాష్ట్రంలో టూరిజాన్ని ప్రమోట్ చేయడం కోసం ఎన్ని రకాల అవకాశాలుంటే అన్నింటిని కూడా సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తూ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడే విధంగా ముందుకు వెళ్లే కార్యక్రమం చేస్తున్నాము. స్వయంగా ప్రతి జిల్లాకు కూడా మేము వస్తాము. నిన్న కూడా ముడుమల్‌కు కూడా వెళ్లడం జరిగింది. అది 4000 సంవత్సరాల క్రితం నుండి ఉన్న నిలువురాళ్లకు ఈ మధ్యనే యునెస్కోవారు తాత్కాలిక గుర్తింపు ఇవ్వడం జరిగింది. This is a big achievement అని చెప్పవచ్చు. శాశ్వత గుర్తింపు వస్తే ఎట్లైతే మనం రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి చేసుకున్న విధంగా కేంద్ర ప్రభుత్వ ప్రోద్బలంతో ఇవన్ని కూడా We are exploiting all the possibilities for promotion of tourism in the entire state irrespective of the Parties and other things. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ(గౌరవ పర్యావరణం మరియు అడవులు, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు):- అధ్యక్షా, సోదరులు మదన్‌మోహన్ రావుగారు మాట్లాడిన దానిలో కొన్ని దేవాలయాల్లో సరైన సదుపాయాలు లేనందున వచ్చిన భక్తులు కష్టపడుతున్నారని, అభివృద్ధి చేయడానికి నిధులు కావాలని వారు కోరుతూ, రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అధికారులను ఆదేశించి వీలైనంత తొందరలో ఆ సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 981, శ్రీ పైడి రాకేష్ రెడ్డి..

PROMOTION OF TEMPLE TOURISM AND ECO-TOURISM

LAQ No.981 (5)
Sri Paidi Rakesh Reddy, MLA

QUESTION

Will the Minister For Tourism & Culture be pleased to state:

(a)whether it is a fact that the Government is contemplating to promote Temple and Back Water Tourism and Eco-Tourism prestigiously in the State;

(b)If so, whether the Government will protect and preserve ancient temples in submergence villages under Sri Ram Sagar Project in Nandipet Mandal of Armoor Constituency;

(c)whether there are any proposals with the Government to promote temple Tourism as well as Eco-Tourism and boating facility under "Sri Ram Sagar Project along the Godavari river;

(d)if so, the steps to be taken in this regard?

ANSWER

Minister For Tourism & Culture And Archaeology (Sri Jupally Krishna Rao)

(a)Yes Sir.

Proposed for Temple Tourism.

The Telangana Forest Department is promoting Eco-Tourism in the State.

(b) No such proposal.

(c) No sir, for Temple tourism.

Yes Sir, for Eco Tourism.

(d) the Government has handed over the land through Irrigation Department to an extent of 1.20 acres in Sy.No. 618 at Ummeda Village near to the SRSP and 3.00 acres in Sy.No. 71 at Jalalpur to the Telangana Forest Development Corporation (TGFDC) to take up the Eco-Tourism developmental activities by the TGFDC. Further necessary developmental works will be taken up by the TGFDC.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. దేశంలోనే తెలంగాణ టెంపుల్ టూరిజంను మొదటి స్థానానికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చెప్పడం నేను పత్రికల్లో చదివాను. ముఖ్యంగా ఇవి మా ఉత్తర తెలంగాణకు తప్పని సరిగా అవసరం ఉంది. ఈ మధ్యనే ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కుంభమేళా ద్వారా సుమారు రూ.3 లక్షల కోట్లు టెంపుల్ టూరిజం ద్వారా ఆదాయం ఆర్జించిన విధానం ఈ దేశానికే ఆదర్శంగా ఉంది. మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ మా ఆర్మూర్ ప్రాంతంలో నిరుద్యోగం, పేదరికం ఎక్కువగా ఉంది. ఈ విషయాన్ని దక్షిణ తెలంగాణ సీనియర్ మంత్రులు వినాల్సిందిగా కోరుతున్నాను. సుమారు 8 లక్షల మంది బీడీ కార్మికులు టూరిజానికి కనెక్ట్ అయి ఉన్నారు. 10 లక్షల మంది మైగ్రెంట్స్ ఉన్నారు. ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక విదేశాలకు వెళుతున్నారు.

11.20 ఉ. దక్షిణ తెలంగాణలో పదవ తరగతి విద్యార్థులు 21% మంది, ఉత్తర తెలంగాణలో 40 శాతం మంది డ్రాపౌట్స్ అవుతున్నారు. మరీ ముఖ్యంగా ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న వారు 60 శాతం వరకు డ్రాపౌట్స్ ఉన్నారు. వీరికి చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు కావడం, బీడీ కార్మికులుగా వృత్తిని ఎన్నుకోవడం వల్ల చిన్న వయస్సులోనే మృత్యువాత పడుతున్నారు. దీనికి మా ప్రాంతంలో సుమారు 30, 40 గ్రామాలు కాకుండా, బాసర, నిర్మల్, ఆదిలాబాద్, ఆదిలాబాద్‌లో ఫారెస్ట్ టూరిజం గాని, దేశంలోనే అత్యున్నతమైన దేవాలయం బాసరను అభివృద్ధి చేయడం వలన వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. ముఖ్యంగా మా దగ్గర శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ దగ్గర, శ్రీరాం సాగర్, సిహెచ్ కొండూరు వంటి ప్రాంతాల్లో ఫేమస్ టెంపుల్స్ ఉన్నాయి.

ఒకవేళ ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి ఇప్పటికి కూడా ఒక రకమైన కశ్మీర్‌లాగా ఉండే అక్కడ టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే మా ప్రాంతంలోని గాదెపల్లి, చిన్నాపూర్, చిన్నయానము వంటి ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. కానీ వాటికి ప్రభుత్వం ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. మా ఆర్మూర్ ప్రాంతంలో సిద్దులగుట్ట అనే ఫేమస్ టెంపుల్ ఉంటుంది. గత సంవత్సరం దేవాదాయ శాఖ మంత్రి గారిని కొన్ని కోట్లు కేటాయించాలని అడిగాము కానీ, ఇంతవరకు ఎటువంటి స్పందన లేదు. టూరిజం అభివృద్ధి చెందాలంటే ఎయిర్‌పోర్టు, రిసార్ట్స్ వంటివి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

ఉత్తర తెలంగాణలో సుమారు పది లక్షల మంది migrants ఉన్నారు. ఈ టూరిజం అభివృద్ధి చెందాలంటే జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్ట్ కావాలని కోరడం జరిగింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సర్వే కావచ్చు, ఇంకా మిగతా క్లియరెన్స్‌లు రాగానే చర్యలు తీసుకుంటామని గౌరవనీయ కేంద్ర మంత్రివర్యులు చెప్పారు. ఇప్పుడు చిన్న సబ్‌మిషన్ ఉంది అధ్యక్షా. ఈ మధ్య నా నియోజకవర్గంలో కాంగ్రెస్ వాళ్ళు ఏం తెచ్చారని అడుగుతున్నారు. ఎక్కడికి పోతే అక్కడ ఏం తెచ్చావని అడుగుతున్నారు. ప్రభుత్వం ఏం ఇచ్చిందని, నేను ఏం తీసుకోపోలేదు అధ్యక్షా. ప్రతి ఊరికి పోతే ఎమ్మెల్యే ఏం తెచ్చిండు, ఎమ్మెల్యే ఏం తెచ్చిండని అంటున్నారు అధ్యక్షా. ప్రభుత్వం ఇచ్చింది ఏంది, నేను తీసుకుపోనిది ఏంది? గౌరవనీయ రవాణా శాఖామంత్రి గారూ .. నేను ఏం అంటున్నానంటే, అభివృద్ధి లేదు, అవమానం మీరే చేస్తారు. నేను ఏం అంటున్నానంటే, రూ. 1లక్ష 58 వేల కోట్ల అప్పు అయితే, నాకు రూ. 90 లక్షలు ఇచ్చారు అధ్యక్షా.

సంవత్సరం లోపల గౌరవనీయ ముఖ్యమంత్రి గారు రూ.1లక్ష 58 వేల కోట్ల అప్పు అయితే నాకు రూ.90 లక్షలు ఇచ్చారు. తమ ద్వారా ఒక విషయం అడుగుతున్నాను అధ్యక్షా. నాకు రూ.90 లక్షలు ఇచ్చి.., అధ్యక్షా మీరు డైవర్ట్ చేయకండి. గంటలకు గంటలు వాళ్ళను వీళ్ళు విమర్శించుకుంటున్నారు కానీ, నేను ఎవరిని అవమానించడం లేదు. ఒక్క నిమిషం ఒక్కటి చెప్పనివ్వండి. నేను ఏం అంటున్నానంటే, రూ. 90 లక్షలు నాకిచ్చి..,

మిస్టర్ స్పీకర్:- రాకేష్ రెడ్డి గారూ, జీరో అవర్‌లో మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- ఒక్కటే నిమిషం అధ్యక్షా, ఈ వేదిక ద్వారా ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు చెప్పాలని అనుకుంటున్నాను. ఏం ఇచ్చారు, ఇప్పుడు ప్రభుత్వం నాకేం ఇచ్చింది? ఈ ప్రభుత్వం నుండి నేను ఏం తీసుకోపోలేదు. కొడంగల్‌కు వెయ్యి కోట్ల రూపాయలు తీసుకెళ్ళారు. భవిష్యత్ తరాలకు నేను ఏం చెప్పాలి? ఈ శాసనసభలో ఉన్నందుకు నేను అవమానంగా ఫీల్ అవుతున్నాను అధ్యక్షా. మాకు కూడా వెయ్యి కోట్ల రూపాయలు అప్పు తీసుకురండి. మాకే కాదు తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలకు ప్రతి ఎమ్మెల్యేకి వెయ్యి కోట్ల రూపాయల చొప్పున తెచ్చి ఇవ్వమనండి.

(ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

"అప్పుకు అప్పు, అల్లుడికి ఒక పంచె" ఇది తెలంగాణ సామెత అధ్యక్షా. రూ.90 లక్షలు మాకు, రూ.వెయ్యి కోట్లు మీకు ఎన్ని రోజులు ఈ వ్యత్యాసం. నేను ఏం అంటున్నా అధ్యక్షా. ఏ పార్టీ లేదు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ 119 నియోజకవర్గాలకు ప్రతి ఎమ్మెల్యేకి వెయ్యికోట్లు రూపాయల చొప్పున ఇవ్వండి అధ్యక్షా ..

(అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు టూరిజానికి సంబంధించి ప్రశ్న వేయడం జరిగింది. వారు నిరాశానిస్పృహలకు లోనుకావాల్సిన అవసరం లేదు. ఇంతకు ముందే చెప్పాను గడిచిన 10 సంవత్సరాల నుండి పాలసీ లేని కారణంగా, ఇన్వెస్ట్‌మెంట్ రాని కారణంగా ఏది అభివృద్ధి కాలేదనే మాటా వాస్తవం. ఈ మధ్య కాలంలో శాసనసభలో పాలసీపై చర్చించడం జరిగింది. పాలసీ క్యాబినెట్‌లో ఆమోదం పొందడం జరిగింది. తప్పకుండా వారు ఏదైతే అడిగారో శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ రిజర్వాయర్‌కు సంబంధించి స్పెషల్ క్యాబినెట్‌ను పెట్టడం జరిగింది. పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాల్లో టూరిజానికి అభివృద్ధి పనులు జరుగుతాయి. మీరు అడిగిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఇదివరకే మీ ప్రాంతానికి సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుండి టూరిజం డిపార్ట్‌మెంట్‌కు ల్యాండ్ కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇంకొక 3 ఎకరాలు ట్రాన్స్‌ఫర్ చేసి పొజిషన్ కూడా తీసుకోవడం జరిగింది. మరో 18 ఎకరాలు ట్రన్స్‌ఫర్ చేసే ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా అన్ని రకాలుగా Water development, sports development, Temple Tourism, Eco-Tourism, Medical Tourism, Tourism Department వంటి వాటిని అభివృద్ధి చేయాల్సిన మాట వాస్తవమే మీరు నిరాశా నిస్పృహలకు లోను కాకుండా మీ కోసం కాదు, నా కోసం కాదు నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ఆదాయం పెంచడం కోసం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఇవన్నీ జరిగి తిరుతాయి. మీరే మీ కళ్ళతో చూస్తారని ఈ వేదిక ద్వారా వారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

వేరే అంశాలుంటే వేరే రూపంలో రావాలి. ఏం ఇచ్చారు? ఏం తీసుకుపోయారంటే ఆ అంశానికి చెప్పే శక్తి ఉంది కాని, నేను రాజకీయం చేయదలచుకోలేదు. కాబట్టి, మిమల్ని మీరు ప్రశ్నించుకుంటే బాగుంటుంది. తెచ్చేటివి చాలా ఉన్నాయి. ఒకసారి కాదు, పదిసార్లు చెప్పడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో రాష్ట్రాన్ని పాలించిన వారు రాష్ట్రంలో అప్పుల కుప్ప చేసి చిప్ప చేతికి ఇచ్చి వెళ్ళడం జరిగింది. వాటిని సవరిస్తూ, ఆదాయం పెంచే కార్యక్రమం చేస్తున్నాము. టూరిజం డెవలప్‌మెంట్‌లో భాగంగా Private and Public Partnership కు పెద్దపీట వేసే కార్యక్రమం చేస్తున్నాము, ఎందుకంటే గవర్నమెంట్ ఇన్వెస్ట్‌మెంట్ చేయలేదు. Like any other industry, Tourism Department is also as good as industry కాబట్టి, development చేసే కార్యక్రమం చేస్తాము. Temple Tourism, Eco-Tourism, Medical Tourism, Tourism Department ..ఈ అన్ని రంగాల్లో, అన్ని నియోజకవర్గాలను సముచితంగా గౌరవించి అభివృద్ధి చేసే కార్యక్రమం చేస్తామని తెలుపుతున్నాను.

MR. SPEAKER:- Remaining Questions are deemed to have been answered. Question Hour is over. Now, I will take up Zero Hour. ప్రశాంత్‌రెడ్డి గారూ...

LAQ.No.848 (6)

Dr. Kavvampally Satyanarayana, MLA

CONSTRUCTION OF HIGH LEVEL BRIDGE IN SHANKARAPATNAM MANDAL

Will the Minister for Roads & Buildings be pleased to state:

a) whether it has been brought to the notice of the Government that there is a need for construction of high level bridge from Arakandla Village to Kannapuram in Shankarapatnam Mandal of Manakondur Constituency;

b) whether the Government has noticed that the public and farmers of the nearby areas arefacing severe difficulties due to the inundation of these areas during the rains and floods, disrupting connectivity with other areas;

c) if so, the measures to be taken and the funds to be allocated by the Government for theconstruction of the said high level bridges?

HON'BLE MINISTER FOR TRANSPORT, ROADS AND BUILDINGS

(SRI KOMATI REDDY VENKAT REDDY)

a) Yes Sir, the High Level Bridge proposal at Km7/2-4 in Arakandla Village is included in the recent Flood Damage Repair proposals.

b) Yes Sir, the proposal for construction of bridge was inlcuded in FDR of 2024 and the sanction is awaited from Government of India.

c) The proposal for Construction of Bridge of 10 v of 10 mts span for an amount of Rs. 10Crores is submitted to Government of India to accord approval under FDR Grant.

LAQ.No.1036(7)

Sarvasri Akbar Uddin Owaisi, Ahmed Bin Abdullah Balala and Jaffar Hussain

G.O.s AND CIRCULARS IN GOVERNMENT WEBSITES:- Will the Minister for Information Technology, Electronics & Communications be pleased to state:).

a) the number of GOs and BROs issued by the Government, actually uploaded and kept in public domain; the details thereof;

b) whether it is a fact that the Government had promised to restore democratic governance and implement transparency in the issue of GOs, BROs and Government circulars in the state;

c) whether it is also a fact that the Government has failed to fulfil this promise by refusing to upload BROs, all the GOs and Circulars in the Government websites, including the State Government website, the GOIR (Government Order Issue Register) website, Finance Department website and other Departmental websites;

d) if so, the measures to be taken in this regard?

HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS (E-GOVERNANCE) (SRI DUDDILLA SRIDHAR BABU)

a) Number of GOs issued from 02.06.2014 to 14.03.2025

Number of GOs issued	...	199115
Number of BROs issued	...	15740
Public Domain View	....	82657

b) The Role of ITE&C Department (GOIR portal) is to facilitate in generating/reserving G.O. numbers and changing the G.O. mode (Public/ Internal) based upon the Departments' request. Every department has its own login functionality to upload their respective GOs with the mode Public or Internal.

c) As per GOIR functionality login facility has provided to all the departments to upload their respective GOs. Based on the G.O. criteria and nature of G.O. departments are uploading the Mode of G.O.

d) Yes Sir, as promised Government has provided login functionality to all the departments to upload their respective GOs and creating awareness to the department officials for taking necessary action to upload the GOs as per the manner.

LAQ.No.1009(8)

MORTGAGE OF H.M.D.A LANDS: Sarvasri Thanneeru Harish Rao, K.P. Vivekanand, Kaleru Venkatesh, and Madhavaram Krishna Rao:- Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that HMDA lands are being mortgaged for procurement of funds;

b) if so, the number of acres of lands proposed to be mortgaged and the merchant banker from whom it is planning to procure; and

c) The quantum of loans proposed to be procured;

d) The details of merchant banker selected therefor?

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (SRI A. REVANTH REDDY, HON'BLE CHIEF MINISTER)

a) The Government have accorded administrative sanction for mobilization of resources by HMDA. However, the process of monetization of assets to raise funds is not yet finalized.

b) Letter of acceptance of transaction advisor is issued on 25.02.2025, and the agency will work out the modalities including the assets suitable for monetization. As such the details of assets proposed for monetization are not yet available.

c) Proposed to procure Rs.20,000 Cr.

d) The transaction advisor cum merchant banker for this bonds issue is M/s Trust Investment Advisory Pvt. Ltd.

LAQ.No. 996 (9)

Dr. Murali Naik Bhukya, MLA

FUNDS FOR OUTER RING ROAD AROUND MAHABUBABAD TOWN:- Will the Minister for Roads and Buildings be pleased to state:

a) Whether it is a fact that Outer Ring Road around Mahabubabad was sanctioned;

b) if so, the quantum of funds allocated therefor;

c) the details thereof?

HON'BLE MINISTER FOR TRANSPORT, ROADS & BUILDINGS

(SRI KOMATI REDDY VENKAT REDDY)

a) No Sir.

b) Does not arise.

c) Does not arise.

LAQ.No.710(10)

Sri Anirudh Reddy Janampalli, MLA

SUBSIDY UNDER T-PRIDE

Will the Minister for Industries and Commerce be pleased to state:

a) the number of beneficiaries to whom subsidy was sanctioned under Telangana State Programme for Rapid Incubation of Dailt Entrepreneurs Scheme (T-PRIDE) from 2015 to 2023 in the State;

b) the quantum of total susbidy so sanctioned;

c) the number of beneficiaries therein and the amount of subsidy sanctioned to them so far;

d) the quantum of subsidy amount due till now; the time by which it will be cleared?

HON'BLE MINISTER FOR INDUSTRIES AND COMMERCE

(SRI DUDDILLA SRIDHAR BABU):-

a) 62,342 Beneficiaries sanctioned under T-PRIDE Scheme.

b) 2819.97 Crores.

c) 62,342 Beneficiaries are sanctioned under T-PRIDE Scheme of Rs.2819.97 Crores

d) Rs. 1,900.00 Crores under T-PRIDE are pending for release. Pending incentives will be cleared at the earliest.

***

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ, ఆర్మూరు నిజామాబాద్ రూరల్, మెట్‌పల్లి, జాగిత్యాల, నిర్మల్, ముథోల్, ఖానాపూర్

ఈ 8 నియోజకవర్గాల పసుపు రైతులకు సంబంధించిన విషయం. అయితే ఈ 8 నియోజకవర్గాల పసుపు రైతులు వారి పసుపు పంటను.., ఇది చాలా ముఖ్యమైన అంశం అధ్యక్షా. దయచేసి 8 నియోజకవర్గాల పసుపు రైతులు వారి పసుపు పంటను నిజామాబాద్ మార్కెట్‌లోనే నిజామాబాద్ గంజ్‌లో అమ్ముకుంటారు. అయితే ఈ సీజన్‌లో ఈ గంజ్‌లో పసుపు రైతులు మొట్టమొదట అమ్ముకున్న సందర్భంలో క్వింటాకు దాదాపు రూ.12 వేలకు అమ్ముడుపోయేది. అయితే ఇప్పుడు ఈ రోజు పసుపు ధర క్వింటాకు దాదాపు రూ.8 వేల నుండి రూ.9 వేలకు అమ్ముడుపోతోంది. రైతులు చాలా బాధ పడుతున్నారు సార్. ఇదే పసుపును మహారాష్ట్రలోని సాంగ్లి మార్కెట్‌లో అమ్మకానికి తీసుకొనిపోతే అక్కడ దాదాపు రూ.13 నుండి రూ.14 వేలకు అమ్ముడుపోతోంది. ..

11.30 ఉ. **SRI AKBARUDDIN OWAISI** (Without mike):- Sir, you have completed the Question Hour even before 11.30 AM without informing us of the same. You should have informed us about it.

HON'BLE SPEAKER:- Akbaruddin Owaisi saheb, even before starting the Question Hour, I have already told that Question Hour would be for one hour today.

SRI AKBARUDDIN OWAISI:- (Without mike): Sir, we are observing fasting. We get up and prepare for our question, and without informing us, you just complete the Question Hour even before 11.30 AM. Now, it is 11.30 AM Sir. What is this Sir? How is the House functioning Sir?

HON'BLE SPEAKER:- Akbaruddin Owaisi saheb, you please listen to me. I have informed all the Members before starting the Question Hour that today we would take up the Question Hour for one hour. We had to take up the Question Hour till 11.00 AM. As new Members have requested me to extend the time, I have extended it for half an hour. We would take up the remaining questions tomorrow.

SRI AKBARUDDIN OWAISI (Without mike):- Sir, you should have told that the remaining questions are postponed, but you have stated that the remaining questions are deemed to have been answered.

HON'BLE SPEAKER:- Okay, we can take it up tomorrow.

SRI AKBARUDDIN OWAISI (Without mike):- Sir, our question itself has been changed. Sir, you please see as to what was our question and take action on it. We have given a particular question and they change the question as per their wish. How is the House functioning Sir? Sir, it has been a practice that all the Floor Leaders are given answers to the questions in the morning. However, today it has been said that the Hon'ble Speaker has directed not to give answers to the Floor Leaders till the time the concerned Minister reads the question. How is the House functioning Sir? Sir, yesterday, the Agenda was received by us at 9:30 and frequently we receive the Agenda at 3.00 AM in the night. Let the Secretary and the Ministers make their own questions and let them give reply to the same. This is oppression Sir. This is killing of the democracy Sir. Sir, you never give us the mike. This is wrong Sir. This is not right Sir. If you intend that we may not participate in the business of the House, we would walk out in protest. What is this Sir? You are not giving us the mike, you are changing our question and you are not giving us the answers to the questions. What is this Sir?

MR. SPEAKER:- Akbaruddinji, please speak.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, with all due respect to your Chair Sir, to your Office also Sir, what I would just like to mention is that before 11.30 AM, you are finishing the Question Hour. Sir, there were still three to four minutes there Sir. This is one thing Sir.

The second thing Sir, you could have postponed the remaining questions. Straightaway if you go to Zero Hour that means

that the rest of the questions are deemed to have been answered.

Thirdly Sir, I give one question and the question which I have asked, is being deleted and it is not the exact question that I have asked Sir. I have asked for the details of the GOs and the BROs issued from the month of December Sir. But that has been deleted from the question. How is this Sir? Sir, do we run the House like this? Is this democracy Sir? Sir, yesterday at 9.30, we got the agenda Sir. Sir at 3.00 am in the night, we are getting the Agenda. How can we prepare Sir?

Earlier Sir, there was a precedent and a parliamentary practice which this House had. All the Floor Leaders used to be provided with the answers of the questions which come every day Sir. But today, they are saying that they will not give us the answer unless and until the Hon'ble Minister reads the question. Sir, I really fail to understand as to why we are having these new practices. Congress is in the power for so many years. I have been here for 5 to 6 terms. Answers to the questions used to be provided to us every time. But now how are we doing Sir? Sir, we in Ramzan, while observing fasting, do not drink water. We get up from our sleep and prepare ourselves for the business of the House. Our religion, our belief and our fasting is our personal thing. We are coming here as it is our work. But even after this, if you do like this, how will it be Sir? Moreover, you are not giving us the mike to air our views. If this is the situation, okay, under protest, that this Government is really failing to conduct the House, stopping the questions, changing the questions, not giving the answers and really killing the democracy in this House, on the protest of this Sir, in these circumstances, we think that alright, we would walk out from the House. I would certainly say that this is not Gandhi Bhawan but this is Assembly. You run the House like an Assembly and run Gandhi Bhawan as Gandhi Bhawan.

Sir, how is the House functioning? If we are wrong, you please tell us Sir. Sir, you tell us whether we are right or wrong? It is very sad Sir that they are changing the questions. You please try to understand it. I am very sorry Sir. Sir, I know that you can understand English. Have you given complete answer to the question of Overseas Scholarships?

MR.SPEAKER:- I will examine it and update you Sir.

(At this juncture, Members belonging to the AIMIM party walked out from the House.)

జీరో అవర్

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- నేను అప్పుడు కొంచెం డిస్టబ్ అయ్యాను, మళ్ళీ చెబుతాను. ఇది నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ, ఆర్మూరు, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, జగిత్యాల, నిర్మల్, ముథోల్, ఖానాపూర్ ఈ ఎనిమిది నియోజకవర్గాల్లోని పసుపు రైతులకు సంబంధించిన విషయం. ఈ ఎనిమిది నియోజకవర్గాల పసుపు రైతులు పంటని నిజామాబాద్ మార్కెట్‌లో, నిజామాబాద్ గంజ్‌కి తీసుకొచ్చి అమ్ముకుంటారు. అయితే ఈ సీజన్ ప్రారంభంలో నిజామాబాద్ గంజ్‌లో రూ.12,000కు అమ్ముడుపోయేది. ఈ రోజు రూ.8,000కు అమ్ముడుపోతుంది. రైతులు బాధతో ఉన్నారు. ఇదే పసుపుని తీసుకొని మహారాష్ట్రాలోని సాంగ్లీ మార్కెట్‌లో అమ్మితే రూ.13,000, రూ.14,000 వస్తుంది. అంటే మేము కూడా వెళ్ళి మార్కెట్ అధికారులతో మాట్లడాము. అయితే అక్కడ ఏమి జరుగుతుందంటే ఈ యొక్క ఖరీదుదారులు సిండికేట్ అయిపోయి, వాళ్ళు కొందరి మార్కెట్ అధికారుల సహాయం తీసుకొని రేట్లు తగ్గిస్తున్నారు. రైతులకు ఇది చాలా బాధగా ఉన్నది. మధ్యలో వాళ్ళు ప్రొటెస్ట్ కూడా చేశారు. ఇందులో పాలిటిక్స్ లేవు. రాజకీయాలకు అతీతంగా ధర పడి పోతుంటే పాపం బాధతో రైతులే స్వచ్ఛందంగా ప్రొటెస్ట్ కూడా చేస్తున్నారు. అయితే ఇక్కడ ఇష్యూ ఏంటంటే అధ్యక్షా, ఇదే పసుపు సాంగ్లీలో రూ.14,000 ఎట్లా అమ్ముడుపోతుంది? నిజామాబాద్ మార్కెట్‌లో రూ.8,000, రూ.9,000 ఎందుకు తగ్గింది? ఇది సాల్వ్ కావాల్సిన విషయం.

అలాగే విచిత్రమేమిటంటే అధ్యక్షా, ఇంకొక ప్రక్క ఈ మధ్యనే పసుపు బోర్డు ఏర్పాటైంది. పసుపు బోర్డు ఏర్పాటు

కాగానే మద్దతు ధర వస్తుందని మా పసుపు రైతులనుకున్నారు. ఎందుకంటే ఎన్నికలప్పుడు బీజేపీ వాళ్ళు పసుపు బోర్డు ఏర్పాటు, రూ. 15,000 మద్దతు ధర ఇప్పిస్తామని హామీనిచ్చారు. పసుపు బోర్డు వచ్చింది. పసుపు బోర్డు లేనప్పుడు గత సంవత్సరం రూ. 1 6,000 మద్దతు ధర ఉండేది. ప్రస్తుత సంవత్సరం పసుపు బోర్డు వచ్చిన తరువాత రూ. 8,000, రూ. 9,000 అయింది.

అయితే ఈ సందర్భంగా రైతులు ఏమి కోరుతున్నారంటే, ఎవరైతే ఖరీదుదార్లు సిండికేట్ అయి రైతులను ఫోర్స్‌బుల్‌గా ..., అన్‌లైన్ ఉంటుంది అధ్యక్షా. ఏమి చేస్తున్నారంటే రెండు, మూడు కుప్పలకు అన్‌లైన్ వాడుతున్నారు, మిగతావి అందరూ కూడబలుక్కొని అన్‌లైన్‌లో పాడరు. పాడకపోయే వరకు పాపం రైతులు రెండుమూడు రోజులు వెయిట్ చేసి ఎంత వస్తే అంతకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తున్నది. ఈ ఖరీధార్ల యొక్క సిండికేట్ కుట్రలని, వాళ్ళ మీద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు, అలాగే నేను కూడా కోరుతున్నాను. కనీసం ఆ సాంగ్లీలో ఉన్న రూ. 13,000, రూ. 14,000 రేటును నిజామాబాద్ గంజ్‌లో కూడా నిజామాబాద్ రైతుకు వచ్చేటట్లుగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవది, కేంద్రంతో మాట్లాడి, పసుపు బోర్డుతో మాట్లాడి క్వింటాల్‌కి రూ. 15,000 ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మూడవది, సాంగ్లీ అంత రేటు మన దగ్గర సిండికేట్‌ను చేయించి, సబ్‌స్టేయిన్ అయి రూ. 12,000 పైన మంచి రేటు వస్తే ఏమి ఇష్యూ లేదు అధ్యక్షా. ఒకవేళ రూ. 12,000 కంటే తక్కువ, ఇప్పుడు రూ. 8,000, రూ. 9,000 నడుస్తోంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారి మ్యానిఫెస్టోలో పసుపుకు ఎంఎస్‌పి రూ. 12,000 ఇస్తామని చెప్పారు. ఒకవేళ రూ. 8,000, రూ. 9,000కి అమ్ముడు పోయింది అనుకోండి మిగతా రూ. 3,000 మార్కెట్ ఇంటర్వేషన్‌లో, మీరు చెప్పిన మ్యానిఫెస్టో ప్రకారం రైతుకు క్వింటాల్‌కు రూ. 3,000 ప్రభుత్వం యాడ్ చేయాలని రైతులు కోరుతున్నారు. ఇది నేను రాజకీయాలకు సంబంధం లేకుండా మాట్లాడుతున్నాను. పసుపు రైతులు అన్నీ పార్టీల్లో ఉంటారు. కాబట్టి ఈ మూడు ఇష్యూలపై.. వ్యవసాయ శాఖామంత్రి గారు లేరు, ఎల్.ఏ మినిస్టర్ గారు కూడా లేరు, దయచేసి మీరే చొరవ తీసుకొని ఈ ప్రభుత్వంతో ఈ విషయం మాట్లాడి పసుపు రైతులను కాపాడవల్సిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

11.40 ఉ. **శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (గవర్నమెంట్ విప్):-** అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దైవక్షేత్రంలో స్వామివారు 14 వేల సంవత్సరాల క్రింద పవిత్రమైన గోదావరి తీరాన వెలిశారు. మన భారతదేశంలో జరిగిన కుంభమేళలో ఏ విధంగా కేంద్రప్రభుత్వం కానీ, అక్కడున్న రాష్ట్ర ప్రభుత్వం కానీ పుష్కరాలకు ప్రత్యేకంగా రెండు సంవత్సరాల ముందు దృష్టిపెట్టినట్లుగా, అదే తరహాలో మన రాష్ట్రప్రభుత్వం కూడా 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు కూడా ప్రత్యేకంగా దృష్టి కేటాయించాలి. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం, అదేవిధంగా కొండగట్టు, ఆ తర్వాత మా దైవక్షేత్రం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఉంటుంది. పవిత్రమైన గోదావరి తీరాన పెద్దఎత్తున మాస్టర్‌ప్లాన్ కానీ, అదే విధంగా లక్షలాది మంది భక్తులకు ఇబ్బంది కాకుండా ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టిపెట్టి ప్రత్యేకమైన నిధులివ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవ విషయం.. ముఖ్యంగా గత పది సంవత్సరాల క్రితం అప్పుడున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు, మంత్రులు వచ్చి పవిత్రమైన గోదావరి తీరాన యాగాలు, యజ్ఞాలు తెలంగాణ కోసం చేసిన పవిత్రస్థలం అది. ఆ గోదావరిలో మా ధర్మపురి మున్సిపాలిటీకి సంబంధించిన సివరేజ్ నేరుగా కలుస్తుంది. ఆ గోదావరి తీరాన కేంద్ర మంత్రులు వచ్చి గంగా హారతి కూడా ఇవ్వడం జరిగింది. ఆ పవిత్రమైన గోదావరిలో సివరేజ్ నేరుగా కలుస్తున్న దానిని ప్రక్షాళన చేసే విధంగా ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పవిత్రమైన గోదావరిలో సివరేజ్ కలువకుండా

ప్రత్యేకమైన ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బాసరలో పవిత్రమైన గోదావరి ఉన్నది. ఆతర్వాత ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దైవక్షేత్రంలో ఉన్నది. కాళేశ్వరం దగ్గర ప్రాణహిత గోదావరి .. రెండూ కలుస్తాయి. పూర్తి గోదావరి ప్రదేశం ఏదైతే ఉన్నదో తెలంగాణలో బాసర లో మొదలయి ఆ తర్వాత బాసర నియోజకవర్గం పక్కన నుంచి గోదావరి పుష్కరాలకు సంబంధించి ఎన్ని నియోజకవర్గాలు ఉన్నాయో అన్ని నియోజకవర్గాలకు, అదే విధంగా మా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ప్రాంతానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- గౌరవ సభ్యులు సూచించినట్లే దేవాలయ అభివృద్ధి తదితర అంశాలన్నింటిని ప్రభుత్వం పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, ఇది పటాన్‌చెరు నియోజకవర్గం, గుమ్మడిదల్ల మండలానికి సంబంధించి నల్లవల్లి గ్రామం, హ్యామ్లెట్ విలేజ్ ప్యారానగర్‌కు సంబంధించిన విషయం. ఇక్కడ డంప్‌యార్డ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఆ డంప్‌యార్డ్‌ను జిహెచ్ఎంసీ పరిధిలో ఈ డంప్‌యార్డ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. అక్కడ మొత్తం అడవి ఉంటుంది, పచ్చని అడవి మధ్యలో, పచ్చని పొలాల మధ్య డంప్‌యార్డ్‌ని, వారు దాన్ని డంప్‌యార్డ్ అనకుండా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు అని అంటున్నారు. దీన్ని ఏర్పాటు చేయడానికి అన్ని విధాల కార్యక్రమాలు చేస్తున్నటువంటి సందర్భంలో అక్కడున్నటువంటి రైతులందరూ కూడా.. ఇక్కడ డంప్‌యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల మాకు ఇబ్బంది జరుగుతుందని, ఇది మాకు హార్టికల్చర్ హబ్ గా ఉంది, ఈ హబ్‌లో మేమంతా కూరగాయలు పండించుకొని ఇప్పుడిప్పుడే మేము ఆర్థికంగా బలపడుతున్న సమయంలో డంప్‌యార్డ్‌ను ఇక్కడ తీసుకొని వచ్చి పెడితే మాకు నష్టం జరుగుతుంది, వాటర్ పొల్యూషన్ , ఎయిర్ పొల్యూషన్ అవుతుంది, అక్కడ పక్షులు రావడానికి కూడా ఇబ్బంది అవుతుందని వారు దాన్ని వ్యతిరేకించడం జరుగుతోంది. ఇక్కడ అన్యాయమైనటువంటి విషయం ఏంటంటే.. ఫిబ్రవరి 4వ తారీఖున ఆ మండలానికి సంబంధించిన ముఖ్య నాయకులను, అన్ని పార్టీల నాయకులను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టి ఆరోజు రాత్రి వందల సంఖ్యలో జిహెచ్ఎంసీకి సంబంధించి వాహనాలు, టిప్పర్లు వచ్చి టెంపరరీ కౌంపౌండ్ వేయడానికి మెటీరియల్ తీసుకొచ్చి, అదేవిధంగా నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారానగర్‌కు సంబంధించినటువంటి మూడు గ్రామాలలో పోలీస్ పహారా మధ్య వేల సంఖ్యలో పోలీసులు వచ్చి ఆ గ్రామాలకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఆ గ్రామాలకు ఎవరిని వెళ్లనివ్వకుండా, ఎవరిని బయటకు పోనీయకుండా నిర్బంధంలో ఉంచడం జరిగింది. ఇది అన్యాయమైనటుంటి విషయం. డంప్‌యార్డ్ అనేది ఒక ఐసోలేటెడ్ ఏరియాలో పెట్టాలి. ఇది ఒక మరో జవహర్‌నగర్ అయ్యే విధంగా అక్కడ డంప్‌యార్డ్ ఏర్పాటు చేయడం అధ్యక్షా. నేను ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. నిజంగా కూడా అక్కడ ఏదైనా పెట్టాలనుకుంటే అది ఫారెస్ట్‌లో ఉంది కాబట్టి ఏదైనా ఎకో-ఫారెస్ట్ సంబంధించిన అర్బన్ ఫారెస్ట్‌ను డెవలప్ చేయండి. లేదంటే ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేయాలనుకుంటే ఒక ఇండస్ట్రీను ప్రారంభించండి. యువతకు ఎంప్లాయిమెంట్ దొరుకుతుంది. లేదంటే అక్కడ ల్యాండ్ పట్టాదారులందరూ కబ్జాలో ఉన్నారు, వాళ్లకైనా ఇవ్వండి కానీ ఇక్కడ డంప్‌యార్డ్ తీసుకురావడం వల్ల అన్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అక్కడ 144 సెక్షన్ పెట్టడం జరిగింది అంత అవసరం ఏముంది అధ్యక్షా? రైతులకు సంబంధించి ప్రొటెక్ట్ చేసుకునే అవకాశం కూడా కల్పించడం లేదు. ఫిబ్రవరి 4th నుండి కూడా అక్కడ ఉన్నటువంటి వారందరూ 47 రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. పటాన్‌చెరుకు-నర్సాపూర్‌కు ఏం సంబంధం అనుకోవచ్చు. ఇక్కడ అది హైట్ ఉన్నటువంటి ప్రదేశం. అక్కడ పడే ప్రతి నీటిబొట్టు మా నర్సాపూర్ రాయరావు చెరువుకు వస్తుంది. దాదాపు వెయ్యి ఎకరాల భూమికి నీరు వస్తుంది. అక్కడున్న వెయ్యి ఎకరాలే కాకుండా దాదాపు దాని కింద మూడు మండలాలకు నీరు పోతుంది. రాయరావు చెరువు నిండిందంటే అక్కడున్న మూడు మండలాలకు వెళ్లి మన మంజీరా నదిలో పడుతుంది.

కాబట్టి మా రాయరావు చెరువు అనేది ప్రకృతికి అనుకూలంగా ఉన్న చెరువు. ఎందుకంటే అది రెండు కొండల మధ్య ఉంటుంది కాబట్టి బ్యూటిఫికేషన్ చేస్తే చాలా బాగుంటుందని ఆల్రెడీ ప్రభుత్వానికి మేము ఒక ప్రపోజల్ ఇవ్వడం జరిగింది. కాబట్టి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే వెంటనే డంప్‌యార్డ్‌ను నిలిపివేయాలని కోరుతున్నాను. దీని మీద రైతులందరూ కోర్టుకు కూడా వెళ్లడం జరుగగా, కోర్టు పనులు ఆపమని చెప్పినా కూడా రాత్రికి రాత్రి పనులు మొదలు పెట్టడంతో రైతులు తిరిగి కోర్టుకు వెళ్లడం, కోర్టు స్టేటస్ కో మెయింటెయిన్ చేయమని అధికారులకు మొట్టికాయలు కూడా వేయడం జరిగింది. కాబట్టి దయచేసి ప్రభుత్వం దాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఫారెస్టు మంత్రి గారు ఇక్కడే ఉన్నారు, నేను వారిని కూడా రిక్వెస్టు చేస్తున్నాను. వారనేదేమంటే 152 ఎకరాలు గ్యాప్ ల్యాండ్ అంటున్నారు. అంటే ఫారెస్టుకు, రెవెన్యూకు సంబంధించి 152 ఎకరాలు ఉంది, ఆ గ్యాప్ ల్యాండ్‌లో మేము డంప్‌యార్డ్ పెడుతున్నామని అంటున్నారు. కానీ నల్లవల్లి, అదేవిధంగా కొత్తపల్లికి సంబంధించినటువంటి రెండు ఫారెస్టు ల్యాండ్‌లు ఎటాచ్ చేస్తే మొత్తంగా 152 ఎకరాలు ఫారెస్టులోనే ఉంది. కాబట్టి దాన్ని సర్వే చేయించి వెంటనే ఆ డంప్‌యార్డును నిలిపివేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మా నర్సాపూర్ నియోజకవర్గంలో మూడు మండలాలకు ఎఫెక్ట్ అవుతుంది. కాబట్టి ఇప్పుడు కోర్టు అయితే స్టే ఇచ్చింది. కానీ ఆ డంప్‌యార్డ్ పనులు వెంటనే ఆపేసి దాన్ని రద్దు చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను థ్యాంక్యు అధ్యక్షా.

శ్రీపొన్నం ప్రభాకర్:-: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాం, పరిశీలన చేస్తాము.

11.50 ఉ. **శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి:-** అధ్యక్షా, ఈరోజు సభలో గౌరవ శాసన సభ్యుడు రాకేష్ రెడ్డి గారు లేవనెత్తిన అంశం మీద 119 నియోజకవర్గాలలో ఉన్నటువంటి శాసనసభ్యుల ప్రాతినిధ్యం ఏంటనేది ఒక ప్రశ్నగానే ఉంది. గత ప్రభుత్వంలోనైనా, ఇప్పటి ప్రభుత్వంలోనైనా ప్రతిపక్షమూ, అధికార పక్షమూ అని అనుకోకుండా ఎమ్మెల్యేలకు ఉన్నటువంటి ప్రాతినిధ్యం ఏంటి, ఎమ్మెల్యేలు శాసనసభలో చేసే కార్యక్రమాలు గానీ, లేదా తన నియోజకవర్గంలో ప్రజలచే ఎన్నుకోబడి శాసనం ద్వారా శాసనసభకు వచ్చినటువంటి వ్యక్తి ఉన్నటువంటి విలువలు ఏమిటోదాని గురించి మీరు చెప్పాల్సిన అవసరం ఉంది.

అలాగే, ఇంచార్జ్ మినిస్టర్స్‌గా ఉన్నటువంటి వారి పాత్ర ఎంతవరకు ఉంది? జిల్లా మీద వారి ఆధిపత్యం ఎంతవరకు ఉంటుంది? ఆయా నియోజకవర్గాల్లో ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులు ఉన్నదగ్గర వారి నియంత్రణ ఎలా కొనసాగుతుందనేది కూడా చూడాల్సిన అవసరం ఉంది. ఇంచార్జ్ మినిస్టర్ అనేవారు జి.ఓ. ప్రకారంగా శాసనం ద్వారా నిర్మితమైనటువంటి వ్యక్తులా? లేకపోతే ప్రభుత్వపరంగా వారికి వారు ఇంచార్జ్ మినిస్టర్స్‌ను పెట్టి ప్రతిపక్ష శాసనసభ్యులను నియంత్రించే పరిస్థితి కోసం ఏర్పాటు చేశారా? అనేది తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఇక్కడ ఎవరైతే ప్రజలచే ఎన్నుకోబడిన వారు ఉన్నారో, వారిని వదిలేసి, ఇంచార్జ్ మినిస్టర్ల ద్వారా ఓడిపోయిన వారు, పారిపోయిన వారు, నియోజకవర్గం వదిలేసి వేరే దగ్గరకు పోయి పోటీ చేసినటువంటి వ్యక్తులను వారిద్వారా అక్కడ శాంక్షన్స్ ఇవ్వడమనేది ఎంతవరకు సబబు అనేది ఇంచార్జ్ మినిస్టర్స్ అందరు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

గత ప్రభుత్వం మమ్మల్ని ఇబ్బంది పెట్టింది, మా కళ్లకు నీరు తెప్పించారు, మేము ఇబ్బంది పడ్డామని చెప్పుకున్నటువంటి ఇప్పటి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, మరి ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటి అని ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. అన్నా, మేమేమి కిరీటం పెట్టుకోలేదు. నామటుకు నేనైతే అనుకుంటున్నాను. శాసనసభ్యుడిగా ఐదేండ్లు ఉంటుండవచ్చు, ప్రజలు మెచ్చితే తిరిగి ఎన్నుకోబడుతుండవచ్చు, ప్రజలు నిరాకరిస్తే ఓడిపోతుండవచ్చు. కానీ, ఎమ్మెల్యే అనే పదవికి మీరు గౌరవం ఇవ్వనంతవరకు మీకు మీరు తిట్టుకున్నట్టే. మీరు కూడా ఒక శాసన సభ్యులుగా ఉన్నారు కాబట్టి, మీరు కూడా

మీకు మీరు తిట్టుకున్నట్లే తప్ప, నన్ను అవమానించినట్లు నేనైతే భావించడం లేదు.

ఇక్కడ వెంకట రమణారెడ్డి శాసనసభ్యుడు అనే బదులు, కామారెడ్డి శాసనసభ్యుడు వెంకట రమణారెడ్డి గానే గుర్తింపు ఉంటుంది తప్ప, శాసనసభ్యుడిగా ఎప్పుడూ ఉంటారు గాని, పేర్లు మారుతా ఉంటాయి. ఎవరో ఒకరు శాసనసభ్యులుగా అవుతా ఉంటారు. నేను 84 ప్రశ్నలు ఈ శాసనసభలో ఇవ్వడం జరిగింది. అందులో సుమారు 8 ప్రశ్నలకు మాత్రమే రిప్లై ఇవ్వడం జరిగిందంటే 84లో 8పోతే, ఇప్పటికీ 76 ప్రశ్నలకు సమాధానం రాలేదు. ఇదీ శాసనసభ పరిస్థితి. ఇది ఎమ్మెల్యేగా నేను ఇచ్చాను. కాబట్టి, నాకున్నటువంటి మర్యాదను ఏ రకంగా నేను స్వీకరించాలో మీరే తెలియజేయాలని కోరుకుంటున్నాను.

ఇకపోతే మీరు సమాచారం ఇవ్వడం లేదని చెప్పి, నేను Right to Information Act లో సుమారు 86 ప్రశ్నలిస్తే, ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క విధంగా ఇచ్చారు. ఉదాహరణకు హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను తీసుకుందాం. ఇక్కడ శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు చూస్తున్నారు కాబట్టి చెబుతున్నాను. ఇక్కడ ఉన్నటువంటి మంత్రులందరూ గమనించాల్సిన అవసరం ఉంది, తోటి శాసనసభ్యులు కూడా గమనించాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితి రేపు మీకు రావచ్చు, నాకు రావచ్చు, పక్కనున్న వారికి రావచ్చు, ఎవరికైనా రావచ్చు. కానీ, ఆ పరిస్థితి వచ్చినప్పుడు బాధపడేకన్నా ఇటువంటి ప్రాక్టీస్‌ను మానేయడం మంచిదని అంటున్నాను. Right to Information Act కింద హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు ఇస్తే, అక్కడ ఎవరైతే పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఉంటాడో, ఓహో ఇటువంటివి చానా చూసినం, ఆ ఇది అయ్యేదా పోయేదా అని మాట్లాడినటువంటి హెల్త్ డిపార్ట్‌మెంట్.. అలాగే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ లాంటి ముఖ్యమైన డిపార్ట్‌మెంట్లకు చెందిన అధికారులు ఇవాళ మాట్లాడుతున్నటువంటి మాటలు. ఇది స్వయంగా నా లెటర్ అక్కడ ఇస్తుంటే మాట్లాడినటువంటి మాటలు. నేను పేర్లు, ఉద్యోగస్తుడు, డిసిగ్నేషన్స్‌తో సహా చెప్పగలుగుతాను అని చెబుతున్నాను. అధికారులకు ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్నాను.

ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌ను అడిగితే, 86 ప్రశ్నలు ఇచ్చినటువంటి అన్ని డిపార్ట్‌మెంట్స్ ఏదో రకమైన సమాధానం 6-J ప్రకారంగా ఇస్తే, 6(1) ప్రకారంగా ఇస్తే, 2- J ప్రకారంగా లేదని చెప్పి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇది ఎమ్మెల్యేలకు ప్రభుత్వం ద్వారా అధికారులు ఇస్తున్న మర్యాద అని తెలియజేస్తున్నాను. ఇంచార్జ్ మినిస్టర్స్ ఓడిపోయిన వారి ద్వారా అక్కడ పార్టీ పరంగా మీరు ప్రొసీడింగ్స్ ఇస్తా ఉంటే, మీవాళ్ళు పోయి అక్కడ కొబ్బరికాయలు కొడుతా ఉంటే, ఇక్కడ ఉన్నటువంటి గెలిచిన ఎమ్మెల్యేలు ఏమి చేయాలనేది ప్రజలు గమనిస్తారు. కాబట్టి, ఈ శాసనసభ ద్వారా తెలియజేస్తున్నాను.

అన్నా.. మేమేమి పోలీస్ ప్రొటోకాల్ కావాలని అడగడం లేదు. మేము పోగానే అధికారులు మాకు ఎదురు రావాలని అడగడం లేదు. ఇది నిజం. జీరో అవర్‌లో మాట్లాడకపోతే ఎలా? నేను మాట్లాడేది ఒక్కటే. అధ్యక్షా, ఒక్కటే మాట. నేను మాట్లాడేది నిజం. మీరు నేను మాట్లాడాలని అనుకుంటే, ఇప్పటివరకు 4వసారి నడుస్తున్నటువంటి ఈ శాసనసభలో ఏరోజు నేను మితిమీరి మాట్లాడలేదు. ముందుకు వచ్చి మాట్లాడలేదు. అరచి గోలపెట్టి మైకు తీసుకోలేదు. బెదిరిస్తే అడ్జస్ట్ అయిపోయి, మళ్లీ అవకాశం ఇచ్చినా అవకాశాన్ని తీసుకోలేదు. నేను ఎక్కడా బెదిరించలేదు. నేను నాకు అవకాశం ఇస్తేనే మాట్లాడుతున్నాను. నేను హుందాగానే ఉంటున్నాను. నిజాన్నే మాట్లాడుతున్నాను. మీరు మంచి చేస్తే మంచి అని చెప్పాము. ఆరోగ్యశ్రీ పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పది లక్షలకు పెంచితే నేనే ఆ కార్యక్రమానికి పోయి నేనే ఆయనను పొగిడాను తప్ప, నేను ఆయనను తిట్టలేదు.

ఈరోజు డైట్ చార్జెస్ పెంచితే, నేనే హాస్టల్స్‌కి వెళ్లి ప్రభుత్వాన్ని పొగిడాను తప్ప, ఎక్కడా తిట్టలేదు. నేను పార్టీపరంగా ఎన్నడూ మాట్లాడలేదు. నేను ఎప్పుడు కూడా మంచిని మంచి అని, చెడును చెడు అనే చెప్పాను. ప్రతిపక్షం, అధికార పక్షం అనేది సమయానుసారంగా మారచ్చు, మారకపోవచ్చు. కానీ,ఇవాళ్ల మీరు చేస్తున్న ప్రాక్టీస్ మంచిది కాదని తెలియజేస్తున్నాను.

ఒక ఎమ్మెల్యేగా ఆర్‌టిఐ క్రింద సమాచారం అడిగితే రాదు. ఒక ఎమ్మెల్యేకి ఆర్‌టిఐ క్రింద ఇన్ఫర్మేషన్ సరిగ్గా ఇవ్వలేనప్పుడు ప్రభుత్వం ఏం పని చేస్తుంది? ఇక్కడున్నటువంటి శాసనసభలో ఇవాళ్ల ఎమ్మెల్యేగా అడిగిన 84 ప్రశ్నలకు 8కి మాత్రమే సమాధానం వచ్చింది. 15 నెలల కాలం గడచింది. నేను ఇచ్చినటువంటి ప్రతి ప్రశ్న ఏరోజు ఎప్పుడు ఇచ్చామనేది ఫైల్‌తో సహా ఉంది. ప్రజలకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాము తప్ప, పర్సనల్ ఎజెండాగా ఎక్కడ మాట్లాడలేదు. TGIIC గురించి మాట్లాడిన రోజు, నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా పరిశ్రమల శాఖా మంత్రి మాట్లాడుతూ, మేము constitute చేస్తున్నామని అన్నారు గానీ, ఇప్పటివరకు దానికి కూడా సమాధానం రాలేదు.

నేను నాలాగే ఉండి, గౌరవంగా ఉండాలి. శాసనసభలో హుందాగా ఉండాలని చెప్పి కోరుకొని వచ్చినటువంటి వ్యక్తిగా. మాట్లాడలేకనో, చాతగాకనో, అసందర్భ ప్రేలాపనలు చేయరాకనో, నాకేమి un parliament word రాకనో కాదు. రాజకీయాల్లో హుందాగా శాసనసభకు గౌరవం పెరగాలి. మీకూ గౌరవంగా ఉండాలి. అధికారులకు గౌరవంగా ఉండాలని ఓపిక పడుతుంటే, 15 నెలలుగా ఇలాగే చేస్తా ఉంటే, రానున్న కాలంలో మరి నా పద్ధతి మార్చుకోవాల్సి వస్తుందా అనే ఒక ఆలోచన ఉంది.

కాబట్టి, దయచేసి తొందరగా అన్ని డిపార్ట్‌మెంట్స్ నుండి Right to Information Act క్రింద సమాచారం రావాలి. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో ప్రభుత్వం, శాసనసభ ఉందంటే, అది మీకే సిగ్గుచేటు. సభ్యుడిగా నాకు కూడా సిగ్గుచేటని మాట్లాడుతున్నాను. కాబట్టి, ఇవాళ ప్రభుత్వం నిజంగా ధైర్యంగా ఉండి చేస్తున్నది నిజమే అయినప్పుడు, అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం అధికారులకు, అలాగే ప్రభుత్వానికి ఉన్నదని చెబుతున్నాను.

శాసనసభలో జరుగుతున్న ఈ 84 ప్రశ్నలకు, Right to Information Act కింద ఇచ్చిన ఈ 86 ప్రశ్నలకు ఇప్పటివరకు 9శాతం కూడా నా చేతికి అందనప్పుడు ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం మీకు లేనట్టా? లేకపోతే అది పర్సనల్ ఎజెండా అనుకొని మీరేమైనా ఆలోచిస్తున్నారా? నేను నిజాయితీగా ఉండే వ్యక్తిని. మీరు వెళ్లి కామారెడ్డి నియోజకవర్గంలో ఎవరినీ అడిగినా నాగురించి అందరు చెబుతారు. ఆఖరికి కాంగ్రెస్ పార్టీ వాళ్లు, బిఆర్ఎస్ పార్టీ వాళ్లు కూడా నా గురించి మంచి చెబుతారు తప్ప, చెడు మాత్రం చెప్పరు. ఇది నాకున్నటువంటి క్యారెక్టర్ అని చెబుతున్నాను. కాబట్టి, ఈ మర్యాద మీరు ఎలా ఇవ్వగలుగుతారో అధ్యక్షుల ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రొటెక్షన్ గురించి అడగడం లేదు. పోలీస్ ప్రొటోకాల్ అడగడం లేదు. కానీ, పనుల విషయంలో అక్కడున్నటువంటి ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి ఇచ్చినటువంటి ఏవైతే పనులు ఉంటాయో వాటిని ఇంచార్జ్ మినిస్టర్ గారు శాంక్షన్ చేయాలి. కానీ, అసలే మొత్తానికి పక్కన పెట్టి మేమేదో చేస్తామంటే రానున్న కాలంలో ఊరుకునేది లేదు. నేనైతే హెచ్చరికగా మాట్లాడటం లేదు. ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేసి మాట్లాడుతున్నాను. మీరు తప్పో, ఒప్పో నిర్ణయం తీసుకుంటే, మేము మాట్లాడాల్సిన పరిస్థితి కూడా వస్తుందని తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలన చేస్తాం.

12.00 ఉ.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారూ..

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి:- స్పీకర్ సార్, నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

మా కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించి ఒక ముఖ్యమైన విషయం. రంగారెడ్డి మరియు నాగర్‌కర్నూలు జిల్లాను కలిపే ఒక రహదారి... అంటే, కల్వకుర్తి, మాదారం, కడ్తాల్ మధ్యలో ఒక ఫారెస్ట్ ఉంది. గతంలో ఆ సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా వైడెనింగ్ చేశారు. మధ్యలో 1.55 కిలోమీటర్ల వద్ద, టెక్నికల్‌గా చెప్పాలంటే, 30/650, 32/200 ఈ లెంగ్త్ 1.55 కిలోమీటర్ల డిస్టెన్స్ ఫారెస్ట్‌లో ఉంటుంది. అది గత ఇరవై సంవత్సరాల నుంచి కూడా సింగిల్ రోడ్‌గా, గుంతలు పడి, వర్షాలొస్తే అక్కడ పోవడానికి కూడా ఇబ్బంది

కరంగా ఉంటుంది. ఇది రెండు జిల్లాలనే కాకుండా నాలుగు మండలాలను కలిపేటువంటి రహదారి. కడ్తాల, వెల్దండ, తల కొండపల్లి, కల్వకుర్తి మండలాలను కలిపేటువంటి ముఖ్యమైన రహదారి.

ఇప్పుడు శ్రీశైలం హైవే చాలా రష్‌గా ఉంది. ట్రాఫిక్ చాలా పెరిగిపోయింది. ఈ రోడ్డులో కూడా చాలా ట్రాఫిక్ పెరిగిపో యింది. కానీ, ఈ 1.55 కిలోమీటర్ల దూరం వెళ్ళడానికి దాదా పుగా 10 నుండి 15 నిమిషాల సమయం పడుతుంది. ఇక్కడ ఫారెస్ట్ వాళ్ళు అనుమతి ఇవ్వవలసిన అవసరముంటుంది. గౌరవ ఫారెస్ట్ మినిస్టరు గారు కూడా ఇక్కడ ఉన్నారు. వారికి, ఆర్ అండ్ బి మినిస్టరు గారికి కూడా తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దాదాపుగా 20 సంవత్సరాల నుంచి అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధాన్యం తీసుకెళ్ళాలన్నా, రెండు జిల్లాలను కలిపేటువంటి ఈ రహదారిలో ఎక్కడికి వెళ్ళాలన్నా కూడా ఈ మధ్యలో ఉన్నటువంటి 1.55 కిలో మీటర్ల దూరం చాలా ఇబ్బందికరంగా ఉంది. ఇప్పుడు కూడా చాలా యాక్సిడెంట్లు అవుతున్నాయి. చాలా ఇబ్బంది పడు తున్నారు.

గతంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కూడా ఆ ప్రభుత్వాన్ని నేను అడిగున్నాను. అక్కడ ఫారెస్ట్ మరియు ఆర్ అండ్ బి కోఆర్డినేషన్‌తో చేయాల్సిన అవసరముందని సమాధానం చెప్పి అప్పుడు వదిలిపెట్టేశారు. ఇప్పుడు మాత్రం చాలా ట్రాఫిక్ పెరిగిపోయింది. ఇది ఖచ్చితంగా కంప్లీట్ చేయా ల్సిన అవసరముందని నేను తమరి ద్వారా గౌరవ ఆర్ అండ్ బి మరియు ఫారెస్ట్ మంత్రివర్యులు ఇరువురికి విజ్ఞప్తి చేస్తు న్నాను. అక్కడున్నటువంటి ప్రజలు ఏవిధంగా ఇబ్బంది పడు తున్నారంటే, అక్కడి నుండి ఒక చిన్న ట్రాక్టర్ పోవాలన్నా కూడా, దాదాపుగా ఒక కిలోమీటర్ వరకు ఆపుకొని, ఆ సింగిల్ రోడ్డులో వెళ్ళాల్సిన అవసరం వస్తోంది. ట్రాఫిక్ ప్రాబ్లమ్ కూడా వస్తోంది. దీన్ని తీవ్రమైన సమస్యగా గుర్తించి, రెండు డిపార్ట్ మెంట్‌లు కూడా సమన్వయం చేసుకుని ఈ రోడ్డుని వేయించ వలసిందిగా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు చెప్పిన అంశా న్ని నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా, తప్పకుండా పరిశీ లిస్తాం.

మిస్టర్ స్పీకర్:- మాణిక్ రావు గారూ..

శ్రీ కె.మాణిక్ రావు:- ధన్యవాదాలు అధ్యక్షా. నా సబ్జెక్ట్ ఇరిగేషన్ గురించి. ఒక ప్రాంతం డెవలప్ కావాలంటే, రెండు విషయాలు, ఒకటి అగ్రికల్చర్, రెండవది ఇండస్ట్రీస్. కాబట్టి, అగ్రికల్చర్ గురించి రైతులకు ఏదైతే అవసరమున్నదో ముఖ్యంగా దాన్ని మనం తీసుకురావలసిన అవసరమున్నది. ఒకటి నీరు, రెండవది కరెంటు.

మా జహీరాబాద్ ఏరియా, డ్రై ఏరియా సార్. మీకు కూడా తెలుసు, మీ నియోజకవర్గానికి ప్రక్కనే మా నియోజక వర్గముంటుంది. కాబట్టి, బోర్లు వేస్తే, ఇంచుమించు వెయ్యి ఫీట్లు లోపలికి పోతేగానీ నీళ్ళు రావడం లేదు. కానీ, గత ప్రభు త్వంలో మాజీ ముఖ్యమంత్రి గారు గోదావరి నీళ్ళు తెచ్చి, సింగూరు నింపి, జహీరాబాద్‌కు ఇవ్వాలనే ఉద్దేశంతో సంగమే శ్వర అని పేరుపెట్టి, మాకు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పెట్టినా. అది ఇప్పటి వరకు నోచుకోలేదు. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దయచేసి, మా ఏరియాకు నీళ్ళిస్తే పుష్కలంగా పంటలు పండు తాయి. మా దగ్గర కమర్షియల్ పంటలు ఎక్కువ పండుతాయి. వాటికి నీళ్ళెక్కువ కావాలి. కాబట్టి, ఈ కాళేశ్వరం నుంచి నీళ్ళు తీసుకువచ్చి, సింగూరును నింపి, జహీరాబాద్‌లో లక్ష 6 వేల ఎకరాలకు నీళ్ళివ్వాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు చెప్పిన అంశా న్ని నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- మురళీనాయక్ గారూ.

డాక్టర్ భూక్యా మురళీ నాయక్:- అధ్యక్షా, ధన్య వాదాలు. జీరో అవర్‌లో మా మహబూబాబాద్ నియోజక వర్గం గురించి మాట్లాడడానికి ఒక మంచి అవకాశమిచ్చి నందుకు మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు, తమరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మహబూబాబాద్ నియోజకవర్గం ముఖ్యంగా గిరిజన నియోజకవర్గం. అక్కడ ఐదు మండలాలుంటే, అందులో గూడూరు మండలం ఆదివాసీ మండలం అధ్యక్షా. గూడూరులో మనకు భీమునిపాదం అనే మంచి జలపాతం ఉంది. వర్షాకాలంలో జూన్ నుంచి అక్టోబర్ నవంబరు వరకు మంచి పర్యాటక కేంద్రంగా, వివిధ పట్టణాల నుండి...

హైదరాబాద్ నుంచి, వరంగల్ నుంచి, ఇటు ఖమ్మం నుంచి అక్కడికి చాలామంది పర్యాటకులు వస్తుంటారు. అందుకే ఆ 'భీమునిపాదం'ని ఒక మంచి పర్యాటక కేంద్రంగా అభి వృద్ధి చేస్తే, అక్కడ మనకు ఒక మంచి రోడ్డుని డెవలప్ చేయ వలసి వస్తుంది. భూపతిపేట నుంచి భీముని పాదం, భీముని పాదం నుంచి లైన్‌తండా నుంచి గూడూరుకు ఒక మంచి రోడ్ కనెక్టివిటీ కనుక డెవలప్ చేస్తే, ఇంకా పర్యాటకులు చాలా ఎక్కువ మంది వచ్చే అవకాశముంది.

బొట్టుచెలమ అనే ప్రాంతం కూడా గూడూరు మండ లంలోనే ఉంది. ఆ అటవీ ప్రాంతంలో దాదాపు అక్కడ 240 బర్డ్స్ స్పీసెస్ అక్కడికి వలసలు వస్తాయి. ఆ 240 బర్డ్స్ స్పీసెస్‌ను చాలామంది పర్యాటకులు అక్కడికి వచ్చి వీక్షి స్తుంటారు. అందుకే, గూడూరు మండలాన్ని ఒక వైల్డ్‌లైఫ్ శాంక్చుయరీగా ప్రకటించి, అక్కడున్న పులిమడుగు, భీముని పాదం, బొట్టుచెలమ ప్రాంతాలని కూడా పర్యాటక కేంద్రా లుగా అభివృద్ధి చేయగలిగితే, మహబూబాబాద్ పట్టణంలో వెనకబడిన గూడూరు మండలానికి మనం నిజంగా న్యాయం చేసినవారమవుతాం.

అదేవిధంగా మహబూబాబాద్ నడిబొడ్డులో అనంతరామ్ టెంపుల్ ఉంది. కురివి వీరభద్రస్వామి టెంపుల్ తరువాత అత్యధికంగా ప్రజలు అనంతరామ్ గుడి దగ్గరకే పూజల కొరకు వస్తారు. అక్కడ మనకు 11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఆ 11 ఎకరాల భూమిని గత ప్రభుత్వం 2011లో గౌరవ కలెక్టర్, ప్రీతి మీనా గారు, దానిని దాశరథిస్మృతి వనంగా మనం డెవలప్ చేద్దామన్నారు. ఎందుకంటే, మహబూబా బాద్ పట్టణం లక్ష ముప్పై వేల మంది జనాభా ఉన్నటువంటి ప్రాంతం. అక్కడి వాళ్ళకు రిక్రియేషన్, ఔట్‌సోర్సింగ్ క్లబ్‌గా డెవలప్ చేద్దామని చెప్పి ఒక మంచి ఆలోచనతో దానికి బౌండరీ ఫిక్స్ చేస్తే అధ్యక్షా, గత శాసనసభ్యులు ఆ భూమి మీద కన్నేసి, దానిని కోర్టుకీడ్చి, ఆ ప్రభుత్వభూమిని కూడా లాక్కునే ప్రయత్నం చేశారధ్యక్షా. నేను మీద్వారా ప్రభుత్వానికి తెలి యజేసేదేమంటే, ఆ ప్రభుత్వభూమికి ఉన్నటువంటి లిటిగేష న్‌ని కోర్టు ద్వారా పరిష్కరించి, మళ్ళీ దానికి నిధులు కేటా యించి, దాశరథిస్మృతి వనంగా మనం డెవలప్ చేస్తే, మహబూబాబాద్ పట్టణంలో ఒక మంచి రిక్రియేషన్ క్లబ్ ఒకటి మనకు తయారవుతుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గంలోని ఇనుకుర్తి గ్రామంలో ఆగస్టులో కుండపోత వర్షం పడింది. ఆ గ్రామంలో పడ్డ 46 సెంటీమీటర్ల వర్షానికి కాకతీయులు కట్టించినటువంటి మొత్తం గొలుసు చెరువుల కట్టలు తెగిపోయాయి. మన ప్రభుత్వం ఇప్పటివరకు రూ.50 లక్షల లోపు వ్యయమున్న వాటిని ఆటోమేటిక్‌గా శాంక్షన్ చేసింది. మనకు రాజులకొత్తపల్లి అనే చెరువు 5 చోట్ల బ్రీచ్ అయ్యింది. అదేవిధంగా రావిరాల చెరువు కూడా బ్రీచ్ అయ్యింది. ఈ రెండు చెరువులకు మనం వెంటనే నిధులు కేటాయించి మరమ్మత్తులు చేయగ లిగితే, జూన్ నెలలో వర్షాకాలం వస్తుంది, కాబట్టి, వర్షాకా లంలో వర్షం పడేకంటే ముందే మనం ఆ చెరువులకు మర మ్మత్తులు చేసి, ఎస్సారెస్పీ కాలువల్లో ఉన్నటువంటి సిల్ట్‌ను తొలగించాలని, అదేవిధంగా జంగల్ కటింగ్ కూడా చేయా లని కోరుతూ, నాకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చినటువంటి మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. థ్యాంక్యూ.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు చెప్పిన అంశా న్ని నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా, తప్పకుండా పరిశీ లిస్తాం.

మిస్టర్ స్పీకర్:- చాలా మంది సభ్యులు వారి వారి నియోజకవర్గ సమస్యలను చెప్పాలనుకుంటున్నారు కాబట్టి, జీరో అవర్‌ను రోజూ తీసుకుంటాం. మీకు తప్పకుండా అవకాశం ఇస్తామని తెలియజేసుకుంటూ, జీరో అవర్ ఈజ్ ఓవర్.

వాయిదా ప్రతిపాదనలు

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి గారు – అభయహస్తంలోని ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమయినది.

శ్రీ కూనంనేని సాంబశివరావు గారు – సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల

సమస్యల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమయినది.

Now, Government Bills.

12.10 మ.

GOVERNMENT BILLS

MR.SPEAKER:- Now, I will take up Government Bills. I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister, Minister for Backward Classes Welfare and also the Minister for Endowments to move the Motion.

SRI D.SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, నేను గౌరవ సభ్యులను మీ ద్వారా కోరుతా ఉన్నాను, జీరో అవర్‌కు సంబంధించి మీరు చేసిన ప్రతిపాదన రాబోయే వర్కింగ్ డేస్‌లో కూడా ప్రతి సభ్యునికి కూడా అవకాశం కల్పియాలి, వారి వారి నియోజకవర్గాలకు సంబంధించి, అదే విధంగా, మీ ద్వారా గౌరవ సభ్యులను కూడా కోరుతున్నాను. సభ్యులు జీరో అవర్‌కు సంబంధంచి ప్రస్తావన చేసినప్పుడు ఒక సబ్జెక్టుకు పరిమితమై, ప్రత్యేకించి వారు రాష్ట్ర స్థాయిలో ఉన్న సమస్య కూడా చెప్పవచ్చు, లేకుంటే, నియోజకవర్గానికి సంబంధించిన ఒక సమస్య విషయంలో స్పష్టంగా, సూటిగా ఒక నిముషంలో పూర్తి చేసినట్లయితే, మిగతా సభ్యులకు కూడా అవకాశం కలిగించే అవకాశముంటుందని నేను గౌరవసభ్యులకు మీ ద్వారా కోరుతా ఉన్నాం.

రెండవది, ఈరోజు బిల్సుకు సంబంధించి కూడా Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, Minister for Backward Classes Welfare and also the Minister for Endowments, I beg to move:

"The sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

1)The Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025.

2) The Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or Posts in the Services under the State) Bill, 2025.

3) The Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025.

4) The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendments) Bill, 2025.

Are listed in the Agenda for today, the 17th March, 2025 for its introduction, consideration and also for passing."

MR.SPEAKER:- Motion moved. The question is:

"The sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

1) The Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025.

2) The Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or Posts in the Services under the State) Bill, 2025.

3) The Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025.

4) The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendments) Bill, 2025.

Are listed in the Agenda for today, the 17th March, 2025 for its introduction, consideration and also for passing."

Those who are for the Motion, please say 'Ayes',

Those who are against, please say 'No',

'Ayes' have it,'Ayes have it,

The Motion is carried and sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 are suspended for the time being in its application for the aforesaid Bills.

MR.SPEAKER:- Now, I request the Minister for Health, Medical and Family Welfare on behalf of the Chief Minister to introduce the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025.

THE TELANGANA SCHEDULED CASTES (RATIONALISATION OF RESERVATIONS) BILL, 2025.

SRI DAMODARA RAJA NARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, (DEPUTIZING THE CHIEF MINISTER):- On behalf of the Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it'

The Motion is carried and the Bill is introduced.

MR.SPEAKER:- Now, I request the Minister for Transport and Backward Classes Welfare to introduce the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or Posts in the Services under the State) Bill, 2025.

THE TELANGANA BACKWARD CLASSES, SCHEDULED CASTES, AND SCHEDULED TRIBES (RESERVATION OF SEATS IN EDUCATIONAL INSTITUTIONS AND OF APPOINTMENTS OR POSTS IN THE SERVICES UNDER THE STATE) BILL, 2025.

SRI PONNAM PRABHAKAR (MINISTER FOR TRANSPORT AND BACKWARD CLASSES WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or Posts in the Services under the State) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the leave be granted to introduce the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or Posts in the Services under the State) Bill, 2025."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it'

The Motion is carried and the Bill is introduced.

MR.SPEAKER:- Now, I request the Minister for Transport and Backward Classes Welfare to introduce the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025.

THE TELANGANA BACKWARD CLASSES (RESERVATION OF SEATS IN RURAL AND URBAN LOCAL BODIES) BILL, 2025.

SRI PONNAM PRABHAKAR (MINISTER FOR TRANSPORT AND BACKWARD CLASSES WELFARE:- Hon'ble Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the leave be granted to introduce the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it'

The Motion is carried and the Bill is introduced.

MR.SPEAKER:- Now, I request the Minister for Endowments to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025.

THE TELANGANA CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (AMENDMENT) BILL, 2025.

SMT. KONDA SUREKHA (HON'BLE MINISTER FOR ENDOWMENTS):- I beg to move:

"That the leave be granted to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the leave be granted to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it'

The Motion is carried and the Bill is introduced.

MR.SPEAKER:- I am to announce to the House that the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025 (L.A. Bill No.1 of 2025) will be taken up for its consideration and passing by the Assembly today, the 17th March, 2025 and the amendments to the Bill will be received upto 12-30 P.M. today.

I am also to announce to the House that the following Bills will be taken up for consideration and passing by the Assembly today, the 17th March, 2025 and the amendments to the following Bills will be received upto 1-30 P.M. today.

"1)The Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025

2)The Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or Posts in the Services under the State) Bill, 2025.

3)The Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025.

4)The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendments) Bill, 2025."

MR.SPEAKER:- Now, I request the Minister for Health, Medical & Family Welfare on behalf of the Chief Minister to move the Motion for taking into consideration of the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025.

SRI C.DAMODAR RAJA NARSIMHA, (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, discussion for consideration of the Bill.

SRI C.DAMODAR RAJA NARSIMHA, (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, the salient features of the Bill is that Sri Suravaram Pratap Reddy is popularly known as Telangana Vaithalikudu. He was the freedom fighter during the Nizam regime in the princely State of Hyderabad. He was the first President of Andhra

Maha Sabha under which all the Telugu movements in the princely State of Hyderabad came, met and discussed social issues held at Jogipet in the year 1930. He was also a social Historian and also one of the pioneers of Telangana Literature. A scholar in Sanskrit, Telugu, Urdu and English Languages. He had tremendous admiration towards Telangana Telugu. He is very famous in research of articles, novels, poetries, story writing and literature. He was the founder of the Golconda Telugu Patrika with a true aim to serve Telangana Language in the Telangana region and to serve the Telangana people and also for the upliftment of the Telangana people irrespective of the religion and caste in the princely State of Hyderabad. He wrote more than 40 books including Nizam Rashtra Palana, Mulayagathulu, Samrudhharana, Uchhala Vishwasamu, Grandhalayamu, Hinduvula Pandugalu, Haindava Dharma Veerulu, Yuvajana Vignanamu, etc. Prominent among them being Andhrula Sanghika Charitra, which won him the first-ever Kendra Sahitya Academy Award for Telugu in 1955. Hence, the Government of Telangana has considered the services of the Suravaram Pratap Reddy to the Telugu Literature especially in Telangana and decided to change the name of "Potti Sreeramulu Telugu University" in the State as "Suravaram Pratap Reddy Telugu University". This Bill seeks to give effect to the above decision, Sir.

12.20 మ. **శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి)**:- అధ్యక్షా, తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉన్న దగ్గర సురవరం ప్రతాపరెడ్డిగారి పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం గత శాసన సభ సమావేశాల సందర్భంగా కూనంనేని సాంబశివరావు గారు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం, ఈ అంశాలను ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకున్న తరువాత, గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు, విధివిధానాలను పరిశీలించిన తరువాతనే ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకురావడం జరిగింది.

దురదృష్టవశాత్తు రాజకీయాలు కలుషితమయ్యాయా, రాజకీయనాయకుల యొక్క ఆలోచనలు కలుషితమయ్యాయా, దీన్ని ఎట్లా విశ్లేషించాలో నాకు అర్థం కాలేదు కానీ పొట్టి శ్రీరాములు గారి స్వాతంత్ర ఉద్యమంలో గాంధీగారి స్ఫూర్తిని తీసుకుని, స్వతంత్రం కోసం వారు చేసిన పోరాటాలను లేదా, వారి ప్రాణత్యాగం ద్వారానే మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ విభజన 1953వ సంవత్సరంలో జరిగిన విషయాన్ని ఎవరూ తక్కువగా చూడడం లేదు. వారి పట్ల అపారమైన గౌరవం, విశ్వాసం, వారి దేశభక్తిని వారి ప్రాణత్యాగాన్ని మనమందరం గుర్తించాలి, కీర్తించాలి, వారిని స్మరించుకోవాలి.

అదే సందర్భంలో 2014 పునర్విభజన చట్టం తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విభజించిన తరువాత పరిపాలనకు సంబంధించి, పరిపాలనలో భాగంగా కొన్ని పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆ పాలనాపరమైన నిర్ణయాలు తీసుకునే సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లేదా ఆనాడు తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను లేదా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వాళ్లని మనం స్మరించుకోవడం, వారి పేర్లను మన విద్యా సంస్థలకు గానీ ప్రభుత్వ రంగ సంస్థలకు గానీ మనం పెట్టుకోవడం గత పది పదకొండు సంవత్సరాల నుంచీ జరుగుతున్న పరిణామాలు అధ్యక్షా.

అందులో భాగంగానే కొన్ని అంశాలలో కొన్ని వర్గాలకు అపోహలు కల్పించే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారు. వారు సభలో సభ్యులు కారు కాబట్టి నేను వారి పేర్లు తీసుకోదలచుకోలేదు. కాకపోతే కేంద్రప్రభుత్వంలో బాధ్యతాయుతమైన బాధ్యతను నిర్వహిస్తున్న వారు కూడా ఈ రకంగా మాట్లాడటం అనేది తెలంగాణ సమాజానికి మంచిది కాదు.

అందుకే ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్న విశ్వవిద్యాలయాలు ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణ భౌగోళిక ప్రాంతంలో ఉన్న విశ్వవిద్యాలయాలు తెలంగాణకు వచ్చాయి. ఈ ప్రక్రియలో

భాగంగానే యూనివర్శిటీ విశ్వవిద్యాలయాలకు కొత్తపేర్లు, కొత్త నామకరణాలు చేసుకోవడం జరిగింది. ఉదాహరణకు - డాక్టర్ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్... ఉమ్మడి రాష్ట్రంలో విద్యావైద్యానికి సంబంధించి హెల్త్ యూనివర్సిటీ పేరు డాక్టర్ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఉండేది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏర్పడ్డ ఈ హెల్త్ యూనివర్శిటీ ఎన్.టి.ఆర్ పేరున్న యూనివర్శిటీ ఆటోమేటిక్‌గా ఆంధ్రప్రదేశ్‌కి వెళ్ళింది. తెలంగాణ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం. ఈ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో హెల్త్ యూనివర్సిటీకి మనం కాళోజీ నారాయణ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అని 2014వ సంవత్సరంలో మనం నామకరణం చేసుకోవడం జరిగింది. దీని అర్థం ఎన్.టి.ఆర్ పట్ల తెలంగాణ ప్రజలకు గౌరవం లేదనో, ఎన్.టి.ఆర్ గారిని చిన్న చూపు చూడాలనో ప్రభుత్వాల ఆలోచన కాదు అధ్యక్షా.

రెండు రాష్ట్రాలలో ఒకే పేరుమీద హెల్త్ యూనివర్శిటీలు ఉన్నా, ఒకే పేరు మీద యూనివర్శిటీలను కొనసాగించినా పరిపాలనలో గందరగోళం రావడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వీటిని మార్చుకోవలసిన నేపథ్యంలో ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్శిటీ, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్శిటీగా నామకరణం చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

అదే విధంగా ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ. ఈ ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీని మనం ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్పష్టంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీగా నామకరణం చేసుకున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్శిటీకి, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీగా ఆంధ్రప్రదేశ్ కొనసాగిస్తూనే ప్రత్యేకంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అగ్రికల్చర్ యూనివర్శిటీకి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీగా మనం మార్చుకోవడం జరిగింది అధ్యక్షా.

అదేవిధంగా డా వై.ఎస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్శిటీ. ఉమ్మడి రాష్ట్రంలో హార్టీకల్చర్ యూనివర్శిటీకి డా వై.ఎస్.ఆర్ గారి పేరు ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టీకల్చర్ యూనివర్శిటీగా మనం నామకరణం చేసుకోవడం జరిగింది అధ్యక్షా. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో డా వై.ఎస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్శిటీ కొనసాగుతూనే ఉంది. ఈ యూనివర్సిటీలన్నీ కూడా ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ పేరుమీద ఉన్న రాష్ట్రంలో ఏర్పడిన యూనివర్శిటీలు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఈ యూనివర్శిటీల నామకరణం మనం మార్చుకోవడం జరిగింది.

అదేవిధంగా వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ. తిరుపతిలో ఉన్నటువంటి ఈ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వెటర్నరీ యూనివర్సిటీకి పి.వి. నర్సింహా రావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీగా పేరు పెట్టుకోవడం జరిగింది. ఆ కోవలో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీగా ఉమ్మడి రాష్ట్రాలలో ఉన్న యూనివర్సిటీని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టుకోవడం జరిగింది. ఇది ఒక వ్యక్తి కోసమో, కులం కోసమో, ఒక కుటుంబం కోసమో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతోంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన యూనివర్సిటి. ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు గారి పేరు కొనసాగుతోంది. తెలంగాణలో ఉన్న యూనివర్సిటీకి ఈ నాలుగు యూనివర్సిటీల పేర్లు ఏవిధంగానైతే మనం నామకరణం చేసుకొని ఇక్కడున్న ఈ ప్రాంతంలో నిర్వహించే యూనివర్సిటీలకు కొత్త నామకరణం ఎట్లయితే చేసుకున్నామో, ఈనాడు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తెలుగు యూనివర్సిటీకి కూడా సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టుకోవడం జరిగింది.

సురవరం ప్రతాప్ రెడ్డి గారి సేవల పట్ల, వారు తెలంగాణ రాష్ట్రానికి, సాయుధ పోరాటానికి, లేకపోతే నిజాంలకు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రాంతానికి అసలు భాషనే లేదన్న సందర్భంలో 354 మంది గొప్ప కవులతో ఆనాడు

సమావేశాన్ని ఏర్పాటు చేసి గొల్కొండ పత్రికను వారు ప్రారంభించి తెలంగాణ ఉద్యమాన్ని ఆనాడు నిజాంకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల్లో వారు ముందు భాగాన నిలబడి ముందుకు నడిపించారు. ఇదే కాదు అధ్యక్షా, ఇంకా రెండు, మూడు విషయాలు ఉన్నాయి.

ఇప్పుడు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్ళింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రోడ్డు రవాణ సంస్థను టి.జి.ఎస్.ఆర్.టి.సిగా మనం పేరు మార్చుకున్నాము. అదేవిధంగా ఎ.పి.ఐ.ఐ.సి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్‌ని తెలంగాణా రాష్ట్రం టి.జి.ఐ.ఐ.సి క్రింద తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ క్రింద మనం పేరు మార్చుకున్నాము. అదేవిధంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎ.పి.పి.ఎస్.సి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా మనం పేరు మార్చుకున్నాము.

12.30 మ. అధ్యక్షా, ఇవన్నీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, తెలంగాణ రాష్ట్రం యొక్క మనుగడను మనం ఉనికిలోకి తీసుకొచ్చిన తరువాత మన రాష్ట్రానికి పరిపాలనలో భాగంగా వచ్చిన యూనివర్శిటీలు కావచ్చు,సంస్థలు కావచ్చు, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా గుర్తింపు ఉండాలి, యూనివర్శిటీలకు ప్రత్యేకంగా నామకరణం ఉండాలి. ఒకే పేరు మీద రెండు ప్రాంతాలలో రెండు యూనివర్శిటీలుంటే గందరగోళం వస్తుంది, పరిపాలనలో. ఆంధ్రప్రదేశ్ అనేది ఒక ప్రత్యేక రాష్ట్రం. తెలంగాణ అనేది ఇంకొక ప్రత్యేక రాష్ట్రం. ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో యూనివర్శిటీలకు ప్రత్యేకమైన నామకరణం ఉండాలనే ఆలోచనతోనే, పొట్టి శ్రీరాములు గారి పేరు స్థానంలో, సురవరం ప్రతాపరెడ్డి గారి పేరుని ఈరోజు ప్రతిపాదించిన్రు. కాకపోతే బయట కొంతమంది ఎట్ల మాట్లాడుతున్నారంటే ఈ ప్రభుత్వానికి లేకపోతే ముఖ్యమంత్రికి ఒక కులం పట్లనో, ఒక వ్యక్తి పట్లనో వాళ్లకి ప్రత్యేకమైన అభిమానముంది అంటున్నారు. అధ్యక్షా నాకు అదే ఉంటే కోటీ ఉమెన్స్ కాలేజిని యూనివర్శిటీ చేస్తే, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ అని ఎందుకు నామకరణం చేస్తా అధ్యక్షా? అదే ఉమ్మడి రాష్ట్రంలో Indian Institute of Handloom & Technology అని ఒకే యూనివర్శిటీ ఉంటే అది ఆంధ్రప్రదేశ్ నెల్లూరులో ఉంటే నేను వచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి కొత్త యూనివర్శిటీని తెలంగాణాకు Indian Institute of Handloom & Technology ని మంజూరు చేయించుకుని, దానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ గారి పేరుని పెట్టినాం అధ్యక్షా. విజ్ఞతతో, విశాల ప్రయోజనాల కోసం ఈరోజు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను, బాధ్యతాయుతమైన వ్యక్తులు, కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వాళ్లు, కులాన్ని ఆపాదించి, ఒక కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం భావ్యం కాదు అధ్యక్షా. వారు కించపరుస్తున్న కులము వాళ్లు, వాళ్ల నియోజకవర్గంలో వారికి ఓట్లు వెయ్యలేదా? ఏ కులాన్ని కించపరిచినా కూడా ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు, ఇది మంచి పద్ధతి కాదు. కులాలవారీగా విభజించి రాజకీయ ప్రయోజనం పొందాలి అనే ఆలోచన ఎవరైనా చేస్తే ఈ సభ, అందరం కలిసికట్టుగా దాన్ని తిరస్కరించాల్సిన అవసరముంది అధ్యక్షా. ఇట్లాంటి ఆలోచనలు తెలంగాణ సమాజానికి మంచిది కాదు. కుల ప్రాతిపదికనో, మత ప్రాతిపదికనో విభజించి, రాజకీయ ప్రయోజనం పొందాలని ఎవరైనా అనుకుంటే, అది తప్పు అధ్యక్షా. అదే విధంగా ఈ సందర్భంలో ఇంకొక అంశాన్ని నేను గుర్తుచేయదల చుకున్నాను. సరే వారిక్కడ లేరు, వారి పేరు ఎందుకు ప్రస్తావిస్తలేను అంటే సభలో లేని సభ్యుల పేర్లు ప్రస్తావించడం నాకిష్టం లేదు. కాకపోతే అహ్మదాబాద్‌లో ఒక స్టేడియం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి పేరు మీద ఉండె అధ్యక్షా. సర్దార్ వల్లభభాయ్ పటేల్‌గారంటే ఉక్కు మనిషి, స్వతంత్రం కోసం కొట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. అట్లాంటి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌గారి పేరు మీద ఉన్న స్టేడియంని నరేంద్ర మోదీ స్టేడియం కింద పేరు మార్చారు అధ్యక్షా. దేశస్వతంత్రం కోసం కొట్లాడిన సర్దార్ వల్లభ భాయ్ పటేల్ గారి పేరు తీసి, నరేంద్ర మోదీ గారి పేరు పెట్టిన సంఘటన గుజరాత్‌లో జరిగింది అధ్యక్షా. మేము అట్లాంటి తప్పిదం చేయలేదు. చెయ్యం. మాకు అట్లాంటి ఆలోచన లేదు. ఈ రాష్ట్రంలో ఎప్పుడూ జరగనట్లుగా మొదటిసారిగా ఈ ప్రభుత్వం . .. అందుకోసమని బాధ్యత ఉన్నవాళ్లు ఏదైనా మాట్లాడేటప్పుడు

కొంత ఆలోచన చేసి, జాగ్రత్తగా మాట్లాడాలి. ఎందుకంటే మనం చాలా మందికి ఆదర్శంగా నిలబడాల్సిన వాళ్లం. కాబట్టి దయచేసి, ఈ సభలో నా విన్నపం ఒక్కటే, సభ్యులకు. పరిపాలనలో భాగంగానే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ కావచ్చు, లేకపోతే అగ్రికల్చర్ యూనివర్శిటీ కావచ్చు, లేకపోతే హార్టికల్చర్ యూనివర్శిటీ కావచ్చు, లేకపోతే వెటర్నరీ యూనివర్శిటీ కావచ్చు, లేదా ఈ నాటి తెలుగు యూనివర్శిటీ కావచ్చు. ఇవన్నీ కూడా పరిపాలనలో భాగంగానే రెండు రాష్ట్రాలలో ఒకే పేరు మీద యూనివర్శిటీలుగాని, సంస్థలుగాని ఉండడం వలన, పరిపాలనాపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. ఆ సమస్యలని పరిష్కరించడం కోసమే తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న యూనివర్శిటీలకు గాని, సంస్థలకు గాని తెలంగాణాకు సంబంధించిన పేర్లు పెడుతున్నాం. అదే విధంగా పొట్టి శ్రీరాములుగారి పట్ల గాని, పెద్దలు మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ రోషయ్యగారి పట్ల గాని, ఆర్యవైశ్య సమాజం పట్ల గాని ఈ ప్రభుత్వానికి అపారమైన గౌరవము, నమ్మకం, విశ్వాసం ఉన్నది. అందుకే ఈ సభ ద్వారా తమరి అనుమతి ద్వారా ఈ మధ్యనే నరేంద్ర మోదీగారు, మేమందరం కలిసి చర్లపల్లి రైల్వే స్టేషన్ అనే ఒక పెద్ద హబ్‌ను ప్రారంభించుకున్నాము. సికింద్రాబాద్, కాచీగుడా, నాంపల్లి రైల్వే స్టేషన్ల కంటే కూడా ఒక పెద్ద రైల్వే జంక్షన్ ప్రారంభించుకున్నాము. నేను కేంద్ర ప్రభుత్వానికి, కిషన్‌రెడ్డిగారికి, బండి సంజయ్‌గారికి లేఖలు రాయబోతున్నా. ఆ చర్లపల్లి టర్మినల్‌కి పొట్టి శ్రీరాములుగారి పేరు పెట్టుకుని, వారికి దేశంపట్ల భక్తి, దేశం కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుందాం. తెలంగాణ హైదరాబాద్ నగరంలో పొట్టి శ్రీరాములుగారి పేరు ఆ చర్లపల్లి టెర్మినల్‌కు మనం పెట్టుకుందాం. కిషన్‌రెడ్డిగారిని, బండి సంజయ్‌గారిని నేను విజ్ఞప్తి చేస్తున్నా. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొచ్చి, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కి మనం పొట్టి శ్రీరాములుగారి పేరు పెట్టుకుందాం అధ్యక్షా.

అదే విధంగా నేను అధికారులకి ఆదేశాలిస్తున్నా. మనకు బల్కంపేటలో Nature Cure Hospital ఉంది అధ్యక్షా. రోశయ్యగారి ఇంటికి కాస్తదూరంలో ఉంటుంది ఈ Nature Cure Hospital. దానికి రోశయ్యగారి పేరు పెట్టడమే కాకుండా, పెద్దలు రోశయ్యగారి విగ్రహాన్ని అక్కడ పెద్ద ఎత్తున పెట్టుకుని, వారి వర్ధంతులు,జయంతులు నిర్వహించడానికి అధికారికంగా, రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది. వారు ఉమ్మడి రాష్ట్రానికి 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన సుదీర్ఘమైన అనుభవజ్ఞులు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించారు. ఒక సందర్భంలో వారు మాట్లాడుతూ, నేను పూర్తిగా హైదరాబాద్‌కి వచ్చాను, చీరాలలో నాకేమీ లేదు, నేను మొత్తం హైదరాబాద్ వాసినే. నేను హైదరాబాద్‌లోనే ఉంటున్నా అని పెద్దలు రోశయ్యగారు చెప్పారు. వారి పట్ల మా సభ్యులందరికీ, including దావెూదర్ రాజనర్సింహగారికి, ఇతర మిత్రులకి ఎవ్వరికీ కూడా భిన్నాభిప్రాయం లేదు. రోశయ్యగారు చేసిన సేవలకు గుర్తింపుగా బల్కంపేటలో ఉన్న Nature Cure Hospital కు రోశయ్యగారి ప్రకృతి వైద్య చికిత్సాలయం అని పేరు పెడుతున్నాము. వారి వల్ల ఇక్కడ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఎవరు వెళ్లినా కూడా రోశయ్యగారిని స్మరించుకునే విధంగా వారి పేరు పెట్టడమే కాదు, రోశయ్యగారి విగ్రహాన్ని కూడా అక్కడ పెట్టి, అక్కడ మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడదాం. నేను ఇక్కడనుండే అధికారులకు ఆదేశాలిస్తున్నా. రోశయ్యగారి యొక్క సేవలను కీర్తించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్య వైశ్యుల పట్ల ఉన్న ప్రత్యేకమైన అభిమానాన్ని ఈ రెండు చర్యల ద్వారామనం నిరూపించుకుందామని తెలియజేస్తూ, అనుమతిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా అధ్యక్షా.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (బీజేపీ ఫ్లోర్ లీడర్):-

ధన్యవాదాలు అధ్యక్షా. అహ్మదాబాద్‌లో ఉన్నటువంటి స్టేడియం పేరు సర్దార్ వల్లభభాయ్ పటేల్‌గారి పేరు మీదనే ఉన్నది. అక్కడ ఉన్న గ్రౌండ్‌కి మాత్రమే నరేంద్ర మోదీగారి పేరు పెట్టారు గాని, స్టేడియం పేరు మార్చలేదు. స్టేడియం పేరు అలాగే, సర్దార్ వల్లభభాయ్ పటేల్‌గారి పేరు మీదనే ఉన్నది, గ్రౌండ్‌కి మాత్రమే నరేంద్ర మోదీగారి పేరు పెట్టారు. రెండవది, ఈరోజు ఉన్నటువంటి పొట్టి శ్రీరాములుగారి పేరు మార్చారు. రైల్వే స్టేషన్‌కి ఆ పేరు పెడతామని అంటున్నారు

కదా, మరి ఈ పేరు ఎందుకు మార్చాల్సివస్తున్నది? మరి ఉస్మానియా యూనివర్శిటీ ఉంది కదా, దానికి పేరు మార్చి, సురవరం ప్రతాపరెడ్డిగారి పేరు పెట్టుకోవచ్చు గాని, ఉన్న పొట్టి శ్రీరాములుగారి పేరు తీసి, రైల్వే హబ్‌కి పెడదాము అని చెప్పడం ఎంతవరకు సమంజసం అధ్యక్షా? మీరు కావాలనుకుంటే ఉస్మానియా యూనివర్శిటీకి పేరు మార్చి, సురవరం ప్రతాపరెడ్డిగారి పేరు పెట్టుకోండి గాని, మీరు ఇక్కడున్నటువంటి పొట్టి శ్రీరాములుగారి పేరు మార్చాలని ఆలోచన చేయడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ సూర్యనారాయణ ధన్‌పాల్(నిజామాబాద్ అర్బన్):- అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, తెలంగాణ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అధ్యక్షా. ఇది తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఒక అవివేక చర్య అని తెలియజేస్తున్నాను. తెలుగు యూనివర్శిటీ అంటేనే గుర్తుకువచ్చేది పొట్టి శ్రీరాములు గారి పేరు. ఈ మార్పును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. పొట్టి శ్రీరాములుగారు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, దేశం గర్వించే మహనీయులలో ఒకరు. స్వాతంత్ర పోరాటంలో గాంధీగారితో కలిసి పనిచేసి, ఖాదీ ఉద్యమము, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పొట్టి శ్రీరాములుగారు అధ్యక్షా. అతని అహింసా మార్గం, పట్టుదల, ధైర్యం దేశానికి మార్గదర్శకంగా నిలిచాయి. పొట్టి శ్రీరాములుగారు కేవలం భాషాపరమైన ఉద్యమం కొరకే కాకుండా, దళితుల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు. దళితులని దేవాలయాలలోకి ప్రవేశింపచేయాలని నిరాహార దీక్షచేసి, మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసిన మహనీయుడు. పొట్టి శ్రీరాములుగారి త్యాగమే భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు పునాదులయినాయి. ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు ఆయన 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షచేసి, తన ప్రాణాలను అర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములుగారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించింది అధ్యక్షా.

12.40 మ. ఆయన లేకుండా అప్పుడు ఆంధ్రప్రదేశ్ గానీ, ఇప్పుడు తెలంగాణ గానీ ఉండేవి కావు అధ్యక్షా. ఒక పెద్ద మద్రాస్ రాష్ట్రమే ఉండేది. తెలంగాణ కూడా ఆయన వేసిన పునాది పైనే నిర్మించబడింది. తెలుగు భాషా, సంస్కృతి, సాంప్రదాయాలను, తెలుగు జాతి గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారు. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచన చేయాలని, పొట్టి శ్రీరాములు గారి పేరు తొలగించడం అంటే తెలుగువారి త్యాగాన్ని అవమానించినట్లే అధ్యక్షా.

సురవరం ప్రతాపరెడ్డిగారి పేరును మీరు కొత్త కొత్త యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్న వాటికి పెట్టాలని కోరుతున్నాను. సురవరం ప్రతాపరెడ్డిగారు గొప్ప సంస్కృతి, శాస్త్రవేత్త సమాజ సేవకులు వారిని గౌరవించడాన్ని మేము పూర్తిగా స్వాగతిస్తున్నాము. సురవరం ప్రతాపరెడ్డిగారు పత్రికా సంపాదకులుగా, పరిశోధకులుగా, పండితులుగా, రచయితలుగా, క్రియాశీల ఉద్యమకారుడిగా, నిజాం నిరంకుశ పాలనలో తెలుగువారిపై జరుగుతున్న అవమానాలను, అఘాయిత్యాలను వ్యతిరేకంగా తన కలంతో ప్రజలను ఉత్తేజపరిచి నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా ఆయన కలం ద్వారా ప్రజలను ఉత్తేజపరిచిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డిగారు. అలాంటి మహనీయుని పేరును చిరస్థాయిలో తెలంగాణ బిడ్డల గుండెల్లో నిలవాలంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉస్మానియా యూనివర్సిటీకి అతని పేరును పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా. కాబట్టి అలాంటి నిజాం పేరును మార్చి సురవరం ప్రతాపరెడ్డిగారి పేరు పెడితే బాగుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకంటే పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం అనేది ఒక మహనీయుని పేరు మీద భారతదేశంలో ఉన్న ఏకైక విశ్వ విద్యాలయం అధ్యక్షా.

గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆంధ్రలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు నాకు తెలిసి ఇప్పటి వరకు లేదు అధ్యక్షా. యన్టీఆర్ గారి పేరు ఉంటే ఆంధ్రకు పోతే మనం తెలంగాణలో వేరే పేరు పెట్టుకున్నాము. కానీ పొట్టి శ్రీరాములు గారి పేరు ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా కూడా లేదు. పేరు మార్పు అనేది ఒక తెలుగు జాతికే అవమానం కాదు, ఇరు రాష్ట్రాల్లో ఉన్న వైశ్య జాతినే అవమానించినట్లు అవుతుంది. పేరు మార్పును వాపస్ తీసుకోండి. లేదంటే బయట ఆర్యవైశ్య జాతి అంతా కూడా ఒక్కటైపోతున్నారు. ఎందుకంటే పొట్టి శ్రీరాములు గారు ఆర్యవైశ్యుల ఆరాధ్యనేత. ఆయన పేరు మార్పు అంటే నిజంగా తెలుగు ప్రజలను అవమానించినట్లే. కావున విశ్వవిద్యాలయం పేరును మార్చాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం పేరు దేశ భక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీయడమే ఈ చర్య అని తెలియజేస్తున్నాను. పొట్టి శ్రీరాములు గారు, నాలాంటి వారు 10 మంది ఉంటే చాలు, స్వాతంత్ర్యం ఎప్పుడో వచ్చేదని గాంధీగారు స్వయంగా వ్యాఖ్యానించడం జరిగింది.

అధ్యక్షా, మన జాతికి, కులానికి అవమానం జరిగితే ఎవ్వరికైనా బాధ కలుగుతుంది. ఈనాడు బయట సమాజంలో వైశ్యులందరూ పేరు మార్పును వ్యతిరేకిస్తున్నారు. మీరు పేరును వాపసు తీసుకోకుంటే పెద్ద ఉద్యమమే చేయడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! آج یہاں پر حکومت کی جانب سے ایس سیز ایس ٹیز اور بی سیز کے فائدہ کے لئے سرکاری بلز پیش کئے گئے ہیں۔ لیکن بعض لوگوں کی جانب سے چرلہ پلی اسٹیشن اور چرلہ پلی ہب کا نام تبدیل کرنے کی تجویز رکھی گئی ہے۔ بجائے اس کے کہ وہ سرکاری بلز پر بات کرتے ان کے 1.*** 1.*** پاس شرم نام کی کوئی چیز نہیں ہے۔ میر عثمان علی خان صاحب نہ صرف یہاں کے نظام تھے بلکہ آندھرا پردیش کے پہلے راج پرمکھ تھے۔ He was the first Governor of the State of Andhra Pradesh in independent India. اس کے باوجود ان کے نام سے ان لوگوں کو اتنی تکلیف ہے تو ہندوستان کے بارے میں ان لوگوں کا تعلق کیا ہے اور یہ کیا سوچ سکتے ہیں، وہ آپ کے سامنے ہے۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ حکومت نے جو کچھ پیش کیا ہے، ہم اس کی تائید کرتے ہیں۔ شکریہ۔

1.*** Expunged as ordered by the Chair

(ఈ దశలో బీజేపి సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వరరెడ్డి.. తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్:- నాగరాజు గారూ మాట్లాడండి. నాగరాజుగారు మాట్లాడిన తరువాత మీకు(ఏలేటి మహేశ్వర రెడ్డిగారిని ఉద్దేశించి) అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ కె. ఆర్.నాగరాజు కె.(వర్ధన్నపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన దాని పైన మా అందరికీ ఎటువంటి బేధాభిప్రాయాలు లేవు. పొట్టి శ్రీరాములు గారంటే మాకు చాలా గౌరవం ఉంది. మేము చిన్ననాటి పుస్తకాల్లో చదువుకున్నాము. He is the inspiration for all the Communities and all the Indian people. కానీ వీరు కొత్తగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఢిల్లీలో అంబేద్కర్ గారి ఫోటోను తీసివేసారు. ఇప్పుడు మాట్లాడొద్దు గానీ సందర్భం వచ్చిందని చెబుతున్నాను. వినండి, వినే ఓపిక తెచ్చుకోండి. ఇండియన్ పీనల్ కోడ్‌ను భారతీయ న్యాయ సంహితగా మార్పు చేశారు. ఐపిసీని కూడా.., ఇలా చెప్పుకుంటూ పోతుంటే చాలా లిస్ట్ ఉన్నది. ఎక్కడా కూడా ఎవ్వరిని అగౌరపరచే ప్రభుత్వం కాదు మాది. అందరి పట్ల.., వీరు ఆ సభలో లేరు. వారంటే ఇండియన్ టీమ్ అంట, కాంగ్రెస్ అంటే పాకిస్తాన్ టీమా? వీరికి ముస్లింల పట్ల ఎలాంటి గౌరవం ఉందో చెప్పమనండి అధ్యక్షా. ముస్లింలు అంటే మన దేశ ప్రజలు కాదా? ఎంతసేపు మతాలను, కులాలను విడదీసి మాట్లాడే వీళ్లా అధ్యక్షా? ఎవరన్నారు? మీరు చూడండి? చూడండి? ఎక్కడున్నారో మీరు చూడండి. ఇంత అన్యాయంగా మాట్లాడుతున్నారు. ముస్లింలు అంటే ఎలాంటి గౌరవం ఉందో చెప్పమనండి అధ్యక్షా. ఎంతసేపు కులాలు, మతాలు ఇవే కావాలా అధ్యక్షా. దేశాన్ని అభివృద్ధిపరిచే దిశలో పోతున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏ విషయంలో నిర్ణయాలు తీసుకున్నా అవి అందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలి. ఇలాంటి వాటిని ఖండించవలసిన అవసరం ఉంది. అంబేద్కర్ గారిని నిండు సభలో అవమానిస్తారు. దాని గురించి ఎవరూ మాట్లాడరు. మాకు పొట్టి శ్రీరాములుగారి పైన

అభిమానం లేదా? స్పీకర్‌ని అవమానిస్తారు. ప్రతీది వీళ్ల ఇట్లనే. కాంగ్రెస్ అంటే పాకిస్తాన్ టీమా? కాంగ్రెస్ పార్టీ అంటే పాకిస్తాన్ టీమ్ అని సంబోధిస్తాడా? అంటే ముస్లింలకు ఎలాంటి గౌరవం ఇస్తున్నారు? ముస్లింలు అంటే మీకు ఎలాంటి గౌరవం ఉందో చెప్పమనండి? ఇంత అన్యాయమా? ఎంత సేపు కులాలు, మతాలు రెచ్చగొట్టడమేనా? తెలంగాణ ప్రభుత్వం చాలా సాఫీగా నడుస్తోంది. వీరికి కావలసింది కులాల సమస్యలు, వాటిని లేపాలి, సమస్యలు తేవాలి. ఇదేనా వీరికి ఉన్నది? కృతజ్ఞతలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- కూనంనేని సాంబశివరావుగారూ..

(బీజేపి సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీ పేరు ఉచ్చరణ చేయలేదు. కూర్చోండి హరీష్‌బాబు గారు. కూర్చోండి హరీష్‌బాబు గారు. కూర్చోండి సూర్యనారాయణ గారు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- Thank you అధ్యక్షా. చూడండి, బలాల గారు మాట్లాడుతూ, సిగ్గూ, శరం అనుకుంటూ మాట్లాడుతున్నాడు. First, he should also understand, the entire fight.... ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఏదైతే మీరు సురవరం ప్రతాపరెడ్డిగారు పేరు పెట్టాలని అనుకుంటున్నారో, వారు ఈ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన వ్యక్తి. మరి అలాంటి వ్యక్తి పేరును ప్రతిపాదిస్తున్నప్పుడు ఎవరి మీద చేయాలండీ? ఏ వ్యక్తి అయితే ఈ రాష్ట్రంలో గతంలో నిరంకుశ పాలన చేసి, అరాచకాలు చేసినటువంటి వ్యక్తి, ఆ నిజాం పేరును తీసేసి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి సురవరం ప్రతాపరెడ్డిగారు పేరును ప్రతిపాదించమనడం తప్పా? మీరు ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు గారి పేరు తీసివేసి సురవరం ప్రతాపరెడ్డిగారి పేరును ప్రతిపాదిస్తున్నారు కదా! ఏ ప్రాతిపదిక మీద ప్రతిపాదిస్తున్నారు? ఎందుకు ఆ పేరు మార్చాలనుకుంటున్నారు? ఇక్కడున్నటువంటి నిరంకుశ పాలన చేసినటువంటి వ్యక్తి పేరు తీసివేసి వారి పేరు పెడితే బాగుండేదని మాత్రమే చెప్పాము. కానీ ఎంఐఎం వారు ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు. ఈ సభలో ఈ రకంగానా మాట్లాడేది? ఇష్టానుసారంగా సిగ్గు, శరం అంటున్నాడు. ముందు ఆయనని విత్‌డ్రా చేసుకొమ్మనండి, క్షమాపణ చెప్పమనండి? ఒక ఎమ్మెల్యేగా ఎలక్ట్ అయిన వ్యక్తి నిండు సభలో ఈ రకంగా మాట్లాడడం సిగ్గు చేటు అధ్యక్షా. ఇది మంచి పద్ధతి కాదని, దయచేసి దానిని రికార్డుల నుండి తొలగించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము. కూనంనేని సాంబశివరావుగారూ..

12.50 మ. శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):- ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా మన ముఖ్యమంత్రి గారికి తెలుగు యూనివర్సిటీ పేరును సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీగా మార్చడం కొరకు నిర్ణయం తీసుకున్నందుకు మనస్ఫూర్తిగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు తెలుగు యూనివర్సిటీకి ఆవిష్కరణ చేసిన సందర్భంలో వివాదపూరితమైన విమర్శలు, ప్రతి విమర్శలు రావడం చాలా బాధాకరంగా ఉంది. పొట్టి శ్రీరాములు గారంటే మనందరికీ గౌరవమే. ముఖ్యమంత్రి గారు మంచి సముచితమైన ఒక నిర్ణయాన్ని చెప్పారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు వారి పేరు పెడతామని చెప్పారు. అలాగే రోశయ్య గారి పేరుతో ప్రతి సంవత్సరం కొన్ని అధికారికంగా కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది. అంటే ఇక్కడ కులం అనేది పాయింట్ కాదు. సురవరం ప్రతాపరెడ్డిగారు తెలంగాణాలోని ప్రథమ వైతాళికుడు అని యావత్ భారతదేశం అంతా అంగీకరించిన మాటా వాస్తవమా కాదా? సురవరం ప్రతాప రెడ్డిగారు మొత్తం తెలంగాణ ప్రజల్లోనే ప్రథమ వైతాళికుడు. అదేవిధంగా 1930లో మొట్టమొదటిసారిగా ఏర్పాటైన ఆంధ్ర మహాసభకు వారు ప్రథమ అధ్యక్షుడు. ఎందుకు ఏర్పాటైందంటే, ఆ రోజుల్లో తెలుగు మాట్లాడే అవకాశం ఉండేది కాదనే విషయం మనందరికీ తెలుసు. ఆంధ్ర మహాసభ ప్రారంభమే తెలుగు భాష మాట్లాడే హక్కుకోసం. దానితోపాటు వెట్టి చాకిరీ రద్దు కొరకు దాని తరువాత అనేక అంశాలు జోడి అయ్యాయి. ఆ ఆంధ్ర మహాసభే అంతిమంగా ఆనాడు హైదరాబాద్ రాష్ట్రం సాధించుకోవడానికి కేంద్రం అయినా.., ఆనాడు

భారతదేశంలో విలీనం కావడానికి చేసిన పోరాటానికి అంకురార్పణ చేసినటువంటి ప్రథమ ఆంధ్ర మహాసభకు సురవరం ప్రతాప రెడ్డిగారు అధ్యక్షత వహించారు. అంటే అక్కడ నుండి మొదలై ఆనాడు భారతదేశంలో విలీనమైంది. ఆ మధ్య కాలంలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రే ఇవాళ తెలంగాణను నడిపిస్తోంది. ఆ తెలంగాణ సాయుధ పోరాటానికి బీజాలు వేసింది కూడా ఆ ఆంధ్ర మహాసభే అధ్యక్షా. రావి నారాయణ రెడ్డి గారు గాని, బద్ధం మల్లారెడ్డి గారు గాని, మగ్దూం మొయినుద్దీన్ గారు గానీ, అక్కడ భాష లేదు, మతం లేదు. అందరూ కలిసి ఐలమ్మ గారి పేరు పెట్టారు. ఆమె కమ్యూనిస్టు పార్టీ. అదేవిధంగా దొడ్డి కొమురయ్య కమ్యూనిస్టు బిడ్డ. అసలు ఈ తెలంగాణ ఆనాడు విముక్తిలో ఇక్కడ కూర్చున్న వారందరూ అంగీకరిస్తారు. ఎక్కువ త్యాగాలు చేసిన వారు దాదాపు 5వేల మంది ప్రాణాలు కోల్పోయింది ఎవరని అంటే దాదాపు 5వేల మందిలో 99 శాతం మంది కమ్యూనిస్టులే ఉన్నారు. అంత గొప్ప చరిత్ర కలిగిన సురవరం ప్రతాప రెడ్డిగారు.., ఇక్కడ రెండింటికి అనుసంధానం ఉంది. భాష - తెలుగు యూనివర్సిటీది. ఆనాడు తెలుగు పేరుతోనే మొదటి ఉద్యమం ప్రారభించింది ఆయన. అలాగే తెలంగాణలో కవులు లేరు అనే అవహాస్యం ఒక ప్రముఖుడు చేసినప్పుడు 364 మంది కవులను వారు సమీకరించి, ఆర్టికల్స్‌ను 6 నెలలో గోల్కొండ పత్రికలో ప్రచురింప చేశారు,ఇది తెలంగాణ సత్తా. కవులు, కళాకారులు, సాహిత్యానికి గడ్డ తెలంగాణ అని చెప్పి రుజువు చేసినటువంటి గొప్ప వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డిగారు. అందువల్ల దయచేసి ఉస్మానియా యూనివర్శిటీ పేరు మార్చాలా? ఇంకొటి మార్చాలా? అటువంటి వాటి జోలికి వెళ్ళకుండా పెద్దమనుసుతో అందరూ అంగీకరిస్తే సంతోషమని తెలుపుతున్నాను. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు చక్కగా చెప్పారు. ఎన్.జి. రంగా గారు చాలా గొప్ప వ్యక్తి. ఆనాడు నెహ్రూ గారితో ధీటుగా ఆ రోజుల్లో భారతదేశ రాజకీయాల్లో గొప్ప పేరు ఉండేది. ఆయన పేరుతో ఉన్న వ్యవసాయ యూనివర్సిటీని పేరు మార్చి జయశంకర్ పేరు పెట్టారు. మరి ఆనాడు ఈ కులం పేరుతో చర్చ జరగలేదు. ఎన్టీఆర్ మనందరికీ తెలిసిన వ్యక్తే. ఆయన పేరు తీసి కాళోజీ పేరు పెట్టారు. కులం పేరుతో చర్చలు ఏం జరగలేదు. ఇవాళ కూడా జరగొద్దని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే, మనకు అందరూ ఒకటే. పొట్టి శ్రీరాములు గారు ఆదర్శవంతులే, వారిని సమున్నతగా సముచిత రీతిలో గౌరవించే విధంగా వారి పేరు.., ఎందుకంటే ఇంకొక లాజికల్‌గా కూడా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇదే పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సిటీలున్నాయి. తెలుగు యూనివర్సిటీ విడిపోయిందంటే, పొట్టి శ్రీరాములు పేరు అక్కడ ఉన్నట్లే. పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు యూనివర్సిటీని అక్కడ అలాగే కొనసాగుతోంది. ఎన్టీఆర్ పేరుతో ఉన్న హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో అలాగే కొనసాగుతోంది. ఎన్.జి.రంగా గారి పేరుతో ఉన్న వ్యవసాయ యూనివర్సిటీ అలాగే కొనసాగుతోంది. దానికి సంబంధించిన అవశేషమే మనం ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాము. అందుకని దానిలో నుండి చీలికగా వచ్చిన భాగానికి పేరు మనం పెట్టుకోవడం జరిగింది. బిల్డింగులు అటువంటివి అంటే కొత్తగా అక్కడ బిల్డింగ్ లేవు, ఇక్కడ ఉండమంటే కట్టుకుంటారు. మొన్న చంద్రబాబు గారు కూడా చెప్పారు. వారు పొట్టి శ్రీరాములు గారి పేరుతో ఘనంగా చేస్తామని చెప్పారు. ఎందుకంటే ఇది ఒకరిపైన ఒకరికి ద్వేషం అనేది కాదు. ఆ ఉద్యమం అలా వచ్చింది. ఉద్యమం వచ్చినప్పుడు మనకు సంబంధించిన వాళ్ళను గౌరవించుకోవాలి.

మాకు సంబంధించిన అంశం ఒకటి చెబుతాను. విశాలాంధ్ర పేరు మీరు వినే ఉంటారు. ఆనాడు విశాలాంధ్ర, తెలంగాణ అంటే.. హైదరాబాద్ సంస్థానం, ఆంధ్రప్రదేశ్ రెండు కలిసి విశాలాంధ్రగా ఉండాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు. మా పెద్దలందరూ చేశారు. ఆ ఉద్యమాల నేపథ్యంలోని విశాలాంధ్ర పెద్దమనుసుల ఒప్పందం ఇవన్నీ జరిగాయి. విశాలాంధ్ర ఏర్పడడం జరిగింది. అంత గొప్ప చరిత్ర కలిగిన విశాలాంధ్ర పేరుతో మాకు ఒక పత్రిక ఉండేది. ఇప్పుడు విడిపోయిన తరువాత.., మాకు సెంటిమెంట్.., నేను కూడా విశాలాంధ్ర నుండే జర్నలిస్టుగా వచ్చాను. మా శ్రీనివాస్ రెడ్డి గారు కూడా విశాలాంధ్ర నుండే జర్నలిస్టుగా వచ్చారు. మా రాఘవాచారి గారు విశాలాంధ్ర నుండే.., వారు గొప్ప పత్రిక సంపాదకులు. భారతదేశం గర్వించదగ్గ సంపాదకుల్లో

గొప్ప వ్యక్తి. ఆ విధంగా వస్తే, మా అందరికీ కూడా బాధే. కానీ, విశాలాంధ్ర పేరు బదులు ప్రజాపక్షం అని పేరు పెట్టుకున్నాము. అలాగే సీపీయంకు సంబంధించి వారికి ప్రజాశక్తి అనే ఒక పత్రిక ఉండేది. దానిపేరు నవతెలంగాణగా మార్చుకోవడం జరిగింది. అందువల్ల మాకు ఇష్టం ఉన్నవి కూడా ఇక్కడున్న భౌతికపరిస్థితుల వలన, భౌగోళికపరిస్థితుల వలన తప్పనిసరిగా మార్చుకోవడం జరుగతోంది తప్ప, ఒకరిపైన ఒకరిక ద్వేషం అనేది లేదు. వారు చాలా చక్కగా వివరించి చెప్పారు. లేకపోతే రెడ్డి ఏంటి? రంగా ఏ కులం, ఎన్టీఆర్ ఏ కులం, జయశంకర్ ఏ కులం, కొండా లక్ష్మణ్ బాపూజీ ఏ కులం? ఈ విధంగా మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఇంతకుముందు చెప్పింది Chandrababu Naidu expressed the Government's commitment to establish a Telugu University in the name of Potti Sreeramulu. అంటే తెలుగు యూనివర్సిటీని ఈ పొట్టి శ్రీరాములు పేరుతో ఆటోమేటిక్‌గా ఆ యూనివర్సిటీ వచ్చేస్తుంది. మనం ఎప్పుడైతే నిర్ణయం చేశామో, చంద్రబాబు గారు అక్కడ నిర్ణయం చేశారు. అందువల్ల ఆ ప్రాంతంలో వారిని గౌరవస్తూనే,ఆ పేరుతో ఇక్కడ పొట్టి శ్రీరాములు పేరు కూడా ఉండే విధంగా మంచి నిర్ణయం చేసినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ వారిని కూడా కోరుతున్నాను. సురవరం ప్రతాప రెడ్డి గారి పేరును, జయశంకర్ గారి పేరును అక్కడ కూడా పెడితే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఉస్మానియా యూనివర్శిటీ వంటి వాటి జోలికి మనం వెళ్ళవద్దు. ఎందుకంటే మన రాజ్యాంగం మతాలు, కులాలు అంగీకరిస్తుంది కాబట్టి, దాని జోలికి వెళ్ళకుండా మనం వారు చేసిన ప్రతిపాదన బిల్లు రూపంలో ప్రవేశపెట్టారు. అందరూ పెద్దమనసుతో ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే, మన ప్రథమ వైతాళికుడికి సమున్నతమైన గౌరవాన్ని అందించినట్లుగా, ఆయన చనిపోయిన అనేక సంవత్సరాల తరువాత ఆయన్ని గుర్తు చేస్తున్నట్లుగా, ఆ విధంగా ఆయన పట్ల మనకున్న ఆరాధ్య భావాన్ని తెలియజేసినట్లుగా తెలంగాణ ప్రజలు వారిని చిరస్థాయిగా గుండెల్లో దాచుకున్నట్లు అర్థమవుతుందని తెలుపుతూ, అందరికీ నేను చేతులెత్తి నమస్కరిస్తున్నాను. దీనిని ఫర్దర్‌గా డిస్ప్యూట్ కానివ్వకుండా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

1.00 మ. **శ్రీ సి.దామోదర్ రాజనర్సింహ (గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు)**:- అధ్యక్షా, అవేదన అర్థమవుతుంది, కానీ మతపరంగా రాజకీయాలు, రెచ్చగొట్టే రాజకీయాలు వద్దు. అందరిని గౌరవిస్తాము. సురవరం ప్రతాప్ రెడ్డి గారే గానీ, పొట్టి శ్రీరాములు గారే కానీ, రోశయ్య గారే కానీ.., రోశయ్య గారు మంచి వక్త. పదహార్లు సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మా అందరికీ స్ఫూర్తి దాత. ఆనాడు నిరాహారదీక్ష ద్వారా ప్రాణాలు లెక్క చేయకుండా ఒక్క రాష్ట్రం కావాలని చెప్పి ముందుకు వచ్చిన మహానీయుడు పొట్టి శ్రీరాములు గారు. సహజంగా రాష్ట్రమేర్పడింది. 1920-30 దశకంలో ఆనాడు తెలుగు భాషస్ఫూర్తి. మా మెదక్ జిల్లా, జోగ్‌పేట్‌లో మొట్టమొదటి తెలుగు మహాసభ జరిగింది. తెలంగాణ పోరాట చరిత్ర తీసుకుంటే, తెలంగాణ తెలుగు భాష తీసుకుంటే దానికి సురవరం ప్రతాప్ రెడ్డి గారు పర్యాయ పదం. అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టడం, పేరు మార్చడం, ఈ రోజు ముఖ్యమంత్రి గారు ప్రకటించడం.. చర్లపల్లి చాలా పెద్ద రైల్వే టర్మినల్. దానికి పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టడం, అదే రకంగా one of the best Parliamentarians రోశయ్య గారి పేరు పెట్టడం, మా ఆయుష్ శాఖకు సంబంధించి బల్కంపేట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌కు ఆ నామకరణం చేయడం, దాంతో సహా ఒక విగ్రహాన్ని స్థాపించడం, ఆఫీషియల్‌గా ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు జరపాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. చరిత్రలోకి పోతే ఏ ఒక్కరిని, ఏ మహానీయుడిని, ఏ త్యాగమూర్తిని, ఏ స్ఫూర్తి దాతను కూడా అవమానించినట్లు కాదు అధ్యక్షా. చక్కగా అన్ని ఉదాహరణలు మా ముఖ్యమంత్రి గారు చెప్పారు. Let us come out of that. ఆలోచనలో నుంచి బయటకు వచ్చి, ఒక విశాల ఆలోచన, బ్రాడర్ పర్స్‌పెక్టివ్‌గా ఈ బిల్లును ఆమోదించవల్సిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఇంకొకటి ముఖ్యమైన అంశం, పేపర్లో వచ్చిన వార్త అధ్యక్షా.. Chief Minister Chandra Babu Naidu

expressed the Government's commitment to establish the Telugu University in the name of Potti Sreeramulu in the December itself అనేవార్తపేపర్‌లో వచ్చింది. ఇవన్నీ మనం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- Now, the Government Bills.

The question is:

That the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025 be taken into consideration.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The Motion is carried and the Bill is considered.

CLAUSE 2

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There is no amendment to Clause 2 and they are before the House. The question is:

Those who are for the Clause 2, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Clause 2, do stand part of the Bill.

CLAUSE-3

MR. SPEAKER:- There is 1 Non-Official amendment to Clause 3

That the amendment given notice by Dhanpal Suryanarayana and others:

In Clause 3 the word Potti Sreeramulu Telugu University may be retained is before the House.

The question is:

Those who are for the amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment to Clause 3 is lost.

MR.SPEAKER:- The question is:

Those who are for Clause 3, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

Clause 3 do stand part of the Bill.

CLAUSE 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: There are no amendments to Clause 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

Those who are for Clause 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

Those who are for the Motion Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

That Clause 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Health and Medical to move the motion for passing the Bill.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That The Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025 be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"The Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025" be passed.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

MR. SPEAKER:- I request the Minister for Transport and BC Welfare to move the motion for taking into consideration of the Telangana Backward classes, Scheduled Castes, and Scheduled Tribes **(Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State)** Bill, 2025.

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, 2025 తెలంగాణ వెనకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, మరియు షెడ్యూల్ తెగల (విద్యా సంస్థలలో సీట్లు మరియు రాష్ట్రసర్వీసుల్లో నియామకాలు లేదా పదవుల రిజర్వేషన్) బిల్లును పరిశీలనలోకి తీసుకోవాల్సిందిగా అర్థిస్తున్నాను.

MR. SPEAKER:- Motion moved.

I request the Minister for Transport and BC Welfare to move the motion for taking into consideration of the Telangana Backward classes, **(Reservation of seats in Rural and Urban Local Bodies)** Bill, 2025.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభాపతి గారూ 2025 తెలంగాణ వెనకబడిన తరగతుల (గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్) బిల్లును పరిశీలనలోకి తీసుకోవాల్సిందిగా అర్థిస్తున్నాను.

MR. SPEAKER:- Motion moved.

మిస్టర్ స్పీకర్:- బీసీలకు సంబంధించి రెండు బిల్లులపై చర్చను కలిపి తీసుకోవడం జరుగుతుంది. అయితే రెండు బిల్లుల పాసింగ్ విడివిడిగా తీసుకుంటాను. Now, discussion on consideration of the Bills.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్) :- అధ్యక్షా, ఈ శాసన సభలో ఒక సాహసోపేతమైన నిర్ణయంతో ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న బీసీల కల నెరవేరబోతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి పెద్దలు రేవంత్ రెడ్డి గారు ఒక కృతనిశ్చయంతో, పెద్దలు రాహుల్ గాంధీ గారు లోక్‌సభ ప్రతిపక్ష నేత పాదయాత్ర చేస్తున్న సమయంలో ఈ దేశంలో ఉన్న ఎవరి ఇస్సా ఎంతో తెలాల్సిందే, వారికి రాజకీయ పరంగా, విద్య పరంగా, ఉద్యోగ పరంగా సమన్యాయం జరగాలనే ఆలోచన వారు చెప్పినప్పుడు ఇదే నిండు సభలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖామాత్యులు, మేమిద్దరం ప్రజల మధ్యలో పోరాటంతో ఉద్యమంలో కూడా ఒక బీసీ బిడ్డగా ముందుకు వచ్చిన పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా ఆనాడు ఇదే అసెంబ్లీలో మనం ప్రవేశపెట్టుకొని ముందుకు పోయే క్రమంలో వెనకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగల మరియు మిగతా బలహీనవర్గాలకు చెందినటువంటి ప్రజల అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య పరమైన ఉపాధి, విద్య, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి అమలు పరిచేలా, తెలంగాణ మంత్రివర్గం 04.02.2024 తేదీన చేసిన సిఫారస్సు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా సామాజిక, ఆర్థిక, విద్య పరమైన ఉపాధి, రాజకీయ కులగణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

1.10 మ. రాష్ట్రంలోని వెనుకబడిన కులాల, వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, ప్రజలకు సంబంధించి బలహీన వర్గాల స్థితిగతులను మెరుగుపరడానికి 10.10.2024 న జీ.వో.ఎమ్ఎస్18 ద్వారా జారీ చేసింది. ఆ తదుపరి సుమారు లక్షమంది ఎన్యూమరేటర్లు, శాస్రీయ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రతినిత్యం 8నుండి 10ఇండ్లలోకి తిరిగి ఒక్కొక్క ఉద్యోగికి 150 ఇండ్లను ఒక బ్లాక్‌గా చేసి ఒకే రోజు 150 ఇండ్లు కాకుండా 8,10 ఇండ్ల దగ్గరకు వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో ఇంచుమించు యాభైఐదు రోజులు ఆ తదుపరి సుమారు 70వేల మంది ఉద్యోగస్థులు డాటా ఎంట్రీ చేసి ఏదైతే ముందుకు తీసుకుపోయే క్రమంలో సోషల్ జస్టిస్ కేరాఫ్‌గా తెలంగాణ రాష్ట్రం నిలిచిన సందర్భంగా ఎవరూ ఊహించని విధంగా తెలంగాణ ప్రభుత్వం రెండు చారిత్రక నిర్ణయాలు తీసుకొని ఈ బీసీ కులగణను, ఎస్సీ

వర్గీకరణను కూడా ముందుకు పోయే క్రమంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా ఇది తెలంగాణ చేపట్టడం చాలా గర్వకారణంగా భావిస్తున్నాము. ఇది మా గౌరవ ముఖ్యమంత్రిగారి పట్టుదలకు, నాకంటు అవకాశం వచ్చినప్పుడు చరిత్రలో నిలిచిపోయే..., లేదు బలహీన వర్గాలు గత కొన్ని సంవత్సరాలుగా, దశాబ్ధాలుగా ఎదురుచూస్తున్న ఈ బిల్లును అమలు చేయాల్సిందేనని, రాహుల్‌గాంధీ గారు ఇచ్చిన ఆలోచనను అందుకొని ముందుకుపోయే విధంగా మొట్టమొదటిసారిగా ఈ బృహత్ యాజ్ఞాన్ని తలపెట్టింది. శాస్త్రీయంగా తప్పులు లేకుండా ఎద్దైతే కార్యక్రమం చేశామో దానికణుగుణంగా ముందుకుపోతున్న సందర్భాన్ని మరొకసారి గుర్తుచేస్తూ మన బీసీ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడం బలహీన వర్గాలకు సంబంధించి అందరికి చాలా ఆనందదాయకంగా ఉంది, వారికి న్యాయం జరగబోతుందని ఈ సభ ద్వారా మద్ధతు తెలియజేస్తున్నాను.

ఈ రోజు శాసనసభలో, మండలిలో ఆమోదించడమే కాకుండా ముందుకు తీసుకుపోయే క్రమంలో మా గౌరవ ముఖ్యమంతి గారు గత అసెంబ్లీ సమావేశంలో వెనుకబడిన తరగతుల షెడ్యూల్డ్ కులాల , తెగల, ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో వెలుగు చూసిన వివిధ తరగతుల మధ్య అసమానతలు తగ్గించడానికి సరైన విధానాన్ని రూపొందించే విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పినటువంటి సందర్భాన్ని ఒకసారి గుర్తు చేసి సభ ద్వారా మళ్లీ తద్వారా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుగాంధీ గారు కూడా తెలంగాణలో జరిగిన కులగణనను రోల్ మోడల్‌గా తీసుకొని భారతదేశ వ్యాప్తంగా తీసుకోవాలని లోక్‌సభలో వారు లేవనెత్తిన సందర్భాన్ని తెలంగాణను అభినందించిన సందర్భాన్ని కూడా ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేస్తున్నాను. రాహుల్ గాంధీ గారు ఇక్కడ రాజీవ్‌గాంధీ ఐడియల్ సెంటర్ వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అభినందిస్తూ భారతదేశానికి మీ తెలంగాణ కులగణన చేసి రోల్‌మోడల్‌గా నిలిచారు, భవిష్యత్తులో ఈ ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ 2025లో జరిపే జనాభా లెక్కలతో బాటు కులగణన చేయాలని కోరుతూ, ఒకవేళ భారతీయ జనతాపార్టీ ముందుకు రాకపోతే మన ప్రభుత్వం వచ్చాక దేశవ్యాప్తంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి గారు చేపట్టినట్లు దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని కూడా వారు చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

సంక్షేమ విషయానికొస్తే దేశ వ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ మిత్రులు ఒప్పుకున్నా ఒప్పుకోకున్నా భారతీయ జనతాపార్టీ కేంద్రంలో పదకొండు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికి ప్రజాసంక్షేమం కోసం ఏ ఒక్క పథకం కూడా రాలేదు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దగ్గర నుండి ఇందిరాగాంధీ హయాం వరకు రోటీ, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో ముందుకు వచ్చారు. ఆనాడు రాజీవ్‌గాంధీ గారు బిజిలీ, సడక్, పానీ అనే నినాదంతో ముందుకు వచ్చారు. ఇప్పుడు సోనియాగాంధీ గారు, మల్లికార్జున ఖర్గే గారు, రాహుల్ గాంధీ గారు విద్య, వైద్యఉద్యోగాలు అనే సామాజిక న్యాయంతో ముందుకు వస్తే ఆయన సైనికులుగా రేవంత్‌రెడ్డి గారు అనేక సందర్భాలలో చెప్పారు. మా నాయకుడు చెప్పిన విషయాలను తు.చ. తప్పకుండా అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ కార్యక్రమాన్ని తీసుకొని పోతున్న క్రమంలో కులగణన చేసిన దాంట్లో ఇంచుమించు 56శాతం ఉన్నదని తేలిన తరువాత 42శాతం రిజర్వేషన్ కామారెడ్డి డిక్లరేషన్ ఇచ్చిన దానికి మనం కట్టుబడి ఉండాలని చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలల్లో ఈరోజు42శాతం రిజర్వేషన్ ఇవ్వడం కోసం విద్య,ఉద్యోగంలో కూడా 42శాతం రిజర్వేషన్‌ఇవ్వడం కోసం సాహోసోపేతమైన, ఒక బిల్లును చారిత్రాత్మ కంగా ప్రవేశపెట్టిన సందర్భంలో నాకు మాట్లాడే అవకాశం రావడం కూడా ఒక అదృష్టంగా భావిస్తున్నాను.

తరతరాల బలహీన వర్గాలకు సంబంధించిన లెక్క ఈసభలో తేలడం బీసీ ఎమ్మెల్యే, సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ గారు చాలా మిత్ర వర్గం చర్చించుకున్నాము. బీసీ ఎమ్మెల్యేలుగా ఈ సభలో ఒక అదృష్టంగా భావించాలి. బీసి కులగణన సంబంధించిన కులగణన సర్వే శాస్త్రీయంగా, పారదర్శకంగా ఎలాంటి అనుమానాలకు, అపోహాలకు తావు

లేకుండా జరిపినటువంటి సబ్‌కమిటీ ఛైర్మన్ గారైన ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారికి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీంతోబాటు ప్రధానంగా ఒక విషయాన్ని మనవి చేయదల్చుకున్నాను. బలహీన వర్గాలకు సంబంధించిన అంశంలో అందరికి మాట్లాడే అవకాశం గౌరవ స్పీకరు గారు ఇస్తారని బీసీకి సంబంధించిన ఎమ్మెల్యేలకు చెప్పడం జరిగింది. బహుశా అందరూ చెప్పే క్రమంలో ప్రయత్నించారు. నేను ఎక్కువగా కూడా లోపలికి పోకుండా ఈరోజు ఏదైతే 42శాతం రిజర్వేషన్ అమలు కోసం గౌరవ బీసి సంక్షేమ శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టే బిల్లుకు మద్ధతు తెలియజేస్తూ భారతరాజ్యాంగంలోని షెడ్యూల్‌లో9 లో చేర్చే విధంగా కేంద్రంలో భారతీయజనతాపార్టీ ముందుకు వచ్చే విధంగా ఎందుకంటే ఇప్పటికే 50శాతం పైగా ఉన్నటువంటి రాష్ట్రాలు తమిళనాడు, ఇతర రాష్ట్రాలలో ఏదైతే 76వ రాజ్యాంగ సవరణ తీసుకొని వచ్చి షెడ్యూల్ 9లో చేర్చే విధంగా ఈ రోజు అసెంబ్లీలో జరుగుతున్న ఈ అంశాన్ని 9షెడ్యూల్ లో చేర్చి ఎలాంటి న్యాయపరమైన సమస్య లేకుండా తమిళనాడులో చేసే విధంగా ఇక్కడ కూడా చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మన మైనారిటీలకు కూడా 4శాతం రిజర్వేషన్ ఇచ్చింది మన కాంగ్రెస్ ప్రభుత్వమే. అదేవిధంగా 1993 సం.లో రాజీవ్‌గాంధీ గారు ఉన్నప్పుడు 73-74 రాజ్యాంగ సవరణ తీసుకువచ్చి బీసీలకు 34శాతం అవకాశం కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను. ఈరోజు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ అంశం మీద సభ పెట్టడం ఇది కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధికి నిదర్శమని చెప్పవచ్చు. వెనుకబఢి తరగతుల షెడుల్డ్ కులాల, తెగల ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని నేను ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను.. గుర్తు చేస్తు 2014 జరిపినటువంటి సమగ్ర కుటుంబ సర్వేను కూడా ఒకసారి ఆలోచిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నఫళంగా జరిగిన సర్వే బట్టి చూస్తే అది ప్రామాణికం కాదని చాలా సందర్భాలలో అన్నాము. ఎందుకంటే బీఆర్ఎస్ ప్రభుత్వం కేబినెట్‌లో పెట్టలేదు, సభలో పెట్టలేదు అయినా అది ప్రామాణికం అనుకున్న ఆనాడు బీసీ జనాభా దానిలో ఉన్నది చూస్తే 51.09 శాతం ఇప్పుడు ఈ ప్రభుత్వంశాస్త్రీయంగా జరిపిన దాంట్లో 56.33 శాతంగా తేలింది ఈ రోజు ఈ తెలంగాణలో శాస్త్రీయంగా చేసిన దీన్ని కూడా వారు తప్పు పట్టారు. దేశవ్యాప్తంగా 1951వ సం.లో జనాభా లెక్కలు జరిపినప్పుడు 52శాతంగా ఉన్నట్లు ఆ రోజు చూశాము, ఈ రోజు తెలంగాణలో 56.33 శాతం ఉంది. ఇదివరకు బీసీలకు సంబంధించిన లెక్క ఎక్కడా పక్కా లేదు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సంబంధించిన లెక్కను తీసుకువచ్చినందుకు ఈ రాష్ట్రప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

1.20 మ. ప్రభుత్వానికి బీసీలందరు అభినందనలు తెలియజేస్తున్నారు. అధ్యక్షా, ఒకనాలుగు అంశాలు చెప్పి ముగిస్తాను. 2014 జూన్ 2వ తేదీన రాష్ట్ర ఏర్పాటు జరిగిన సందర్భంలో. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చుటకు సుదీర్ఘమైనటువంటి పోరాటంలో ఈ కొత్త రాష్ట్రం ఏర్పాటు సందర్భంలో ఈ జనాభా యొక్క సమగ్ర అభివృద్ధి గురించి కూడా ఆరోజు చర్చ వచ్చింది. భారత రాజ్యాంగంలోని 15వ ఆర్టికల్ క్లాజ్ -4 ఏదైతే వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి విద్యా విషయంలో అభివృద్ధి చేయుటకు ప్రత్యేక నిబంధన చేయడానికి ప్రభుత్వానికి వెసులుబాటు, వీలు కల్పిస్తుంది. అందుకే ఈ బిల్లు పెట్టడానికి మనం ముందుకు వచ్చిన సందర్భం. అదేవిధంగా భారత రాజ్యాంగంలోని 15వ ఆర్టికల్‌క్లాజ్-5 సామాజికంగా, విద్య విషయంలో వెనకబడినటువంటి వెనకబడిన తరగతులకు చెందిన పౌరులకు ఇతర షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారు ప్రభుత్వం వద్ద సహాయం పొందనటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలతో సహా, విద్యా సంస్థల్లో వారికి ఏదైనా ప్రత్యేక నిబంధన చేయుటకు కూడా వీలు కల్పించడం జరిగింది. అదేవిధంగా భారత రాజ్యంగంలోని 10వ ఆర్టికల్‌లో వెనకబడిన తరగతుల పౌరులకు ఈరోజు పోస్టులలో రిజర్వేషన్స్ అమలు చేయడం కొరకు కూడా అవకాశం కల్పిస్తుంది. అందుకే ఈరోజు ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. భారత రాజ్యాంగంలోని

31వ ఆర్టికల్ క్లాజ్–1లో జాతీయ జీవన విధానంలోని అన్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంతో, సామాజిక భద్రతను ప్రభుత్వంలో భాగంగా నిర్వహించడం ద్వారా రక్షించడానికి ఈ ప్రభుత్వానికి అవకాశం కల్పించింది. అందుకే ఈ బిల్లును ఈవిధంగా ప్రవేశపెడుతున్నామని తెలియజేస్తున్నాను. భారత రాజ్యాంగంలోని 31వ ఆర్టికల్ క్లాజ్–2లో ప్రభుత్వం ప్రత్యేకించి ఆదాయంలోని అసమానతలను తగ్గించుటకు ముందుకుపోయే క్రమంలో వ్యక్తుల మధ్యనే కాకుండా ప్రజా సమూహాల మధ్య కూడా హోదా, ఇతర అసమానతలు తొలగించడానికి కూడా ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంది. ఈ సందర్భంలో నాద్వారా ఒక ప్రతిపాదన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులకు ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. అనేక కాంట్రాక్ట్ టెండర్లల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించినట్లుగానే టెండర్ల ద్వారా పొందేటువంటి కాంట్రాక్టర్లల్లో కూడా బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్‌లల్లో కూడా బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

బీసీలకు గౌరవ సర్వోన్నత న్యాయం స్థానం కూడా ఒక తీర్పు ఇచ్చి ఒకవేళ 10వ ఆర్టికల్ క్లాజ్ యొక్క ఏదైనా పోస్టులల్లో 50శాతం రిజర్వేషన్స్ మించవచ్చని ఏదైతే తీర్పు కూడా ఉన్నటువంటిది. అది ఇంద్ర సహనీ వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో కూడా చెప్పినటువంటిది మనం అనుకూలంగా తీసుకొని, 50శాతానికి మించి కూడా తీసుకునే అవకాశం ఉందనే మాట ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే, అశోక్ కుమార్ ఠాకూర్ వర్సెస్ భారత ప్రభుత్వం 2008, 6 SC C1 కూడా ఈ విషయంలో రాష్ట్రంలో 50శాతం రిజర్వేషన్ మించాలంటే ప్రామాణికముమైన డేటా ఆధారం ఉంటే దానిపై నిర్ణయం తీసుకోవచ్చని చెప్పింది. దీని ప్రకారం ఏదైతే మనం కులగణన చేశామో, ఆ కుల గణన నుంచి వచ్చిన 56శాతాన్ని మనం తీసుకొని ముందుకు పోయినట్లయితే తప్పనిసరిగా 42శాతం రిజర్వేషన్ మనకు రావడానికి అవకాశం ఉంటుంది.

ఈరోజు ఈ చారిత్రాత్మకమైనటువంటి, ఈ సాహసోపేతమైనటువంటి బిల్లును గౌరవ బిసి సంక్షేమ శాఖా మాత్యులు ప్రవేశపెట్టారో దీనికి మద్దతు తెలియజేస్తున్నాను. రేపు మన శాసనసభలో మరియు శాసన పరిషత్‌లో ఆమోదం పొందిన తదుపరి ఇక్కడున్నటువంటి బిసి శాసనసభ్యులందరు కూడా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అనేక బిసి సంఘాలు కూడా ఎదురు చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఏదైతే కామారెడ్డిలో ప్రకటించినటువంటి 42శాతం రిజర్వేషన్‌కి కట్టుబడి ఉంటుందా? లేదా అనేటువంటి అనుమానాలన్ని కూడా ఈరోజు పటాపంచెలు అయ్యేవిధంగా ఈరోజు ఈ బిల్లును ఆమోదం చేసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ మిత్రులను కూడా నేను కోరుతున్నాను. తప్పనిసరిగా ఈరోజు షెడ్యూల్ – 9లో చేర్చి ఏదైతే నేను ఇంతకుముందు చెప్పానో ఆ రాజ్యాంగ సవరణను చేసి 42శాతం రిజర్వేషన్ తెలంగాణలో ఇచ్చేవిధంగా భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ముందుకు రావాలని దానికి మనందరం కూడా కలిసికట్టుగా ప్రతినిధి బృందాలుగా వెళ్లి కలిసేటువంటి కార్యక్రమం మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఇప్పుడే రాజకీయ పార్టీలను, ప్రధానమంత్రి గారిని కలవాలని నిర్ణయం తీసుకున్నారు. మా బిసి సంక్షేమ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో కూడా అందరం కలిసికట్టుగా ముందుకు పోదామని తెలియజేస్తున్నాను. తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ బిసి బిల్లు ఆమోదం పొందడం ద్వారా భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు మనం మోడల్‌గా ఉండబోతున్నామని తెలియజేస్తున్నాను.

(శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు గౌరవ సభాపతి గారి చైర్‌లో ఉన్నారు)

ఈరోజు ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు బిసి సంక్షేమ శాఖా మాత్యులకు వెనకబడిన తరగతుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేంద్రంలో దీనిని సాధించుకునేంతవరకు దీని వెంట పడాలని మనవి చేస్తున్నాను. ఒకవేళ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఈ 42 శాతం రిజర్వేషన్ తీసుకొని

రాకపోతే రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కేంద్రంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ ద్వారా మేము సాధించుకుంటామని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. మీరు సహకారం అందించి మీ హయాంలోనే రేవంత్ రెడ్డి గారు అందించినటువంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని, సాహసోపేతమైన దానిని, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ప్రవేశపెట్టిన దానిని మనదగ్గర ఆమోదం పొందగానే కేంద్రంలో ఆమోదింపజేయాలని బిజెపి మిత్రులను కోరుతున్నాను. లేదంటే, కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారు. అప్పుడు మేమే దీనిని తీసుకువస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే ఈ చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినటువంటి గౌరవ స్పీకర్ గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు బిసి సంక్షేమ శాఖా మాత్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకొంటూ ముగిస్తున్నాను. నమస్కారాలు.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- సభ్యులు ఆది శ్రీనివాస్ గారికి ధన్యవాదాలు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన శ్రీ గంగుల కమలాకర్ గారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. అందులో భాగంగా ప్రధానంగా రెండు బిల్స్ ఉన్నాయి. రెండింటినీ కలిపి సమన్వయం చేసుకొని మాట్లాడితే సమయం ఆదా అవుతుంది, సబ్జెక్ట్ కూడా క్లారిటీ ఉంటుంది. అందులో One is the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2025.

And the second is the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025. అంటే, చదువులకు మరియు లోకల్ బాడీస్‌కు సంబంధించి ఈ రెండు వేర్వేరు బిల్లులు ఉన్నాయి. రెండింటినీ కలిపి మాట్లాడితే సౌలభ్యంగా ఉంటుందని కమలాకర్ గారిని దానిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్) :- ధన్యవాదాలు సార్. గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఈ బిసి బిల్లు విద్యలో, ఉద్యోగాల్లో, రాజకీయ ప్రాతినిథ్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని చెప్పి ఈరోజు బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో మాట్లాడేందుకు అనుమతించిన సభాపతి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకొంటూ, రాష్ట్ర వ్యాప్తంగా కొట్లాదిమంది బీసీలు ఎదురుచూస్తున్న సమయంలో మాట్లాడే అవకాశం కల్పించిన నా కరీంనగర్ నియోజకవర్గ ప్రజలతోపాటు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ బిల్లు చాలా ముఖ్యమైనది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభా ప్రాంగణంలోనే ఉన్నారని నేను భావిస్తున్నాను. చాలా ముఖ్యమైన బిల్లు కాబట్టి, మేము ఏం మాట్లాడినా దీనిని రాజకీయ కోణంలో చూడకుండా మేమూ బిసి బిడ్డలమే. ఈరోజు ఏమౌతుంది, ఏం జరుగుతుందని మా జాతులందరూ ఎదురు చూస్తున్నారు. ఈరోజు ఈ బిల్లును మేము స్వాగతిస్తున్నాము, ఆహ్వానిస్తున్నాము, బిల్లుకు సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నాము. కానీ, సంతోషపడటం లేదు. సంతోషపడాలంటే, ఇదే బిల్లు 42శాతం విద్యలో, ఉద్యోగాల్లో, రాజకీయాలల్లో పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి, చట్ట సభల్లో ఇంప్లిమెంట్ చేసినప్పుడు నిజంగా అత్యంత సంతోషపడే వ్యక్తుల్లో నేను, మా జాతుల పక్షాన ఆరోజు సంపూర్ణంగా సంతోషం వ్యక్తం చేస్తాం. మేము కోరుకునేది అదే. ఈరోజు బిల్లు ప్రవేశపెట్టారు. ఈ ప్రవేశపెట్టిన బిల్లు ఇంప్లిమెంట్ కావాలి. ఇంప్లిమెంట్ అయి, వచ్చే చట్ట సభలల్లో 42శాతం రిజర్వేషన్స్ రావాలని, వచ్చే విద్యా, ఉద్యోగాల నోటిఫికేషన్స్‌ల్లో 42 శాతం ఇంప్లిమెంటేషన్ కావాలని ఒక బిసి బిడ్డగా సంపూర్ణంగా కోరుకుంటున్నాను.

కానీ, ఒకసారి మనం ఆలోచించుకోవాలి. గత చరిత్ర పరిశీలిస్తే, భారతదేశంలో బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని ఎన్నో రాష్ట్రాలు కూడా ప్రయత్నించాయి. అందులో చాలావరకు అశాస్త్రీయంగా ఉండడం వల్ల ఫెయిల్ అయిపోయాయి.

1.30 మ. కానీ, ఒకే ఒక్క రాష్ట్రం, తమిళనాడు రాష్ట్రంలో ఈరోజు 69 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించారు. ఒక వైపు తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం ఇంప్లిమెంటేషన్ ఎలా జరిగిందో ఒకటి మాట్లాడుకుంటే, మరి మిగతా రాష్ట్రాలలో ఎందుకు కోర్టులు కొట్టేసి, తిప్పేసినయని మాట్లాడుకుంటే, ఈ రెండు రాష్ట్రాలను కంపేర్ చేసుకుంటూ మనమేం చేయాలని ప్రక్రియ చేస్తే, డెఫినెట్‌గా ఇందులో సక్సెస్ అవుతాం. మేము అదే కోరుకుంటున్నాం.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి మీద చాలా బాధ్యత ఉన్నది. దీన్ని ఇంప్లిమెంట్ చేసే చాలా బాధ్యత ఉన్నది. ఎందుకంటే, ఆరోజు తమిళనాడు ముఖ్యమంత్రి గారు ఎలా బాధ్యత వహించారో, ఇక్కడ కూడా మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు బాధ్యత వహించాలి. ఈ బిల్లుని పాస్ చేయించుకోవాలి. అక్కడ రాజ్యసభలో గానీ, లోక్‌సభలో గానీ బీజేపీ పార్టీతో ఒప్పించి, ఈ బిల్లుని చేసే బాధ్యత కూడా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిమీద ఉన్నది.

అధ్యక్షా, ఒక్కసారి ఆలోచిద్దాం. చరిత్రలోకి పోవద్దు. కానీ, ఎక్కడ లోపం జరిగింది అధ్యక్షా. ఈరోజు ఒక్కటి ఎగ్జాంపుల్ తీసుకుందాం. తమిళనాడులో ఇంతవరకు బిల్లు పాస్ అయ్యింది కేవలం బీసీ కమీషన్ ద్వారా మాత్రమే. On record, I am telling. తమిళనాడులో 1969 నవంబర్ 13న మొదటిసారిగా బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసిన్రు. నవంబర్ 13, 1969లో ఒక బీసీ కమిషన్‌ను వేశారు. అది సత్యనాథన్ కమిటీ. ఆ సత్యనాథన్ కమిటీకి క్లియర్‌గా గవర్నమెంట్ ఏమి రాసిచ్చిందంటే, కులాలపరంగా సర్వే చేయండి, శాస్త్రీయంగా చేయండి, మేమెంతో మాకంత రిజర్వేషన్లు సర్వే చేయండి, దాని ప్రకారంగా వారు ప్రభుత్వానికి మొదటిసారి రిపోర్టుని సబ్మిట్ చేయడం జరిగింది. ఆరోజు ఒక సంవత్సరం సమయం తీసుకొని 1970లో సబ్మిట్ చేశారు. ఏమని సబ్మిట్ చేశారు? తమిళనాడులో most backward classes ఉన్నాయి. De-notified communities కూడా ఉన్నాయి కాబట్టి, considerable అని 1970లో ప్రభుత్వానికి రిపోర్ట్ సబ్మిట్ చేశారు. మొదటి బీసీ కమిషన్ అది. I am again mentioning that it is the first Backward Classes Commission.

దాని తదనంతరం, అది అట్లనే ఉన్నా కూడా సెకండ్ బీసీ కమిషన్‌ను వేశారు. అంబాశంకర్ గారి కమిషన్ అది. అందరికీ సుపరిచితమే. తిరు జె.అంబాశంకర్ గారి కమిషన్ డిసెంబరు 13, 1982. దయచేసి.., ఇవన్నీ కూడా ఎందుకు కోట్ చేస్తున్నానంటే, ఇవన్నీ మనకు పనికొస్తాయి. వారికి క్లియర్‌గా ఏమనిచ్చారంటే, కులగణనకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. కాబట్టి, కులగణన చేయమని చెప్తే, రెండున్నర సంవత్సరాలు అంబాశంకర్ గారు కులగణనను అధ్యయనం చేసి, సుమారు లక్షమంది ప్రజలతోటి, 8 లక్షల మంది ఉద్యోగులతోటి, లక్షలాదిమంది విద్యార్థులతోటి సర్వే జరుపుకొని, 1984లో సోషియో ఎకానమీ సర్వే రిపోర్టును సబ్మిట్ చేశారు, బీసీ కమిషన్ వారు.

అధ్యక్షా. రెండూ కూడా బ్యాక్‌వార్డ్ కమిషన్లే. ఏమినిచ్చిన్రు? అంబాశంకర్ గారి కమిషన్ అయితే 69 శాతం బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వాలి, విద్య, ఉద్యోగాల్లో ఇవ్వాలి. ఎందుకంటే, మేమెంతో మాకంత కాబట్టి, ఈ కులగణన ప్రకారం 69 శాతం ఇయ్యమని 1982లో చెప్పడం జరిగింది. దాని తరువాత పెండింగు పడింది. ఎందుకంటే? సుప్రీమ్ కోర్టులో కూడా నిలబడదు, కాబట్టి. అప్పుడు Indra Sawhney & others Vs. Union of India, సుప్రీమ్ కోర్టులో ఒక కేసు పడింది. ఇంద్రాసహాని కేసు అంటే అందరికీ తెలుసు అధ్యక్షా. 1992లో 9 మంది జడ్జిలతోటి ఒక రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసిన్రు. 1992లో ధర్మాసనం ఏమి డిక్లేర్ చేసిందనంటే, 50 శాతం రిజర్వేషన్లు కూడా దాటొచ్చు, 1992లో సుప్రీమ్ కోర్టు ఇచ్చింది. ఇందిరాసహాని కేసులో 9 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం ఇచ్చింది, 50 శాతం కూడా దాటొచ్చు, కానీ, ప్రత్యేక పరిస్థితులు ఉన్న యెడల, సహేతుకంగా ఉన్నయెడల ఇది చట్టానికి అనుకూలంగా ఉంటుందని 810 పేజీలతో ఆరోజు సుప్రీమ్ కోర్టు 1992లో 'Indra Sawhney & others Vs. Union of India' కేసులో ఇచ్చింది. దాన్నిచూసి, జయలలిత గారు ఈ ఆర్డరు పట్టుకుని 1993లో ఆరోజు రిజర్వేషన్ల విషయంలో అసెంబ్లీలో తీర్మానం చేసుకొని, 69 శాతం ఇవ్వాలని చెప్పి, ఆరోజు బీసీలకు 26.5 శాతం, బీసీ ముస్లింలకు 3.5 శాతం,

మొత్తం బీసీలకు 30 శాతము, తరువాత ఎంబీసీలకున్న 20 శాతంలో ఎంబీసీలకు 13 శాతం మరియు డీనోటిఫైడ్‌కు 7 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 1 శాతం... మొత్తం 69 శాతంతో జయలలిత గారు 1992 సుప్రీమ్ కోర్టు ఆర్డరు ప్రకారం 1993లో తీర్మానం చేసుకొని, 1994లో తమిళ నాడులో ఉన్న అన్ని పార్టీలను, అన్ని డెలిగేషన్‌లను across the community, మొత్తం అన్నీ తీసుకొని, తమిళనాడు ముఖ్యమంత్రి గారు ఆరోజు పార్లమెంట్ దగ్గరికెళ్ళి, నా యొక్క రిజర్వేషన్ సహేతుకంగా ఉన్నది, రెండు బీసీ కమిషన్లు వేశాం, రెండు బీసీ కమీషన్లు రిపోర్టు ఇచ్చాయి. చివరిగా, మూడో బీసీ కమిషన్‌ను వేశాం. దానిప్రకారంగా మాకు 69 శాతం ఇవ్వాలని, సహేతుకంగా ఉందని, పార్లమెంట్‌లో బిల్లుని సబ్మిట్ చేశారు. ఆరోజు అందరూ కూడా ఇది సహేతుకంగా ఉన్నది, లీగల్లీగా ఉన్నదని చెప్పి, 9వ షెడ్యూల్‌లో ఆరోజు చేర్చడం జరిగింది. 1994లో తమిళనాడు గవర్నమెంట్‌కు 9వ షెడ్యూల్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్–344 లో షెడ్యూల్‌ను ఉపయోగించుకొని, ఆరోజు రిజర్వేషన్ ప్రక్రియను అందించింది. ఇప్పటికీ అది ఇంప్లిమెంట్ అవుతోంది. అధ్యక్షా, ఒకవైపు సహేతుకంగా బీసీ కమిషన్‌ను పెట్టుకొని చేసుకున్న తరువాత, ఈరోజు భారతదేశంలో 1994 నుంచి ప్రప్రథమంగా బీసీ రిజర్వేషన్‌ను తమిళనాడులో తెచ్చుకున్నారు. ఇదొకవైపు.

రెండవ వైపు. రిజెక్షన్ కూడా అయ్యింది. బీహార్ గవర్నమెంట్ కూడా సేమ్ ఇట్లనే, కులగణన చేస్తామని చెప్పింది. రూ.560 కోట్లు ప్రతిపాదించింది. ప్రతిపాదించి కులగణన చేసింది. కానీ, ఎక్కడా బీసీ కమిషన్ లేదు. ఎక్కడా డెడికేటెడ్ కమిషన్ లేదు. ప్రభుత్వం డైరెక్టుగా జీఏడీకి ఇచ్చి చేయించింది. జీఏడీ రూ.560 కోట్లు ఖర్చు చేసింది. ఏం చేసిందో గానీ మొత్తానికైతే రిపోర్టు మొత్తాన్ని ప్రభుత్వానికిస్తే, ఆ ప్రభుత్వం యొక్క రిపోర్టుని ఇమ్మీడియట్‌గా ఒక్కనిమిషం లోపల బీహార్ కోర్టు కొట్టేసింది. అది అశాస్త్రీయంగా ఉన్నదని గౌరవ్ కుమార్ కోర్టుకెళ్తే, దాన్ని బీహార్ కోర్టు కొట్టేసింది. ఏరోజు కొట్టేసింది? గౌరవ్ కుమార్ 2021లో కోర్టులో సబ్మిట్ చేశారు. అశాస్త్రీయంగా చేశారు, ప్రభుత్వం మంచిగ చేయలేదని కోర్టుకు పోతే, మొన్న మొన్న 6 నెలల క్రితం బీహార్ గవర్నమెంట్ చేసిన రిజర్వేషన్‌ను సహేతుకంగా లేదు, చట్టబద్ధంగా లేదు, ఇక్కడ బీసీ కమిషన్ లేదు, డెడికేటెడ్ కమిషన్ లేదు, జీఏడీ ఇట్ల చేయకూడదని 20.06.2024లో వినోద్‌కుమార్ సీజేతో, హరీష్‌కుమార్‌తో కలిసిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం కొట్టేసింది. బీహార్ కోర్టు అలా కొట్టేసిన కాపీ మా దగ్గరుంది. ఇందులో చాలా కోట్ చేసింది. ఏమని కోట్ చేసిందనంటే, బీసీ కమిషన్‌ని ఏర్పాటు చేయకుండా జీఏడీతో ఎందుకు చేసినవ్? ఒకవేళ నువ్వు చేసినా కూడా దాన్ని బీసీ కమిషన్‌కి వెంటనే అప్రూవల్‌కు ఎందుకు పంపలేదు? నీ దగ్గర స్టేట్ బీసీ కమిషన్ లేకపోతే, నేషనల్ బీసీ కమిషన్‌ను ఎందుకు కన్సర్ట్ చేయవు. కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లో దీనికి ఒప్పుకోము అని, No BC Commission అని చెప్పి డైరెక్ట్‌గా కోర్టు కొట్టేసింది. లాస్ట్‌కు ఏమొచ్చిందంటే... untenably.., untenably rejected status.

అధ్యక్షా, నేను సభ ముందుకు రెండు పెట్టిన. ఒకటి తమిళనాడు ప్రభుత్వం శాస్త్రీయంగా చేయడం వల్ల రిజర్వేషన్ ప్రక్రియను తీసుకున్నారు. రెండవది బీహార్ గవర్నమెంట్ అశాస్త్రీయంగా చేయడం వల్ల ఆ రిజర్వేషన్‌ను కొట్టేయడం జరిగింది. మరి దీన్ని చూసి మనం నేర్చుకోవాలి కదా అధ్యక్షా, ఏమి చేయాలనేది. ఈ రెండింటినీ చూసి శాస్త్రీయంగా చేయాలి కదా! మరి మనం శాస్త్రీయంగా చేశామా? అదికూడా, మనం శాస్త్రీయంగా చేశామా, లేదా అనేది కూడా తమరు చూడాలి అధ్యక్షా.

అధ్యక్షా, దీనికి మూలం పోసిందే కేసీఆర్ గారు. 2021లో ఒక బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. వకుళాభరణంతోటి ఒక బీసీ కమిషన్‌ని ఏర్పాటు చేసుకొని, 2021లో జీ.ఓ. నెం.9 ఇచ్చారు. ఏమనిచ్చారు? సేమ్ తమిళనాడులాగానే... కులగణన చేయాలి, సర్వే చెయ్యండి, రిజర్వేషన్ పెట్టాలి అనిచెప్పి. వారు సర్వే చేస్తే, ఆరోజు జీ.ఓ. నెం.9ని 2021లో ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టులన్నింటినీ నేను సభకు పెడతాను అధ్యక్షా.

1.40 మ. దాని తరువాత మీరు 16.01.2011 నాడు జి.ఒ. ఇస్తే, మీరు ఇదే అసెంబ్లీలో చర్చ జరిగింది. దాని

మీద నేను కూడా మాట్లాడాను. Yes, కావాలని చెప్పినాం. B.C.Commission బిల్లు మూవ్ చేసింది. ఈరోజు పొన్నం ప్రభాకర్‌గారు ఎట్లా తీర్మానం చేశారో, సభ ముందు పెట్టారో, ఆరోజు కూడా బి.సి. కమిషన్ యొక్క రిపోర్టును అసెంబ్లీలో పెట్టారు. నేను మాట్లాడాను. దాని తరువాత ఆమోదం తెలిపిన తరువాత జి.ఓ.నెం. 26 వెళ్ళింది. మీరు వినాలి, మేము మాట్లాడిన తరువాత జి.ఓ.నెం.26 బీసీ కమిషన్ ద్వారా వెళ్ళింది. జి.ఓ.నెం. 26 బీసీ కమిషన్ ద్వారా అసెంబ్లీ తీర్మానం తరువాత జి.ఓ.నెం. 26 ప్రకారం కులగణన జరగాలి. కానీ, ఏడెనిమిది నెలలు పక్కకు పారేసిన తరువాత జి.ఓ.నెం. 18 వచ్చింది. జి.ఓ.నెం. 26 కనుమరుగైపోయింది. బి.సి. కమిషన్ లేదు, నిరంజన్‌గారు బి.సి. కమిషన్‌కు వచ్చారు. కానీ, నిరంజన్‌గారి బి.సి.కమిషన్ లేదు. జి.ఓ.నెం.26 మొత్తం మాయమైంది. ఏడు నెలల తరువాత వెంటనే ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నుండి జి.ఓ.నెం. 18 వెళ్ళింది. ఉత్తమ్ కుమార్ రెడ్డిగారి అధ్యక్షతన ఈరోజు ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా మీరు బీసీ కులగణన ప్రారంభించారు. నేనిక్కడ ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. జి.ఓ.నెం. 26 ఏమైంది? ఏమైంది బి.సి.కమిషన్? ఎందుకు ప్లానింగ్ బోర్డు ఇన్వాల్వ్ అయింది? ఇదే జి.ఎ.డి. ఇన్వాల్వ్ అవుతే బీహార్‌లో కొట్టేశారు. బి.సి.కమిషన్ పెట్టమని చెప్పడం జరిగింది. అయినా కూడా వీళ్ళు పెట్టడం లేదు కాబట్టి ఆ బి.సి. కమిషన్ రాలేదు కాబట్టి మళ్ళీ ఈరోజు చట్టసభల్లో బిల్లు పెట్టారు. మళ్ళీ కొన్ని రోజుల తరువాత ఎడ్యుకేషన్ కమిషన్ వేయమని చెప్పారు. బూసాని వెంకటేశ్వరరావు కమిటీ వేశారు. ఆ బూసాని వెంకటేశ్వరరావు కమిటీ నిన్న ఇచ్చారా, మొన్నిచ్చారా తెలియదు. ఆ బూసాని కమిటీ నవంబర్‌లో వేశారు. వచ్చింది మార్చిలో ఈ మూడు నెలల్లో ఏం కులగణన చేశాం? ఆరోజు బి.సి. కమిషన్ తమిళ నాడులో మూడు సంవత్సరాలు కులగణన చేస్తే, రిపోర్టు సబ్మిట్ చేయడం శాస్త్రీయంగా అయింది కాబట్టి ఈరోజు 9వ షెడ్యూల్‌లో ఏర్పాటు చేసుకున్నారు. మరివాళ్ళ భూసాని వెంకటేశ్వరరావు కమిషన్ ఏది? ఇవన్నీ కూడా నేనెందుకు చెబుతున్నానంటే, మీరు శాస్త్రీయంగా చేయలేదు. దీనిని శాస్త్రీయుతంగా చేయండి. మీరు ఇదే మళ్ళీ తీర్మానం చేసి పంపిస్తే, మళ్ళీ మనకు జుడీషియల్‌గా ఇబ్బందులొస్తాయి. కాబట్టి నేనొక బీసీ బిడ్డగా కోరుకుంటున్నాను, ఈ ప్రభుత్వం దీనిని రెక్టిఫై చేసుకోండి, చేసుకొని శాస్త్రీయబద్ధంగా ఈరోజు పార్లమెంటులో ఈ బిల్లు పెట్టించే బాధ్యత గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకోవాలి. కొంతమంది మంత్రులంటారు.. మా డిపార్ట్‌మెంట్‌కు, బిసి కమిషన్‌కు మెంబర్లెక్కడున్నారు? స్టాఫ్ ఎక్కడున్నారు? ప్లానింగ్ బోర్డు స్టాఫ్ లేరంటే, అధ్యక్షా ప్లానింగ్ ఐనా, జి.ఎ.డి. ఐనా, బిసి కమిషన్ ఐనా, ఎవరు కూడా ప్రభుత్వాధికార్లు, టీచర్ల మీద, మున్సిపల్ ఎంప్లాయి మీద, పంచాయతీరాజ్ ఎంప్లాయి మీద, రెవెన్యూ మీద డిపెండ్ అవుతారు. ఏ సంస్థకు వేల మంది, లక్షల మంది ఉండరు. కాబట్టి, ఇక్కడ నేనడిగేది ఒక్కటే, జి.ఓ. నెం.26 ద్వారా ఏర్పాటైన బీసీ కమిషన్‌ను ఎందుకు కొనసాగించలేదు? జి.ఓ.నెం.18 ఎందుకు వచ్చింది? భూసాని వెంకటశ్వరరావు కమిటీ ఎందుకు వచ్చింది? దీనిని అశాస్త్రీయంగా ఉండ కుండగా, శాస్త్రీయంగా చేసి immediateగా పార్లమెంటులో బిల్లు పాస్ చేయించాలని చెప్పారు. దానికి సంపూర్ణంగా మా మద్దతుంటది.

ఆరోజు జయలలితగారిది విన్నాం. 1994లో బిల్లు పట్టుకొని పోయి, కేంద్రప్రభుత్వం కూర్చొని ఈరోజు మా బిల్లు సహేతుకంగా ఉన్నది, మీరు 9వ షెడ్యూల్‌లో పెట్టించే దాకా నేను ఢిల్లీ నుండి కదలను. అవసరముంటే నా పరిపాలన మొత్తం కూడా ఈ ఢిల్లీ నుంచి చేస్తాను కానీ, నా బిల్లు పాస్ చేసి రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ ఇన్‌క్లూడ్ చేశాకే నేను పోతానని ఆరోజు ఛాలెంజ్ చేసి కూర్చునందువలన, వాళ్ళ చిత్తశుద్ధి వలన పార్లమెంటులో 9వ షెడ్యూల్ ఆమోదం చెందింది. నేనూ అదే అడుగుతున్నాను, మీ చిత్తశుద్ధి ప్రదర్శించుకోండి. మీరు కాంగ్రెస్ పార్టీగా పెడుతున్నారు, మీ బాధ్యత ఉన్నది. మీరు తీసుకెళ్ళి పార్లమెంటులో పట్టుకుపోయి, కొట్లాడుదామా? ఏం చేద్దాం? పార్లమెంటులో పెట్టి బిల్లు పాస్ అయ్యే దాకా వదిలి పెట్టేది లేదు, అక్కడి నుండి కదిలేది లేదు. అది మనం కోరుకుంటాం. అది చిత్తశుద్ధి. లేదు మేము బిల్లు పెట్టినాం, కేంద్రంలో అట్లనే పంపించేశాం, అది రాలేదంటే మాత్రం ఈరోజు మా జాతి మొత్తం చూస్తోంది కాబట్టి definiteగా శాస్త్రీయపరంగా చేయాలి, implement కావాలి, మాకు సంఖ్యాపరంగా

రాజ్యాధికారం రావాలి, మేమెంతో మాకు రిజర్వేషన్ కావాలి కాబట్టి, మీరిచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని చెప్పేసి ఈరోజు ప్రధానంగా బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

ఇంకొక్కవిషయం, I am not deviating, కోర్టులు రేపు పొద్దున ఉటంకించకూడదని చెప్పి మిమ్మల్ని కోరుతున్నాను.. జి.ఒ. నెంబర్లు అన్నీ పంపిస్తాను. 2007లో కూడా మనం ఒకసారి పరిగణనలోకి తీసుకోవాలి. I.R.Coelho తీర్పు ఉన్నది. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పి, I.R.Coelho కేసులో ఒక word అన్నారు. ఇది మనం ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలి. రాజ్యాంగం 9వ షెడ్యూలులో నుంచి వచ్చిన చట్టాలను కూడా న్యాయస్థానం సమీక్ష చేస్తది. న్యాయస్థానం సమీక్ష చేయవచ్చని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అంటే, 42 శాతం రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూలులో చేర్చినా కూడా వాటిని కోర్టులు ప్రశ్నిస్తాయని చెప్పి కూడా ఆరోజు I.R.Coelho కేసులో చెప్పడం జరిగింది. నేనివన్నీ ఎందుకంటున్నానంటే సుప్రీం కోర్టులో కూడా ఇది ఫెయిల్ కాకూడదు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ మాజీ మంత్రిగారు ఒక వైపు బలహీన వర్గాలకు సంబంధించిన అంశాల మీద మద్దతు తెలుపుతూనే, కొన్ని అంశాలను వారు కావలసుకొని ఒక wrong direction ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. It's a political will, political wish, political decision. దానికి సంబంధించి పార్టీపరంగా దీనికి మద్దతునివ్వండి, మీరు చెప్పినట్లుగా బరాబర్ ఢిల్లీకి వెళ్దాం, ఇక్కడనే బిల్లు చేసి వదిలిపెట్టి, మీలాగా 2017లో చేసినట్లు కాదు. నేను మళ్ళీ చెబుతున్నాను. అందరి సహకారం అడగాలనే ఉద్దేశ్యంతోనే ఒక బలహీన వర్గాల బిడ్డగా.. నేను ఆరోజు కూడా ఫిబ్రవరి 4వ తేదీన, 2024లో కోరినాం, మళ్ళీ ఇవాళ కూడా కోరుతా ఉన్నాం, దయచేసి పాజిటివ్స్ చెప్పండి, నెగెటివ్స్ సంబంధించి ఆరోజు కూడా .. హరీష్‌రావుగారు మీరు కూడా ఇందులో దయచేసి నిజాయతీగా ఉండే ప్రయత్నం చేయండి. ఇందులో డెడికేషన్ కమిషన్ ఎందుకు వేశాం? వకుళాభరణం కమిషన్ వేసింది.... బీసీ కమిషన్ ద్వారానే ఈయొక్క సర్వే మొత్తం జరిగింది, with Planning Department support. డెడికేషన్‌కు సంబంధించి సుప్రీం కోర్టు, హైకోర్టులో నిర్ణయం వచ్చిన తరువాత డెడికేషన్ కమిషన్ వేసి, దానికి సంబంధించిన ప్రక్రియ ద్వారా ఈరోజు న్యాయబద్ధంగా అడ్వకేట్ జనరల్‌స్‌తో సహా అందరినీ కూర్చోబెట్టుకొని, క్యాబినెట్ పూర్తిగా వేగ్‌గా ఏదో రీ-డిజైన్ చేయాలన్నట్లుగా చేయలేదు. దీనికి సంబంధించి ఒక సిస్టమాటిక్‌గా చేస్తాం. నేనొకటే కోరుతున్నాను, గౌరవ సభ్యున్ని, అపశకునాలు ఒకవైపు... పెళ్లిలో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలంటూ, నీ పెళ్ళి పెటాకులు కాను అన్నట్లుగా మాట్లడవద్దని కోరుతున్నాను. ఇవాళ కొంత పాజిటివ్‌గా మాట్లాడే ప్రయత్నం చేయండి, ఒక చారిత్రాత్మక నిర్ణయం జరుగబోతా ఉంది. బీసీలంటే వెనుకబడిన తరగతులే కాదు ఈ దేశానికి, సమాజానికి వెన్నెముక కలిగినటువంటి వారు, రేపు పొద్దున ఈ వెన్నెముక బలంగా ఉంటేనే బాగుంటదనే ఆలోచనతోటి ఇవాళ ప్రభుత్వం ఈ కార్యక్రమం ఈ దేశంలో తీసుకొనిపోతోంది. తమిళనాడులో ఒక బీసీ రిజర్వేషన్ అంశమే కాదు, మొన్న కూడా జల్లికట్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో వారి నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టు తీర్పువస్తే, వారు ఒక్కటై దానిని ఎదిరించి సాధించుకున్నారు. ఇవాళ మాజీ మంత్రి గారిని, శాసన సభ్యులని మిత్రుడు ఉద్యమాల్లో ఉద్యమానికి సంబంధించిన, మా జిల్లాకు సంబంధించిన బిడ్డగా నేను కోరుతా ఉన్నా, పూర్తిగా ఎటువంటి అడ్డంకులు ఉన్నా అధిగమించడానికి రండి, న్యాయపరంగా మనందరం కూడా అనేక అంశాల్లో కోరుతా ఉన్నా దీనిని మనం సాధించుకోవాల్సిన అవసరముంది. దీనికి పిల్లి శాపనార్థాలు పెట్టి, ఆటంకాలు పెట్టి, దాని ఫలంగా రాజకీయ లబ్ధిపొంది అటువంటి ప్రయత్నం చేయకండి. మరొక్కసారి నేను వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను, మేము ప్రత్యక్షంగా కలిసి ఆయా పార్టీల నాయకత్వాన్ని కోరినాం, గౌరవ బలహీన వర్గాల శాసన సభ్యులందరం సమావేశమై, ఈ అంశంపై తప్పకుండా ఢిల్లీలో అందరినీ కలవాలని కోరినాం కాబట్టి దయచేసి, గౌరవ శాసన సభ ఉపపక్ష నాయకుడు హరీష్‌రావుగారిని కోరుతా ఉన్నా, పార్టీ నిర్ణయానికి అనుగుణంగా, ఎందుకంటే, పార్టీ ప్రధాన

ప్రతిపక్షనాయకుడు లేరు కాబట్టి మీరీ డైరెక్షన్ ఇచ్చి, ఇందుకు సంబంధించి ఒక మంచి మార్గదర్శకాన్ని, దేశానికి సంబంధించి ఒక రోల్ మోడల్‌గాకాబోతున్న ఈ అంశానికి సరైనటువంటి ప్రాపర్ సలహా, గైడెన్స్ ఇచ్చి అందరం కలిసి ఏ తమిళనాడు ఐక్యతతోటి అన్నీ సాధించుకుంటున్నాయో, ఇవాళ తెలంగాణ కూడా ఆ స్ఫూర్తిప్రాయంగా రావాలి తప్ప, డీవియేషన్ అయిపోయి, దానికి సంబంధించి పిల్లి శాపనార్థాలు పెట్టి, అటువంటి ప్రయత్నం వద్దు. లీగల్‌గా yes, అన్నీ వెట్టింగ్ చేసుకున్నాం. అన్ని రకాలుగా ఎక్కడా ఇబ్బంది రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుని ముందుకు పోతున్నాం. సభ తీర్మానం పూర్తిగా రేపు పొద్దున పత్రికల్లో కానీ, ఎక్కడైనా దేశం మొత్తం కానీ, ఇతర రాజకీయ పార్టీలు కానీ, కేంద్రంలోని బీజేపీకూడా తెలంగాణ మొత్తం ముక్తకంఠం తోటి, దీనిని ఆమోదించి తీసుకువచ్చిరంటే, ఢిల్లీ కూడా భయపడుతుంది. అట్లుండే విధంగా ప్రయత్నం చేయాలని నేనీ సందర్భంగా గౌరవ సభ్యున్ని, ఆ సభకు సంబంధించిన ఉపనాయకున్ని, హృదయపూర్వకంగా ఒక బలహీన వర్గాల బిడ్డగా, సంబంధిత మంత్రిగా మరొక్కసారి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయాలు, కోడికి వెంట్రుకలు లెక్క పెట్టే ప్రయత్నాలు వద్దని నేను మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కమలాకర్‌గారు..

శ్రీ గంగుల కమలాకర్:- సార్ నేను చెప్పింది కూడా...

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కేవలం important points మాట్లాడి త్వరితగతిన conclude చేయండి ప్లీజ్. ఇంకా చాలామంది ఉన్నారు.

శ్రీ గంగుల కమలాకర్:- నేనింత వరకూ చెప్పిందే మంత్రిగారు అదే చెబుతున్నారు..నేనొక బీసీ బిడ్డగా.. నేను నా పార్టీ పక్షాన బీసీ బిడ్డగా సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నాను.

1.50 మ. నేనొక బి.సి బిడ్డగా మాపార్టీ పక్షాన సంపూర్ణంగా మద్ధతు ప్రకటిస్తున్నాము. అవసరముంటే, రేవంత్ రెడ్డిగారు రమ్మంటే నేను దీక్ష చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఏ దీక్షైనా పెట్టుకోండి బిల్లు పాస్ అయ్యేదాకా నేనుంటాను. బిల్లు పాసయ్యేదాకా నేనుంటాను. నాకు చిత్తశుద్ధి ఉన్నది. ఈ సమావేశంలో ఈరోజు బిల్లు ప్లాసైతే అంతకన్నా మించింది లేదు. కానీ నేనేమంటున్నా.. నేనేమంటున్నానంటే మీరు అశాస్త్రీయంగా ఉండకండి. రేపొద్దున కోర్టులు ఏమి చెపుతాయో చెపుతున్నాను. నేనేమీ శాపనార్థాలు పెట్టడం లేదు. 1990 సంవత్సరంలో ఏమి జరిగిందో నేను అక్కడకు పోవడం లేదు. ముఖ్యమంత్రిగారిని రెక్టిఫై చేసుకోమని చెపుతున్నాను.

అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు చెప్పారు... జి.ఓ.నెం. 18 ఏమిచ్చింది. ఇప్పుడు జి.ఓ.నెం. 18; ప్లానింగ్ డిపార్టుమెంటు ద్వారానే సర్వే జరిగింది. అందుకే ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు.. బి.సి కమిషన్ ఛైర్మన్‌గా ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఎందుకున్నారు? ఇక్కడ ప్లానింగ్ బోర్డ్ ఛేంజ్ అయింది కాబట్టి రెక్టిఫై చేసుకోమంటున్నాను. ఇది మా బాధ్యత, మాకు అవకాశం ఇచ్చారు. మా బాధ్యత అధ్యక్షా.

అధ్యక్షా, ఈరోజు బిల్లు ప్రవేశ పెడుతున్నారు. నేను తమరికొక అమెండ్‌మెంట్ ఇచ్చాను. ఆ అమెండ్‌మెంట్ మూలంగా నేను ఒక రెండు సూచనలు చెపుతాను. ఈ బిల్లు ఎక్కడా కూడా, పార్లమెంటులో గానీ, సుప్రీంకోర్టులో గానీ, ఏ కోర్టులో కూడా ఇబ్బంది పడకుండా ఉండాలంటే నా సూచనను మీరు పరిగణనలోనికి తీసుకోవాలి. Coelho కేసు కూడా తీసుకోండి. ఎక్కడా ఇబ్బంది లేకుండా సంపూర్ణ గణాంకాలతో ప్రామాణిక నివేదికను సబ్మిట్ చేయమంటున్నాము. బి.సి కమిషన్ పరిశీలన, నిపుణుల సూచనలు పొందండి. ఒకవేళ బి.సి కమిషన్ లేకుంటే, దాని అప్రూవల్ తీసుకుని కోర్టుకు సబ్మిట్ చేయండి. కులగణన ఆధారంగా ప్రత్యేక పరిస్థితిని నిరూపించాలి. డెడికేటెడ్ బి.సి కమిషన్‌ను వేసినారు. దాని మీద సూక్ష్మంగా నా రిపోర్టు కూడా పంపిస్తాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. ఈరోజు నా అమెండ్‌మెంట్ అడిగారు. అది కూడా పంపించాను. కొత్తగా నేనేమీ అడగలేదు. తప్పకుండా ఈ బిల్లు పాసైతది. అక్కడ కేంద్ర ప్రభుత్వం, చట్ట సభలలో బిల్లును పాస్ చేసుకుంటాము. కానీ నిజంగానే మీకు బి.సిల మీద చిత్తశుద్ధి ఉంటే కేంద్రం ఇచ్చేటివి ప్రక్కకు పెడదాము. అక్కడకు

పోయి కొట్లాడదాము. మీ చేతిలో ఉన్నది మీరు హామీ ఇచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో మూడు ప్రధానమైన అంశాలు ఇచ్చారు అధ్యక్షా. అందులో మొదటిగా కులగణన చేస్తామని చెప్పారు. ఆరునెలల్లోపు చేస్తామన్నారు, సమయం తీసుకున్నారు. సంవత్సరంన్నరైనా పరవాలేదు, మీరు చేశారు. ఓకె. మేము దానికి మద్ధతునిస్తున్నాము. మీ యొక్క బి.సి డిక్లరేషన్‌లో మీరేమి పెట్టారంటే తెలంగాణలో ఎక్కడైనా ఎలాంటి కాంట్రాక్టు వ్యవస్థ వచ్చినా అందులో 42 శాతం కాంట్రాక్టు బి.సిలకు కేటాయిస్తాము అని పెట్టారు. ఇది మీ చేతిలో పని అధ్యక్షా. ఈరోజు మల్లన్నసాగర్, కొడంగల్ పనులు నడుస్తున్నాయి. మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు సంబంధించింది అది బి.సి... దయచేసి ఇప్పటివరకు తెలంగాణలో కాంట్రాక్టులు ఎన్ని పిలిచారు? ఆ కాంట్రాక్టుల్లో 42 శాతం బి.సిలకు ఇవ్వలేదు కాబట్టి, ఇది చట్టంలో పెట్టి రాబోయే కాంట్రాక్టుల్లో బి.సిలకు 42 శాతం రిజర్వు చేయండి. ఏ కాంట్రాక్టు అయినా పరవాలేదు. ఆ అమెండ్‌మెంట్‌ని కన్సిడర్ చేయమని కోరుతున్నాను అధ్యక్షా.

రెండవది, ప్రతి సంవత్సరం కూడా, మీరు చెప్పిన ప్రకారమే.. నేను కొత్తగా ఏమీ డిమాండ్ చేయడం లేదు. ప్రతి సంవత్సరం బి.సిలకు 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తున్నారు. పొన్నం ప్రభాకర్ గారికి సంతోషం కదా! 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఉంటే ఆయనే అందరికీ సహాయం చేయొచ్చు కదా!

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, బి.సి. డిక్లరేషన్... గౌరవ సభ్యులు గారూ డిక్లరేషన్లు, హామీల గురించి 2014 సంవత్సరం నుంచి 2024వ సంవత్సరం దాకా.. మేము 2024వ సంవత్సరంలో ఇచ్చిన హామీల గురించి చర్చించుకుందాము. ఇప్పుడు బి.సికి సంబంధించిన చారిత్రాత్మకమైన కార్యక్రమం జరుగుతావుంది. అమెండ్‌మెంట్ గురించి చెపుతూనే ఇవన్నీ.. వీటన్నిటి గురించి చర్చ చేయాలంటే.. నేను ముందు నుంచీ చెపుతూనే ఉన్నాను మళ్లీ మళ్లీ.. వినమ్రపూర్వకంగా చెపుతున్నాను. నిజంగా బలహీన వర్గాల గురించి మీకు కన్సర్న్ ఉంటే దానికి సంబంధించి అందరం ముక్త కంఠంతో రావాలి. మీరు అమెండ్‌మెంట్ ఇచ్చారు. మీరు మెంబర్. దాని గురించి నేను అడగడం లేదు. మా హామీల గురించి మీరు ప్రస్తావిస్తూ కామారెడ్డి డిక్లరేషన్ పేపరు పట్టుకుని లిస్టు చదువుతున్నప్పుడు.. నేనేమి అంటున్నా తప్పకుండా వాటిమీద డిస్కషన్ చేద్దాము. 2014వ సంవత్సరం టి.ఆర్.ఎస్ మేనిఫెస్టో, 2023వ సంవత్సరం కామారెడ్డి డిక్లరేషన్, ఇంకేదన్నా కూడా చర్చ చేద్దాము. దాని గురించి మాట్లాడటానికి ఇది వేదిక కాదు. కేంద్రానికి పంపించే బిల్లు వరకే చర్చ పరిమితమైతే సంతోషపడతాను. మా సోదరుడు, బలహీన వర్గాల శాసనసభ్యుడు.. హరీష్‌రావు గారు, ప్రశాంత్ రెడ్డిగారు ఏదో చెపుతున్నారు, వారి ట్రాప్‌లో పడకుండా బి.సిల పరంగా చిత్తశుద్ధితో ఉండాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- గౌరవనీయులు బి.సి సంక్షేమ శాఖ మంత్రివర్యులు నా మిత్రుడు. మా జిల్లా శాసన సభ్యుడు పొన్నం ప్రభాకర్ గారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లుకు బి.ఆర్.ఎస్ పార్టీ సంపూర్ణమైన మద్ధతును తెలియజేస్తుంది. ఈ బిల్లును మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము. అయితే ఈ బిల్లు.. ఎప్పుడు నిజంగా బి.సి వర్గాలు సంతోష పడతాయంటే, బి.సి వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ వచ్చిన నాడు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతంలో 42 శాతం రిజర్వేషన్ ఫలాలు వారికి పూర్తిగా అందినప్పుడు ఆ వర్గాలు చాలా సంతోషపడతాయి. అవి వారికి అందాలని కోరుకుంటున్నాము. అవి అందే ప్రక్రియలో రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేయడంతోపాటూ, రేపు కేంద్రంలో పార్లమెంటులో పోరాటానికి కూడా బి.ఆర్.ఎస్ పార్టీ కలిసివస్తది. మాకున్న నలుగురు రాజ్యసభ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఈ బిల్లుకు మద్ధతునిస్తూ మేము ఓటేస్తాం.

అయితే ఈ బిల్లు పాస్ కావాలంటే ఏమి కావాలి? రాహుల్ గాంధీగారు ఈరోజు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు. వందమంది ఎం.పిలున్నారు.. ఈ బిల్లుమీద ఒత్తిడి తేవడానికి వారు పార్లమెంటులో కృషి చేయాల్సినటువంటి అవసరముంది. దానికోసం గట్టిగా రాహుల్‌గాంధీగారు పూనుకోవలసిన అవసరం ఉంది. అయితే మా మిత్రులు పొన్నం ప్రభాకర్‌గారు మేమేదో మిస్‌గైడ్ చేస్తున్నామనే మాట మాట్లాడారు. అది కరెక్టు కాదు. గతంలో కె.సి.ఆర్ గారు

అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్ తెచ్చింది బి.ఆర్.ఎస్ పార్టీ. అదేవిధంగా, మొట్టమొదటిసారిగా ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా మా గౌడన్నలకోసం గీత కార్మికులకు వైన్ షాపుల ఎలాట్‌మెంట్‌లో కూడా రిజర్వేషన్ తెచ్చింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే. ఇట్లా మేము కొన్ని కార్యక్రమాలు చేశాము.

అయితే ఈ బిల్లులో ఒక్క రెండు విషయాలు .. మీ చేతుల్లో ఉన్నవే. దీంట్లో కేంద్రం పర్మిషను అవసరం లేదు. ఢిల్లీ అనుమతి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. రేపోమాపో బడ్జెట్ పెడుతున్నాం కనుక మేమీ బిల్లులో మూడు అంశాలు.. మా గంగుల కమలాకరన్న చెప్పినటువంటి విషయాలలో.. ఇందులో మనం పెద్ద భేషజాలకు పోవాల్సిన అవసరం లేదు. బి.సిల మీద మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బి.సిలమీద మీకు నిజమైన ప్రేమ ఉంటే మూడు అంశాలు ఈ బిల్లులో చేర్చవని బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున అమెండ్‌మెంట్ ఇచ్చాము. ఆ మూడు అంశాలు కొత్తవేమీ కాదు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చినటువంటి హామీ. అందులో మొట్టమొదటిది గౌరవనీయులు గంగుల కమలాకర్ గారు చెప్పినట్లు 42 శాతం ప్రభుత్వ కాంట్రాక్టులలో బి.సిలకు రిజర్వేషన్ చేస్తూ ఈ బిల్లులో చేర్చండి. ఇందులో ఢిల్లీ పర్మిషన్ అవసరం లేదు, కేంద్రం పర్మిషను అవసరం లేదు. రేపటి నుంచే ప్రతి కాంట్రాక్టులో బి.సిలకు రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉంది. ఇది మీరు ఎన్నికల సమయంలో బి.సిలకు ఇచ్చిన హామీ. దీన్ని దయచేసి దానిలో చేర్చాలని చెప్పి కోరుతున్నాము నెం.1. రెండవ అంశానికి వచ్చి, బి.సిలకు సబ్‌ప్లాన్ అమలుచేస్తామని మీరు చెప్పారు. గతంలో కె.సి.ఆర్‌గారు ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ క్యారీ ఫార్వర్డ్ విధానంతో....

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సీనియర్ మంత్రి కూడా. కాలుకేస్తే మెడకీ, మెడకేస్తే కాలుకీ వేస్తే ఏమి లాభం సార్? ఇది వేరు., అది వేరు. మీరు చర్చ పెట్టండి. చర్చలో మీరు అన్నీ అడగండి.. ఇది బిల్లులో పెట్టే అంశమా అధ్యక్షా? 42 శాతం కాంట్రాక్టు ఇవ్వమని కేంద్రానికి బిల్లు పంపుతుంటే దానికీ, దీనికీ లింకు ఎట్లా పెడతారు? మొండి కేయకండి, తొండాట ఆడకండి. మీరు తొండాట ఆడతారని తెలిసి కూడా, నేను రిక్వెస్టు చేస్తున్నాను, వినమ్రపూర్వకంగా అడుగుతున్నాను అని అంటున్నా. వైన్ షాపులకూ ఈ బిల్లుకూ ఏమి సంబంధం అధ్యక్షా? దానికి సపరేట్ చర్చ పెట్టండి, మీరు అడగండి, మీరు అమెండ్‌మెంట్ ఇవ్వండి. అరే... మేమీ బిల్లుకు సంబంధించిన విషయంలో కేంద్రప్రభుత్వానికి మన ముక్త కంఠాన్ని ఒక్కటై ఢిల్లీకి వెళదామని ముఖ్యమంత్రిగారు ముందే చెప్పినారు. పొద్దున శాసనసభ్యులందరూ ఢిల్లీకి వెళ్దామని చెప్పారు. అన్ని పక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లడానికి రడీగా ఉన్నారు. మనం బరాబర్‌గా కేంద్రాన్ని ఒప్పించే ప్రయత్నం చేద్దాం. దానికి తెలంగాణ నుంచి సింగిల్ టోన్ కావాలి. తమిళనాడు మనకు ఆదర్శం. అంతేకానీ కోడిగుడ్డుకు వెంట్రుకలు లెక్కపెట్టే ప్రయత్నం చేయకండి. దయచేసి నేను మళ్ళీ మళ్ళీ కోరుతున్నాను. ఇంకా చాలా టైం ఉన్నది, అవన్నీ డిస్కషన్ చేయండి. బడ్జెట్ మీద మాట్లాడండి, పద్దుల మీద మాట్లాడండి, వేరే ఏదైనా మాట్లాడండి. ఇది బి.సిలకు సంబంధించి చారిత్రాత్మకంగా ఉండబడేటువంటి ఒక అంశం. సబ్జెక్టుకు సంబంధించి కేంద్రానికి పంపించే అంశం వరకే అయితే సంతోషపడతా. అందుకే మళ్ళీ, మళ్ళీ వాళ్లకి విజ్ఞప్తి చేస్తున్నాను. వేరే అంశాలను దీనికి .. కాలికీ, మెడకీ వేసి అనవసరంగా డిస్కషన్ చేసి కేంద్ర ప్రభుత్వం దగ్గర వీళ్ళలో ఐక్యత లేదనే వాతావరణాన్ని తీసుకు వచ్చే ప్రయత్నం చేయొద్దు. వాళ్ళకి అటువంటి ఉద్దేశ్యం ఉంటే నేనేమీ చేయలేను. ఆలోచన చేయమని నేను కోరుతున్నాను.

2.00 మ. **మిస్టర్ ప్యానల్ స్పీకర్**:- సమయం చూడండి. కమలాకర్‌గారు కూడా మీ సభ్యులే కదా, సబ్జెక్ట్ ఒకటే, కమలాకర్‌గారు దానికి ఆథరైజ్డ్ కాబట్టి మాట్లాడనివ్వండి.

(ఈ దశలో సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు.. ఒకటే అంశం మీద మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా పదేపదే కోరగా, గౌరవ ప్యానల్ స్పీకర్ అంగీకరించారు)

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, పొన్నం ప్రభాకర్‌గారికి వినమ్రపూర్వకంగా నేను మనవి చేస్తున్నదేమిటంటే ఈ బిల్లుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణమైన మద్దతునిస్తుంది, స్వాగతిస్తుంది.

ఈ బిల్లు విషయంలో మీరు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోతే మీతో పాటు రావడానికి, ఏ పోరాటానికైనా బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది. అయితే ఈ విషయం ఢిల్లీ చేతుల్లో ఉంది. అప్పటిదాకా వేచి చూడకుండా, మేమంటున్న దానికి మీరు భేషజాలకు పోవలసిన అవసరం లేదు. సింపుల్‌గా ఈ బిల్లులో మూడు అమెండ్‌మెంట్లు అడుగుతున్నాము. బీసి సబ్‌ప్లాన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో పెట్టే బడ్జెట్‌లో మీరిచ్చిన మాట ప్రకారంగా ఈ బిల్లులో చేర్చండి, బీసీ సబ్‌ప్లాన్‌ను పెట్టండి. బడ్జెట్‌లో రూ.20వేల కోట్ల నిధులు పెట్టండి. కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఈ బిల్లులో చేర్చండి..

శ్రీ పొన్నం ప్రభాకర్:- ఈ విషయంలో ఏం చేయాలనే విషయంలో గౌరవ సభ్యుల సలహా తీసుకుంటాం. కాని ఇదొక చట్టము, ఈ చట్టాన్ని కేంద్రానికి పంపాలి, మీరు వేరే అంశాలను ప్రస్తావిస్తున్నారు. చర్చించడానికి మంచి సమయం ఉంది, మాట్లాడదాం. పదేళ్లలో ఏం జరిగింది, ఇప్పుడేం జరిగింది అని నేను రాజకీయ విమర్శలకి పోదలచుకోలేదు. ఇది చట్టము, దీనిని మనం కేంద్రానికి పంపాలి. దానికి పరిమితం కావాలని ఇప్పుడు మాట్లాడుతున్న గంగుల కమలాకర్‌గారిని కోరుతాఉన్నా. ఆ పార్టీ నాయకుడిని వినమ్రపూర్వకంగా మళ్లీ, మళ్లీ కోరుతున్నా. గొంతు ఒక్కటిగా, గట్టిగా మనం జిందాబాద్ కొడితే ఎలాగైతే గట్టిగా కొడతామో, అట్లా ఢిల్లీకి వినబడే విధంగా అందరం కలిసి తీసుకుపోవాలని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఇప్పుడు సభలో ఉన్నారు. నాకు అవకాశం ఇచ్చి, మళ్లీ మీరే డిస్టర్బ్ చేస్తే ఎలా అధ్యక్షా?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావు గారికే ఎక్కువ సమయం ఇచ్చాము. ఇప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు చెప్పినట్లు ఈ ఒక్క బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేయించుకుని, 9th షెడ్యూల్‌లో పెడతానన్నందుకు నేను నిజంగానే ఆహ్వానిస్తున్నాను. నిజంగా మా జాతులు ఎప్పుడు సంతోషపడతాయంటే ఇవి ఇంప్లిమెంట్ కావాలని, దీనిని ఇంప్లిమెంట్ చెయ్యాలంటే కొన్ని ఇబ్బందులున్నాయి కాబట్టి ఈ hurdles ని క్లియర్ చేసుకుని, సాఫీగా ముందుకు పోవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకున్నాను అధ్యక్షా. మేము మళ్లీ మళ్లీ చెబుతున్నాం, మా బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుంది, మద్దతిస్తుంది, అవసరమైతే మీ వెంబటి ఢిల్లీకి వచ్చి నిరాహార దీక్షలో మీ వెంబట కూర్చోవడానికి మేమందరం సిద్ధంగా ఉన్నాము. కాని ఈ యొక్క చట్టాన్ని 9th Scheduleలో పెట్టించే బాధ్యతను కూడా ముఖ్యమంత్రిగారు తీసుకోవాలి. కేంద్రంలో బీజేపి ప్రభుత్వం మీద pressure పెట్టాలి. ఈ రెండు ప్రభుత్వాలు కూర్చున్నాక, ఐదు నిమిషాల్లో 9th Scheduleలో పెట్టడం జరుగుతుంది కాబట్టి దానికున్న ఇబ్బందులు తొలగిపోవాలంటే బీహార్, తమిళనాడు రాష్ట్రాల మోడల్స్‌ని తీసుకుని, శాస్త్రీయంగా ముందుకు పోవాలని కోరుకుంటున్నాను తప్ప, శాపనార్థాలు పెట్టలేదు అధ్యక్షా. దానితోపాటు రెండు బిల్లులు పెట్టారు. చాలా సంతోషం. మూడవ బిల్లు కూడాపెట్టమంటున్నాం. అది తప్పు కాదు కదా. మీరే కదా ఒప్పుకున్నది? రిక్వెస్ట్ చేస్తున్నాం. నేనేమంటున్నా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఎప్పుడు రమ్మంటే అప్పుడు మా పార్టీ పక్షాన వచ్చి, డెఫినెట్‌గా పోరాటం చేస్తాం. ఇంప్లిమెంట్ చేయడంలో కూడా ఇదే చిత్తశుద్ధి ప్రదర్శించాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- ధన్యవాదాలు అధ్యక్షా. విద్యలో, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల మీద చర్చ చేసే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. సహజంగా న్యాయ సూత్రాలు ఏం చెబుతున్నాయంటే.. ఎవరి జనాభా ఎంత ఉన్నదో వారి వాటా అంత ఉండాలని అంబేద్కర్‌గారి ఆలోచనా విధానం. కాని పరిస్థితి ఏమయిందంటే చర్చ మొదల్లోనే మేం ఇంత చేశామని టిఆర్ఎస్ పార్టీ చెప్పే ప్రయత్నం చేస్తే, మేం అంతకన్నా ఎక్కువ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ చెప్పే ప్రయత్నం చేస్తున్నది. అంటే ఏమయింది, అందరూ శాఖాహారులే రొయ్యల ముల్లె ఏడపాయె అన్నట్లు ఈ తెలంగాణ రాష్ట్ర బీసీలందరికీ గుర్తొచ్చేటటువంటి పరిస్థితి వచ్చింది.

మేమంతా ఈ భారతదేశం బాగుండాలని, ఈ భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరికీ విద్య రావాలని, మేమంతా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే వారసులం. కాని పరిస్థితి ఏమయిందంటే మాకే విద్య దొరికేటటువంటి ఈరోజుల్లో కనిపిస్తున్నది. ఈ రాష్ట్రంలో దాదాపు 60 శాతం ఉన్న బీసీలు, యంత్రాలు లేనటువంటి సమయంలో ఏ రకంగా యంత్రాలై, ఈ సమాజానికి సేవ చేసిన్రో మరొక్కసారి ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నా అధ్యక్షా. మనం వేసుకున్నటువంటి బట్టలు, మా పద్మశాలీ సోదరులు తయారుచేసి, మనకిచ్చారు. మా పద్మశాలీ సోదరులు తయారుచేసినటువంటి బట్టలను నా దర్జీ కుట్టి మనకిస్తున్నరు. నా దర్జీ కుట్టి, ఇచ్చినటువంటి బట్టలను నా రజక సోదరుడు మల్లెపువ్వు తీరు తెల్లగా ఉతికి, గంజేసి, మనకిస్తున్నరు. వాళ్లిచ్చినటువంటి బట్టలేసుకుని, అందంగా తయ్యారై మనమంతా అసెంబ్లీకి వస్తున్నాం. మా విశ్వకర్మలు ప్రత్యేకంగా పడుతున్న శ్రమ మీకు తెలుసు. మనిషిజీవితానికి, బీసీల వృత్తికి ఏ రకమైనటువంటి అనుబంధం ఉన్నదో చెప్పే ప్రయత్నం మాత్రమే చేస్తున్నా అధ్యక్షా. మా నాయీ బ్రాహ్మణ సోదరులు గడ్డంతీసి, క్షురం చేస్తే, మనమంతా ఇంత అందంగా కనిపిస్తున్నాము. నేనెందుకు మా బీసీలంతా యంత్రాలై, సమాజం కోసం పనిచేస్తున్నరో చెప్పేటటువంటి ప్రయత్నంలో భాగంగానే ఈ విషయాలు మీ దృష్టికి తీసుకొస్తున్నా. ఇవే కాదు, ఈ సమాజంలో ఉండే వ్యక్తులు ఆరోగ్యంగా ఉండాలంటే, మా బీసీ సోదరులు కష్టపడి పనిచేయాలి. వందల సంవత్సరాల నుండి మా కుమ్మరి సోదరులు కుండలు తయారుచేసి, మిగతా పాత్రలు లేని కాలంలో, మనకు మట్టి పాత్రలిచ్చి, చల్లటి నీళ్లనిచ్చి, చివరికి మనిషి అంత్యక్రియల్లో కుమ్మరి కుండలు లేకపోతే మనిషిదహన సంస్కారాలు కూడా కావు. ఈ ఉదాహరణలు బీసీలు ఈ సమాజానికి తాము కరిగిపోయి, సమాజానికి ఎంత గొప్ప సేవ చేస్తున్నారో చెప్పే ప్రయత్నం మాత్రమే చేస్తున్నా అధ్యక్షా.

2.10 మ. నూనె గింజల గానుగకు నా గానుగ సోదరులు కావాలి. వ్యవసాయ పనిముట్లు కావాలంటే నా వడ్రంగి కావాలి. పలుగు, పార కావాలంటే కుమ్మరోళ్లు కావాలి. నగల తయారీకి స్వర్ణకారులు కావాలి. క్యాన్సర్ వంటి జబ్బులను కాపాడే ఔషధం లాంటి కల్లు కావాలంటే నా గీత కార్మికులైన గౌడన్నలు కావాలి. చివరికి సంతోషంలో, ఆరోగ్యంలో మటన్ దావత్ కావాలంటే ఆరె కటికలు కావాలి. మంచి పంటలు పండించి అన్ని రకాలుగా బాగుండాలంటే నా మున్నూరు కాపు సోదరులు కావాలి. పాలు, పెరుగు కావాలంటే నా యాదవులు కావాలి.

అదే విధంగా మనం కూర్చున్న అసెంబ్లీని కట్టడానికి చెమటోడ్చి నా ఉప్పరోళ్లు రాళ్లు కొట్టారు. నా వడ్డెర సోదరులు ఈ అసెంబ్లీకి రాళ్లు మోశారు. మనం కూర్చున్న అందమైన కుర్చీలను నా వడ్ల సోదరులైన కార్పెంటర్లు ఇచ్చారు. మరి ఇన్ని సేవలు చేసిన బీసీలు ఈ అసెంబ్లీలో కనిపిస్తున్నారా? ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి నిద్ర పోయేవరకు బీసీలు ఈ సమాజంలో ఎంత గొప్పగా ఈ సమాజానికి పనిచేస్తున్నారో అంత గొప్పగా పనిచేసినా మరి వాళ్లు ఎక్కడికి వచ్చి అవకాశాలను వెతుక్కోవాలి లేదా మాట్లాడాలి? ఆ అవకాశం మాత్రం ఈ బీసీ సమాజానికి వస్తలేదు. ఎవరినో విమర్శించడానికి ఈ మాటలు చెప్పడం లేదు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో పది సంవత్సరాలు పరిపాలించిన వాళ్లు దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారు. తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో దాదాపు రూ. 1లక్షా 50వేల కోట్లు అప్పు చేశారు. ఎందుకంటే మా వాటా మేము అడుగుతున్నప్పుడు, మాకు ఎంత బాకీ పడిందన్న విషయం గురించి కూడా చెప్పవలసి వస్తోంది. వారు దాదాపు రూ. 7 లక్షల కోట్లు అప్పు చేసినప్పుడు, దాదాపు రూ. 4లక్షల 20 వేల కోట్లును గత 10 సంవత్సరాలలో మా బీసీల నెత్తిన వేశారు. 15 నెలల్లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరాసరి యావరేజ్‌ను చూస్తే వీరు దాదాపు రూ. 6 లక్షల కోట్లు అప్పు చేస్తారు. ఎందుకంటే వీళ్లు ఎక్కువ చేయడం లేదు. ముందు, ముందు పెరుగుతుందో లేదో తెలియదు గానీ ఇప్పుడున్న లెక్కల ప్రకారం నెలకు దాదాపు రూ. 10 వేల కోట్లు చేస్తున్నారు. అంటే వీళ్లు ఒక దాదాపు రూ. 6 లక్షల కోట్లు అప్పు చేస్తారు. వీళ్లు అప్పు చేసిన ప్రకారం దాదాపు రూ. 3 లక్షల 60 వేల

కోట్లు మా నెత్తిమీద బాకీలు పడతాయి. ఇద్దరివీ కలిపితే దాదాపు రూ. 13 లక్షల కోట్లు అప్పు అవుతుంది. కానీ మా పేరు మీద ఏ రకంగానైతే అప్పు మాకిచ్చారో, కేటాయింపులో కూడా ఆ విధంగానే ఉండాలి కదా! దాదాపు ఈ రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా జనాభా ఉన్నటువంటి బీసీలకు సంవత్సరానికి 5 వేల మందికి కూడా ఉపాధి దొరకడం లేదు. ఒకప్రక్కరూ. 13 లక్షల కోట్లు అప్పు, ఈ 11 సంవత్సరాలు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత భవిష్యత్తులో రానున్న ఇంకొక 3,4 ఏళ్లు అన్ని కలుపుకుంటే దాదాపు రూ. 11 లక్షల కోట్లు అప్పు అవుతుంది. లేకపోతే ఈ ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయల గురించి మాట్లాడుకోవాలి. ఈ చర్చలో మాకు వచ్చిన వాటా గురించి కూడా చర్చ జరగాలి కదా! తీసుకొచ్చిన అప్పులో మేము కూడా భాగస్వాములము కదా! ఈ రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో 60 శాతం మా భాగస్వామ్యం కూడా ఉన్నదన్న విషయాన్ని పెద్దలకు చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే ఇంత పెద్ద జనాభా కలిగినటువంటి బీసీలకు ఎందుకు ఈ రకమైన పరిస్థితి వచ్చిందో అన్ని రాజకీయ పార్టీలు ఒకసారి గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించుకోవాలనే ఉద్దేశంతోనే చెబుతున్నాను.

అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నాము మీకు ఏం కావాలి? మీరు వార్డు మెంబర్లు కావాలి, మీరు సర్పంచులు కావాలి, మీరు ఎంపిటీసీలు కావాలి, మీరు జడ్పీటీసీలు కావాలంటున్నారు. మేము ఏమనుకుంటున్నామంటే మేము ఇవే కావాల్నేమో? సర్పంచులు కావాలి మీరు తొందరగా, వార్డు మెంబర్లు కావాలి మీరు ఎక్కడున్నారంటూ..., ఈ సమాజంలో 60 శాతం ఉన్న బీసీలు వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలో అయితే సరిపోదు ఈ సభలో కూడా కావాలి. ఈ సభలో కూడా కావాలి. మీకు ఒక ఉదాహరణ చెబుతాను.

(అంతరాయం)

అన్నా మిమ్మల్ని ఒక్క మాట కూడా అనడం లేదు..,

శ్రీ బీర్ల ఐలయ్య (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, భారతదేశాన్ని పరిపాలించే ప్రధానమంత్రులు ఇన్ని సంవత్సరాల్లో రూ. 50 లక్షల కోట్లు అప్పు చేస్తే, 10 సంవత్సరాలో మోడీ గారు రూ. 130 లక్షల కోట్లు అప్పు చేసిన దానికి మా శంకరన్న ఏం సమాధానం చెబుతారు? మీరు బీసీల గురించి మాట్లాడమంటే మోడీ గురించి మాట్లాడుతున్నారు. 70 సంవత్సరాలు పాలించినవారు రూ. 50 లక్షల కోట్లు అప్పు చేస్తే, 10 సంవత్సరాలో మోడీ గారు రూ. 130 లక్షల కోట్లు అప్పు చేసి భారతదేశాన్ని ఎక్కడ తాకట్టు పెట్టాలా అని మోదీగారు చూస్తున్నారు. మోదీగారు ఈరోజు బీసీ అని చెప్పుకుంటున్నారు. మా రాహుల్ గాంధీగారు భారత్ జోఢో యాత్ర ద్వారా కులగణన చేస్తే భారతదేశంలో ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం ఎక్స్‌రే ఉంటుందని, ఈరోజు భారతదేశంలో రాహుల్ గాంధీగారు ప్రధానమంత్రి అయితే ప్రతి రాష్ట్రంలో కులగణన జరిగేది. రాహుల్ గాంధీ గారి ఆలోచనను మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు బీసీ బిడ్డల వైపు ఉండి బీసీల కోసం కులగణన చేసి ఈరోజు బీసీ బిల్లు పెడితే మీరు బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాల్సింది పోయి మోడీ గారి గురించి ఎట్లా చెబుతారు? మీరు బీసీలకు మద్దతు ఇవ్వండి. గత పది సంవత్సరాల్లో బీసీలను అణగదొక్కుతున్నారు. మీరు గుజరాత్ మోడల్ అంటున్నారు. భారతదేశంలో తెలంగాణను మోడల్‌గా తీసుకుంటున్నారు. మా రాహుల్ గాంధీ గారి ఆలోచనను గౌరవ ముఖ్యమంత్రిగారు అమలు చేసి, బీసీ మంత్రి మా పొన్నం ప్రభాకర్‌గారు ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ మీద మీరు క్లారిటీ ఇచ్చి సహకరించాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను మిమ్మల్ని విమర్శించడం లేదు. ఈ రాష్ట్రంలో మా బీసీల పరిస్థితి రెండు రాజకీయ పార్టీలు ఆడుతున్నటువంటి నాటకం గురించే చెబుతున్నాను. రాజకీయ బేషజాలకు పోకుండా పెద్దలు గంగుల కమలాకర్ గారు కొన్ని టెక్నికల్ అంశాల గురించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు విద్య కొరకే ఇస్తున్నామని ఆరోజు అన్నప్పుడు మిగతావారంతా కోర్టులకు వెళ్లి, లేదు లేదు ఒకసారి రిజర్వేషన్ ఇచ్చిన తరువాత మేము అన్నింట్లో వస్తాము, విద్య కొరకే అంటే కుదరదని ముస్లింలు అంటే రాజకీయ పరంగా మరియు అన్ని రకాలైన దానిలో ప్రవేశించిన

తరువాత, హైకోర్టు కేసు కొట్టేసిన తదుపరి ఆ కేసు ఇప్పుడు సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్నది. సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్నప్పుడు మనం ఇటువంటి చర్యలు తీసుకుంటున్నప్పుడు టెక్నికల్‌గా ఉన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం సరైన దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు క్లియర్‌గా కేసు కొట్టేసింది, సుప్రీంకోర్టులో స్టే మాత్రమే ఉంది కాబట్టి, ఈ 42శాతంలో వారికి 10 శాతం వెళ్లిన తరువాత ఉన్న 32శాతంలో 27 శాతం ఉండి, మిగిలిన 5 వస్తాయో లేదోనని, ఈ విషయాలను నేను ఎందుకు చెబుతున్నానంటే మీరు టెక్నికల్‌గా కూడా అన్ని విషయాలపై దృష్టి పెట్టి ముందుకు వెళ్లాలని చెబుతున్నాను. మా బాధలు రాజకీయాల్లో మాత్రమే కాదు, ఈ రాష్ట్రంలో దాదాపు 65 శాతం బీసీ న్యాయవాదులు ఉన్నారు. అపారమైన అనుభవం కలిగిన న్యాయవాదులున్నప్పటికీ మా వాళ్లకి అడ్వకేట్ జనరల్‌గా అవకాశాలు రావు. ఒకసారి ఒక అవకాశం వచ్చింది. హైకోర్టులో జీపీలు, పీపీలుగా అవకాశాలు రావు. జిల్లా కోర్టులల్లో జీపీలు, పీపీలు ఉండరు. నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే.. ఇదైతే పోవాలి, షెడ్యూల్-9లో రావాలి, దీని గురించి మరొకసారి చూద్దాము. హైకోర్టు రిక్రూట్ చేసుకునే ప్రతి విషయంలో జీపీలు, పీపీలు, అడ్వకేట్ జనరల్, జిల్లా కోర్టుల్లో కూడా ప్రతి విషయంలో ఈ రేషియో ఉండే విధంగా మీ పరిధిలో ఉన్న విషయాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే ఆదేశాలు ఇచ్చి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిందిగా, మీరు నిరూపించుకుంటేనే మీకు చిత్తశుద్ధి ఉందన్న విషయాన్ని బీసీలు గుర్తిస్తారని మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పదలుచుకున్నాను.

2.20 మ. నేను ఈ మాట మాట్లాడవచ్చో లేదో తెలియదు. కానీ, నేను ఒక విషయం చెబుతున్నాను. చివరికి ఈ రాష్ట్రం నుండి అడ్వకేట్‌లను హైకోర్టు జడ్జీలుగా కొలీజియంకు సిఫారస్ చేసే దానిలో కూడా బీసీలకు అన్యాయం జరుగుతోంది. దానిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంటుంది. ఏ సంస్థలైతే, ఏ కుర్చీలైతే నలుగురికి న్యాయం చేసే అవకాశం ఉంటుందో, ఆ కుర్చీలు బీసీలకు దూరంగా ఉంటున్నాయి. ఆ కుర్చీలు బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం మీరు చేసినప్పుడే, బీసీలు మిమ్మల్ని నమ్మగలుగుతారనే విషయాన్ని మీకు చెప్పేటువంటి ప్రయత్నం చేస్తున్నాను అధ్యక్షా. రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి... కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తర్వాత నేను అనుకున్నా. ఏమన్నా గాని టీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో పదేళ్ళు పరేషన్‌లో ఉన్నాము, రూ. 25 వేలు కేటాయించాలంటే నా జిల్లాకు దాదాపు రూ. 7, 8 వందల కోట్లు వస్తాయని అనుకున్నాను. అన్నా నేను ఏం అనట్లేను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ఉదయం కూడా నేను కోరడం జరిగింది. ఇంతకుముందు సభ్యులు మాట్లాడుతుంటే కూడా తమరిని ఒక్కటే కోరడం జరిగింది. తెలంగాణ అంతా ఒక గొంతుగా ఢిల్లీకి పోవాలి. ఢిల్లీలో అధికారంలో ఉన్న పార్టీ వారు మీరు. ఈ కామారెడ్డి డిక్లరేషన్ ఇతరత్రా అంశాలు బీసీలకు, న్యాయవాదులకు ఏం కావాలి? జడ్జీలకు ఏం కావాలి? అన్ని విషయాల గురించి అన్ని మాట్లాడుకుందాము. తప్పకుండా మీరు చర్చ పెట్టండి. బీసీ చట్టానికి సంబంధించిన రిజల్యూషన్స్‌కు ఏకగ్రీవమై ఢిల్లీకి వెళితే మీరే దానికి సంబంధించిన సంధాన కర్తలు. ముఖ్యమంత్రి గారితో భేషరతుగా ఢిల్లీకి వస్తాము, దీక్ష చేస్తామని ఇప్పుడే బీఆర్ఎస్ పార్టీ చెప్పింది. అటువంటి పరిస్థితి రాకుండా ఢిల్లిలో బీజేపీ నాయకత్వాన్ని ఒప్పించి, సమన్వయం చేసి 50 శాతం క్యాప్ దాటి EWS కు మీరు రాజ్యాంగ సవరణ చేశారో ఆ విధంగా చేయడానికి మీరు, మీ నాయకులను ఒప్పించి తీసుకుపోండి గాని, కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది? లెక్కలన్నీ ఎందుకు సార్? మనం పెట్టేటప్పుడు కూడా చర్చించుకుందాం. ఇవన్నీ దయచేసి గౌరవసభ్యులకు మాట్లాడేవారంతా బలహీన వర్గాల సభ్యులే. మనం ఈ అంశం కొట్లాడుకునే అంశం కాదు. భవిష్యత్తులో శాసన సభలో సంఖ్య పెరగాలంటే కేంద్ర చేయాలి. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ రావాడానికి సంబంధించి మీరు అన్నారు. వార్డు మెంబర్స్ రిజర్వేషన్.. ముందు ఒక అడుగు పడితేనే కదా, తర్వాత వంద అడుగులు వేసేది. అందుకే మరొక్క గౌరవ సభ్యులను

తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి పరిమితమై ఒక గొంతుగా, కేంద్రం తమిళనాడులాగా తెలంగాణ జై తెలంగాణ వారంతా ఐక్యం అయ్యారనేటువంటి నినాదం వచ్చే విధంగా స్ఫూర్తినిచ్చి స్పిరిట్ ఆఫ్ సాధన కొరకు రావాలని మరొక్క గౌరవ సభ్యున్ని ఇతర వక్తలందరినీ తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి శంకర్ గారు.

శ్రీ పాయల్ శంకర్:- మా పార్టీ నుండి నేను ఒక్కడినే ఉన్నాను. ఇద్దరికి అని అన్నారు. నేను ఒక్కడినే మాట్లాడుతున్నాను. అధ్యక్షా, నేను ఏం అంటున్నానంటే, మా బాధలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. మేము ఏ రకమైన వెనుకబాటుతనంలో ఉన్నామన్నది, ప్రభుత్వం ఏ రకమైన సహాయం చేయాలనే విషయం చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. రాజకీయ పార్టీల విధానం గురించి ఉదాహరణగా చెప్తాను. ఈ రాష్ట్రంలో ఒక ఇల్లు ఉన్నది. ఆ ఇంట్లో 22 ఓట్లున్నాయి కానీ, 5 పదవులున్నాయి. 22 ఓట్లున్న ఇంట్లో 5 పదవులున్నాయి. ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, ఒక ఎంపీ. నల్గొండ జిల్లాలో ఒక ఇల్లు ఉంది, ఆ ఇంట్లో 11 ఓట్లున్నాయి, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. అదే నల్గొండ జిల్లాలో ఇంకో ఇల్లు ఉంది. ఆ ఇంట్లో 13 ఓట్లున్నాయి. ఒక ఎమ్మెల్యే ఒక ఎంపీ ఉంటాడు. కానీ రెండు కోట్ల పైబడి బీసీ జనాభా తెలంగాణాలో ఉంటే, ఈ సభలో 19 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారంటే, అన్ని రాజకీయ పార్టీలు ఒకసారి ఆలోచించవలసిందిగా నేను సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. నేను ఎందుకు ఈ మాట మీకు చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే, మాకు ఎవరైనా వచ్చి చేస్తామని చెప్పినప్పుడు కొంత ఆశ అనిపిస్తుంది. నేను ఎందుకు చెబుతున్నానంటే, గతంలో ఎంబీసీ కార్పొరేషన్ అనేది ఏర్పాటు చేశారు. దీనిని ఏర్పాటు చేసి రూ. 6 వేల 23 వేల కోట్లు కేటాయింపు చేస్తే రూ. 319 కోట్లు 2014 నుండి 2024 వరకు 10 నుండి 11 అంటే పది సంవత్సరాలు ఇంత జనాభా ఉన్నటువంటి బీసీలకు కేవలం 10 సంవత్సరాల్లో రూ.6 వేల కోట్లు కేటాయించి రూ.300 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, మేము ఎట్లా అభివృద్ధి చెందుతామనే విషయాన్ని సభా ఆలోచించాలని మాత్రమే చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. ఒక్క విషయం కాదు అధ్యక్షా. మాకు బీసీల ఆత్మగౌరవ భవనాలు వచ్చాయి. ఎంత నిర్లక్ష్యం అంటే అసలు మాకు ఎట్ల వచ్చాయో అంతేలేదు.

(అంతరాయం)

అధ్యక్షా. మాకు జరిగిన నిర్లక్ష్యం మీద మేము తప్పకుండా మాట్లాడతాం. మాకు ఎవరు అనేది సంబంధం లేదు. ఏ పార్టీ అనేది సంబంధం లేదు. బీసీలకు జరిగిన అన్యాయం మీద.... (మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యుని ఆవేదన నాకు కూడా ఉంది. ఆత్మ గౌరవ భవనాలు లేదా వారు చెబుతున్న ఇతరత్రా అంశాల మీద మా పార్టీకి అసలు తెలంగాణ కాదు భారతదేశంలో బీసీలకు సంబంధించిన అంశం నివేదిక ఏదైనా న్యాయం జరిగిదంటే ఖచ్చితంగా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే అని తెలుపుతున్నాను. నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. సబ్జెక్ట్ డీవియేట్ అయ్యి మాట్లాడవద్దు. మళ్ళీ, మళ్ళీ, మళ్ళీ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చెప్పమంటే కూడా చెప్తాను. గౌరవ సభ్యులను ఒక్కటే కోరుతున్నాను. ఈ బిల్లుకు సంబంధించి ఢిల్లికి సింగిల్ వాయిస్ మాత్రమే పోవాలి. దానికి సంబంధించి మేజర్‌గా మీ పార్టీ ఢిల్లీలో అధికారంలో ఉన్న పార్టీ. ఇవాళ ఆత్మగౌరవ భవనాలు ఇతర అంశాలపై మరొక్కసారి చర్చ పెట్టుకొని మాట్లాడుకుందాము. దయచేసి ఈ రోజు ఈ బిల్లుకే పరిమితమై మీరు సూచన చేయదలచుకుంటే సంతోషంగా తీసుకుంటాము. మీరు నాయకత్వం వహించండి, అందరం కలిసి ఢిల్లీకి పోదాం. అంతే గాని వేరే డీవియేషన్స్ వద్దని మరొక్కసారి కోరుతున్నాను. ఎందుకంటే, గౌరవసభ్యులందరూ కూడా చాలామంది మీ పెద్దమనస్సుతో బలహీన వర్గాల ఎమ్మెల్యేలు మాట్లాడాలని నిర్ణయం తీసుకున్నాము. వారు డీవియేషన్ కాకుండా ఉండాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఎక్కడా కూడా డీవియేట్ అయ్యే.., అంటే ఈ బిల్లు ఉద్దేశం ఏంటంటే, భవిష్యత్తులో

బీసీలకు మంచి జరగాలనేదే దీని ఉద్దేశం. గతంలో ఏ రకంగా ఇబ్బంది అయ్యింది, గతంలో జరిగిన నష్టాలేమి? ఇవన్నీ సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. అంటే మేము కేవలం బిల్లు పెట్టేసి, వాళ్ళు కూడా కార్పోరేషన్ ఇచ్చారు కదా అధ్యక్షా. వాళ్ళు ఏం తక్కువ కార్పోరేషన్లు ఇచ్చారా? ఒక్కొక్క కులానికి ఒక్కొక్క కార్పోరేషన్ ఇచ్చారు. వీళ్ళు వచ్చిన తరువాత కూడా కార్పోరేషన్ ఇచ్చారు కదా అధ్యక్షా. నా ఆవేదన ఏమిటంటే, కాగితాల మీద కార్పోరేషన్ సృష్టించినంత మాత్రాన బ్రతుకులు మారవు. కాగితాల మీద కార్పోరేషన్ ఇవ్వడం కాదు. అది క్షేత్ర స్థాయిలో అమలు జరగాలని నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. టీఆర్ఎస్ పార్టీ వారిని గాని, కాంగ్రెస్ పార్టీ వారిని గాని నేను నొప్పించే మాటలు మాట్లాడట్లేదు. ఈ సభలో నా ఆవేదన, మా బాధలు చెప్పుకునే పరిస్థితి లేకుంటే, దానిని సహనంతో వినాలి. ఒక మాట అంటే కాంగ్రెస్ పార్టీ వారు లేవడం, ఇంకో మాట అంటే వెనక నుండి టీఆర్ఎస్ పార్టీ మాట్లాడితే, మా ఆవేదనను చెప్పుకునేటువంటి పరిస్థితి కూడా ఉండదు. మీరు చేస్తున్న పని గురించి., ఈ బిల్లు గురించి మాట్లాడుతున్నారు కదా. ఈ ఒక్క రాష్ట్రాన్ని 33 జిల్లాలను పరిపాలిస్తున్నటువంటి మీ పార్టీకే ఇంత ఆతృత ఉంటే, భారతదేశాన్ని పరిపాలిస్తున్న భారతీయ జనాతా పార్టీకి నలుగురికి మంచి చేయాలని ఎంత ఆతృత ఉంటుందో మీకు తెలుసు. ఎందుకంటే, మేము ఆ రకంగా చేయకుంటే ఈ రోజు మూడోసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ గారు కాకపోయేవారు. మేము అంత గొప్పగా ఈ భారతదేశంలో మూల మూలకు ఉన్న ప్రతి ఒక్కరి ఆలోచన విధానాన్ని మేము అనుసరించి పని చేస్తున్నాము కాబట్టే, ఈ రోజు మూడవసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ గారు కాగలిగారు.

మిస్టర్ స్పీకర్:- పాయల్ శంకర్ గారూ, బిల్లుకే పరిమితమై మాట్లాడండి.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, బిల్లుకే పరిమితమై మాట్లాడతాను. ఒక్క విషయం చెబుతాను అధ్యక్షా. ప్రతిసారి ఏం మాట్లాడతారంటే, ప్రతి రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చి, ఏ.., మేము ఇచ్చే వాళ్ళం సుప్రీం కోర్టు 50 శాతం దాటవద్దని అన్నది కాబట్టి, మాకు సమస్య అయ్యిందని అంటారు. సుప్రీంకోర్టు ఏం చెప్పింది అధ్యక్షా? సుప్రీంకోర్టు ప్రతి మాటకు 50 శాతం దాటొద్దని చెప్పింది. లేకుంటే మేము 60, 70, 80 శాతం ఎంతైనా ఇచ్చేవాళ్ళం. సుప్రీంకోర్టు చెప్పింది. కాబట్టి ఇబ్బంది వస్తుంది. సుప్రీంకోర్టు ఏం చెప్పిందో తెలుసా అధ్యక్షా. సుప్రీంకోర్టు చెప్పిన మాట ఏంటంటే, ఆ రోజు జరిగిన మొదటి కేసులో సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే, ఇందిరా సాయి వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు మధ్య జరిగిన 1992లో సహేతుకంగా ఉంటే, ఎవరి జనాభా ఎంత ఉంటే, మీరు చేసుకోవచ్చు కానీ, అడ్డగోలిగా 50 శాతం దాటి ఇచ్చే పరిస్థితి ఉండకూడదు అన్నారు. సహేతుకంగా ఉన్నారు. బీసీలకు బాధలున్నాయి. వారికి రిజర్వేషన్ పెంచి ఇవ్వకుంటే, ప్రభుత్వ ఫలాలు వారికి అందవని మనం కోర్టులో ఆ రోజే.., నేను నిందలు వేయదలచుకోలేదు.

2.30 మ. కానీ సుప్రీం కోర్టులో ఆ రోజే సరైన రీతిలో వాదించి ఉంటే ఆ జడ్జిమెంట్ కూడా వచ్చి ఉండేది కాదని నా ఉద్దేశం. అధ్యక్షా, ఎస్సీ వర్గీకరణను కూడా ఒక రోజు సుప్రీం కోర్టు ఒప్పుకోలేదు. కానీ కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ గారి చిత్తశుద్ధితో ఎస్సీలకు ఉన్న బాధలను చెప్పగలిగారు. దానిలో మీ పాత్ర లేదని నేను అనడం లేదు.

(పాలక పక్షం నుండి అభ్యంతరం)

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- స్పీకర్ సార్, రాహుల్ గాంధీ గారు పాదయాత్రలో, భారత్ జోడో యాత్రలో పేద, బడుగు, బలహీన వర్గాల కష్టాలు చూసిన తరువాత ఈ బీసీ కులగణన జరిగితే తప్ప వారికి న్యాయం జరగదని, వారు చెప్పిన సమస్యలన్నీ మా నాయకుడు రాహుల్ గాంధీ గారు, అదే విధంగా మా నాయకుడు రేవంత్ రెడ్డి గారు ఈ రోజు చిత్తశుద్ధితో దాన్ని ప్రవేశపెడితే దాని మీద ముక్కు ఎక్కడుందంటే చుట్టూ తిప్పి చూపిస్తున్నట్టు కేంద్రం దీన్ని ఆమోదపరచాల్సిన బాధ్యత తీసుకుంటుందా లేదా? రెండవది, వారి పార్టీ అధ్యక్షుడు ఏ సామాజిక వర్గం? వారి ఫ్లోర్ లీడర్ ఏ సామాజిక వర్గం? వారికి అక్కడ డిమాండ్ చేయాల్సింది, పాయల్ శంకర్ గారు చేస్తున్నారా అధ్యక్షా?

ఉన్న ఒక్క బీసీ వారిని ఫ్లోర్ లీడర్‌గా ప్రకటించాలని అడిగారా అధ్యక్షా? కేంద్రంలో మోదీ గారు ఒక బీసీ నాయకుడిని అని చెప్పుకుంటున్నారు. బీసీ సమస్య మీద స్పష్టత, బీసీ సియంని ఇవ్వమనండి. అదే విధంగా సమస్యలన్నింటికీ సర్వరోగనివారిణి పేరాసెటమాల్. అట్లా ఈ బీసీల సమస్యలకు, బడుగు బలహీన వర్గాల సమస్యలన్నింటికీ కుల గణన పరిష్కారమని రాహుల్ గాంధీ గారు స్పష్టంగా పదే పదే చెప్పడం జరిగింది.

తెలంగాణాని రోల్ మోడల్‌గా తీసుకున్న తరువాత దాని మీద కేంద్రం నుంచి స్పష్టత తీసుకుంటున్నారా లేదా? ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులున్నారు. ఈ విషయాన్ని పార్లమెంట్ సభలో ప్రస్తావించబోతున్నారా లేదా? దాని మీద స్పష్టత చెప్పాల్సింది పోయి మనం మనం చెప్పుకుంటే ఏమి వస్తుంది. సన్నాసి సన్నాసి రాసుకుంటే బుడిద రాలినట్టు మన కష్టాలు పోవాలనే కదా ఇది అంత చేసేది. ఇంత షార్ట్ పిరియడ్‌లో పార్లమెంట్‌లో పెట్టాలనే కదా మా నాయకుడు రేవంత్ రెడ్డి గారి ఉద్దేశం. శంకర్ గారూ, సబ్జెక్ మీద డివియేట్ కాకుండా మాట్లాడండి.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను సుప్రీం కోర్టు జడ్జిమెంట్ మీద ఎందుకు చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే, అందరూ కూడా సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను చూపించి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా ఎక్కడా కూడా కుదరదని అనలేదు. మీరు న్యాయబద్ధంగా, శాస్త్రీయంగా చేసుకుంటే ఇబ్బంది లేదన్న మాట వాస్తవం. అది మాత్రం ఎవరూ చెప్పరు.

అధ్యక్షా, ఎస్సీ వర్గీకరణ మీద కూడా సుప్రీం కోర్టు ఈ రకమైన జడ్జిమెంట్ ఇచ్చింది. తరువాత మీరు ప్రత్యేకంగా స్పెషల్ అడ్వకేట్లని పెట్టారా, ఇంకేమైనా చేశారా, కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ వేసిందా, రకరకాల ప్రయత్నాలు జరిగాయి. చివరికి సుప్రీం కోర్టును కన్విన్స్ చేయగలిగాము. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

అధ్యక్షా, నేను ఏమైనా మాట్లాడితే పొన్నం ప్రభాకర్ అన్న ఏమంటాడంటే వేరే ఏమి మాట్లాడకండి, మీరు దీని మీద మాట్లాడి వెళ్ళిపోండి అని అన్న మాట్లాడే ప్రయత్నం చేస్తారు. నేను ఎందుకు ఇవన్నీ చెబుతున్నానంటే మాకు జరిగిన బాధలు మీకు తెలియాలి కదా. మీకు తెలిస్తేనే కదా నా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలు కూడా ఒకసారి జరుగుతున్న బాధలన్నీ చూడాలి కదా. పదే పదే సుప్రీం కోర్టు అని చెప్పి తప్పించుకోవద్దు అని మాట్లాడుతున్నాను.

చివరికి ఇంకొక విషయం అధ్యక్షా, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆలోచన మీరు ఏ రకంగా రాజకీయాలు చేయవద్దు, నిష్పక్షపాతంగా మద్ధతు ఇచ్చే మాటలు మాట్లాడాలని చెబుతున్నారు. అధ్యక్షా, మీరు ఒక్కటి మనస్సులో ఆలోచించండి. ఏమనంటే ఇక్కడ తీర్మానం చేసి లేదా చట్టం చేస్తే అయిపోతుందేమో, రోజు ఉదయం లేచి అంటే మిగతా వారి మీద మీరు మాట్లాడవచ్చని మీరు ఆలోచన చేస్తే చేశారు.

(పాలక పక్షం నుండి అభ్యంతరం)

అధ్యక్షా, నేను ఒక విషయం చెబుతా, ఎప్పుడైనా కానీ ఒక మంచి పని చేసేటప్పుడు కొంత పాజిటీవ్‌గా ఆలోచించి ముందుకుపోండి. మీరు కూడా ప్రతి విషయంలో కేవలం రాజకీయంగా ఆలోచిస్తే అది మంచిది కాదు. ఈ రోజు ఒక రాజకీయ పార్టీ మీద మాట్లాడేటప్పుడు, అనేక సందర్భాల్లో బీజేపీ మీద మాట్లాడే ప్రయత్నం చేశారు. ఇక్కడ ఇంకా బలమే కాలేదు. చర్చనే నడుస్తున్నది. చర్చ ప్రారంభంలోనే ఇతరుల మీద నెపం వేసే ప్రయత్నం ఎందుకు చేస్తారు. చర్చ ప్రారంభంలో పాజిటీవ్‌గా ఉండాలి. చర్చ ప్రారంభంలో ఒక రాజకీయ పార్టీ మీద నింద వేసే ప్రయత్నం ఎందుకు చేస్తారు.

అధ్యక్షా, ఈ రోజు చేస్తున్న రాజకీయ బీసీ రిజర్వేషన్‌కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనికి మేము ముందే చెప్పాము. తప్పకుండా బీసీలకు జరగాల్సిన న్యాయం జరగాల్సిందే. మేము దీనికి మద్దతునిస్తున్నాం. ఎక్కడ కూడా మద్దతు ఇవ్వడం లేదని చెప్పలేదు. కేంద్రంలో బీజేపీ పార్టీ ఉన్నది, దీనికి మద్దతివ్వరని సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నారు. అది ఎట్ల మాట్లాడుతారు అధ్యక్షా. మీమేక్కడైనా ఆ మాట మాట్లాడామా. బీసీలకు సంబంధించిన అంశం, దీనికి మేము మద్దతునిస్తున్నాము.

మరి అదే విధంగా మీరు ఈ బిల్లు మీద ఇంత ఆత్రుతతో మాట్లాడుతున్నారు, చాలా సంతోషం. మరి ఈ రాష్ట్రంలో మీ చేతిలో ఉన్నవి ఎందుకు ఇవ్వరు? మీ చేతిలో

ఉన్నవి ఇవ్వమని నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ చట్టం చేస్తున్నప్పుడు బీసీలకు రావాల్సిన అన్ని విషయాలను అందులో పొందుపరచండి. ఏమి పోయేది ఉన్నది. పొందుపరిస్తే ఈ రోజు మీరు ఉన్నారు, మీరు లేకపోయినా అవి బీసీలకు అమలవ్వుతాయి కదా.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ఈ చట్టం ఢిల్లీకి పంపించాల్సిన చట్టమని ఉదయం నుంచి నేను ప్రత్యేకంగా అదే విజ్ఞప్తి చేస్తున్నాను. స్థానిక అంశాలకు సంబంధించి, మీకు రియలిస్టిక్‌గా బీసీలకు సంబంధించిన అంశముంటే సపరేట్ సమయం తీసుకుందాము. నేను ఒకటే మళ్ళీ చెబుతున్నాను. ఒక గొంతుగా మనం పోదామంటున్నాను. మీరు వ్యతిరేకమనలేదు. వినమ్ర పూర్వకంగా అన్ని రాజకీయ పార్టీలను మద్దతివ్వమని అడుగుతున్నాము. దీనికి సంబంధించి తమిళనాడుని మోడల్‌గా తీసుకొని ఢిల్లీలో సాధించుకోవాలని చెబుతున్నాను. మీరు చెప్పినట్లుగా సుప్రీం కోర్టు 50% దాటి ఎక్కడ ఇవ్వదు అని అనలేదు. దానికి మనకు ఇటీవల జరిగిన ఈడబ్లూఎస్ ప్రత్యక్ష నిదర్శనం. 10% రాజ్యాంగ సవరణ చేసి ఇచ్చారు. మనకు ఒక రోడ్డు మ్యాప్ తయారయింది. దానికి సంబంధించి ఎక్కడా కూడా వేరే ఆలోచన చేయడం లేదు. పాజిటీవ్ ఆలోచన చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఢిల్లికి.., వారు మాట్లాడేటప్పుడు చెప్తారు. తప్పకుండా ఒక ప్రణాళికాబద్ధంగా పోదాము కాని, మీరు డివియేట్ అయి వేరే సబ్జెక్ట్‌ని ఇక్కడికి తీసుకువచ్చి, రాజకీయంగా మాట్లాడవద్దు. ఖచ్చితంగా టైమ్ తీసుకొని మీరు మాట్లాడటానికి అవకాశమివ్వమని దయచేసి కోరుతున్నాను.

(బీజేపి సభ్యులు పాయల్ శంకర్ గారు వారికి మైకు ఇవ్వాలని కోరారు)

SRI AKBARUDDIN OWAISI (FLOOR LEADER - AIMIM):- Hon'ble Speaker Sir, I take the opportunity to speak on the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of Appointments or Posts in the services under the State) Bill, 2025.

At the outset, I would like to complement and congratulate the Congress Government and the Hon'ble Chief Minister Sri Revanth Reddy saheb for bringing forward this historical Bill to raise the quantum of reservation for the BCs,SCs & STs fulfilling the promise made by the Congress on the eve of the 2023 Assembly elections. The Government has brought forth this Bill based on the findings of the Socio-Economic, Educational, Employment, Political and Caste Survey Report – 2024. I have spoken quite elaborately on the Caste Survey when the Assembly debated the Statement tabled by the Government on the 4th of February, 2025. The BC Declaration has also promised that the BC reservation in the local bodies will be raised to 42% to provide new leadership position for BCs. Moreover, the BC Declaration promised that 42% reservation will be extended to the BCs in Government Civil Contracts and Maintenance Contracts. The Minority Declaration to assure that the fair representation will be ensured to all Backward Classes including Minorities in the Government jobs, educational institutions and Government welfare schemes. After the Telangana Government had constituted Telangana State Commission for Backward Classes headed by Sri N. Niranjan Rao and a dedicated Commission on Backward Classes chaired by Sri Busani Venkateswar Rao, we had made elaborate representations to both the Commissions. We had demanded that the quantum of reservation for the BCs be raised to 50% keeping in view the huge population in BCs across the Castes and Communities.

2.40 మ. Hon'ble Speaker Sir, I continue with my speech. Sir, going further ahead, we had made a plea to the Dedicated Commission to make recommendation on increasing the reservations for BCs in local bodies both rural and urban in the State. Sir, it may be recalled that the Hon'ble Chief Minister saheb had promised during his reply to the Debate on Governors's Address that the Caste Survey Report findings will be tabled in the House. So, I hope the Caste Survey Report will be tabled in

the House without any delay Sir and probably if it would have been tabled today or yesterday itself, we would have included some of its points in today's discussion.

I would also request the Government to table the interim and the final, both the State BC Commission and Dedicated Commission Reports in the State Assembly so the people of the State can enlighten on the needs for raising the BC reservations keeping in view the enormous population of the BC community. Sir, I may point out that the BC reservations in education institutions and public employment have been raised for the third time in almost four decades. Sir, I would like to go into the chequered history of BC reservations in the erstwhile Hyderabad State, erstwhile Andhra Pradesh State and then United AP. Sir, the successive Governments have issued executive orders or enacted laws to provide special concessions and reservations to weaker sections and religious and linguistic minorities particularly the backward classes. More often than not, these measures of the Government were challenged in the High Court and the Supreme Court as Violation of Article 14, 15 and 16 of Indian Constitution. Sir, in the erstwhile Hyderabad State also, reservations to the Backward Classes in educational institutions and services were provided under G.O.Ms.No.10, dated 30.05.1953 for 112 castes. Sir, the State of Andhra Pradesh was formed on 1st November, 1956 under the State Re-Organisation Act, 1956 with the merger of Andhra Pradesh State which earlier formed part of erstwhile composite Madras State and the Telangana region of erstwhile Hyderabad State. Sir, A.P. introduced the reservations of Backward Classes in 1961 with 142 castes. On the recommendation of Cabinet Committee, the Government of Andhra Pradesh issued G.O.Ms.No.1880, dated 29.07.1966 recognizing 112 castes as Backward Classes for the purpose of Article 15/4 and 16/4 of the Constitution. Sir, the earlier lists of BCs comprising 142 and 112 communities prepared by the A.P. Government were struck down by the A.P. High Court and the Supreme Court respectively in Sukhdev versus Government of A.P., 1966, A.P. Writ Petition No. 294 and State of A.P. versus P. Sagar, All India Report, 1968, Supreme Court SC 1379 based solely on the caste criteria on the grounds that no inquiry or investigation has been made by the Government in preparing the lists of BC communities. Hon'ble Speaker Sir, subsequently the first A.P. Backward Classes Commission was constituted in 1968 under the Chairmanship of former State Chief Justice, Mr.Manohar Prasad and later retired Chief Secretary, K.N. Anantharam to prepare a fresh list of socially and educationally Backward Classes in the State and apportion to the quotas for them. Sir, on the recommendation of Anantharam Commission, 93 BC communities were listed as socially and educationally Backward Classes and divided into four groups namely Group-A, B, C and D, vide G.O.Ms. No.1793, Education Department, dated 23.09.1970. Subsequently the B.C. reservations were extended to public employment. Thus it was the Congress Government headed by Kasu Brahmananda Reddy saheb which implemented 25% reservations in United A.P. in September 1970. So, the reason why I am going into the history is that the history is also very important for us to understand the reason for the enhancement that we are doing today Sir, that is why I am just going into a little bit of the history. Sir, subsequently the Congress Government had appointed the 2nd B.C. Commission with retired IAS Officer, Sri N.K. Muralidhar Rao in 1982. Sir, the Commission in its report submitted in August 1982 recommended raising the quantum of B.C. reservations from 25% to 44%. The Muralidhar Rao Commission determined the population of BC vis-a-vis the total population of the State at 52% taking caste only as the basis for asserting and identifying them. So the reason why I am also saying about this history is that Sir, it has always been the Congress Government which was really wanting to do the real justice to the Backward Classes. Sir, accepting the

Government promulgated an Ordinance on 25th June, 2005 providing 5% reservations for the Backward Sections of Muslims Sir. Again this Ordinance was also challenged in the High Court which had struck it down in November, 2005 terming it 'Unconstitutional' Sir. After the adverse court verdict the Y.S.R. Government referred the issue of reservations of Muslim to the State BC Commission again in April, 2007 Sir. Sir, P.S. Krishnan was appointed as the Advisor to the Government and he submitted the report in June, 2007. After examining Krishnan's report, the BC Commission submitted its report in July, 2007 recommending reservations for only the identified socially and educationally Backward Classes of Muslims and scaling down the quota from 5% to 4%.

Sir, the then Governor promulgated an Ordinance on 7th July, 2007. On 23rd July, 2007, the State Assembly enacted the A.P. Reservations in favour of Socially and Economically Backward Muslims Act replacing the Ordinance. The 14 socially, and economically Backward Classes of Muslim groups including the Backward Class-E category named Achchukattalavandlu, Attar Saibulu, Dhobi, Faqir, Garadi, Gosangi, Guddi Eluguvallu, Hajam, Labbai, Pakeerla, Borewale, Qureshi, Shaik, Siddi, Chakketakare etc. Sir, however, groups like Syed, Mushayat, Mughal Pathan, Irani, Arab, Bohra, Shia Ismaili and Ismaili khoja, Kuch, Memon, Jamat and Navait and all the synonyms of sub-groups of the groups were excluded from the purview of the 4% reservations. Sir, after the Act was enacted in 2007, it was again challenged in the High Court. After many twists and turns, the Andhra Pradesh High Court on 9th February, 2010 pronounces verdict striking down the Legislation providing for 4% reservations to backward groups of Muslims. In March, 2010, the Andhra Pradesh Government filed a Special Leave Petition in the Supreme Court challenging the judgment of the High Court passing an interim order on the Special Leave Petition on 25th March, 2010. The Supreme Court permitted the Andhra Pradesh Government to provide 4% reservations in education of backward members of Muslims but referred to a special bench the issue to the constitutional validity Sir.

Sir, after the bifurcation of the United Andhra Pradesh and the formation of Telangana State in June, 2014 the issue orders for the adoption of the BC reservations in the new State Sir. Sir, the Bill on hike of reservations for Backward Classes, I would like to just brief on this also. Sir, in its election manifesto in 2004, the TRS, now BRS, promised to raise the quantum of reservations of Backward Muslims to 12%. The Government appointed a Commission of Enquiry headed by retired IAS, Mr. G Sudhir in March, 2015 to enquire the socio-economic and educationally backward Muslim community in the State Sir. Also Sir, on the demand of AIMIM, the Sudhir Commission was appointed and the Sudheer Commission submitted its report in July, 2016. Sir, I would also like to say that meanwhile, the State Government constituted the State BC Commission in Telangana and asked it to examine the Sudhir Commission Report and make its recommendation. Based on the recommendation of the BC Commission and the Chellappa Commission on STs, the Government introduced the Telangana Backward Class, Scheduled Castes, Scheduled Tribes reservation seats in educational institutions and appointment of posts in Service Rules in the State Bill, 2017 in the State Assembly on 16th April, 2017 by holding a Special Session and the Bill was passed in the both Houses of the Legislature. The Bill sought to raise the reservation of BC-E groups, socially and educationally backward Muslims to 12% and for Scheduled Tribes to 10%, thereby raising the quantum of reservations in the State to 62% including 37% for the 5 BC groups, 15% for Scheduled Castes and 10% for Scheduled Tribes Sir. This Bill has been pending with the President of India for his accent for the last 8 years Sir. I welcome the decision of the Government to withdraw the Telangana Backward Classes, Scheduled Castes, Scheduled Tribes Reservations Bill, 2017, while

introducing the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of Seats in Educational Institutional Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2025 Sir.

Sir, as per the latest Caste Survey undertaken by the Congress Government, the Backward Classes include the Backward Muslims constitute 56.33% of the State population i.e. 1,99,85,767 out of 3,54,77,554 Sir. The BC population excluding Muslims is 1,64,09,176 i.e. 46.25% of the State population. The Muslim population stood at 44,57,012. This is 12.56% of the State Muslims including 35,76,588 BC Muslims i.e. 10.08% of the State population and 8,80,424 OC Muslims i.e. 2.48% of the State population Sir. This means that out of the Muslim population, 80.25% are BCs and only 19.75% are OCs Sir. Sir, hence our party demand that out of the enhanced 42% reservations for the BCs, 34% shall be set apart for the A,B,C and D category and 8% for the E category for admission in educational institutions for appointments in public services and posts. Sir, at the same time I may point out that neighbouring Andhra Pradesh Government has enacted 50% reservations to BCs, SCs, STs and Minorities in all nominated posts under the Andhra Pradesh Act 24 of 2019 as well as the Andhra Pradesh (50 percent Reservation to BCs, SCs, STs and Minorities in Works Contracts & Service Contracts given on nomination) Act 25 of 2019 Sir. Sir the A.P. Act No. 24 of 2019 provides 50% reservations for these categories in all nominated posts and in all corporations, agencies, bodies, societies and committees functioning under all administrative departments of the State for their political empowerment and social development Sir. Sir, A.P. Act No. 25 envisages 50% reservations for these communities in work contracts and service contracts which are given on nomination basis so as to give an upward economic push to these sections of the society Sir. Sir, the Congress BC Declaration has promised 42% reservation for BCs Sir.

3.00 సా. **SRI PONNAM PRABHAKAR**:- Sir, I would like to make a request to the Hon'ble Member. Today, we are having discussion on certain Bills which are being passed and will be sent to the Central Government. There are other issues such as Kamareddy Declaration etc. Akbaruddin Owaisi saheb, you have also spoken about the previous issues and the issues that would come up in future. Before you entered the House, I had requested the BRS and BJP Members that we should have a unanimous voice so as to exert pressure on the Central Government. Hence, we have introduced a Bill to provide 42% reservation to the BCs to provide them seats in educational institutions and of appointments or posts in the services under the State. It would be better if you can kindly highlight this issue and confine yourselves to the issue of taking an All Party Delegation to Delhi under the leadership of the Hon'ble Chief Minister. With regard to the issues of Minorities, BCs and OBCs etc., we would earmark a special time for it and discuss on the same. This is my request.

SRI AKBAR UDDIN OWAISI:- Hon'ble Speaker, through you, I would like to inform the Hon'ble Minister that whatever he has said is very much correct. We are standing along with you on this demand. We would certainly link our voice with you and would make representation to the Central Government with even more strength. But, I am presenting all these details as a message is being tried to be given from certain sections of the people that Muslims are presently being given reservations and are also being promised the same as a result of which, rights of other BC Hindus are being deprived or their rights are being snatched. Hence, I would like to elaborate on this and say that you should not be misled by their saying that the rights of the Hindu BCs are being snatched and given to the Muslims. This is certainly not a fact. BC Hindus would be given their right while BC Muslims would also be given their right. One political party says that Muslims cannot be given reservations on the basis of religion. Sir, I would like to say that no one is demanding that Muslims may be given

reservations on the basis on religion. We are only demanding that Muslims may be given reservations only keeping in view of their social, educational and political backwardness. So, I was going into the details of this. If you do not wish, I shall not go into the details. I only wish that we should make this clear as there are certain people who are trying to divide this nation on the basis of religion Sir, who are trying to divide the people's minds, thoughts and hearts and they are trying to do politics on religion Sir. That is why I thought it is better that I just elaborate few more things so that, we can defeat those people who are trying to divide this nation on the basis of religion and creating hate, hate and hate. Today also, we have seen in the morning as to how hatred and disgust was being shown on certain names. We should think, care and consider not about the names but about the works. But, there are some people who, with the politics of names, intend to make people forget the politics of works. Hence, I was giving all the details. They were demanding to change the name 'Osmania'. Sir, today we are sitting in this House. This Assembly was also constructed by the Nizam. Similarly, we have the Nizam Sugar Factory, Sirpur Kaghaznagar, and Nizam Sagar. The survey of Nagarjunasagar was also conducted by the Nizam. When war was going on with China, the Nizam sent tonns of gold to the Central Government in lorries. Nizam was the Raj Pramukh of Andhra Pradesh. We have to defeat these people who are dividing this nation by creating hatred I would say. That is why I was going in the details Sir. Without going into the details, I will just conclude it by making it concise. I respect the Hon'ble Minister and his request. With regard to the reservations in Local Bodies, I would like to say that the Congress party is committed to raise the reservations in the Local Bodies, 42% for the BCs. 18% for SCs and 12% for S.Ts according to its SC and BC Declaration Sir, the existing Declaration for SCs and STs in the Local Bodies, I am sure that the rise in B.C. reservations to 42% in the Local Bodies may not be a big deal at all since the provisions are made in Telangana Panchayat Raj Act, 2018 for earmarking 34% of reservations for BCs in Grampanchayats, MPTC, ZPTC, Mandal Praja Parshad and Zilla Praja Parishad apart from reservations for SCs and STs. As per the GHMC Act, 1/3rd reservations are provided for BCs Sir. I welcome the decision of the Government to raise the quantum of reservations for BCs in all Local Bodies, Panchayat Raj and Urban Local Bodies to 42% since the proportion of BCs to total population has been assessed by 56.33% as per the Caste Survey. This is the only way to do justice to the BCs and empower them politically in the real sense. At the same time, while constituting the Dedicated Commission in November 2024, the Government has directed the Commission to make its recommendation by following the triple test prescribed by the Hon'ble Supreme Court of India as per the pre-requisite provision in reservations in favour of the BCs and OBCs in the Local Body elections while in Order in Vikas Kishan Rao Gavali Vs. State of Maharashtra in Writ Petition No. 980 of 2019, dated 4-3-2021 read by Mr.D.Krishna Kumar and Others. The third condition in the triple test specifies that the reservations shall not exceed aggregate of 50% of the total seats reserved in favour of SCs, STs and OBCs together. This direction to the Dedicated Commission was preposterous, self-contradictory and uncalled for the aforesaid reasons. Sir, once again I am repeating the reservations for BCs in other States. I need just little bit of time. Earlier, I had said that few people are trying to divide the people and creating hatred between two communities and doing their politics on religion by making two communities fight. That is why, I would like to present a little bit of history Sir. Out of 36 States and Union Territories in the country, as many as 29 States are currently implementing the reservations for Backward Classes and Other Backward Classes (B.C. and OBC categories). The quantum of reservations for BCs and OBCs

ranges from 2% to 50% in different States and Union Territories. Sir, Tamil Nadu tops the list by implementing 50% reservations for the BCs among 29 States and Union Territories. The next are Kerala and Sikkim with 40% reservations each for BCs and OBCs followed by Andaman Islands 38%, Puduchery 34%, Bihar 33%, Karnataka and Maharashtra 32% each, Andhra Pradesh and Telangana 29% each, Assam, Goa, Gujarat, Uttar Pradesh, Chattisgarh, Dadra and Delhi 27% each, Haryana 23%, Rajasthan 21%, Himachal Pradesh 20%, Manipur and West Bengal 17% each, Chattisgarh, Jharkhand, Maharastra, Madhya Pradesh and Uttarakhand 14% each, Punjab 12%, Odisha 11% and Tripura 2%. Seven States and Union Territories viz. Arunachal Pradesh, Jammu & Kashmir, Ladakh, Lakshadeep, Meghalaya, Mizoram and Nagaland do not provide any reservations for BCs and OBCs as there is no population of these sections there. Thus the hike in BC reservations to 42% in Telangana compares favorably with 50% in Tamil Nadu, 40% in Kerala and 38% in Andaman and Nicobar Islands. States with 50% reservations for SCs, STs and BCs together as per the current status, the reservations in different States as many as dozen States and Union Territories have already crossed 50% mark. These States include Tamil Nadu 69%, Chattisgarh 59%, Karnataka 56%, Manipur, Rajasthan and Telangana 54% each, Maharashtra 53% as well as Arunachal Pradesh, Meghalaya, Mizoram and Nagaland 80% each and Sikkim 85%. The total reservations are 100% in Union Territories of Lakshadeep. There is no *Laxman Rekha* or ceiling on reservations there Sir. So, there is no sanctity of *Laxman Rekha* drawn by the Hon'ble Supreme Court of India on the quantum of reservations at 50% bearing exceptional circumstances backed up by empirical data. Nowhere does the Constitution of India lay down that the reservations shall not exceed 50%. The Hon'ble Supreme Court of India has merely laid down the 50% cap on reservation that which cannot be construed as Law since only the Parliament has the powers to make Legislations and the Apex Court's job is only to see whether there is conformity with the Constitution. In this backdrop, I would like to point out that the ceiling placed by the Hon'ble Supreme Court lacks statutory backing and there is no provision in the Constitution of India placing a cap on the quantum of reservations for SCs, STs and OBCs.

3.10 సా. Article 15, 4 & 5, Article 16, 4 and 4(a), Article 46, 24, 243(d), 330, 332, 334 and 335 dealing with reservations of SCs, STs and OBCs and economically weaker sections, in admissions into Educational Institutions, Public Employment, Panchayat Raj, Municipalities, Lok Sabha and State Assemblies do not specify any ceiling on the quantum of reservations for these categories as well as on the total quantum per seu.

As pointed out earlier, with the hike in ST reservations to 10% in 2022, the quantum of reservations in Telangana has reached 54% including 15% of SCs and 29% for BCs. This helps the Telangana State to breach the 15% cap set by the Supreme Court for total quantum of reservations in Indira Sahani Case, November, 1992. However, Telangana is not the first State to do so but will be the last State on this course. While I also speak about the backward sections of Muslim minorities included in the overall BC list in many States, this is the answer to the people who say that the reservation is being given on the basis of religion. While the backward sections of Muslim minorities are included in the overall BC list in many States and Union Territories, they are provided with reservations in separate groups in seven States in the country viz. Telangana, Andhra Pradesh, Tamil Nadu, Kerala, Karnataka, Manipur and West Bengal.

Reservations for backward sections of Muslim community range from 3% to 12% in these seven States. Kerala has the highest quantum of 12% reservations for backward sections of Muslims. It may be pointed out that the reservations are provided for the entire Muslim community excluding the creamy layer in

Kerala and Karnataka. In the State of Karnataka, the BJP was in power. If it was religion based, then why didn't the then BJP Government take necessary steps? Sir, you know just for the sake of votes and politics, they are dividing this nation and creating this hatred by spreading all false information. It is very famous that they belong to the Whatsapp University where they spread all rumours, they spread hatred, they spread all wrong news and try to weaken this nation. Dividing the nation is weakening the nation. A person cannot love the nation and cannot be a faithful and sympathiser to the nation who is weakening the nation. These people assert love for the nation, but do the work of weakening the nation from the back side.

Sir, it may be pointed out that the reservations are provided for the entire Muslim community in Kerala and Karnataka. Reservations are based on backwardness. Biradari is provided in Tamil Nadu where most groups accounting to 95% of Muslims are covered. In Bihar, the reservations are provided in two categories, Backward Classes (BC Muslims) and Most Backward Communities (MBCs) among Muslims.

Sir, Telangana Bill is also historic. I have given all the details. In this backdrop, I welcome the historic Bill introduced by the Congress Government to raise the quantum of reservations to 42% for BCs in admissions in educational institutions and for appointments in Public Service as well as elected posts in all local bodies, both rural and urban.

However, the reservations for SCs and STs are pegged at 15% and 10% respectively in Telangana BCs, SCs, STs reservation of seats in educational institutions, appointment of posts in service under the State Bill, 2025. The overall reservations under the Bill are pegged at 67%. I request the Government to introduce Official amendments raising the reservations of SCs from 15 to 18% and STs from 10% to 12%. This will take the total quantum of reservations to 72% for BCs, SCs and STs together setting a record by any State in the country.

Telangana will surpass Tamil Nadu in the 69% quantum of reservation in the country. Sir, I may point out that the Central Government has enacted the Constitution 102 Amendment Act in August 2018 which inter alia dispensed with the States' role in identifying the backward classes for the State list and allow the President to specify the backward class for a State in consultation with the Governor of the State.

Earlier, these powers were taken away. The States' powers were taken away from the States by the Union Government. Now, these powers are being returned back to the States. However, better sense prevailed on the power that was there at the Centre. The 105th Constitutional Amendment was enacted in August 2021 restoring the powers of the State by incorporating a provision that every State or Union Territory may, by law, prepare and maintain list of Backward Classes. This is very important that every State or Union Territory may, by law, prepare and maintain for its own purposes a list of socially, educationally backward classes, entries which may be different from the Central List Sir.

Sir, during this three year period from August 2018 to August 2021, the States' power to make their own State BC List was taken away by the Central Government and the States were unable to alter the State BC List. But after the 105th Constitutional Amendment Act came into force in August 2021 the States are free to alter their State BC List or raise the quantum of reservations for BCs. Hence, there is no need to refer the Bill raising the BC reservations to the President of India through the Central Government. There is also no need to take an All Party Delegation to the Prime Minister to make a plea for enacting Central Legislation for raising the quantum of BC reservations in Telangana, the reason for which I have said before Sir. So, I urge the Government to announce the time frame for conduct of Gram Panchayat, ZPTC, MPTC, Municipal Elections in State. The term of elected bodies including GHMC and few other Municipalities and

Municipal Corporation is all over. I may recall that the then BRS Government has conducted the Gram Panchayat polling in January, 2019 soon after the Assembly Elections were held in December, 2018. The term of elected Gram Panchayats ended in January 2024. Similarly, the Government conducted the MPTC and ZPTC polls in July and August 2019 after Lok Sabha Elections which were held in 2018.

The term of elected MPTC, ZPTC, MPPs and Zilla Parishads ended in July/August, 2024. The elections were held in 124 Municipalities and 10 Municipal Corporations in January 2020. The term of elected bodies of these Municipalities and Municipal Corporations ended in 2005. I may recall that in the absence of elected local bodies, the Finance Commission Grants from the Government of India are not being disbursed as it is mandatory to have elected local bodies to avail the Central funds. The Gram Panchayats are functioning under the Special Officers since January 2024, the MPTCs and ZPTCs since July/ August 2024 and Municipalities and Municipal Corporations since January 2025. It is imperative to hold the elections to Gram Panchayats, MPTCs, ZPTCs, Municipalities and Municipal Corporations without further delay. I urge the Government to conduct these polls on a stagerred schedule first for the Gram Panchayats. I would also like to emphasize that there is no need to conduct the simultaneous elections. On a positive note, the reservations are intended to ensure the economic, educational and social advancement for these disadvantaged sections of this society i.e. SCs, STs, BCs and Minorities and even the backward sections of the upper castes. The object of reservations in the local bodies and the Legislative bodies for these sections is to ensure their political empowerment. Reservations are thus a way forward to create a sense of belongingness among these sections and encouraging them to participate in nation-building process and the progress of the country towards development. I would also like to say that everyone is seeing as to how these people who speak about the BCs, extend their support for this Bill presented by the Congress Government providing justice and empowerment to the BCs. If these people only speak and do not support the BCs openly and publicly, who have been deprived of their rights since years together, then they would expose themselves that they are not the friends of the BCs and do not wish to do justice to the BCs. But I am standing here and saying that Government in whatever way intends to seek support and co-operation from MIM for making this Bill successful, to give due right to the BCs, whether it is the Central Government, or we are required to go to Delhi taking an All Party Delegation, whatever it may be, we would extend all our support to you. However, I would certainly say that the Central Government speaks about the BCs but it has never done justice. We are now listening to the talk about Delimitation. Today South Indian States are being penalized in the name of Delimitation as we have controlled the population. Sir, I am somewhat deviating from the subject, but through you, I would like to demand the Hon'ble Chief Minister, the Leader of the House and the Congress that in addition to this Bill, we should also pass a Resolution unanimously from this House and send it to the Central Government requesting them not to do injustice to Telangana and South Indian States. Whoever supports this Resolution of ours, it would be clear that he is with Telangana and South India and the ones who will not support it, they would also be exposed. It is being spoken about Pro rata, but nothing will be gained by pro rata. They intend to decrease our 17 MPs. They want to decrease our political share. This was there at every time. They have done injustice to the BCs, they are also doing injustice to the Muslims and now they are doing injustice to the South India. All of us will become united and to remove this injustice, I extend all my support to the Government. I welcome this Bill and extend all my support for this Bill. I thank you very much for giving me this opportunity.

3.20 సా. **శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):-** థాంక్యు సార్. బి.సి బిల్లుకు సంబంధించి, బి.సి సర్వే నివేదిక ప్రవేశపెట్టినపుడు సఫిషియెంట్ డిబేట్ ఇంతకుముందు కూడా జరిగింది. ఇప్పుడు జరిగిన కొత్త మార్పు ఏంటంటే, రిజర్వేషన్ పర్సెంటేజ్ కూడా డిసైడ్ చేసి బిల్లు పెట్టారు, చాలా సంతోషం. అందరూ బీ.ఆర్.ఎస్, బీ.జె.పి., ఎం.ఐ.ఎం నాయకులు మాట్లాడింది విన్నాను. అందరూ ఏకగ్రీవంగా బిల్లుకు మేము సపోర్టు చేస్తున్నామని చెప్పారు. అది కూడా చాలా సంతోషం. ఈ బిల్లును అందరూ అంగీకరించారు కాబట్టి ఏకగ్రీవంగా ఆమోదించబడినట్లుగా ఈ సభ ద్వారా మనం ఒక తీర్మానం చేసి ఢిల్లీకి పంపించవలసిన అవసరముందని మీద్వారా తెలియజేస్తున్నాను. అందరూ కూడా అప్పుడే చెప్పారు. నేను కూడా ఏకీభవిస్తున్నాను.

అలాగే కేంద్రం నుంచి అనుమతి వచ్చే వరకు ఎక్కడెక్కడ ఏఏ డిపార్టుమెంట్స్‌లో 42 శాతం రిజర్వేషన్‌ని అమలు చేయడానికి అవకాశం ఉంటుందో.. అంటే సుప్రీంకోర్టు వర్డిక్ట్ ఉంది, కొంత సీలింగ్స్ ఉన్నాయి, వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని, ఇప్పుడు ప్రస్తుతానికి ఇమీడియెట్‌గా కేంద్రంతో నిమిత్తం లేకుండా ఎక్కడెక్కడ ఈ 42 శాతం రిజర్వేషన్‌ని అమలుచేయడానికి అవకాశం ఉంటుందో ఆయా డిపార్టుమెంట్స్ అన్నిటిలో కూడా తక్షణం అమలుచేస్తే బాగుంటుందనేది నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అలాగే మనందరికీ తెలుసు, ఈ క్యాస్ట్‌కు సంబంధించినటువంటి సెన్సెస్ దాదాపు 1931వ సంవత్సరంలో ఒక పర్యాయం, తర్వాత 1953వ సంవత్సరంలో ఒక పర్యాయం, 1979వ సంవత్సరంలో మండల్ కమిషన్ ద్వారా జరిగింది. అదంతా కూడా రాష్ట్రంలో జరగలేదు అధ్యక్షా. దేశ వ్యాప్తంగా జరిగింది. ఒక్క మండల్ కమిషన్ సర్వే తర్వాత మాత్రమే కేంద్రానికి సంబంధించినటువంటి ఉద్యోగాలు, కేంద్రానికి సంబంధించినటువంటి అంశాలలో మాత్రం 27 శాతం రిజర్వేషన్లు అమలు జరిగాయి. కానీ రాష్ట్రానికి సంబంధించి మొదటిసారిగా మరి మిగిలిన రాష్ట్రాలలో ఎక్కడ జరిగాయో నాకు తెలియలేదు, తమిళనాడు లాంటి రాష్ట్రాలలో జరిగుండవచ్చు.. మొదటిసారిగా పూర్తి స్థాయిలో సర్వే జరగడం, ఆ సర్వే ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్‌ని ఇందులో పొందుపరుస్తూ సభలో పెట్టడం చాలా సంతోషంగా ఉంది.

నిన్న జరిగిన చర్చలో మేమందరం కూడా సలహా ఇచ్చాము. అపుడు కొద్దిగా అనుమానాలు., బి.సి పర్సెంటేజ్ ఎంతుంది? కరెక్టుగా వచ్చిందా, రాలేదా అని. దానికి వారు అవకాశం కూడా ఇచ్చారు సర్వేలో ఎవరివైనా పేర్లు నమోదు కాకుండా ఉంటే మళ్ళీ వాళ్లకి ఇంకొక అవకాశం ఇచ్చారు. ఆ సమస్య కూడా తీరిపోయింది. అధ్యక్షా, ఈ సందర్భంగా ఎన్.టి. రామారావుగారిని కూడా గుర్తు చేసుకోవాలి. ఇవన్నీ లేని రోజుల్లోనే, ఈ రభస, ఈ హైరానా లేని రోజుల్లోనే స్థానిక సంస్థలలో ముఖ్యంగా మహిళలకు రిజర్వేషన్లో కేటాయింపులు ఇచ్చి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒక ఆదర్శమైనటువంటి రాష్ట్రంగా ఆరోజుల్లోనే ఆయన చేయడం జరిగింది. ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు మన రేవంత్ రెడ్డి గారికి అవకాశం వచ్చింది. అందరి ఏకాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఆనాడు ఎన్.టి.రామారావుగారు చేసినట్లుగా.. కేంద్రం దగ్గరకు వెళ్ళడం, వాళ్లతో పంచాయితీలు. లేకపోతే కోర్టు ఇవన్నీ చాలా సమయం పడుతుంది. ఈలోపు ఎంతమేరకు చేయ్యడానికి అవకాశం ఉందో అంతమేరకు చేసి, తద్వారా రామారావుగారి తర్వాత ఒకమేలైన మంచి విధానాన్ని అమలుచేసినట్లుగా చేయాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొన్న జరిగిన ఎం.ఎల్.సి ఎన్నికలకు సంబంధించి 42 శాతం కానీ, 69 శాతం కానీ ఎం.ఎల్.సిలకు సంబంధించి 100 శాతం రిజర్వేషన్‌ని అమలుచేశారు. మీకు అభినందనలు. మాకొక అవకాశం ఇచ్చారు, మేము కూడా మీదారిలో నడిచాము. బీ.ఆర్.ఎస్ మిత్రులు కూడా.. ఎస్.సి వర్గీకరణను వాళ్ళు కూడా 100 శాతం అమలుచేశారు. అంటే అవకాశం

వచ్చినపుడు ఈరోజు మనం ఆపినా కూడా ఇంక ఆగదు. అటువంటి పరిస్థితులు వచ్చేసినాయి. కాబట్టి ఇందాక మన మిత్రులు చాలా మంది చెప్పారు. మన సమాజ మనుగడ మొత్తం ఎవరిమీద ఆధారపడి ఉందంటే, అది వెన్నెముకలాంటి శ్రమ జీవుల మీద. ఆ శ్రమ జీవులు బి.సిలు, ఎస్.సిలు, ఎస్.టిల వర్గాలలో ఎక్కువగా ఉంటారు. వారికి సమన్యాయం కాదు, వారికి తరతరాలుగా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతూ మరింత న్యాయం చేయవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.

ఈ క్రమంలోనే మనందరికీ తెలుసు. ప్రభుత్వ ఉద్యోగాలు రాను రానూ తగ్గిపోతూ వున్నాయి. ప్రభుత్వ సర్వీసుల్లో కానీ, పబ్లిక్ సెక్టార్స్‌లో కానీ రాను రానూ పర్సెంటేజ్ తగ్గిపోతావుంది. అందువల్ల అంతా అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు తొమ్మిది వేల రూపాయలు, లేదా పదివేలు జీత భత్యాలతో ఉండే పరిస్థితి వస్తావుంది. దీనికి సంబంధించి ఈ మధ్యనే నేను సీతక్క గారి దృష్టిలో ఒక విషయం పెట్టాను. కొన్ని గ్రామ పంచాయితీలలో మీరు ఇచ్చేటువంటి జీతాలు తొమ్మిదివేలో, పదివేలో పెట్టారు. కొన్ని వయబులిటీ ఉన్నటువంటి పంచాయితీలు కొంచెం అదనంగా ఇస్తున్నాయి. మా పంచాయితీలో మేము 13 వేల రూపాయలు ఇస్తాము. అట్లా కొన్ని ఉన్నాయి. ఈ జి.ఓ ఎలా చేశారో నాకు తెలవదు. అందరితోపాటూ ఎక్కువగా ఇవ్వాలని కాదు. అందరికీ ఎంత తక్కువ ఇస్తే మీరు కూడా అంతే తక్కువ ఇవ్వండి. మేము ఇవ్వగలుగుతామని మేము చెప్పినా కుదరదు. మా దగ్గర వాళ్లందరూ రోడ్లమీదకు వస్తే నచ్చజెప్పాను. ఎక్కడో పొరపాటు జరిగి ఉంటదని వాళ్లకి చెప్పాను. మీకు కూడా ఈ విషయం చెప్పాను సీతక్కగారు. వీళ్ళంతా కూడా బి.సిలు, ఎస్.సిలే. మనం చేయలేనిది ఇంకెవరన్నా చేస్తున్నా కూడా ఆపడం అనేది న్యాయం కాదు. అదేవిధంగా ప్రైవేటు రంగంలో కూడా అంతా చర్చించి, కొంత రిజర్వేషన్ పర్సెంటేజ్ ప్రైవేటు రంగంలో కూడా తీసుకురాకపోతే .. మన గవర్నమెంటు లెక్కలు తీస్తే., మొత్తం ఉద్యోగాల పర్సెంటేజ్ ఎంత ఉంటుందో అని లెక్కలు తీస్తే రోజు రోజుకీ తగ్గిపోతున్నాయి. మొత్తం 10 –15 శాతం కూడా ఉండరు అధ్యక్షా. ఈ 10–15 శాతంలోనే మళ్ళీ మనం కొట్లాడుకోవాలి. ఎస్.సిలకు ఎంత? ఎస్.సి వర్గీకరణకు ఎంత? బి.సిలు ఎంత? బి.సి వర్గీకరణకు కూడా అడుగుతున్నారు. బి.సిలను కూడా వర్గీకరణ చేయాలి, నాలుగు భాగాలు చేయాలని చెప్పడం జరిగింది.

3.30 సా. అధ్యక్షా, అదే విధంగా మొత్తం దాదాపు 2,400 కులాలు దేశవ్యాప్తంగా ఉంటే, 1600 కులాలు ఆ రిజర్వేషన్‌లో పొందుపరచబడలేదు. అవి తప్పిపోయాయి. అంటే చిన్నచిన్న కులాలని పట్టించుకోలేదు. ఇటువంటివన్ని కూడా ఉన్నాయి. అలాగే ముస్లిం కమ్యూనిటీకి సంబంధించి, అప్పట్లో రాజశేఖరరెడ్డిగారు ఒక మంచి పని చేశారు. ముస్లింలలో వెనుకబడిన కులాలు చాలా ఉన్నాయి. అదే పద్ధతిలో ఇంకా ఎంతమంది ఉన్నారో కూడా చూడవలసిన అవసరం ఉంది. వర్గీకరణలో బీసీ బిల్లుకి సంబంధించి ఇప్పటికిప్పుడు వెంటనే చేయకపోయినా, దాని పైన కూడా ఒక చర్చ జరిపి, వర్గీకరణ కూడా చేస్తే బాగుంటుంది. ప్రైవేట్ సెక్టార్‌లో కూడా రిజర్వేషన్లు ఉంటే బాగుంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మహిళలకు చట్టసభల్లో తగిన వాటా కావాలని అడుగుతున్నారు. ఈ చట్టం ద్వారా వారికి రిజర్వేషన్లు వస్తాయి, మనం అనుకున్నట్లుగా, అందరూ అంగీకరిస్తే. ఎస్సీలకు కూడా ఆటోమేటిగ్గా దాని ప్రకారం వస్తాయి. మరి దీనిలో మహిళలకు ఉన్నాయా, లేదా? భారతదేశ జనాభాలో మగవాళ్లకంటే ఒక పర్సెంట్ వాళ్లే ఎక్కువ ఉన్నారు. అక్కడ కూడా ఒక సమస్య ఉంది. ఆ నాడు దేవగౌడగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మా ఇంద్రజిత్ గుప్తాగారు కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఒక కమిటీ వేశారు మహిళలకు కూడా 34 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో కావాలని చెప్పి. ఆ విషయం గురించి కూడా ఒక మంచి ఆలోచన చేయమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మన తెలంగాణ రాష్ట్రం నుండే ఒక ప్రతిపాదనలాగా పోతే సంతోషంగా ఉంటుందని నేను తెలియజేస్తున్నాను.

అలాగే బీసీల గురించి ఏఏ చట్టాలు వచ్చాయి అనే అంశాల గురించి ఇంతకుముందు చాలామంది చెప్పారు.

అల్టిమేట్‌గా further discussion అవసరం లేకుండానే ఒక తీర్మానం, ఈ సభలో, 42 పర్సెంట్ గురించి, ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నట్లుగా ఒక తీర్మానం చేసి, అవసరమనుకుంటే ప్రధానమంత్రిగారి దగ్గరకు మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో అందరినీ తీసుకువెళ్లి, ఆ విధంగా చొరవ చేయవలసిన అవసరం ఉంది. న్యాయపరమైన చిక్కులేవైనా ఉంటే దానిని తొలగించడానికి ప్రయత్నం చేయాలి. ఇంతకుముందు చాలామంది మన వాళ్లు మాట్లాడారు. అటువంటి అడ్డంకులు లేకుండా, చాలా రాష్ట్రాల్లో అమలుచేస్తున్నారు. వాటన్నిటిని అధ్యయనం చేయాలి. మన తెలంగాణ రాష్ట్రచరిత్రలో ఇదొక ఉత్తమ అధ్యాయంగా మిగిలే విధంగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ, నా సంపూర్ణ మద్ధతు, మా పార్టీ తరపున ప్రకటిస్తూ, మీ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నా అధ్యక్షా.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- గౌరవ ముఖ్యమంత్రి గారూ...

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- స్పీకర్ సార్, ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేపట్టి, తెలంగాణ ప్రజలకు ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన హామీని ఇవ్వడం జరిగింది. విద్యా, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల సర్వే చేపట్టడమే కాకుండా, 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని, పెంచుతామని చెప్పడం జరిగింది. ఆ తరువాత రాహుల్ గాంధీగారు భారత్ జోడో యాత్ర సందర్భంగా కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు 4 వేల కిలోమీటర్లు150 రోజులు మండుటెండల్లో, మంచుకొండల్లో పాదయాత్ర చేస్తూ, ఈ దేశ ప్రజలకు ఒక స్పష్టమైన హామీని ఇచ్చారు. ఎక్కడెక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందో అక్కడక్కడ బీసీ కుల గణన సర్వే చేపట్టి, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి ఏదైతే ఉన్నదో ఆ పరిమితిని మినహాయించి, బలహీన వర్గాలకు సముచితమైన రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని చెప్పడం జరిగింది. దాంట్లో భాగంగానే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో ఏర్పాటుచేయడం జరిగింది. డిసెంబర్ 7,2023 నాడు మేము బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ శాసనసభ సమావేశాల్లో, అదే విధంగా Cabinet Resolution ఫిబ్రవరి 4,2024 నాడు చేపట్టడం జరిగింది అధ్యక్షా. ఆ తరువాత ఇదే శాసన సభలో తీర్మానం, మిత్రులు పొన్నం ప్రభాకర్‌గారు ప్రవేశపెట్టి, 16.2.2024 నాడు ఈ సభలో మనం తీర్మానాన్ని చేపట్టడం జరిగింది. అదే విధంగా ఈ సర్వేను ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా మనం నిర్వహించాలి అని, 16.2.2024 నాడు ప్రభుత్వం ప్రతిపాదన చేసి, వాళ్లకి అధికారాలు కల్పించి, బాధ్యత ఇవ్వడం జరిగింది. 19.10.2024 నాడు కేబినెట్ సబ్‌కమిటీని కూడా ఏర్పాటుచేసి, ఈ ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా, పకడ్బందీగా నిర్వహించాలన్న ప్రతిపాదన ప్రభుత్వం ముందుకు వచ్చింది. అదే విధంగా కేబినెట్ సబ్ కమిటీ కావచ్చు, బీసీలకు సంబంధించి వన్ మ్యాన్ కమిషన్ కావచ్చు, ప్లానింగ్ డిపార్టుమెంట్ కావచ్చు, ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేసి, రిపోర్ట్‌ని 4.2.2025 నాడు మనం కేబినెట్‌లో అప్రూవల్ చేసుకోవడం జరిగింది. ఫిబ్రవరి 2,2025 నాడు రిపోర్ట్ సబ్మిట్ చేస్తే, 4.2.2025 నాడు కేబినెట్ అప్రూవ్ చేయడమే కాకుండా, same day 4.2.2025 నాడు ఇదే సభలో మనం స్టేట్‌మెంట్ రికార్డ్ చేసి, రిజల్యూషన్ పాస్‌చేసుకున్నాం అధ్యక్షా.

ఆ రోజు జరిగిన చర్చల సందర్భంగా కొంత ఈ సర్వేలు, సర్వేలకు సంబంధించిన అంశాల మీద కూడా కొంత చర్చ జరిగింది. ఆ చర్చకి సంబంధించి రకరకాల అనుమానాలు వాళ్లు లేవనెత్తితే ఫేజ్-1లో మనం చేపట్టిన 1 కోటి, 12 లక్షల,88 వేల 134 కుటుంబాలు పాల్గొనడం జరిగింది. అందులో 3 కోట్ల, 54 లక్షల, 77 వేల 552 మంది వ్యక్తులు వారి వారి వివరాలను అందించడం జరిగింది. అప్పటికీ ఇంకా కొంతమందికి అవకాశాలు రాలేదు. కొంతమంది సర్వే సిబ్బంది మా ఇళ్లకు రాలేదని రకరకాల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే, మరల రెండవ విడత ద్వారా అందరికీ అవకాశం ఇవ్వాలి, ఇందులో పాల్గొనే విధంగా అందరినీ మోటివేట్ చేయాలనే ఉద్దేశంతో రెండవ ఫేజ్‌ను కూడా మనం తీసుకోవడం జరిగింది. ఈ సెకండ్ ఫేజ్‌లో మనం అవకాశం ఇస్తే 21,715 కుటుంబాలు, 73,205 మంది వ్యక్తులు వాళ్ల వివరాలను అందించారు. మొత్తంగా 3 కోట్ల, 55 లక్షల,

50 వేల, 759 మంది తమ సంపూర్ణమైన వివరాలను అందించడం ద్వారా ఈ బీసీ కుల గణనకి సంబంధించి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ మరియు కుల సర్వేలో పాల్గొని ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి అండగా నిలబడినందుకు, ఈ సర్వేలో పాల్గొన్న అందరికీ కూడా నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అధ్యక్షా. అదే విధంగా ఈ సర్వేలో దాదాపుగా ప్రభుత్వ అధికారులు, ఫేజ్–1, ఫేజ్–2లో 1,03,889 మంది పాల్గొన్నారు. మొదటి విడత సర్వే 50 రోజులు చేశారు, రెండవ విడత దాదాపుగా 14, 15 రోజులు చేశారు. అదే విధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు కూడా 75,604 మంది ఈ సర్వేలో పాల్గొని, వివరాలన్నిటినీ కంప్యూటరైజ్ చేశారు. చీఫ్ సెక్రటరీ నుండి బ్లాక్ ఎన్‌రోల్‌మెంట్ సిబ్బంది వరకు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సిబ్బంది అందరికీ కూడా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. వాళ్ల శ్రమని ఈ రాష్ట్రప్రభుత్వం గుర్తిస్తుంది.

ఈ నేపథ్యంలో మా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గారు ఈ సభలో రెండు బిల్లులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రెండు బిల్లులకు సంబంధించి, మొదటి బిల్లు విద్యా సంస్థలలో సీట్లు, మరియు రాష్ట్ర సర్వీసులలో నియామకాలు లేదా పదవుల రిజర్వేషన్ బిల్లు. అదే విధంగా రెండవ బిల్లు-గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలలో సీట్ల రిజర్వేషన్లు బిల్లు. ఈ రెండింటిలో 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలి అని చెప్పి, రాష్ట్రప్రభుత్వం మంత్రివర్గ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులను ఉద్దేశించి, సభలో శాసనసభ్యులు, విప్ ఆది శ్రీనివాస్‌గారు, శాసన సభ్యులు గంగుల కమలాకర్‌గారు, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిగారు, బీఆర్ఎస్ శాసన సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారు, బీజేపి శాసన సభ్యులు శ్రీ పాయల్ శంకర్‌గారు, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీగారు, అదే విధంగా సిపిఐ శాసన సభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారు వీళ్లందరూ కూడా ఈ చర్చలో పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు ప్రత్యేకమైన బిల్లులు.. ఒకటి విద్యా, ఉద్యోగాల కోసం 42 శాతం రిజర్వేషన్లు పెంచాలనే బిల్లును, అదే విధంగా రాజకీయంగా కూడా వారి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి .. ఈ రెండు ప్రత్యేకమైన బిల్లులకు సంపూర్ణంగా మద్దతు పలికినందుకు, చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్, బీజేపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు, ఆ పార్టీ నాయకులకు అందరికీ కూడా ప్రభుత్వం తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

3.40 సా. ఎందుకంటే ఈ సభ మొత్తం మరియు తెలంగాణ నాలుగు కోట్ల సమాజం బలహీన వర్గాల రిజర్వేషన్లకు సంబంధించిన విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా, సిద్ధాంతాలకు అతీతంగా, జెండాలకు, ఎజెండాలకు అతీతంగా, ఈరోజు బలహీన వర్గాలకు అండగా నిలబడ్డామని సభ ద్వారా ఒక సందేశాన్ని పంపించదలుచుకున్నాము. దానికి సంపూర్ణంగా సహకరించినందుకు సభ్యులందరికీ కూడా మనస్ఫూర్తిగా సభా నాయకుడిగా నేను అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఈ చర్చ, ఈ కార్యక్రమం మనందరం కలిసి కట్టుగా ఉన్నామనే ఒక సందేశాన్ని సమాజానికి ఇచ్చాము. అదే సందర్భంలో గత ప్రభుత్వం 2017లో ఈ సభలో బిల్లు నెంబర్-6 ద్వారా ఈ బీసీల రిజర్వేషన్లను 37 శాతానికి సంబంధించి ప్రతిపాదనలు చేశారు. దానిని గవర్నర్ గారు ప్రెసిడెంట్‌గారి అసెంట్ కోసం పంపించారు. ఆరోజు ప్రతిపాదించిన దానిలో బీసీ గ్రూప్ – A కు7 శాతం, గ్రూప్ – B కు 10 శాతం, గ్రూప్ – C కు 1 శాతం, గ్రూప్ – D కు 7 శాతం, గ్రూప్ – E 12 శాతం Total గా 37 శాతం రిజర్వేషన్లను పెంచాలని గత ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ గారికి పంపించారు కాబట్టి, ఇది అక్కడ పెండింగ్‌లో ఉన్నప్పుడు కొత్త రిజర్వేషన్లకు సంబంధించి ఏ ప్రతిపాదన చేసినా కూడా అది సాంకేతికపరంగా, న్యాయపరంగా చిక్కులను సృష్టించే అవకాశం ఉంది కాబట్టి, ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంటూ, నూతనంగా బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలనే ప్రతిపాదన చేయడం జరిగిందో, ఇవన్నీ కూడా ఈ సభ ఆమోదం పొందినందుకు నేను మనస్ఫూర్తిగా సభ్యులందరినీ అభినందిస్తున్నాను.

అధ్యక్షా, బలహీన వర్గాలకు సంబంధించిన కులగణనకు సంబంధించి చాలా సంవత్సరాల నుండి చర్చ జరుగుతోంది. మొట్టమొదట స్వాతంత్ర్యం రాకముందు 1931లో బ్రిటీష్ కాలంలో కులగణన సర్వేను దేశవ్యాప్తంగా చేయడం జరిగింది. నాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు మండల కమిషన్‌ను నియమించి.., మొట్టమొదట 1979లో ఈ మండల కమిషన్‌ను నియమిస్తే ఆ మండల్ కమిషన్ రికమండేషన్స్‌ను ఇచ్చింది. ఆ రికమండేషన్స్‌ను వి.పి. సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అమలు చేయడానికి తీసుకొని వచ్చారు. ఆనాడు మండల కమిషన్ 52 శాతం బీసీలు ఉన్నట్లుగా గుర్తించి 27శాతం రిజర్వేషన్లు ఇవ్వమని రికమండ్ చేయగా సుప్రీంకోర్టు దానిని అప్‌హోల్డ్ చేయడం జరిగింది. ఆ విధంగా మొట్ట మొదట బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ప్రారంభమైనది. ఆ తరువాత వివిధ రాష్ట్రాలలో, వివిధ సందర్భాలలో రిజర్వేషన్లు ఇవ్వడం తెలంగాణ రాష్ట్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 29 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. 15 శాతం ఎస్సీలకు, 6 శాతం ఎస్టీలకు, మొత్తం 50 శాతం రిజర్వేషన్లు ఆ రోజు అమలు చేసారు. కాబట్టి, ఈరోజు ఈ రిజర్వేషను పెంచాలని, బలహీన వర్గాలకు అండగా నిలబడాలనే ఆలోచన కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆనాడు చేసింది. ఆ తరువాత ప్రభుత్వపరంగా మేము చేపట్టిన చర్యలను వివిధ సందర్భాలలో తీసుకున్న నిర్ణయాలను కూడా ఈ సభలో చర్చ పెట్టడం జరిగింది. అందుకే ఫిబ్రవరి 4వతేదీని సోషల్ జస్టిస్ డే గా రాష్ట్రప్రభుత్వం ఈ సభ ఆమోదం ద్వారా నిర్ణయం తీసుకుంది. 2024లో సోషల్ జస్టిస్ డే గా ఫిబ్రవరి 4వతేదీన ప్రారంభించి ఫిబ్రవరి 4,2025 సంవత్సరం తిరిగే లోపల ఈ ప్రక్రియను పూర్తిగా ప్రాసెస్ చేసి సభ ద్వారా తీర్మానాలను ప్రవేశపెట్టడం ద్వారా మనం ఈ ప్రక్రియను పూర్తి చేసుకున్నాము. దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఈ బిల్లును తీసుకొచ్చాము. బిల్లులను సభలో ప్రవేశపెట్టాము. కాబట్టి, దీని వెనకాల ప్రభుత్వం అన్ని రకాల కోణాలను, అందరు స్టేక్‌హోల్డర్స్‌ను రాజకీయ పార్టీలను, కుల సంఘాలను లేదా సమాజంలో ఉన్న మేధావులను ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించి ఈరోజు 42 శాతం రిజర్వేషన్లు తీసుకురావాలని మనం ముందుకు వచ్చాము.

ఈరోజు నా విజ్ఞప్తి ఏమిటంటే, చాలా మంది సభ్యులు బడ్జెట్ గురించి, ఇతర రిజర్వేషన్ల గురించి, ఇతర నిధుల గురించి మరియు ఇతర అంశాల గురించి మాట్లాడారు. నేను రాజకీయ అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదు. ఎందుకంటే ఈ సందర్భంగా సభా నాయకుడిగా రాజకీయ అంశాలను ప్రస్తావిస్తే ఇది వివాదానికి దారి తీస్తుందన్న ఉద్దేశంతో, ఈరోజు ఏ వివాదాలకు తావులేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే మా విధానమని దీనికి అండగా నిలబడిన వారందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అదే సందర్భంలో శషభిషలు అక్కర్లేదు. సభా నాయకుడిగా 42 శాతం విద్యా, ఉద్యోగాలలో రాజకీయపరమైన విషయాలలో రిజర్వేషన్లు సాధించడానికి నేను నాయకత్వం వహిస్తానని, బలహీన వర్గాలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వారికి ఈ రిజర్వేషన్లు సాధించడానికి నేను నాయకత్వం వహిస్తానని ఈ సభా నాయకుడిగా మాట ఇస్తున్నాను.

అన్ని పార్టీలను కలుపుకొని, ప్రధాన ప్రతిపక్షనాయకుడైన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి కూడా నేను చేసే విజ్ఞప్తి ఏమటంటే, మనందరం కలిసికట్టుగా భారతీయ జనతా పార్టీ సభా నాయకుడిగా ఉన్న మహేశ్వర్ రెడ్డిగారిని, ఎంఐఎం పార్టీ నాయకులు అక్బరుద్దీన్ గారిని, మిత్రుడు సాంబశివరావుగారిని, సిపిఐ నాయకులను వీరినే కాకుండా రాజకీయ పార్టీలను కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనందరం కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి దగ్గరికి వెళ్లి చట్టాన్ని సవరించుకుందాము. చట్టాలన్ని కూడా పరిపాలనా సౌలభ్యం కోసం మనం చేసుకున్న చట్టాలే. ప్రజలకు మేలు చేయడం కోసం నూరు పైగా మనం రాజ్యాంగ సవరణలు చేసుకున్నాము. కాబట్టి అవసరమైతే రాజ్యాంగ సవరణ అయినా చేపట్టడం ద్వారా బలహీన వర్గాలకు విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలలో రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి అవసరమైన చట్టపరమైన చర్యలన్నింటిని మనం తీసుకోవాలి. దీనికి సంబంధించి ఒకరికొకరు విభేదించుకోవలసిన అవసరం లేదు, విమర్శించుకోవలసిన అవసరం లేదు. మనందరి అభిప్రాయం ఒకటే అయినప్పుడు, మనందరం అనుకూలంగా ఉన్నప్పుడు

ఈరోజు ఇది సాధించుకోక ఎందుకు ఆగుతుంది? మనందరం కలిసికట్టుగా ప్రధానమంత్రిగారి దగ్గరికి వెళ్లదాము. ఇప్పుడు పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. మనం వీలైనంత తొందరగా మిత్రులు పాయల్ శంకర్ గారిని, మహేశ్వర్ రెడ్డిగారిని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిగారిని, బండి సంజయ్ గారు నరేంద్రమోడీగారి అపాయింట్‌మెంట్‌ను ఇప్పించమని వారిని విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే నేను చీఫ్ సెక్రటరీ మరియు ఇతర అధికారులకు ప్రధాన మంత్రిగారికి లేఖ పెట్టాలని ఆదేశాలు ఇస్తున్నాను. ఆ కాపీని ఈ రాష్ట్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులకు కూడా మార్క్ చెయ్యాలని, తక్షణమే మనం ప్రధానమంత్రి గారిని కలిసి చట్ట సభల్లో బలహీన వర్గాల రిజర్వేషన్లను మార్కులు చెయ్యడానికి, పెంచడానికి, అవసరమైన సవరణలు చేయడానికి వారిని నాయకత్వం వహించాలని, మోడీ దగ్గరికి తీసుకువెళ్ళాలిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన శ్రీ రాహుల్ గాంధీగారి దగ్గర నేను సమయం తీసుకొనే బాధ్యతను తీసుకుంటాను. మా పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారిని శాసన మండలి సభ్యులను కూడా నేను విజ్ఞప్తి చేస్తాను. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని కలిసి పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించడం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఇందుకు సహకరించే విధంగా వారిని కూడా విజ్ఞప్తి చేసినట్లు రాహుల్ గాంధీగారిని కూడా కలుద్దాము. రాహుల్ గాంధీగారిని కలిపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ గారికి వారు సమయం తీసుకోవలసిందిగా నేను సూచన చేస్తున్నాను. ఈ అంశాన్ని ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే దీనిని ఆమోదించే విధంగా మనందరం కూడా ముందుకు వెళదాము.

100 సంవత్సరాల నుండి వాయిదా పడుతున్న విషయం, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బలహీన వర్గాలు ఈరోజు మా లెక్క ఎంతో చెప్పమని అడుగుతున్నారు. సుప్రీంకోర్టు ఎప్పుడు కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని ఎందుకన్నదంటే మీ జనాభా ఎంత ఉన్నదో అనే లెక్క తెలియకుండా మీ రిజర్వేషన్లు ఇవ్వడానికి వీల్లేదని అన్నది. ఈరోజు భారతదేశంలోనే మొట్టమొదటిసారి స్పష్టంగా, పారదర్శకంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మొదటి రాష్ట్రంగా కులగణన, సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ కుల సర్వేను పారదర్శకంగా ప్రజలందరినీ భాగస్వాములను చేసి ప్రభుత్వం ఒక పకడ్బందీ సర్వేను చేసి లెక్కలను తేల్చింది కాబట్టి, సభా నాయకుడిగా ఈ లెక్కలు నూటికి నూరు శాతం కరెక్ట్ అని నేను మాట ఇస్తున్నాను. ఈరోజు ఈ లెక్కల ప్రకారం 56.36 శాతం బలహీన వర్గాల లెక్క తేలింది. 56.36 శాతం ఉన్న బలహీన వర్గాలకు 42 శాతం విద్యా, ఉద్యోగాలలో, రాజకీయాలలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఈరోజు బిల్లు చేస్తున్నాము. ఈరోజు ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టాము. ఇది తీర్మానం కాదు, ఇది బిల్లు. దీనికి చట్టబద్ధత కల్పిస్తున్నాము. గతంలోనే తీర్మానం చేసుకొని రిజల్యూషన్ పాస్ చేసి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు, పార్లమెంటుకు పంపించి ఇప్పుడు చట్టం చేశాము. గతంలో 2017లో 37 శాతం బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచమని చట్టం చేశారు. ఆ చట్టం గవర్నర్ గారు ప్రెసిడెంట్ అసెంట్ కోసం పంపించగా అక్కడ పెండింగ్ ఉన్నప్పుడు ఇంకొక చట్టాన్ని మనం చేసినప్పుడు కొంత న్యాయపరమైన చిక్కులు ఉంటాయి కాబట్టి, వాటిని ఉపసంహరించుకొని కొత్త ప్రతిపాదనను మనం తీసుకొచ్చాము. ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవాలి. ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున పార్లమెంటులో దీనిని ఆమోదింప చేసుకోవాల్సిన బాధ్యత సభలో ఉన్న సభ్యులందరికీ, ఈ రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలకు ఉన్నది. తప్పకుండా దీనిని సాధించుకుందాము. సాధించుకునేవరకు విశ్రమించేది లేదు. సాధించడానికి అవసరమైన నాయకత్వాన్ని వహించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. కామారెడ్డి తీర్మానానికి మేము కట్టుబడి ఉన్నాము.

ఇతర విషయాల గురించి చాలా మంది మిత్రులు లేవనెత్తారు. ముఖ్యంగా పాయల్ శంకర్ గారు చాలా విషయాల్లో వారి ఆలోచన, ఆవేదనలను, అదే విధంగా హరీష్ రావుగారు, గంగుల కమలాకర్ గారు, అక్బరుద్దీన్ గారు బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి, వీళ్లు పాలితులు కాదు పాలకులుగా వీళ్లని ఎట్లా మార్చాలనే విషయాలలో చాలా సూచనలు చేశారు. తప్పకుండా ఆ కార్యాచరణను ముందుకు తీసుకువెళదావము. ఇంతకు ముందు కూనంనేని

సాంబశివరావుగారు చెప్పినట్లు ఈసారి వచ్చిన నాలుగు శాసన మండలి సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకే ఇవ్వడం జరిగింది.

3.50 సా. ఎక్కడో ఒక దగ్గర మొదలవ్వాలి. దానిని ముందుకు తీసుకెళ్తాం. ముందుకు తీసుకెళ్ళే క్రమంలో ఈ సభంతా అండగా నిలబడినందుకు, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఈ సారి రూ.50 లక్షల 65 వేల కోట్ల బడ్జెటును ప్రవేశపెట్టింది. ఇందులో మా పాయల్ శంకర్ గారికి మోదీ గారి దగ్గర మంచి influence ఉంది. ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన రూ.50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్‌లో 56 శాతం బలహీన వర్గాలకు కేటాయించే విధంగా పాయల్ శంకర్ గారు ప్రయత్నం చేయాలి. లెక్క ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఎంత వస్తుందో, వాటిని కూడా ఇప్పించవలసిందిగా కోరుకుటున్నాను. ఈ చర్చలో పాల్గొని, ప్రభుత్వానికి అండగా నిలబడిన వారందరికీ మరొక్కసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇది కీలకమైన అంశం. తమరు అనుమతిస్తే ఇంకా బలహీన వర్గాల శాసన సభ్యులెవరైనా, ఈ చర్చలో పాల్గొంటామని అంటే, తమరు అవకాశం ఇవ్వవచ్చు. ముఖ్యమంత్రి గారు మాట్లాడారు కాబట్టి, మిగతా వారికి అవకాశం ఇవ్వకూడదనే ఆలోచన మాకు ఏమీ లేదు. నేను కూడా ఒక సభ్యుడిగా నా అభిప్రాయాన్ని సభలో ముందుంచాను. మిగతా సభ్యులకు ఎవరికైనా చర్చలో పాల్గొనాలని ఉంటే, వారికి అవకాశం ఇవ్వండి. మా మంత్రి గారు ఇక్కడే ఉన్నారు. వారు వాటికి తప్పకుండా సమాధానాలిస్తారు. ఏది ఏమైనా ఈ సభలో మంచి సాంప్రదాయానికి ఈ రోజు మనందరం నాంది పలికాము. సాంప్రదాయ ప్రకారం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు రావాలని ప్రగాఢంగా మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కె. శంకరయ్య (షాద్‌నగర్) :- ఈ రోజు చాలా సంతోషంగా ఉంది అధ్యక్షా. ఒక బిల్లు ద్వారా బీసీ రిజర్వేషన్స్‌కి చట్ట బద్ధత కల్పిస్తున్న సందర్భంగా నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. నిజంగా ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఎన్నో మార్పులు వచ్చాయి. కానీ, ఈ యొక్క బీసీ కులాలకు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే సంకల్పంతో, ఒక మంచి శిలాశాసనంగా ఈ చట్టం తేబోతున్నందుకు, అలాగే గౌరవమంత్రి ప్రభాకర్ అన్న గారికి ధన్యవాదాలు. చాలా సంతోషం. ఇవాళ ఎన్నో ఏండ్ల నుండి బీసీ వర్గాలు ఎన్నో పోరాటాలు చేస్తున్నారు. ప్రజాసంఘాలు కూడా పోరాటాలు చేస్తున్నప్పటికీ, కార్య రూపం దాల్చలేదు. మా దేశాధినేత రాహుల్ గాంధీ గారి యొక్క నిర్ణయం మేరకు ఈ దేశంలో జరుగుతున్న అసమానతలను తొలగించాలి, ఒక ప్రజాస్వామ్య బద్ధంగా వారికి చట్టభద్రత తేవాలనే ఆలోచనతో చట్టం తెస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇవాళ అన్ని పార్టీలు కూడా వారి వారి స్వార్థాలకు ఇప్పటి వరకు చిన్న చిన్న సంక్షేమ పథకాలు చేపడుతూ, చిన్న చిన్న పదవులిస్తూ, లోబరచుకొని ఆధిపత్య నాయకత్వం అంతా వాళ్ళే అనుభవించారు కాని, బీసీ నాయకులకు ఎక్కడా కూడా వెసులుబాటు కల్పించలేదు. ఇవాళ ఏ పార్టీ తీసుకున్న ప్రాంతీయ పార్టీలు వారి ఆధిపత్యం చెలాయిస్తున్నారు కాని, బీసీల మీద చిత్తశుద్ధి లేదు. బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వారి పురోగతి సాధించాలనే చిత్తశుద్ధి లేదు గాని, ఈ రోజు మా నాయకునికి బీసీల పాలిట చిత్తుశుద్ధి ఉన్నందుకే ఈ బిల్లు తేవడం జరిగింది. దీనిని వివిధ పార్టీల వారందరూ కూడా ఏ నాయకులకు, ఏ పార్టీలు బయపడకుండా అన్ని పార్టీలో బీసీ సోదరులందరికీ కూడా నా విజ్ఞప్తి. భయపడవద్దు, ఎవరూ తలదించుకోవద్దు. ఖచ్చితంగా మన బీసీ హక్కులను తెలంగాణ సమాజం అంతా చూస్తున్నది. ఇంకా ఎన్ని రోజులు భయం? బానిస బ్రతుకులు ఇంకా ఎన్ని రోజులు? మీరు ఎవరికి భయపడొద్దు. ఈ బీసీ బిల్లు తేవడానికి.., పార్టీలలో బిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కానీ, బీసీల పాలిట ఏకాభిప్రాయంగా కలసికట్టుగా ముఖ్యమంత్రి గారికి.., చట్ట భద్రత కల్పించుకోవడానికి వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న విధంగా ఓవర్‌కమ్ అయి,

తమిళనాడు రాష్ట్రం ఏ విధంగా సాధించుకోవడం జరిగిందో మనం కూడా ఆవిధంగా సాధించుకుందాం. మనది చిన్న రాష్ట్రం. మనం కూడా ఆ విధంగా అందరం కలిసిమెలిసి బీసీల వారు అన్ని పార్టీలలో ఉన్నా బీసీ నాయకులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంబడి ఉండి ఈ చట్ట భద్రత సాధించుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుకుంటూ, తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా రిజర్వేషన్ కల్పించబడిందో, ఈ రాష్ట్రంలో.., కొద్దిగా నా పర్సనల్ అభిప్రాయం. Most Backward Classes ను ప్రత్యేకంగా చూడాలని నా విజ్ఞప్తి. ఈ చట్టాన్ని తెస్తున్నందుకు మరొక్కసారి రాష్ట్రముఖ్యమంత్రి గారికి, బీసీ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్:- ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు తీసుకొచ్చిన బిల్లుకు సంపూర్ణంగా బీఆర్ఎస్ పార్టీ తరఫునా మద్దతు తెలుపుతున్నాను. ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ...,

మిస్టర్ స్పీకర్:- వివేకానంద్ గారు ఒక్క నిమిషం. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఇక్కడ ప్రారంభిస్తున్నాము. 15 నిమిషాలు వాయిదా తరువాత సభను కొనసాగిద్దాం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిచే రాజీవ్ యువ వికాసం పథకం అసెంబ్లీ ప్రాంగణంలో సాయంత్రం 4.00 గంటలకు ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల డెవలప్‌మెంట్ కార్పోరేషన్ల ద్వారా ఎంపిక చేయబడిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించుటకు రూ.4 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. ఇందుకోసం సభను కొద్దిసేపు వాయిదా వేయడం జరుగుతోంది.

(The House then adjourned at 3.57 pm for 15 minutes.)

(After the break, the House re-assembled at 5.55 p.m. with the Hon'ble speaker in the Chair)

5.50 సా. **శ్రీ కె. పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్)**:- ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర వెనకబడిన తరగతుల మంత్రి పొన్నం ప్రభాకర్ గారు బీసీలకు 42% రిజర్వేషన్లపై చట్టం తీసుకురావడానికి ప్రవేశపెట్టిన బిల్లుకి ఇంతకుముందు మా సీనియర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్ గారు చెప్పినట్లుగా బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తోంది. దీనిలో వాస్తవంగా ముఖ్యమంత్రి గారు కూడా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అన్ని పార్టీలను కలుపుకొని దీని మీద పోరాటం చేయాల్సిన అవసరమున్నది. కేంద్రంలో రాజ్యాంగ సవరణ ద్వారానే సాధ్యపడుతుంది. భవిష్యత్తులో దీనికి న్యాయపరమైన చిక్కులు.., గతంలో కూడా వచ్చాయి. ఇప్పుడు కూడా వచ్చే అవకాశముంది కాబట్టి, వాస్తవానికి ముఖ్యమంత్రి గారు కూడా చాలా పాజిటీవ్‌గా, కన్స్ట్రక్టీవ్‌గా మాట్లాడుతూ సలహాలు కావాలని, అందరూ కలిసి వెళ్ళాలని, పొద్దునుండి మంత్రి గారు కూడా పాజిటీవ్‌గా అప్రోచ్ అవుతూ, ముక్తకంఠంతో ఒకటే మాట మీద వెళ్ళాలని వారు పదే పదే కోరుతున్నారు. వాస్తవంగా ఈ అంశం కూడా అలాంటి ప్రాధన్యత, అవసరం కూడా ఉన్నది. అయితే దీనిలో మొదటి నుండి జనగణన కానివ్వండి, కులగణన కానివ్వండి, అనేకానేక ప్రక్రియలు, అనుమానాలు ఎందుకొచ్చాయంటే అధ్యక్షా, చరిత్రలో చూసుకుంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చాలా చాలా సందర్భాల్లో, ఒక్క తమిళనాడు తప్ప, చాలా రాష్ట్రాల్లో ఇది పాజిబుల్ కాలేదు.

ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ముందే ఏర్పాటు చేసి ఉంటే, ఏ రకంగానైతే అన్నీ పార్టీలని పిలిచి ముందుకు వెళ్దాం అంటున్నారో ఇదే ఆలోచన ప్రభుత్వానికి నిజంగా కూడా మొదటిలోనే, ఈ ప్రక్రియ కానివ్వండి, ఈ అంశం కానివ్వండి, ముందుకు తీసుకువెళ్ళే సందర్భంలోనే అన్ని పార్టీలను కూడా ఆహ్వానించి, అన్ని పార్టీలను పిలిపించుకొని మాట్లాడి ఉంటే చాలా బాగుండేది. ఈ రోజు ఈ చర్చ ఇంకా కూడా మేము రేకెత్తబోయే అనుమానాలు కానివ్వండి, ఎందుకంటే అధ్యక్షా, ఒకటే ఈ రోజు మనం ఢిల్లీకి తీసుకుపోయి కేంద్రంలో పార్లమెంట్‌లో పెట్టి, 9వ షెడ్యూల్‌లో పెట్టి సవరణ చేసిన తరువాత రిజర్వేషన్లు పాజిబులిటీ ఉండేవి. సుప్రీం కోర్టు ట్రిబుల్ టెస్టులో 50 % సీలింగ్ ఉన్నా చేసుకోవచ్చని మనకు

సుప్రీం కోర్టులో జడ్జీల యొక్క స్టేట్‌మెంట్ చూశాము. కానీ దీనిలో ఒకటి స్పష్టంగా ఏమి తెలుస్తుందంటే ప్రక్రియ అనేది చాలా ముఖ్యమైనది. దీనిలో మొదటి నుండి కూడా.., ఎందుకు ఈ అంశాన్ని చెబుతున్నానంటే చాలా రాష్ట్రాలల్లో, చాలా సందర్భాల్లో వెనక్కిపోయాయి. ముఖ్యంగా ఈ యొక్క అంశంలో ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్ళే ముందు చాలా మంది మేథావులని, వారి యొక్క సూచనలు సలహాలు తీసుకొని శాస్త్రీయ పద్ధతిలో ఏ రకంగా ముందుకు వెళదామని మేథావులని, ప్రొఫెసర్స్‌ని పిలుచుకొని మాట్లాడడం పేపర్లలో చూశాము. చాలా మంది ప్రొఫెసర్స్ కూడా మాట్లాడడం జరిగింది.

అయితే డెడికేటెడ్ కమీషన్ నియామకం అంశంలో కులగణన ప్రక్రియలో ఆ బీసీ మేథావుల యొక్క సూచనలను ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం మరి ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని, ఆనాడు ముఖ్యమంత్రి గారికి సలహాలు ఇచ్చిన వారిలో ప్రొఫెసర్ మురళీ మనోహర్ గారు తదితర మేథావులందరూ కూడా ఆ చర్చలో పాల్గొన్న ప్రొఫెసర్స్ అధ్యక్షా. వాళ్ళే బాహాటంగా రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులు. బాహాటంగా వారు బయటకు వచ్చి అంటే ఈ కులగణన జరిగిన తరువాత ఇది చేసింది శాస్త్రీయంగా లేదని ప్రెస్‌మీట్ పెట్టి విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే అధ్యక్షా, మనం కేంద్రం వరకు వెళ్ళి పోరాటం చేయాల్సిన అవసరమున్నది కాబట్టి, అందరం కలిసి వెళ్తున్నాం కాబట్టి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చినా, రేపు పొద్దున మంత్రి గారికి కూడా లోపాలున్నా రాష్ట్రానికి మొత్తం ఆపాదిస్తారు. మనందరికీ కూడా ఇన్సల్టింగ్‌గా ఉంటుంది. కాబట్టి ఎక్కడెక్కడ లోపాలున్నాయో నేను చెప్పే ప్రయత్నం చేస్తాను.

గతంలో జరిగిన దానిలో ఎక్కడెక్కడ లోపాలున్నాయో చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. దానిలో మీరేమన్న యాక్సెప్ట్ చేసేవి ఉంటే స్వీకరించండి, ఈ పాయింట్ ఆఫ్ టైంలో సరిదిద్దే ప్రయత్నం చేయండి. లేకపోతే ఏమి చేస్తే బాగుంటుందో న్యాయ నిపుణులతో, రాజ్యాంగ నిపుణులతో చర్చించి ముందుకు పోవాల్సిన అవసరమున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇక్కడ నో డౌట్ అందరూ కూడా.., గతంలో కూడా గౌరవ మా పార్టీ నేత, అధినేత కేసీఆర్ గారు 27% ఉన్న బీసీ రిజర్వేషన్స్‌ని 37% తీసుకువచ్చి ఇదే సభలో చట్టం చేసి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకి పంపించిన సంగతి మనవిచేస్తున్నాను. అప్పుడు కేసీఆర్ గారు ఎక్కడా కూడా ఏ డిక్లరేషన్ చేయలేదు. ఎవరికీ హామినివ్వలేదు. ఎన్నికల్లో మాట్లాడలేదు కానీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేశారు. మనకి అల్‌రెడీ 37% చట్టం ఉంది కాబట్టి దాన్ని వెనక్కి తీసుకొని 42% పంపించాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎస్, స్వాగతిస్తాం. కానీ అంతకు ముందే కేసీఆర్ గారు దీన్ని రాష్ట్రానికి అవసరమని చెప్పి వారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇదే సభలో పెట్టడం జరిగింది. అది కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అయితే కులగణనకి విమర్శలు వస్తున్న సందర్భంలో ఏ డేటాతో మనం ముందుకు పోదామని అనుకుంటున్నామో అధ్యక్షా, ఈ యొక్క డెడికేటెడ్ కమిషన్ నివేదిక శాస్త్రీయత పైన చాలా అంటే చాలా అనుమానాలు వ్యక్తం అవుతూ వస్తున్నాయి. మరి ఇవి న్యాయస్థానాల రివ్యూకు వెళ్ళినప్పుడు నిలబడతాయా అనేది పెద్ద క్వశ్చన్ మార్కు అధ్యక్షా.

6.00 సా.

ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటుందా, లేదా. కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రంలో వున్న కేంద్ర మంత్రులు, బీజేపీ లు ఈచాలా ఓపెన్‌గా దీన్ని తప్పుపడ్డటం జరిగింది. ఈ విషయంపై ముందే వీరు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి వుంటే ఈ సమస్య వచ్చేది కాదని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ తరుణంలో కులగణనపైన అనేక ఆరోపణలు వచ్చిన తరుణంలో జస్టిస్ సుదుర్శన్ రెడ్డిగారితో ఒక కమిటీ వేశారు. కులగణన నివేదికపై అధ్యయనం చేయడానికి ఇచ్చిన నిపుణుల కమిటీలో కూడా ఫ్రెంచ్ దేశానికి చెందిన ఆర్థికవేత్త Thomas piketty ను కూడా నియమించడం జరిగింది. దాంట్లో Expertise, experience వున్న ప్రొఫెసర్లను తీసుకొని వుంటే, కంచె ఐలయ్యగారు ఉన్నట్లు తెలిసింది. ఇంకా గతంలో అనుభవం

వున్న వారిని తీసుకుంటే బాగుండేదని నా అభిప్రాయం. ఇప్పటికైనా ఈ బిల్లుకు అందరం సపోర్ట్ చేస్తున్నాము. కచ్చితంగా చట్టం చేస్తున్నాము. కానీ ఆందోళనంతా ఏమంటే..ఛాలెంజ్‌గా కోర్టులల్లో నిలబడుతుందా? కేంద్రంలో 9వ షెడ్యూల్‌లో పెట్టుకోగలుగుతామా? ఈ ప్రశ్న మీదనే ఇప్పుడు చర్చ జరుగుతుంది. దీన్నే మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లదలచుకున్నాను.

దీంట్లో ఒక రెండు, మూడు పాయింట్లు వున్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా వారి ప్రసంగంలో చెప్పారు. 1978వ సంవత్సరంలో మొరార్జీ దేశాయి గారు తీసుకువచ్చింది. ఇందిరాగాంధీగారు అని చెప్పారు కానీ, వారే సరిదిద్దుకొని మొరార్జీ దేశాయి అని చెప్పారు కానీ ప్రభుత్వం పేరు చెప్పలేదు. 1953వ సంవత్సరంలో కేంద్రంలో తొలి బీసీ కమిషన్ ఏర్పడింది. ఎక్కడ ఎక్కడ తప్పులు జరిగాయి, ఎందుకు కేంద్రంలో వెనుకబడిందని చెప్పడానికే ప్రయత్నం చేస్తున్నాను. గతంలో డా.బీ.ఆర్. అంబేద్కర్‌గారి పోరాటం వల్లనే కాకా కలేల్కర్ నేతృత్వంలో 1953లో తొలి బీసీ కమిషన్ ఏర్పడింది. ఈ రోజు బీసీలను విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు తదితర అనేక రికమండేషన్స్‌తో 1955లో రాష్ట్రపతికి నివేదిక సమర్పించిన కమిషన్‌ను... ఉదయం గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఏ పార్టీకి చెందినవారైనా కానీ బిల్లు పాస్ కావాలి, చరిత్ర తెలియాలి కాబట్టి... జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధానమంత్రిగా ఉన్న సందర్భంలో పార్లమెంటు సెంట్రల్ హాల్‌కు కలేల్కర్‌గారిని పిలిపించి నివేదిక ఇచ్చిన ఛైర్మన్‌తోనే డిస్సెంట్ నోట్ రాయించిన సంగతిని చరిత్ర నుంచి తీసివేయలేము. ఇది సత్యం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు దీన్ని తీసి బుట్టదాఖలు చేసిన సంగతి సభ ద్వారా మా మిత్రులకు, సమాజానికి తెలుసు. పాత వాళ్లందరికీ తెలుసు గాని, మళ్లీ ఒకసారి చరిత్రను రిపీట్ చేసుకోవాల్సిన అవసరం వుంది. 1955వ సంవత్సరంలోనే అది తీసివేయడం జరిగింది.

ప్రభాకరన్నా మనమందరం తెలుసుకోవాలి. అదే విధంగా దేశ వ్యాప్తంగా బీసీ ఉద్యమాల కారణంగా 1978వ సంవత్సరంలో ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయిగారు మొదటగా మండల్ కమిషన్‌ను నియమించారు. బీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు, అన్ని రకాల రికమండేషన్స్‌తో 1980లో నివేదికను ఈ కమిషన్ సమర్పించింది. 1980లో జనతా ప్రభుత్వం దిగిపోతుంది, ఇందిరాగాంధీ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మళ్లీ 1980 నుంచి 1990 వరకు దాదాపు 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మళ్లీ మండల్ కమిషన్ చెత్త బుట్టలోకి వెళ్లింది. మళ్లీ వి.పి.సింగ్ ప్రభుత్వం వచ్చిన తరువాత 1990లో మండల్ కమిషన్ నివేదిక అమలుకు నిర్ణయం తీసుకొని పార్లమెంటులో చర్చ జరిగింది. ఆగస్టు 7 1990 స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు ఇదే బీసీ రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ సుదీర్ఘ ప్రసంగం చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు చేస్తే దేశ విభజన కుట్రగా ... దీన్ని చెబుతారు. వర్గీకరణ చేస్తే దేశం విడిపోతుంది అనే మాట మాట్లాడిన సంగతి పార్లమెంటు రికార్డులో ఉంది. ఆరోజు నుంచి బీసీలు కాంగ్రెస్ పార్టీకి దూరం అవుతూ వచ్చారు అనే సంగతి ఇక్కడున్న సభ్యులకు ఈ సభ ద్వారా ప్రజలందరికి తెలియజేస్తున్నాను. వి.పి. సింగ్ ప్రభుత్వం నిర్ణయం పై సుప్రీంకోర్టులో కేసు పెట్టడం జరిగింది. 1993 మండల కమిషన్ రికమండేషన్‌కు అనుకూలమైన తీర్పు వస్తుంది. దానిలో1993 నుండి కేవలం కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో 27 శాతం మాత్రమే.. 27 శాతం రిజర్వేషన్ అమలు 2008 కేంద్ర విద్యా సంస్థల అమలు రిజర్వేషన్‌లోకి వస్తాయి. ఇది fact అధ్యక్షా. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు బీసీలకు రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డు పడ్డది తీవ్ర ద్రోహమైనది, బీసీల వెనుకబాటుకు కారణమైనది ... ఈ రోజు తప్పకుండా తెలుసుకోవాల్సింది ఇంకా ఉంది .

శ్రీపొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, నేను ముందే వినంమ్రపూర్వకంగా కోరుతున్నాను . రాజకీయాల గురించి మాట్లాడుదామంటే చాలా ఉన్నాయి, మాట్లాడుదాం. సభ్యుడు ప్రొవోక్ చేద్దామని చూస్తున్నాడు. నేను పడదల్చుకోలేదు. నన్ను మెల్లగా ప్రొవోక్ చేసి నేను వారిని తిట్టాలి, ఇదంతా ఆగం చేద్దామనుకోకు గౌరవ సభ్యుడికి చెబుతున్నాను. దయచేసి చరిత్రకు సంబంధించి

పోవాలనుకుంటే చరిత్ర చాలా ఉంది. ప్రస్తుతం జరుగుతున్నవి, ముందు జరిగినవి చాలా ఉన్నాయి తరువాత మళ్లీ ఎప్పుడైనా మాట్లాడుకుందాం. ఈరోజు నేను పొద్దునే చెప్పాను . ఇప్పుడు మళ్లీ ప్రతి గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు నేను కోరుతున్నది మీరు ఏదైనా సూచన చేయదల్చుకుంటే సూచన చేయండి. నేను సూచన చేసినంత సేపు ఏమి అనలేదు. ఎప్పుడైతే కామారెడ్డి డిక్లరేషన్ అన్నారో దానికి డిఫరెంట్ ఫోరం ఉందని , లీగల్ యాక్టివిటీలో గౌరవ మంత్రి చెప్పినప్పుడు మరల డిస్కషన్ ఎప్పుడు రాలేదు. నేను గౌరవసభ్యులకు దీనికి సంబంధించి అపశకునాలు ఉంటే ఎట్లా please be in a positive way. మళ్లీ చెబుతున్నాను శాపనార్థాలు వద్దు. దీన్ని సాధించుకోవడానికి గతానికి సంబంధించిన చరిత్రతో అవసరం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు సభావేదికలో మీ అందరికి ధన్యవాదాలు తెలిపారు. దాని ప్రకారం మనందరి గొంతు ఒక్కటిగా ఉండాలి. దక్షిణ భారతదేశానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది. మన కేటీ ఆర్ గారి స్టేట్‌మెంట్ చూసిన వారు కూడా చెన్నై మీటింగ్ ... ఇది ముఖ్యమైన విషయం కాబట్టి దయచేసి గౌరవ సభ్యులను కోరుతున్నాను, మీరు కూడా సభాధ్యక్షులతో చర్చ జరిపి దీన్ని పాస్ చేసుకోవాలి కాబట్టి కొత్త సభ్యుడి యొక్క అంశం దీనికి సంబంధించిన చట్టబద్ధత తెచ్చి కేంద్రానికి ఏవిధంగా తీసుకుపోవాలనే విషయాలకు పరిమితమైతే డిఫరెంట్ ఫోరం మీద బీసిలు , బీసీలకు సంబంధించిన చర్చ తరువాత మనం చాలా మాట్లాడుకుందాం, మనం ఇంకా చాలా సంవత్సరాలు కలిసి మీరు అక్కడ మేము ఇక్కడ కలిసుండేది ఉంది కాబట్టి కలిసుందాం.

శ్రీ కె.పి.వివేకానంద్:- అధ్యక్షా నా అభిప్రాయం ఏందంటే ఎందుకు బ్రీఫ్ చెప్పాల్సి వస్తుందంటే గతంలో ఎట్లా ఫెయిల్ అయినవి, ఇప్పుడు ఆవిధంగా ఫెయిల్ కావద్దు. న్యాయపరమైన చిక్కులు ఎందుకు వస్తున్నాయి. ఉదాహణకు చెప్పాలి. పి. శివశంకర్ గారు మనందరికి తెలుసు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వారు ఇప్పుడు లేరు. కేంద్రమంత్రిగా, లా మినిస్టరుగా పనిచేశారు. శివశంకర్ గారు కాంగ్రెస్‌పార్టీకి చెందిన సికింద్రాబాద్ పార్లమెంటు ఎంపీగా ఉన్నారు. ఇందిరాగాంధీ గారు ఎమర్జెన్సీ సమయంలో.. మీకు కూడా తెలుసు ,మీబావ గారు జి.కృష్ణగారు యాక్టివ్‌గా కాంగ్రెస్‌లో పనిచేసినవారే. శివశంకర్ గారు ఇందిరాగాంధీ గారికి ఎమర్జెన్సీ సమయంలో లీగల్ అసిస్టెన్స్ ఇచ్చి ఎమర్జెన్సీ సమయంలో ఆమెను కాపాడారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ గారికి అండగా ఉన్న నాయకుడు. శివశంకర్ గారు రాజ్యసభలో అపోజిషన్ లీడరుగా ఉన్నారు. మండల కమిషన్ ముసాయిదా బిల్లును అపోజిషన్‌లో ఉన్న వారికి విపిసింగ్ గారు అప్పజెప్పితే, వారే తీసుకువచ్చారు. శివశంకర్ గారు చెప్పిన మాటను ఒకసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకుంటే న్యాయపరమైన చిక్కులు ఎలా వస్తాయి ఎందుకు వస్తాయి అని వారు రాజకీయ అనుభవంతో వారి యొక్క ఆత్మకథలు రాసుకున్న సంగతి ఒకసారి చెప్పాలి. 962లో ముఖ్యమంత్రిగా వచ్చిన నీలం సంజీవరెడ్డి గారి నుండి బీసీలను, ఇతర బలహీన వర్గాలను తమ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్నారు తప్ప వారిని ఉద్ధరించడానికి, వారి జీవితాలను బాగు చేయడానికి చేసింది మాత్రం శూన్యం. తాజాగా బీసీ జాబితా తయారు చేస్తాం చేస్తాం అంటూ వారు చేసిన వాగ్దానాలు కేవలం ఓట్లు దండుకోవడానికి మాత్రమే.

6.10 సా.

వాళ్లు చేసిన వాగ్దానాలన్నీ కేవలం ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికే ఉపయోగపడతాయి. ఇలాంటి గొప్ప ఆలోచనలు వాళ్లకే వస్తాయో లేక రాజకీయ సలహాదారులు ఇస్తారో గానీ తాజా జాబితా తయారు చేస్తాం. అంటూ తమ దాతృత్వాన్ని చాటుకోవచ్చని, అటు ఓట్లు గుంజుకోవచ్చని, తరువాత ఎలాగూ కోర్టుల్లో ఈ జాబితాలు హేతుబద్ధత వీగిపోతుందని వాళ్లకి బాగా తెలుసు. అంటే, అధ్యక్షా. శివశంకర్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్, ఆయన హైకోర్టు జడ్జీగా కూడా పని చేశారు. వారు కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి వారే. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గారితో పోరాటం చేసి బిల్లు పాస్ కావాలి, న్యాయం కావాలని పోరాటం చేసినటువంటి నాయకుడు శివశంకర్ గారు. వారు ఏమని అంటారంటే, ఇది ఇప్పుడు కాదు అధ్యక్షా. వాళ్లు 30, 40 సంవత్సరాల క్రితమే చెప్పారు. ఇందిరాగాంధీ

గారు చనిపోయిన తరువాత, వారు రాజీవ్ గాంధీ గారికి నెంబర్ 2గా ఉన్నారు ఢిల్లీలో. ఆరోజు నుండి కూడా న్యాయపరమైన చిక్కులు వస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇది వస్తుంది. మళ్లీ వెనకకు పోతుంది జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు. జాగ్రత్త తీసుకోమని పొన్నం ప్రభాకర్ గారిని నేను హెచ్చరిస్తున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- 2017లో EWS Scheme వచ్చేవరకు దీనికి సంబంధించి న్యాయపరమైన చిక్కులు ఉండేవి. ఓపెన్ అయింది అధ్యక్షా. 50శాతం క్యాప్ ఓపెన్ అయిపోయి EWSకి 10శాతం వచ్చిన తరువాత.. ఒక బాధ్యతగల ప్రధాన ప్రతిపక్షంగా మీరు మా వెంబడి ఉండండి. ఢిల్లీ రండి, వారిని(బిజెపి సభ్యులను ఉద్దేశించి) కూడా తీసుకురాండి.

నేను చెబుతున్నాను. పొద్దటినుండి మాట్లాడితే మద్దతు, మద్దతు ఉందని అంటూనే, పిల్లి శాపనార్థాలు పెడుతున్నారు, అపశకునాలు మాట్లాడుతున్నారు. మళ్లీ దానికి సంబంధించి రాజకీయ పరమైన విమర్శలు చేసేది చేస్తూనే ఉన్నారు. వారు ఎన్ని చేసినా, బాధ్యతగల సంబంధిత శాఖా మంత్రిగా తెలంగాణ రాష్ట్ర బలహీన వర్గాలకు సంబంధించి న్యాయం జరగాలని కోరకునేటువంటి వ్యక్తిని నేను. యాభై శాతం క్యాప్ ఎత్తి వేయాల్సిందే అని మా నాయకుడు రాహుల్ గాంధీ గారు చెప్పారు. వందమంది సభ్యులతో పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా కొట్లాడుతాడు. దయచేసి దానికి సంబంధించి సపోర్టు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్ :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. చాలా దాతృత్వంతో ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారు అధ్యక్షా. శాసనసభ్యులందరితో మాట్లాడించి వారి అందరి అభిప్రాయాలు తీసుకోమని చెప్పారు. ఈ బిల్లుపై చిక్కులు ఎలా వస్తాయి, వాటిని ఎలా ఎదుర్కోవాలి అని చెబుతున్నాను. సింపుల్‌గా ఒక్కటే అంశం, వారు ఈరోజు ప్రవేశపెట్టిన బిల్లు... It is a Bill to provide for reservation of Seats in Rural and Urban Local Bodies in the State for the Backward Classes of Citizens in the State of Telangana... వారు ప్రవేశపెట్టిన బిల్లులో 5వ పేజీలో లాస్ట్ పేరాగ్రాఫ్‌లో లాస్ట్ లైన్ అధ్యక్షా, the One Man Commission recommended for two enactments, one is for enhancing the B.C. reservation quota in Education and Employment and the other, for the Local Bodies.

అధ్యక్షా, మళ్ళా అపశకునం అంటారేమో! ఈ బిల్లు కావాలి అనే మేము కోరుకుంటున్నాం. నాకు బీసీ బిడ్డల మీద గౌరవముంది. ఇది కావాలి అనే కోరుకుంటున్నాను. ఎందుకు అడ్డుపడతారు? తెలుసుకోవాలి ప్లీజ్, బ్రదర్. ఎందుకంటే అధ్యక్షా, ఒక్కటే కమిషన్ రెండు రికమెండేషన్‌లు చేస్తే, న్యాయపరమైన చిక్కులే కాదు అధ్యక్షా, కోర్టులో కొట్టేస్తారు. నేను చెప్తాను. Please, try to note it down. ఏమైనా తప్పులుంటే సరిదిద్దండి. అధ్యక్షా, మిస్టేక్ జరిగింది, చెప్తాను అధ్యక్షా. ఈ లోకల్ బాడీస్ రిజర్వేషన్ గురించి డెడికేటెడ్ కమిషన్ ద్వారా రికమెండేషన్స్ చేయాలి. విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్‌కి బీసీ కమిషన్ రికమెండ్ చేయాలి. ఈ రెండూ క్లబ్ అయినయి కాబట్టి, ఎవ్వరైనా సరే కోర్టులో ఓపెన్‌గా ఛాలెంజ్ చేయవచ్చు అధ్యక్షా, ఎవ్వరైనా పోవచ్చు. కాబట్టి, ఇది రాబోతోంది, దీన్ని ఎట్లా ఎదుర్కొంటారో మన మంత్రిగారు, పొన్నం గారు, వారికి అవమానం జరిగితే, ఫస్ట్ నాకు అవమానం జరిగినట్లే అధ్యక్షా.

(అంతరాయం)

కాబట్టి, నేనేమంటున్నానంటే అధ్యక్షా, please note it down and give a clarification. అధ్యక్షా, స్థానికసంస్థల్లో 42% రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషనర్‌గా బూసాని వెంకటేశ్వరరావు గారిని, కమిషన్‌గా నియమించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లపై కమీషన్ అధ్యయనం పూర్తికాక ముందే, వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపుకోసం అధ్యయనానికి డెడికేటెడ్ కమిషన్‌ను నియమించడం సరికాదు. కనీసం, ఆ కమిషన్ స్థానిక సంస్థ రిజర్వేషన్ల నివేదిక సమర్పించిన తరువాత, ఆ కాలపరిమితి ముగిసిన తరువాత, అయినా మళ్ళీ వారికే అది కాకముందుకే మళ్ళీ వారికే ఇచ్చారు కాబట్టి, ఈ డెడికేషన్ బాధ్యతలు మరి సక్రమంగా నిర్వర్తించారా, లేదా అనే క్వశ్చన్ రెయిజ్ అవుతుంది. మరి దీనిపైన కూడా ఆలోచన చేయాలి అధ్యక్షా.

అదేకాకుండా అధ్యక్షా, మన రాష్ట్రంలో నిరంజన్ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నిరంజన్ గారి నేతృత్వంలో రెగ్యులర్ బీసీ కమిషన్ ఎగ్జిస్టెన్స్‌లో ఉండగా, బీసీ కమిషన్ ద్వారా విద్య, ఉద్యోగాలపై అధ్యయనం జరగకపోవడం, బీసీ కమిషన్‌ను విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియలో భాగస్వామ్యం చేయకపోవడం, బీసీ కమిషన్‌ను నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా, అవమానించినట్లుగా కనబడుతోంది అధ్యక్షా. మరి ఎందుకు ఉపయోగించుకోలేదో, దీనిపైన కూడా చెప్పాల్సిన అవసరముంది.

అదేవిధంగా గందరగోళం, ఆదరాబాదరాగా ప్రక్రియ చేయడం వల్ల, ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతోనే తొందర తొందరగా చేయాలనే...

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

తొందర తొందరగా చేయాలనే ఆతృతతోనే...,

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నదని చెప్పే ప్రయత్నమే చేస్తున్నాను తప్ప... (మైకు కట్ చేయబడింది)

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను, మా చుట్టమన్నాడు, అవన్నీ ఓ.కే. ఆగమాగం ప్రక్రియ ఎక్కడా లేదు అధ్యక్షా. లేని ఆలోచన కలిగించేట్లుగా మీకు అటువంటి ఆలోచనేమైనా ఉంటే, దయచేసి ఆ ప్రక్రియను విరమించుకోమని కోరుతున్నా. ఇది ఆగుతది, కోర్టుకు పోతే ఇబ్బందవుతది, ఆ కమిషన్, ఈ కమిషన్... ఎందుకు అధ్యక్షా. పొద్దున్న గౌరవ మాజీ మంత్రిగారు మాట్లాడారు, వారి కంటే మీరు ఎక్కువ ఎగ్జామిన్ చేశారా? వారు చెప్పిన రెండు అంశాలను తప్పకుండా పరిగణనలోనికి తీసుకొని ఎట్లాచేయాలో అని ఆలోచన చేద్దాం. ఎట్లా అవినీతి లేకుండా ముందుకు పోవాలా అని ఆలోచన చేస్తున్నాం. పెద్దలు హరీష్‌రావు గారు ఇంటర్వీన్ అయ్యారు, వారు కూడా సలహా చెప్పారు. మా గౌరవం కాపాడుకోవాలి, మీకు గౌరవముండాలి, అందరి గౌరవం కావాలనే అంటున్నాం కదా! అటువంటి బ్యాడ్ ఇన్‌టెన్షన్ లేదు. నేను మళ్ళీ గౌరవ సభ్యులని కోరుతున్నాను, మీరు ఇంకేదైనా దీనికి సంబంధించి సలహా చెప్పదలచుకుంటే, మీరే రేపొద్దున్న మీ ఇంటికొస్తా, మీ ఇంటికొస్తే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని..., మీ మామ గారింటికి వస్తా, ఇద్దరం కూర్చుని బ్రేక్‌ఫాస్ట్ చేసి, మా అన్న గారింటికి వస్తా, ఇద్దరం కూర్చుని మాట్లాడుకుందాం.

కానీ, దయచేసి నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను, ఇది అన్ని రకాలుగా, రేపొద్దున ఇబ్బంది రాకూడదని చెప్పి న్యాయపరమైన, అన్ని సంఘాలతోటి, మేథావులతోటి, అన్ని వేదికలలో సంబంధిత మంత్రిగారు చర్చించారు, ఇది నాకు కూడా వ్యక్తిగతమైనటువంటిది. ఇంత పెద్ద ప్రతిష్టాత్మకమైన బిల్లుని ప్రవేశపెట్టినప్పుడు, అందులో తప్పు ఒప్పులుంటే చూసుకునేటువంటి పరిస్థితి ఉంది. మేము మళ్ళీ ఒకసారి సభకు విశ్వాసం కలుగజేస్తున్నాం. ఇందులో రాజకీయపరమైన నిర్ణయం జరగాల్సింది తప్ప, చట్టం అడ్డం పడతది, చట్టాలు మనం చేసుకున్నవే, ఎవరో దీన్ని ఆపుతారు, ఇవేమీ అవసరం లేదు. అందరం కలిసి ఢిల్లీకి పోదాం. ఎందుకు రాదో చూద్దాం. అందుకు మీరందరూ రెడీగా ఉండండి. మనం కలిసి ఢిల్లీకి పోదాం. అంతేగానీ, దయచేసి ఇప్పుడైనా మా వివేకానంద గారు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. పొద్దున బిఆర్ఎస్ పార్టీ సభ్యులు చెప్పిన దాని ప్రకారంగా ఆ మాట చెప్పి మాకు ధైర్యాన్ని ఇచ్చి, ఇంకా ముందుకు పోవడానికి అవకాశాన్ని ఇవ్వవలసిందిగా గౌరవ సభ్యులని కోరుతూ, తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్:- నేను సబ్జెక్టే చెప్తున్నాను సార్. ఇప్పుడే, సైంటిఫిక్‌గా కులగణన కరెక్టుగా చేశామని అనుకుంటున్నాం. అధ్యక్షా, ఇప్పటివరకు కులాల వారీగా లెక్కలు బయటపెట్టడం లేదు. బూసాని కమిషన్ నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదు? ఆ కమిషన్‌లోని మెథడాలజీ ఏమిటి? రూపకల్పనకు అనుసరించిన ప్రామాణికాలేమిటో ఎందుకు వెల్లడించలేదు? నిజంగా ఆల్‌పార్టీ మీటింగు పెడితే, ఆల్‌రెడీ మేము మాపార్టీ తరపున ఇచ్చినం. మేము లిఖితపూర్వకంగా ఇచ్చినం. దాన్ని పాటించలేదనేదే మా బాధ అధ్యక్షా. నేను సింపుల్‌గా ఏమడిగాను? దీనిలో రూపకల్పన చేయడానికి అనుసరించిన ప్రామాణికాలేమిటి? మెథడాలజీ ఏమిటీ? ఎందుకు ఈ

రిపోర్టుని బయట... మరి టేబుల్ చేయాలి కదా అధ్యక్షా? బూసాని కమిషన్ రిపోర్టును పొద్దున్న మా సభ్యులు గంగుల కమలాకర్ గారు అడిగారు కదా! ఎందుకు రిపోర్టు చేయలేదు? అధ్యక్షా. ఏ కులం వారు ఎంత మందున్నారో ఎందుకు చెప్పరు? రేపొద్దున్న మళ్ళీ మనం ఇదే సభలో మాట్లాడుకోవాలి, మళ్ళీ అది డిసకషనే కదా అధ్యక్షా. ఢిల్లీలోకెళ్ళి మళ్ళీ కొట్లాడుకుంటూ కూర్చోలేం కదా అధ్యక్షా. కాబట్టి, ఏమంటున్నాను అంటే, మనం సైంటిఫిక్ మెథడ్‌లో చేసినప్పుడు, మన రిపోర్టు మీద మనకు కాన్ఫిడెన్స్ ఉన్నపప్పుడు, ఏ కులం వారు...

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, మేము గంపగుత్తగా 42% ఒక యూనిట్, దానికొరకు ప్రయత్నం చేస్తున్నాం. అది వచ్చిన తరువాత ఆకుకూర ఎంతుంది? పాలకూర ఎంతుంది? నువ్వు ఎట్లా చెప్తే అట్లా, అందులో లొట్ట ఎంతున్నది, గొంగడి ఎంతున్నది? అన్నీ చూసుకుందాం. ఇప్పుడే పాయల్ శంకర్ చెప్పారు కదా! మనమే ఇస్త్రీ చేస్తాం, మనమే ఉతుకుతాం, మనమే కుడతాం, మనమే నేస్తాం, అన్నీ చూసుకుందాం. కులాలవారీ లెక్క చెప్పలేదు. కులాల వారీ లెక్క బరాబర్ సభ ముందుంచుతాం. ముందు ఒక 42% వచ్చిన తరువాత ఏబీసీడీ ఎట్లాగూ ఉండనే ఉన్నది. దాని ప్రకారంగా బైఫర్‌కేషన్, పాపులేషన్ ప్రకారంగా అయితది. దాచిపెడితే దాగుతదా అధ్యక్షా. చేసింది చేశాం, బాజాప్తాగా పారదర్శకంగా చేసినాం. నిండు సభలో మాట్లాడుతున్నాం. కాబట్టి, మీకు ఎటువంటి అనుమానం అవసరం లేదు. ఇవాళ నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను. నేను చర్చకు భయపడుతలేను. చర్చను స్వీకరించడానికి సిద్ధంగా లేను అంటలేను. కానీ, ఇవాల్టి అవసరం, ఢిల్లీకి సింగిల్ వాయిస్‌లో పోవాలి. ఇంత డిబేట్ జరిగిందంట, ఫలానా వివేకానంద ఇట్లా మాట్లాడిండంట... అనవసరం కాబట్టి మేము చెప్తున్నాం. ఇంకో వేరే ఉద్దేశం కాదు. గౌరవ సభ్యులు అనర్గళంగా మాట్లాడగలుగుతారు. వారిని ఆపడం కూడా నా ఉద్దేశం కాదు. నా ఉద్దేశం అంతా నేను వినమ్రపూర్వకంగానీ అందరు సభ్యులనూ మళ్ళీ మళ్ళీ కోరుతున్నాను, ఇందులో ఇష్యూ లేదు, భేషజం ఏమీ లేదు.

6.20 సా. **శ్రీ కె. పి. వివేకానంద్**:- అధ్యక్షా, నేనేమంటానంటే, ఇక్కడ మనందరి వాయిస్ తీసుకోవాలి. ఢిల్లీ వెళ్ళేటప్పుడు ఒక్కటే వాయిస్ పోవాలి. ఇక్కడ కూడా ఒక్కటే వాయిస్ అంటే, అది కాదు అధ్యక్షా. ఇక్కడ అందరి అభిప్రాయం, వారికున్న అనుమానాలు, ప్రజలకున్నటువంటి అపోహలు ఇక్కడ క్లియర్ కావాలి. తరువాత అందరిదీ ఒక్కటే వాయిస్‌గా పంపుదాం. నేను ఫస్టే చెప్పాను. అందరం ఒక్కటిగా పోదాం. కానీ, ఇక్కడ ఎవరి వాయిస్ వారిది వినబడాలి కదా అధ్యక్షా. నేనెక్కడా డీవియేట్ అయితలేను. నేను సబ్జెక్ట్‌కే కన్ఫైన్ అయ్యి మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, పొద్దున్నుంచి కూడా అందరూ, ట్రిపుల్ టెస్ట్ గురించే మాట్లాడారు. ఎందుకు ఫాల్ట్స్ వచ్చినాయంటే, రీజన్.., ఫస్ట్ ఫస్టే.. ఆరు నెలల్లో కూడా కాలేదు. వదిలిపెట్టేద్దాం. సరే, సిక్స్ మంత్స్‌లో కూడా కాలేదు. రాహుల్‌గాంధీ గారు వచ్చేముందు బీసీ కమిషన్‌కే బాధ్యతలు అప్పగించారు. ఆరోజు రాహుల్‌గాంధీ గారు ఒక్కరోజు ముందొస్తున్నారనిచెప్పి, ఇచ్చారధ్యక్షా. ఎందుకంటే, వారు పార్లమెంటులోకూడా అనౌన్స్‌మెంట్ చేయడం జరిగింది. కానీ, మనమారోజు బీసీ కమిషన్ అనేది చేయొద్దిది, ఇది సుప్రీమ్‌కోర్టు ట్రిపుల్ టెస్ట్‌కి విరుద్ధమన్నాం. ఫస్ట్ పాయింటే ఎగిరిపోయింది అధ్యక్షా. అన్నీ, not only BRS party, అన్ని బీసీ సంఘాల వారూ, మేధావులందరూ కూడా ముక్తకంఠంతో ఇదేంటి? తప్పు ప్రక్రియ చేస్తున్నారని హైకోర్టుకు పోతే, హైకోర్టు డైరెక్షన్స్ ఇచ్చిన తరువాత డెడికేటెడ్ కమిషన్ వేశారు. డైరెక్షన్స్ ఇచ్చిన తరువాత వేశారు, డెడికేటెడ్ కమిషన్‌ను. ఎందుకు? సుప్రీమ్ కోర్టు ట్రిపుల్ టెస్ట్‌లో అది కరెక్టు కాదు కాబట్టి.

అయితే అధ్యక్షా, డెడికేటెడ్ కమిషన్ వేస్తే వేశారు, చట్టం చేశారు బానేవుంది. కానీ, సర్వే అనేది డెడికేటెడ్ కమిషన్ ద్వారా జరిగితే దీనికి న్యాయబద్ధత వస్తుండె. ఇది ఏమైపోయిందీరోజు? చట్టసవరణ చేశాం, బానేవుంది. కానీ, సర్వే చేసే అధికారం డెడికేటెడ్ కమిషన్‌కి అప్పగించలేదు మనం. ఈ కమిషన్‌ను ఏవిధంగా పెట్టారు? ప్లానింగ్ కమిటీ పెట్టినో, లేకపోతే వేరే డిపార్ట్‌మెంట్ పెట్టుకుంటుండె. డెడికేటెడ్ కమిషన్ ద్వారా కాకుండా, ప్రభుత్వమే అపాయింట్ చేసింది

అధ్యక్షా. ఇక్కడ, చిక్కొచ్చింది. రేపొద్దున ఖచ్చితంగా దీన్ని ఎదుర్కోవాలి మనమందరం. ఇప్పుడు మేము కూడా పార్ట్ అండ్ పార్శిలే. అందుకే, మేథావులందరూ కూడా ఒక డెడికేటెడ్ కమిషన్ ఉంటే, ఇండిపెండెంట్‌గా ఉంటే, ఎలక్షన్ కమిషన్ ఎట్లయితే పనిచేస్తుందో.., ఎలక్షన్ కమిషన్ వచ్చిన తరువాత ప్రభుత్వాలు పక్కకు వెళ్ళిపోతాయి, ఎలక్షన్ కమిషనే అన్ని డిపార్ట్‌మెంట్లను కంట్రోల్ చేసుకుంటుంది, ఎవరు ఏపని చేయాలో చెప్తుంది. పనిచేయకపోతే వాళ్ళకు పనిష్మెంట్ తీసుకుంటుంది. ఎగ్జాంపుల్‌గా చెప్తున్నా, ఆ రకంగా ఎలక్షన్ కమిషన్ ఎట్లయితే పనిచేస్తదో, ఈ డెడికేటెడ్ కమిషన్ ద్వారా ఈ కులగణన సర్వే చేస్తే, దీనికి న్యాయబద్ధత వస్తుండే. ట్రిపుల్ టెస్ట్‌లో మనం ఫస్ట్ టెస్ట్‌లో ఫెయిలవుతున్నాము. కానీ, మూడవ దాని గురించి మాట్లాడుతున్నాము. ఎంతసేపూ, ఫిఫ్టీ పర్సెంట్ దాటతదా, దాటతదా, దాటతదా, ఎట్ల ఒప్పుకుంటారు? అని. ఫిఫ్టీ పర్సెంట్ దాటితే కూడా మనకుంది. సుప్రీమ్ కోర్టులో మనకు ఫేవరబుల్ ఉంది. కానీ, ఫస్ట్ టెస్ట్‌లోనే మనకు ఇబ్బంది వచ్చే ప్రమాదముంది. దాని గురించి అలర్ట్ చేస్తున్నా మంత్రి గారిని. మేము ఇది చెప్పినం కూడా, లిఖితపూర్వకంగా ఇచ్చినమిది.

రెండవది. అసలు వాస్తవంగా సెన్సెక్స్ యాక్ట్-1981 ప్రకారం, జనగణన అధికారం కేంద్రానికి ఉన్నా, రాష్ట్రాలు చేసుకోవచ్చని కోర్టు ఇచ్చినా, మరి మనం ఎప్పుడైతే ఒక ఇండిపెండెంట్ బాడీ అయిన డెడికేటెడ్ కమిషన్‌కి అధికారమిచ్చి చేస్తామో, దానికే ఇస్తరు గానీ, ఇలాంటి వాటికి ఇస్తారా? కోర్టు అంగీకరిస్తుందా? అనేది పెద్ద క్వశ్చన్‌మార్క్ అధ్యక్షా, ఈరోజు.

కాబట్టి, మరి ఈరోజు దీన్ని..., ఇంతకుముందు చెప్పినట్లు డేటాను ముందుపెట్టలేదు. కాబట్టి, అనేక అపోహలు మన రాష్ట్రం నుంచే, మన మేథావుల నుంచే, మన ప్రొఫెసర్స్ నుంచే ఎప్పుడైతే అనుమానాలొచ్చినయో, మేము ఖచ్చితంగా రాజకీయంగా రావాలని కోరుకుంటాం. కానీ, బయటవాళ్ళని కన్విన్స్ చేయలేం కదా అధ్యక్షా. అందరినీ మనం కోర్టుకు పోకుండా ఆపలేము కదా అధ్యక్షా. ఇప్పుడు, కేంద్ర మంత్రులు బాహాటంగా ఇది కరెక్టే లేదు, ఏం చేసిండ్రు భాయ్, మీరంతా కాంగ్రెసోళ్ళు, మేమంతా బీజేపీ అని ఒక ఎమ్మెల్యే చెప్పినా, మీరు మీరు ఒక్కటే అనేసి కేంద్రంలో వాళ్ళంటారు. ఎవరు సమాధానం చెప్పాలి అధ్యక్షా.

కాబట్టి, ప్రభుత్వం మీద నమ్మకం కుదరాలంటే, సరే, అన్ని బీసీ వర్గాలకు కానీయండి, ప్రజలకు నమ్మకం కలగాలంటే, వాళ్ళ చేతిలో ఉన్న పనులు... పొద్దున్న అందరు సభ్యులూ చెప్పిన్రు. వాళ్ళ చేతిలో ఉన్నాయి చేసేయండి. 42శాతం కాంట్రాక్టులు ఇచ్చేసేయండి. అదేవిధంగా, బీసీ సబ్‌ప్లాన్ పెట్టేసేయండి. నేనేమంటానంటే అధ్యక్షా, రూ.20 వేల కోట్లు కాదు ఇంత పెడతాం అని చెప్పేయండి. నాన్‌ఫైనాన్షియల్ మ్యాటర్సే కదా. లిక్కర్ షాపులను గౌడ్‌లకు 25% చేసేయండి. నిధుల దగ్గర కదా పంచాయతీ ఉన్నది. ఏవైతే మీ చేతిలో ఉన్నయో, నాన్‌ఫైనాన్షియల్ అంశాల్లో...., మీకు ఫైనాన్షియల్ ఇబ్బంది ఉందనుకుందాం. ఫైనాన్స్‌కు సంబంధం లేని నిర్ణయాలు చాలా ఉన్నాయి కదా! అధ్యక్షా. ముదిరాజ్‌కు ఒక మంత్రి పదవి ఇస్తామని చెప్పారు. శ్రీహరికి ఇచ్చేయండి, ఇమ్మీడియట్‌గా. మీ పార్టీకే ఇచ్చేయండి. మీరే ఇస్తామని చెప్పిన్రు. మీమీద నమ్మకం కుదురుతుంది అధ్యక్షా. నేను రాజకీయాలు మాట్లాడడం లేదు. ఒక నమ్మకాన్ని కలిగియ్యండి.

మిస్టర్ స్పీకర్:- ఇంకా చాలమంది సభ్యులు మాట్లాడవలసి ఉంది.

శ్రీ కె.పి. వివేకానంద్:- లాస్ట్ అధ్యక్షా, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లపై శాస్త్రీయత గురించి చెప్తున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, శ్రీహరి గారి గురించి, ముదిరాజ్‌ల గురించి మాట్లాడే అర్హత ఉందా అధ్యక్షా. రాష్ట్రంలో ఒక్క ముదిరాజ్‌కు కూడా..., కేవలం ఈటల రాజేందర్ గారి మీద కోపం తోటి, ఒక్క ముదిరాజ్‌కు కూడా మీరు టికెట్టియ్యలే. అట్లనే, మేము చేసిన కమిషన్‌ను, మేము చేసిన కులగణన గురించి ఫస్ట్ నుంచి కూడా మీరు వ్యతిరేకంగానే ఉన్నారు. ఈరోజు కూడా అదే పరిస్థితి.

మీరు కూడా 12% ముస్లిం రిజర్వేషన్లు, అదేవిధంగా 10% ట్రైబల్ రిజర్వేషన్లు పెంచాలని కేవలం తీర్మానం చేసి పంపించిన్రు. మరేమయ్యింది? పదేళ్ళ తరువాత ఎలక్షన్స్ ముందు..., మేము అదే చెప్పినం. లంబాడా సోదరులను ఎస్టీలలో కలిపిన తరువాత ఎన్టీ రామారావుగారు 2% అదనంగా రిజర్వేషన్లు చేశారు. మాకు అప్పటివరకు ఎస్టీలకు 4% రిజర్వేషన్లు ఉండె, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావుగారు చేయడం జరిగింది. కాబట్టి, మీరు కూడా ఇప్పుడు చెయ్యొచ్చని అంటే, లేదు లేదని మీరు సెంటర్‌కి పంపారు. సెంటర్ ఏమి చేసింది, ఆ రెండు కేటగిరీలకు సంబంధించి అట్లనే పెట్టుకుంది. లాస్ట్‌కు మళ్ళీ ఏదైతే ట్రైబల్స్ డిమాండ్ చేశారో, దాని ప్రకారం మళ్ళీ 10% రిజర్వేషన్, స్టేట్‌లో మీరు చేయడం జరిగింది.

ఈరోజు మేమొక నమ్మకంతో, విశ్వాసంతో చిత్తశుద్ధితో అందరినీ పరిగణనంలోకి తీసుకుని మేము పంపిస్తూ ఉంటే, పొద్దున్న బానే మాట్లాడారు. మరి సాయంత్రం ఏమైందో అర్థమయితలేదు. సాయంత్రానికి వచ్చేసరికి మొత్తం శాపనార్థాలు, అబ్జెక్షన్స్... ఓ.కే. ఏకగ్రీవంగా పంపిద్దాం. ఏమన్నా ఇబ్బందులుంటే కూడా మీ అందరినీ పరిగణనలోకి తీసుకుని సీఎం గారు ఢిల్లీ దాకా పోదామని చెప్పడం కూడా జరిగింది. కాబట్టి, ఒకసహృదయంతో, మంచి ఉద్దేశంతో సక్సెస్ కావాలని మీరు కోరుకోవాలి గానీ, చచ్చిపోయినటువంటి రాజీవ్‌గాంధీ గారిని, ఇందిరాగాంధీ గారిని... వాళ్ళను కూడా మొత్తం ఇందులోకి లాగి, వాళ్ళేదో వ్యతిరేకులని.., వాళ్ళు సంక్షేమం కోసం పనిచేసినటువంటి వాళ్ళు, దేశం కోసం త్యాగం చేసినటువంటి వాళ్ళు. మీరు వన్‌సైడ్‌గా... తప్పు, తప్పని అంటున్నారు. తప్పెక్కడా లేదు.

వాస్తవానికి ఈరోజు రాహుల్‌గాంధీగారు నిబద్ధతతో తీసుకున్నటువంటి నిర్ణయం, మనమెంతున్నమో మనకంత వాటా కావాలని వారు తీసుకొచ్చినటువంటిది, ఈ డిమాండ్, ఈ పోరాటం. కాబట్టి, దయచేసి, ఈ వేర్వేరు డిమాండ్స్ కాకుండా..., మీరు ఆరోజు ఎట్లయితే ముస్లిమ్‌లది, ఎస్టీలది ఎట్లయితే..., మీరు చేయాలనుకుని పంపించిన్రా, లేకపోతే సెంటర్ ఆపుతదని పంపిచిన్రా, నాకు అది చెప్పండి. చేద్దామనుకుని పంపించారా, లేకపోతే కేంద్రం ఆపుతదని పంపించారా? కాబట్టి, ఈరోజు మేము 50 రోజులు అన్ని రకాల ప్రికాషన్స్ తీసుకొని, అన్ని రకాలుగా న్యాయనిపుణుల సలహా తీసుకొని... ఇవన్నీ తీసుకొని చేస్తే, పదే పదే పదే పదే నమ్మకం లేదు..., మీరొక దిక్కేమో కులగణనలో పాల్గొనరు, మేము చేస్తేనేమో తప్పు అంటారు. మా కులగణనే తప్పని అంటారు. ఇంకోటి తప్పంటారు. ఇది పద్ధతి కాదు.

దీన్ని అందరం హర్షించాలి. ఇన్నేళ్ళ తరువాత వెనకబడిన వర్గాలకు ఒక రిజర్వేషన్, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఇవ్వబోతున్నటువంటి ఈ రిజర్వేషన్‌ను ఖచ్చితంగా సాధించాలి అనే పట్టుదల మనందరికీ ఉండాలి. ఈరోజు బీజేపీ వాళ్ళ వైఖరి మనకర్థమయ్యింది. ఒక దిక్కు ఎంపీలంటారు, ఇది అసాధ్యం, అసలు సాధ్యం కాదని. వాళ్ళే అన్నారు ముందుగాల, ఈటల గారు కూడా అన్నారు మొన్నొకరోజు ఒక మీటింగులో. ఇది సాధ్యమెట్లయితది? అంటే, ఈ రాష్ట్రంలో అది సాధ్యం కాదని వాళ్ళు ముందే ప్రిపేర్ అయిపోతున్నారు. ఎందుకంటే, వాళ్ళు వ్యతిరేకం. అనేక రాష్ట్రాల్లో జరిగిన కులగణనను వాళ్ళు వ్యతిరేకించారు. వెనకనుంచి వెన్నుపోటు పొడవడం, అంటే వాళ్ళు కొన్ని కొన్ని కులగణన జరిగినటువంటి రాష్ట్రాలలో ఇబ్బందులు పెట్టారు. కాబట్టి, వాళ్ళకిష్టం లేదు. మీకు తెలుసు. పీఎంఓ ఆఫీసులోనే అసలు బడుగు, బలహీనవర్గాలకు సంబంధించిన ఆఫీసర్స్ యొక్క సంఖ్య కూడా చాలా చాలా తక్కువగా ఉందని రాహుల్‌గాంధీ గారు బయటకి తీయడం జరిగింది. సో, ఇదంతా ఉంది కాబట్టి, అక్కడ ఆయన అన్నీ చూసిండు కాబట్టి, ఈరోజు ఈ కులగణన చేపట్టాలని ఒక లక్ష్యంతో, ఒక చిత్తశుద్ధితో ఒక యజ్ఞంలా చేసిన దాన్ని కూడా, పదే పదే పదే పదే ఇలా పబ్లిక్ ఒక అనుమానం కలిగించేరకంగా మాట్లాడడం సరైనది కాదు.

మీరు పొద్దున్న సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన్రు. సాయంత్రం అయిపోయేసరికి రెవెూ లాగా మారిపోయినట్లుంది. ఏదో అపరిచితుడు లెక్క అయిపోయినట్లు అనిపిస్తోంది నాకు. కాబట్టి, దయచేసి ఆమోదించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- వివేకానంద్ గారూ, ఇంకా మాట్లాడవలసిన సభ్యులు చాలా మంది ఉన్నారు. దయచేసి, కంక్లూడ్ చేయండి.

6.30 సా. **శ్రీ కె.పి.వివేకానంద్**:- సార్ ఇది important subject Sir, అందరికీ ఉపయోగపడేది. ఈరోజు సంపూర్ణంగా మద్దతివ్వడమే కాదు, ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను, ఖచ్చితంగా ఈ బిల్ పాస్ కావాలని చెప్పి నేను మనస్ఫూర్తిగా భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

నేనేమంటున్నానంటే, దీంట్లో మనము అక్కడకు పోకముందే...

(అంతరాయం)

మంత్రిగారు ఏది చెప్పినా అది సక్సెస్ కావాలి. సక్సెస్ కావాలి. ఎందుకంటే, ఇది సుదీర్ఘంగా దగ్గర దగ్గర ఆరు, ఏడున్నర దశాబ్దాల నుంచి జరుగుతున్నటువంటి పోరాటం. ఏడున్నర దశాబ్దాలుగా జరుగుతున్నటువంటి పోరాటం. దీంట్లో లోటుపాట్లని.. సీతక్కగారు కూడా దీనిని తప్పుగా తీసుకోవద్దు.. నా అభిప్రాయం ఏమిటంటే, అనుమానం ఇక్కడున్నవాళ్ళకు కాదు, ప్రజల గొంతుకై మనం మాట్లాడాలిక్కడ. బీసీ సంఘాలు.. ప్రొఫెసర్ పేరు కూడా తీసుకున్నాం, ముఖ్యమంత్రిగారు ప్రొఫెసర్ పేరు కూడా చెప్పారు. నేను మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, రేపు పొద్దున్నే గతంలో ముఖ్యమంత్రిగారు ప్రొఫెసర్లను కలిసి మీటింగ్ ఏర్పాటు చేయండి. వాళ్ళు పార్టీకి సంబంధించిన వ్యక్తులు కారు. ఈరోజింత మెటీరియల్ తీసుకువచ్చామంటే రాజకీయంగా మనకు చదవనీకి టైం ఉంటుందా? వారిట్ల ఉందని చెబితే, వారిని పిలిపించి మాట్లాడి.. ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ అన్నీ మా ముందు బెట్టి మీరు చెప్పండి, మేము చెప్పలేకపోయాము, మా మాట పరిగణనలోకి తీసుకోలేదని చెప్పినందుకే, ఇది.. ఇంకా మెటీరియల్ చాలా ఉంది. మమ్మల్ని చెప్పనిస్తలేరు కానీ.. మేము తప్పేమీ చెబుతలేం. విద్య, ఉద్యోగం అనేది మన పరిధిలో తీసుకునేదే, దీనికి మనం ఏం చేయాలి, సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయం ప్రకారం బీసీ రిజర్వేషన్ పెంపుకు సామాజిక, విద్య, వెనుకబాటుతనం balancedగా చేయాలంటే, అంటే, తులనాత్మకమైన అధ్యయనం జరిపేందుకు బీసీ కమిషన్ నిర్దిష్టమైన terms of reference ప్రభుత్వం ఇవ్వాలి. బీసీ కమిషన్‌కే, నిరంజన్‌గారున్నారు, ఎవరికీ ఇచ్చే అవసరం లేదు. ఈ దిశగా మొదట 1994లో పాత బీసీ కమిషన్ యాక్ట్‌ను సవరించి, నూతన కేంద్ర బీసీ కమిషన్ యాక్ట్‌ను పరిగణనలోకి తీసుకొని, రాష్ట్రబీసీ కమిషన్‌కు చట్టబద్ధత అధికారం కల్పించి, సరిపడ సిబ్బంది, నిధులు బీసీ కమిషన్‌కు కల్పించి, శాస్త్రీయ అధ్యయనం జరిపేందుకు సర్కారు సహకరిస్తే, అన్ని రంగాల్లో విస్తృత, తులనాత్మక అధ్యయనం జరిపిన తరువాత బీసీ కమిషన్ సహేతుకమైన రెకమెండేషన్స్‌కున్న నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన తరువాత బీసీ కమిషన్ నివేదికను శాసన సభ, పరిషత్తులో చర్చ పెట్టి, సభ అమోదం పొందిన తరువాత, చట్టం చేసి, కేంద్రానికి పంపి, 9వ షేడ్యూలులో చేర్చినప్పుడు, అప్పుడు మన చిత్తశుద్ధి బయటపడుతది. ఇది నా own statement కాదు. ఇది మనకు నిపుణులు, మన ప్రొఫెసర్స్, మన ఉస్మానియా, కాకతీయ యూనివర్శిటీ, మన బడుగు, బలహీన వర్గాలకు చెందినటువంటి సుదీర్ఘమైన అనుభవం ఉన్నటువంటి మన ప్రొఫెసర్స్, రీసెర్చ్ స్కాలర్స్ ఇచ్చిన సమాచారం ఇది అధ్యక్షా. నేను రిక్వెస్ట్ చేస్తా ఉన్నా పొన్నం ప్రభాకర్‌గారిని టైం ఇవ్వమని చెప్పండి, దయచేసి టైం ఇవ్వమని చెప్పండి. వాళ్ళందరితో మీటింగ్ ఏర్పాటు చేసి, దీంట్లో రాజకీయం అవసరం లేదు. మాకు ఎలాంటి భేషజాలు.. మా అధినేత, మా కేసీఆర్‌గారు ఒకటే మాట చెబుతారు. మన రాష్ట్రానికి, ప్రజలకు మేలైనది ఏదైనా సరే, మీరు పూర్తిగా సహకరించండి, వారి వెంబడి ఉండండని పదే పదే చెబుతా ఉంటారు.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

కానీ, ఒక్క మాట బాధ అనిపిస్తుంది.. ఏ మాటకామాట..ఈ సందర్భంగా మీ ఛైర్ respect ను కాపాడాలి, సభకు గౌరవం ఉండాలి, మా లీడర్ ఆఫ్ ది హౌజ్ అందరికీ ఆదర్శంగా ఉండాలి, మొన్న మాట్లాడిన భాషతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాను. చాలా బాధపడుతున్నాం. ఇలాంటి భాష ఎవరూ కూడా మాట్లాడలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి...ప్లీజ్..

శ్రీ కె.పి.వివేకానంద్:- బీసీ రిజర్వేషన్స్ పైన బీజేపీ కూడా ..బీజేపీ కూడా డే–1 నుండి మోసం చేస్తూనే ఉంది. మండల్ కమిషన్ పెద్దయెత్తున ఉద్యమం చేపడితే కమండల పోరాటం అని స్టార్ట్ చేసి ఆరోజు నుండి కూడా బీజేపీ పక్కదోవ పట్టించారు. 2021లో మొన్న కేంద్ర మంత్రి... 2018 నాటి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ గారు ఏమి హామీ ఇచ్చారు? 2021 జనాభా లెక్కల సేకరణలో బీసీ కులాల వివరాలకు సహకరిస్తామని చెప్పి మాట ఇచ్చి, వారు కూడా మోసం చేశారు.

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి...ప్లీజ్..

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, వారు గతంలో ఏమి చేశారో.. ఇప్పుడు బీజేపీ సపోర్ట్ చేస్తామన్నాక ఎందుకు మళ్ళీ అవన్నీ గెలుకుడు? కన్‌క్లూడ్ చేయండని చెబుతుంటే, terms and conditions ఫిక్స్ చేయడం కాదు, నేను మీ ద్వారా సభ్యున్ని కోరుతున్నాను, ఇన్నిసార్లు నేను interfere అయ్యే అవకాశం నాకొద్దు. కానీ, ఖతం చేయమంటే, వారు కంటిన్యూ చేస్తూనే ఉంటే ఎట్లా సార్?

శ్రీ కె.పి.వివేకానంద్:- లాస్ట్ అధ్యక్షా, గతంలో అశాస్త్రీయ పద్ధతిలో కూడా EWS Reservation తీసుకువచ్చి, చట్టం చేసి, రాష్ట్రాల మెడల మీద కత్తి పెట్టి implement చేయించారు ఈ బీజేపీ ప్రభుత్వం.

(అంతరాయం)

ఎందుకంటే, వారు పోతూ మనకు మోసం చేశారు. మనకి భవిష్యత్తులో ఇబ్బంది పెడుతారు. ఇంకొకటి, OBC వర్గీకరణపై జస్టిస్ రోహిణీ కమిషన్ నివేదికను కూడా అమలు పరుచకుండా MBCలను మోసం చేయడం జరిగింది. కాబట్టి ఈరోజు మనం పైనకు పోతే అనుకూలించే వ్యక్తులు లేరు. మోసం చేసే వక్తులున్నారు. అసంపూర్ణంగా పోవద్దు. కంప్లీట్‌గా మనం కేంద్రం మీద యుద్ధంకి పోతున్నాం. అన్ని తయారు చేసుకోవాలి. బాంబులు, గన్‌లు అన్నీ రెడీ చేసుకొని, బాడీ బిల్డింగ్ చేయాలి, ఎక్సర్‌సైజ్ చేయాలి, అందరూ కలిసికట్టుగా పోతేనే మనం కేంద్రంలో ఫైట్ చేయొచ్చు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- బీర్ల ఐలయ్య గారు...

(అంతరాయం)

శ్రీ బీర్ల ఐలయ్య:- ఎంతసేపు అధ్యక్షా..వాళ్ళకి యాభై నిముషాలు ఇచ్చారు. మీరు సూచన, సలహాలివ్వమంటే, శాపనార్థాలు పెడితే ఎలా? బీసీ బిల్లు పాస్ అయ్యేట్లు చూడాలి గానీ, శాపనార్థాలు....

(అంతరాయం)

శ్రీ పొన్నం ప్రభాకర్:- బీసీలకు సంబంధించి తీర్మానం అంటే వారు పూర్తిగా మజాక్‌గా తీసుకుంటున్నారు. గౌరవ సభ్యులు వందసార్లు కోరుతుంటే కూడా కావాల్సికొని దీనిని అనేక రకాలుగా టెంప్టేషన్.. రాజకీయపరంగా వైషమ్యాలొద్దు, సింగిల్ రిజల్యూషన్ ఉండాలి.. బీజేపీకి dead against పార్టీకావచ్చు మేము రాజకీయంగా, కానీ, ఈ అంశం మీద అందరి సహకారం తీసుకోవాలని ముందుకపోతుంటే, మీరేమి మాట్లాడుతున్నారు? మీరేమి మాట్లాడుతున్నారు? గన్‌లతో కొట్లాడేదా ఇది? రాజకీయ నిర్ణయం ద్వారా జరగాలని చెబుతా ఉంటుంటే మీరు గన్‌లు, తుపాకీలు పట్టుకోమంటే...కన్‌క్లూడ్ చేయాలి అధ్యక్షా, ఇంతసేపు మాట్లాడితే ఎలా? నేను రెండు, మూడు సార్లు సలహాలు చెప్పానా, విజ్ఞప్తి చేసినా, ఇన్ని సార్లు చెబుతున్నా, వారెందుకు పాటిస్తలేరు, మనకు ఉద్దేశ్యం లేదనట్టా? అన్ని హర్డిల్స్ ఒకటి తరువాత ఒకటి తీసుకువచ్చి, చదువుకున్న మేధావులు, ఐ.ఏ.ఎస్. అధికార్లు, న్యాయవాదులు అందరూ కలిసే చేశాం కదా? ఏం పని సార్ ఇది, చాలు సార్, మస్త్ మాట్లాడారు, చాలా చెప్పారు, పొద్దున మీ పార్టీ గౌరవసభ్యులు మద్దతిచ్చారు, చాలు. ఇంకేంటి కన్‌క్లూడ్ అంటే, పొద్దున లేసినా నుంచి రాజకీయ వైషమ్యాలు పుట్టించే ఒక.. ఏకగ్రీవంగా ఉండాలి, ఒకే గొంతుండాలి అంటుంటే దానికి మళ్ళీ వైషమ్యాలు సృష్టించడం ఎందుకు సార్? వారిలో సిన్సియారిటీ ఏముంది? బలహీన వర్గాల గురించి పాజిటీవ్‌గా మాట్లాడుతారనుకుంటే వారట్ల మాట్లాడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- వివేకానంద్‌గారు.. కన్‌క్లూడ్ చేయండి...ప్లీజ్..

శ్రీ కె.పి.వివేకానంద్:- సంపూర్ణంగా బిల్‌కు మద్దతు తెలియజేస్తున్నాను. గన్ అంటే గన్ అని కాదు, అస్త్రాలతో అన్నీ రెడీ చేసుకుని ఉండాలని నా ఉద్దేశ్యం తప్ప గన్ అంటే నిజం గన్‌లు కావు అధ్యక్షా. Seriousness of the subject నిజంగా ఉంది. అందుకే 12 మంత్రులలో ఇద్దరే ఉన్నారు. అయినా సరే, పోనీలేండి అధ్యక్షా..బీసీలంటే చిన్న చూపు కాబట్టి అలాగే ఉంటది. కాకపోతే..

(అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

సంపూర్ణంగా మద్దతిస్తూ బిల్ పాస్ చేయించాలని చెప్పి, ఈ బిల్‌కి మద్దతిస్తూ, ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- బీర్ల ఐలయ్య గారు...

శ్రీ బీర్ల ఐలయ్య (గవర్నమెంట్ విప్) :- బీసీ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. తెలంగాణ ప్రభుత్వం ఇవాలొక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మా బీసీలకు పెద్దపీట వేసే విధంగా, బీసీల దశ, దిశ మార్చే విధంగా ఈ బిల్లుండబోతోంది. సోషల్ జస్టిస్‌కు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ. ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీగారు, ఏదైతే భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ పోయేటప్పుడు భారతదేశ ప్రజల స్థితిగతులు తెలుసుకొని మేమెంతో, మాకంత వాటా ఉండాలనే ఉద్దేశ్యంతోటి రాహుల్‌గాంధీగారి ఆలోచనలు మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు తెలంగాణలో మొదటిగా implement చేసి, గత బ్రిటీష్ పాలనలో 1931లో జరిగిన కులగణనను మళ్ళీ మా ప్రభుత్వం మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వాన, సుమారు 55 రోజులు, 1 లక్ష 3 వేల ప్రభుత్వ ఉద్యోగులతోటి స్పష్టంగా కులగణన చేసి దాంట్లో మా బీసీల వాటా తేల్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, మా బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌గారికి నిజంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రం మొత్తం కులగణన సర్వే కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేసి, అసెంబ్లీలో ప్రవేశపెడితే, భారతదేశంలో ఉన్నటువంటి మిగతా రాష్ట్రాలన్నీ కూడా ఇవాళ తెలంగాణ వైపు చూస్తున్నాయి. స్వతంత్రం వచ్చిన తరువాత మొదటగా తెలంగాణలో బీసీల కులగణ జరిగింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ఖరారుకు రాష్ట్రప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ కూడా గత నవంబరులో నిర్వహించింది. దానికి ఛైర్మన్‌గా విశ్రాంత IAS ఆఫీసర్ భూసాని వెంకటేశ్వరరావు గారిని నియమించింది. అదే కాకుండా, కార్యదర్శిగా బీసీ గురుకులాలకు సంబంధించిన సొసైటీ కార్యదర్శి సైదులును కూడా నియమించినాం. రాజ్యాంగంలోని నిబంధనకు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు లోబడి స్థానిక సంస్థల వారీగా దామాషా పద్ధతిలో కల్పించాల్సిన రిజర్వేషన్ల ప్రతిపాదికను ప్రభుత్వం కమిషన్‌కు సూచించడం జరిగింది. అదే కాకుండా, ఈ వివరాల ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు 46.20 శాతం ఉండగా, ముస్లింలను కలుపుకొని 56.33, ఇవాళ మేము బీసీలం 56.33 అని తెలిసిందంటే, అది కులగణనతోటే సాధ్యమైంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, మా మంత్రులు చేసిన గొప్ప విజయం. దీన్ని బీసీలందరూ కూడా వాడుకొని రేపు అన్ని విధాలా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి, ఇవాళ ప్రతిపక్షాలు గానీ, మిత్ర పక్షాలు గానీ ముక్త కంఠంతోటి ఈ బీసీలకు జరిగే మేలు కొరకు మీరందరూ సహకారం చేయాలని మేము సభ ద్వారా కోరుతున్నాము.

6.40 సా. అదేకాకుండా అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, విద్యా సర్వేలో రాష్ట్రం మొత్తం 98.08 శాతం పాల్గొంటే, కేవలం 3.01 శాతం మాత్రమే పాల్గొనలేదు. కల్వకుంట్ల కుటుంబమే కులగణనలో పాల్గొనకపోతే, వాళ్లకు బి.సిల మీద చిత్తశుద్ధి ఏ రకంగా ఉందో, గత పదేళ్ళల్లో బి.సిలను ఏ రకంగా వారు అణగదొక్కారో ప్రజలు చూసే కదా బి.సిలంతా ఏకమై ఈరోజు ప్రజాపాలన తీసుకువచ్చి ఇక్కడ కూర్చోపెట్టారు అధ్యక్షా.

దేశంలో మొదటి సారిగా కులగణన చేపట్టినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందుకోసం ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి శాస్త్రీయ పరంగా తప్పులు జరగకుండా భారీ కసరత్తు చేసి కులగణన కార్యక్రమాన్ని చేపట్టింది.

దీనికోసం లక్షా మూడువేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు ట్రైయినింగ్ ఇచ్చి, 50 రోజులు కులగణన కార్యక్రమాన్ని చేశారు అధ్యక్షా. ఎక్కడా కూడా తప్పులకు తావీయకుండా.. అంటే అధ్యక్షా బాధ అనిపిస్తుంది., 90 ఏళ్ళ తరువాత తరువాత జరిగిన కులగణన వలన మా బి.సిలలో కొంత ఆశ చిగురించింది. గౌరవ ముఖ్యమంత్రిగారి వల్ల, గౌరవ బి.సి. సంక్షేమ శాఖ మంత్రి మా పొన్నం ప్రభాకర్ గారి వల్ల బి.సిలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మళ్ళీ అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందనే ఆకాంక్ష ఉంది. దీన్ని అందరూ స్వాగతించాలని కోరుకుంటున్నాము.

రాష్ట్రంలో మొత్తం కుటుంబాలు 1 లక్ష 15 వేల 134 ఉండగా దాంట్లో 3 కోట్ల 50 లక్షల 77 వేల 554 మంది పాల్గొన్నారు అధ్యక్షా. మా బి.సిల లెక్క ఇప్పుడు తేలింది. ఈ రాష్ట్రంలో 1 కోటి 64 లక్షల 9 వేల 177 మంది మా బి.సిలు ఉన్నారు. రాష్ట్రంలో కులాల సర్వేను చేపట్టడమే కాక, ఈ తీర్మానాన్ని శాసన సభ, మండలిలో ప్రవేశ పెట్టి ప్రభుత్వం ఆమోదించింది అధ్యక్షా.

తెలంగాణ రాష్ట్రంలో చేసిన కులగణన అన్ని వర్గాల ప్రజలకు, వారి అభ్యున్నతికి ఉపయోగకరంగా నిలుస్తుంది. రాజకీయాలలో ఎలా ముందుకు వెళ్ళాలో ఇది ఒక దిక్సూచిలా అవుతుందని మా ప్రియతమ నాయకుడు రాహుల్‌గాంధీగారు చెప్పారు. పరిపాలన ఎలా చేయాలనే దానికి ఒక డిజైన్‌లా ఈ సర్వే ఉపయోగపడుతుంది. కులగణన రాష్ట్రానికే కాదు ఈ దేశానికే ఒక రోల్ మోడల్‌గా తయారైంది అధ్యక్షా.

ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు, ఇందిరా గాంధీగారు తిండి, బట్ట, ఇళ్ళు – రోటీ, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో ముందుకు పోతే, దాని తరువాత రాజీవ్ గాంధీగారు ఈ దేశానికి విద్యుత్, రహదారులు, నీళ్ళు అనే నినాదంతో ముందుకుపోయారు. మరి ఈరోజు మా సోనియా గాంధీగారు, మల్లికార్జున ఖర్గేగారు, రాహుల్ గాంధీగారు విద్య, వైద్యం, ఉద్యోగాలు సామాజిక న్యాయం అనే నినాదంతో ముందుకుపోతున్నారు అధ్యక్షా.

రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి సిద్ధంగా ఉన్నాము. చట్ట బద్ధత ఇవ్వడానికి పార్టీ పరంగా కూడా మా ముఖ్యమంత్రిగారు తప్పకుండా బి.సిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చారు. ఏదైతే 2014వ సంవత్సరంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తే అందులో బి.సిల జనాభా కంటే ఇప్పుడు అధికంగా బి.సిలు ఎక్కువగా ఉన్నారని సర్వేలో తేలింది అధ్యక్షా. అప్పట్లో వారు చెప్పింది 51.09 శాతం అయితే, ఇప్పుడున్నటువంటి కులగణన సర్వేలో మా బి.సిలు 56.33 శాతం ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా 1953వ సంవత్సరం నెహ్రూ ప్రభుత్వం మొదట దాదా సాహెబ్ కాకా కాలేల్కర్ నేతృత్వంలో బి.సి. కమిషన్ ఏర్పాటు చేస్తే, 1958వ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం 52 శాతం బి.సిలు ఉన్నట్లు తెలిసింది అధ్యక్షా.

దేశంలో 3473 కులాలు ఉన్నాయని గుర్తించారు. 330 కులాలు బి.సిలు ఉంటే, వారిని అత్యంత వెనుకబడిన వర్గంగా పేర్కొని ఒ.బి.సిలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పించి కమిషన్ ఏర్పాటు చేసింది అధ్యక్షా. ఇందిరా సహానీ వర్సెస్ భారత ప్రభుత్వం వ్యాజ్యంలో సుప్రీంకోర్టు అనుమతిపై జాతీయ వెనుకబడిన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 1993వ సంవత్సరం పార్లమెంటు దానిని ఆమోదించి చట్టాన్ని అనుసరించి National Backward Class ని ఏర్పాటు చేసింది. ఇది బి.సి.లపై ఏర్పడిన ప్రత్యేక చట్టం. ఫిబ్రవరి 4వ తారీఖు సోషల్ జస్టిస్ చేయాలని మా ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి. గత పదేళ్ళుగా బి.ఆర్.ఎస్ వాళ్ళు బి.సిలను అణిచివేసి ఏ రకంగా ఉపాధి ఇవ్వకుండా., వారి పాలనలో బడ్జెట్‌లో కూడా 55 వేల కోట్ల బడ్జెట్ అని చెప్పి ఏ ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వ హయాంలో కార్పోరేషన్ ఏర్పాటు చేసి 3000 కోట్ల రూపాయలు అని చెప్పి కనీసం మూడు కోట్లు కూడా ఖర్చు చేయలేదు అధ్యక్షా. 2018వ సంవత్సరంలో బి.సి మంత్రిత్వ శాఖను కూడా తీసేశారు. మళ్ళీ బి.సిల మీద వారికి ప్రేమ, అప్యాయత ఉన్నట్లుగా చూయిస్తారు. 2018వ సంవత్సరంలో మంత్రిత్వ శాఖనే రద్దుచేసినటువంటి పార్టీ అధ్యక్షా వారిది.

అదే కాకుండా 2019వ సంవత్సరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం ఉన్న బి.సి రిజర్వేషన్‌ని 24

శాతానికి తగ్గించడం వల్ల ఈ రాష్ట్రంలో మా బి.సి బిడ్డలు 13,346 మంది ఈరోజు రాజకీయంగా నిరుద్యోగులుగా తయారైనారు అధ్యక్షా. ఈరోజు మా కాంగ్రెస్ పార్టీ, మా రాహుల్ గాంధీ గారు, మా ప్రియతమ నాయకుడు రేవంత్‌రెడ్డి గారు, మా మంత్రులందరూ కూడా బి.సిలకు పెద్దపీట వేయాలి, బి.సిలు రాజకీయంగా కూడా ఎదగాలని చూస్తున్నారు.

గత ప్రభుత్వం వాళ్ళు బి.సిలను అణగదొక్కాలని చూస్తే చివరికి ఏమైంది అధ్యక్షా? బి.సిలు గొర్రెలు, బర్రెలు కాసుకోవాలి, గౌండ్లు చెట్లెక్కాలి, ముదిరాజులు చేపలు పట్టాలి ఇదా అధ్యక్షా? దీనికి భిన్నంగా మార్పు రావాలి. ఈరోజు మా ముఖ్యమంత్రిగారి నాయకత్వాన, మా భట్టి అన్నగారి నాయకత్వాన బి.సిలలో ఉన్న కులవృత్తులు కూడా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదగాలనే ఉద్దేశ్యంతోటి 42 శాతం రిజర్వేషన్ కోరుకుంటున్నాము అధ్యక్షా. మరి దీన్ని కూడా ఒప్పుకోకపోతే ఎట్లా అధ్యక్షా. పొన్నం ప్రభాకర్ గారు అవసరమైతే అందరు సభ్యులను ఢిల్లీకి తీసుకుపోతాను అన్నారు. మీరు రండి, ఢిల్లీకి వెళ్ళి కొట్లాడుదాం, పార్లమెంటులో ధర్నా చేద్దాం తప్పకుండా బి.సిలకు దక్కాల్సిన 42 శాతం వాటాను దక్కించుకుందామని ఈరోజు సభలో బిల్లును పెట్టారు అధ్యక్షా. దీనికి అందరూ మద్దతునిచ్చి ముందుకుపోవాల్సిన అవసరముంది. నిజంగా మా రాహుల్ గాంధీగారి ఆలోచన మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు అమలు పరిచి, ఈ బిల్లును ఈరోజు అసెంబ్లీలో చర్చకు పెట్టి దీన్ని ఆమోదింపచేసినందుకు ప్రత్యేకంగా మా రాహుల్ గాంధీగారికి, మా రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా. జైహింద్.

శ్రీ వాకిటి శ్రీహరి(మక్తల్):- అధ్యక్షా, బి.సి బిల్లు పై చర్చలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. చాలా సంతోషం అధ్యక్షా. చట్టసభల్లో ఈ వెనుకబడిన జాతులు దాదాపు వందల సంఖ్యలో ఉంటే.. అంటే కొంత మందికి మాత్రమే అవకాశం చట్టసభలకు వచ్చే అవకాశం వచ్చింది, వెనుకబడ్డ జాతులు 90 శాతం ఇంకా అసెంబ్లీ గడపని, పార్లమెంటు గడపని తొక్కలేదు. వారికి ఆ అవకాశం కల్పించాలనే మంచి ఆలోచనతో ఈదేశంలో 'జిత్‌నా ఆబాదీ- ఉత్‌నా హిస్సేదారి' అని ఎవరెంతో వాళ్ళకంత అని సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలు చేపించారు. ఖచ్చితంగా ఈ నిర్ణయాన్ని.. మా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీగారు చెప్పిన మాటను, తెలంగాణలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వర్యులు బి.సి బిడ్డ కాకున్నా కూడా ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. కులాల సర్వే జరిగిన తరువాత ఖచ్చితంగా యువకుల లోపల ఒక ఆలోచన వస్తది అధ్యక్షా. మా కులం ఇంత మంది బి.సిలం ఉన్నామని ... ఈరోజు సూచించిన 42 శాతం రిజర్వేషన్ ఏదైతే ఉందో ఇది లోకల్ బాడీలకే కాకుండా అసెంబ్లీలో, పార్లమెంటులో ఎంతమంది బి.సిలు ఉన్నారని చూస్తే అది ఖచ్చితంగా బాధపడే అంశం అధ్యక్షా. రేపు బి.సిలకు అధికారం వస్తదేమో అనే ఆలోచన క్షణమైనా మనసులో పెట్టకుండా, ఒక బి.సి బిడ్డ కాకున్నా కూడా కుల సర్వే చేయించి బహిర్గతంగా.. అధ్యక్షా ఈ వేదిక మీద నేనొక విషయం తెలియజేయాలనుకున్నాను. నేను మొట్టమొదటిసారిగా ఎం.ఎల్.ఏగా గెలిచాను. ఇక్కడ నుంచి పొన్నం ప్రభాకర్ గారు బి.సి మంత్రి వర్యులు ఈ బిల్లు కోసం ఉదయం నుంచీ తాపత్రయపడే విధానం చూస్తుంటే.. ఎక్కడ ఏ కోశాన ఈ బిల్లు ఆగుతదేమో, ఆపుతారేమో లేదా దీన్ని ప్రక్కదోవ పట్టిస్తారేమో, ప్రక్కదోవ పట్టిచ్చే వాళ్ళ వలలో బిల్లు పడిపోతదేమో అని ఆయన పడుతున్న తపన చూస్తావుంటే అది నిజంగా ఎంతో అభినందనీయం. ఆయన లేచి లేచి మిమ్మల్ని మొక్కుతున్నాడు. మాట్లాడిన ప్రతీ సభ్యుడినీ మొక్కుతున్నాడు. మీకు దండం పెడతా, దండం పెడతా ఈ బిల్లు పాస్ కానీయండి అని ఆయన అడుక్కునే విధానంలో ఆవేదన ఉంది అధ్యక్షా, బాధ ఉంది. ఎందుకు ఆవేదన, ఎందుకు బాధ అంటే ఇంతకు ముందు మాట్లాడిన ప్రతి ఒక్కరూ కూడా.. మాట్లాడుతున్న ప్రతి సభ్యునికీ సబ్జెక్టు గురించి చెప్పించి చెప్పించి మాట్లాడిపించిన సందర్భాలు చూస్తుంటే నిజంగా బాధ అనిపించింది అధ్యక్షా. ఇంతకు

ముందు మా ప్రధాన ప్రతిపక్ష సభ్యుడు మాట్లాడుకుంటూ మీ మంత్రులేరి? మీ సభ్యులేరి? అని అడుగుతున్నారు. ఇగో మా వివేకానంద అన్న మాట్లాడగానే ఒక్కరు కూడా ఉండకుండా అందరూ బయటకివెళ్ళిపోయారు. ఇదేనా అధ్యక్షా బి.సి మీద ఉన్న ప్రేమ, బాధ్యత?

6.50 సా. అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షానికి ఉండవలసిన బాధ్యత ఇదేనా? వాస్తవంలో గతంలో కూడా నేను చెప్పాను. 27శాతం ఉంటే కేసీఆర్‌గారు దాన్ని పెంచడానికి కృషిచేశారు. కొన్ని సందర్భాలలో వారు చెబుతుంటారు మేమే తెలంగాణ తెచ్చాం అని, కాని మేము, మీరు కాదు అధ్యక్షా. సకల జనులు కష్టపడి, సకల జనుల కష్టం చూసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అదే మాదిరిగా ఈ రోజు కూడా ఈ సభలో ఉన్నటువంటి బీసీ బిడ్డలంతా, పార్టీలకి అతీతంగా, రాబోయే తరాలకి మనం ఏదైనా ఇచ్చి పోయేదుంటే అది ఇటువంటి ఒక మంచి కార్యక్రమం అధ్యక్షా. అందుకని అందరూ దీనికి సపోర్టు చేయాలి, పార్టీలకు అతీతంగా. ఇదిగో, ఈ ఇబ్బందులు వస్తాయి, మనం దీనిని ఈ విధంగా అధిగమించాలి అని సబ్జెక్టుని ముందుకి తీసుకుపోవాలి తప్ప, వెనుకకు లాగకూడదు.

ప్రతి అక్షరం నేను పొల్లు పోకుండా విన్నాను. సూచిస్తున్నాను అంటారు, ఒక అడుగు ముందుకు వేయిస్తున్నారు, నాలుగు అడుగులు వెనుకకు వేయిస్తున్నారు. భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదెక్కడి ధర్మం అధ్యక్షా? కావలసింది ఇది కాదు అధ్యక్షా. ఏదన్నా సాధించాలి అనుకున్నప్పుడు, తెగించి, ముందుకు పోవాలి. ఏ సమస్యలొచ్చినా, వాటిని అధిగమించి, ముందుకు పోయే ప్రయత్నం చేయాలి. ఈ సమస్య ఒక్క రోజుతో కాదు. అనుభవజ్ఞులైన ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారితో ఒక సబ్ కమిటీని ఏర్పాటుచేసి, యాభై రోజులు సర్వే చేయించి, 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్‌ను పెట్టి, వారి మీద సూపర్‌వైజర్లను పెట్టి, నిక్కచ్చిగా శాస్త్రీయంగా చేసినట్లు ఇంతకుముందు పెద్దలు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పడం జరిగింది.ఎక్కడన్నా తప్పు జరిగినట్లు చెబితే నేను వినడానికి సిద్ధంగా ఉన్నామని కూడా వారు చెప్పారు. వారు అంత గట్టిగా, బలంగా, బల్లగుద్ది చెబుతున్నప్పటికీ కూడా మనం ఈ విధంగా అక్కడక్కడా ఆపుతూ, భయాన్ని కలిగించే ప్రయత్నం చేస్తుంటే, ఎక్కడ ఆగిపోతుందోనని మాకు భయం కలుగుతున్నది.

పొన్నం ప్రభాకర్‌గారు లేచిలేచి, వంగివంగి దండాలు పెట్టే స్థాయికి మనని మనం దిగజార్చుకుంటే సమాజం చూస్తా ఉంది అధ్యక్షా. బయట నాలుగు కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు. దాదాపు రెండు కోట్ల మంది బీసీ బిడ్డలు చూస్తున్నారు. ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం. ఈ నిర్ణయాన్ని బలపరుస్తున్నప్పుడు వెనక,ముందు చూడకూడదు అధ్యక్షా. బీసీల సంఖ్యాబలం ఎక్కువ ఉండొచ్చు. ఆ సంఖ్య అసెంబ్లీలో ఎక్కడుంది? ఆ సంఖ్య పార్లమెంట్‌లో ఎక్కడుంది? కులగణన కాదు అధ్యక్షా, చూసుకోవలసింది మన సంఖ్య. ఎందుకు ఈ దౌర్భాగ్యకరమైన పరిస్థితి వచ్చింది, ఇది రాకుండా ఉండాలంటే ఏం చేయాలనే దిశగా మంచి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన సందర్భంలో, భయపెట్టి, ఆగిపోయే విధంగా మాట్లాడుతున్నారు. ఆగిపోయే సందర్భాలు అది కోర్టులోనా, అసెంబ్లీలోనా, పార్లమెంటులోనా, ఎక్కడ ఆగిపోతుందో, ఆగిపోకుండా ఉండడానికి ఏం చేయాలి అనే రకంగా నిర్ణయాలు, సూచనలు, సలహాలు ఇచ్చి , మీరు మీటింగ్ పెట్టండి, కచ్చితంగా బిల్లు పాస్ చేసుకుందాం అనే రకంగా సహకారం అందించాల్సిన సందర్భం ఇది. ఉదయం ముఖ్యమంత్రిగారు పిలిచి మాట్లాడారు. అధ్యక్షా, ఉదయం నుండి ఇప్పటివరకు తినకుండా ఇక్కడే కూర్చున్నాం. ఎందుకంటే ఎప్పుడు మాట్లాడే అవకాశం వస్తుందో, ఇటువంటి మంచి నిర్ణయంలో ఇటువంటి అవకాశం మనం పోగొట్టుకోవద్దు, ఎప్పుడు స్పీకర్‌గారు పిలుస్తారేమోనని చెప్పి, ఉపవాసంగా కూర్చున్నాం అధ్యక్షా ఇక్కడ. ఎందుకు కూర్చున్నామంటే ఇటువంటి సందర్భం మాటిమాటికి రాదు. అది అదృష్టంగా భావిస్తున్నాం అధ్యక్షా. ఒక బీసీ బిడ్డ కాకపోయినా, ముఖ్యమంత్రిగారు ఓపెన్‌గా చెప్పారు– నా హయాంలో దీనిని చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నాను అని చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ఎప్పుడు అధ్యక్షా నిరూపించుకునేది? బీసీ బిల్లు పాస్ చేసుకుని, 27న సెషన్ అయిపోతే 28న ఢిల్లీకి వెళ్లి ప్రతి ఒక్కరి గడప తొక్కుదాం, భారతీయ జనతా పార్టీలో ఉన్న బీసీ నాయకులందరినీ కలుద్దాం,అదే మాదిరిగా మనతో

ఎంఐఎం నాయకులను తీసుకెళదాం, సిపిఐ నాయకులను తీసుకెళదాం అని చెబుతున్నారు.

నేను మీ ద్వారా ప్రతిపక్ష పార్టీలందరినీ ఒకటే కోరుతున్నాను. దయచేసి ఇటువంటి నిర్ణయం వచ్చినప్పుడు అధికారంలో ఉన్నామా, ప్రతిపక్షంలో ఉన్నామా అని కాకుండా, ఈ బిల్లుని మనం ఎట్లా పాస్ చేసుకుందాం, ఎలా ముందుకుపోదాం అని ఆలోచించాలి. మన సంఖ్య ఇంత తక్కువ ఉండకూడదు. బీజేపిలో ఒకరు, టిఆర్ఎస్‌లో ముగ్గురు, కాంగ్రెస్‌లో ఏడుమంది ఉన్నారు. తిప్పకొడితే పది, పన్నెండు మంది మాత్రమే. కాని సంఖ్యాపరంగా చూసుకుంటే దాదాపు 50 నుండి 60 మంది ఉండాలి, బీసీలం. ఎందుకు ఈ వెనకబాటుతనం? మన సంఖ్య ఎంతనో ఇప్పుడు తెలిసింది. మొన్నటివరకు కరెక్టు లెక్క లేదు. గతంలో ఒకటే రోజున సర్వే చేశారు. దాని రిపోర్టు బయటకే రాలేదు. ఎవరు ఎంతున్నారో తెలియలేదు. అందుకని నేను బాధతో వేడుకుంటున్నాను అధ్యక్షా. ఈ వేదిక ద్వారా, ఈ ఇచ్చిన అవకాశం ద్వారా, అసెంబ్లీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేలందరినీ వేడుకుంటున్నాను. దయచేసి అందరిని కలుపుకుని, ముందుకుపోయి, రిక్వెస్ట్ చేసుకుని, ఈ బిల్లు పాస్ చేసుకుందాం. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది, మనకొద్దు అనుకోవద్దు. కాంగ్రెస్ పార్టీ అడుక్కుంటా ఉంది. వేడుకుంటున్నది. ఈ చారిత్రాత్మకమైన ఘట్టం ఇప్పుడు కాకుంటే ఇంకోసారి అయ్యే అవకాశం లేదు అధ్యక్షా. ఈ సారి కాకపోతే ఇంకెప్పుడూ అయ్యే అవకాశం లేదు. ఈ రోజు బీసీలు రగులుతున్నారు. బయటకుపోయి చూస్తే బీసీ సంఘాలు రగులుతున్నాయి. ఇది జరగాల్సిన తరుణం ఆసన్నమయింది. పుండు తగ్గేటప్పుడు గోకుడు ఎక్కువవుతుంది. అంటే మన పుండు తగ్గబోతా ఉంది అనే దానికి సంకేతం. మన బీసీలందరం కలిసి రావాలి. పొద్దున పాయల్ శంకర్‌గారిని వేడుకున్నాం. గంగుల కమలాకర్‌గారు, మా అన్న వివేకానంద్ గారిని అడుక్కున్నాం. బీసీలందరం ఒక తాటి పైకి వద్దాం. ఇదొక సువర్ణ అవకాశం. రాబోయే తరాలు కచ్చితంగా మన పేర్లు గుర్తుపెట్టుకుంటారు. వాళ్లకి మనం ఏదైనా ఇచ్చి పోవాలనుకుంటే, ఇది తప్ప మరొకటి ఇచ్చిపోయే అవకాశం లేదు. కోర్టులలో గాని లేకపోతే పార్లమెంట్‌లో గాని ఎక్కడా ఎవరినీ కించపరచకుండా బీజేపిని, టిఆర్ఎస్‌ని, ఎంఐఎంని, సిపిఐ, సిపిఎంని మన సభలో ఉన్న బీసీ బిడ్డలందరినీ కూడా కలుపుకుని, ముందుకు తీసుకుపోయి, ఈ చారిత్రాత్మకమైన ఘట్టాన్ని పూర్తి స్థాయిలో దరి చేర్చేంతవరకు మనం పోరాటం చేయవలసిందే.

సందర్భం వచ్చింది కాబట్టి అధ్యక్షా నేను రెండు చేతులు జోడించి వేడుకుంటున్నా. నేను చాలా విషయాలు రాసుకున్నా. భయం ఎక్కడ కలుగుతుందంటే ఏ విషయంలో చర్చకు లోతుకి పోతే చేసిన తప్పులు ఎత్తి చూపితే మళ్లా ఎక్కడ అలుగుతారేమో, ఎలాంటి చిక్కు వేసి, ఎక్కడ మాకు ఇబ్బంది పెడతారేమోనని ఎన్ని రాసుకున్నా కూడా, ఇటువంటి సువర్ణ అవకాశం చేజారిపోతుందోనని భయంగా కూడా ఉంది. ఉదయం మాట్లాడిన ముఖ్య వక్తలందరినీ నేను రిక్వెస్ట్ చేస్తున్నా అధ్యక్షా. దయచేసి, దయచేసి మా పాయల్ శంకరన్న గాని, మా వివేక్ అన్నగాని లేకపోతే ఉదయం మాట్లాడిన మా నాయకులందరికి కూడా నేను పేరు పేరున, హృదయపూర్వకంగా కోరుతున్నాను. ఇది మాట్లాడమని మా పొన్నం ప్రభాకరన్న చెప్పలేదు. మా దామోదరన్న గాని, ఆది శ్రీనివాస్ అన్న గాని చెప్పలేదు. వ్యక్తిగతంగా మా మనసులో ఉన్న మాటని బయటపెడుతున్నా. ఇటువంటి అవకాశాలు మాటిమాటికి రావు అధ్యక్షా. వచ్చినప్పుడు దీనిని సరిగా వాడుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ బిల్లు పాస్ చేసుకోవలసిన అవసరం ఉంది.

హరీష్‌రావుగారు ఇంతకుముందు చెప్పారు, మీరు ఆమరణ నిరాహార దీక్ష చేయండి అన్నారు. అధ్యక్షా, సందర్భం వస్తే, బరాబర్ నేనే ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నాను అధ్యక్షా. వెనక్కు పోయే అవసరం లేదు. మనం పోయిన తరువాతనైనా భావి తరాలు బాగుపడతాయనుకుంటే అంతకంటే అదృష్టం ఇంకేం కావాలి అధ్యక్షా? చెప్పండి, సమయం డిసైడ్ చెయ్యండి, నేను ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నాను. అలాంటి తెగింపు కావాలి. అప్పుడు గాని ఈ వెనుకబడ్డ

జాతులు కొంత వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఏ రిజర్వేషన్ లేకుండా, జీవితాన్ని గడుపుకుంటూ, సంఖ్యాపరంగా ఇంత కనిపిస్తున్నా కూడా అసెంబీలో, పార్లమెంటులో మన ప్రాతినిధ్యం లేని సందర్భాలు చూస్తూ వస్తున్నాం అధ్యక్షా. కాని ఈ సారి అన్ని పార్టీలలో ఉన్న బీసీలందరూ కలిసి, ముక్త కంఠంతో ముందుకు కదలాలి. దీనిని కచ్చితంగా చేయాలనే బలమైన కోరిక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి ఉంది. సబ్ కమిటీ సభ్యులందరికీ కూడా బీసీ కులగణన చేసి, వారికి రావలసిన వాటా వారికి ఇవ్వాలనే ఆలోచనతో వారంతా ముందుకు వస్తా ఉన్నారు కాబట్టి ఇటువంటి అవకాశాన్ని, నిజంగా మనం తెలివిమంతులమైతే, భావి తరాల గురించి ఆలోచన చేసే వాళ్లమయితే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. మనకు మనం ఆహుతి అయినా కూడా వాళ్లకు దారి చూపించే సమయం ఆసన్నమయింది కాబట్టి నేను కోరుకుంటున్నా అధ్యక్షా, వేడుకుంటున్నా అధ్యక్షా. పొన్నం అన్న వేడుకుంటున్న విధం చూస్తే నాకు కూడా జాలి అనిపిస్తుంది, బాధపడుతున్నా. అటువంటి సందర్భం రాకుండా మనందరం ఒకటిగా, ఎవరి ఆలోచనా విధానాన్నో ముందుకు తీసుకురాకుండా, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మన రాష్ట్రంలో మనం ఇంప్లిమెంట్ చేసుకుందాం అని కోరుకుంటున్నాను.

7.00 రా. గతంలో ఇన్నిన్ని సార్లు చేసిన ప్రయత్నం ఫెయిల్ అయ్యిందని చెప్పడం జరిగింది. కెరటాలు కూడా దరికి చేరాలని ప్రతిసారి ఉవ్వెత్తున లేచి మళ్లీ వెనక్కి పోయి ఆగే ప్రయత్నం చేయకుండా మళ్లీ లేచే విధంగా మనం మన బీసీల కోసం ఖచ్చితంగా దరికి చేరని కెరటంలా లేస్తున్నప్పుడు, నిజంగా ఆలోచనే ఉంటే, ఖచ్చితంగా దరికి చేరేంతవరకు ఏ సందర్భానైనా వాడుకొని ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రిని కలవడానికి ప్రధానమంత్రి అపాయింట్‌మెంటును బీజేపి పార్టీ వారిని తీసుకొమ్మని, రాహుల్ గాంధీగారి అపాయింట్‌మెంటును తాము తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు మంచి మనసుతో చెప్తున్నారు. అందరం కలిసి ఢిల్లీకి వెళతాము. మేము ఈ వేదిక ద్వారా మొన్న జరిగిన బీసీ కులగణనే కాదు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, అగ్రవర్ణాల అందరి కులగణన జరిగింది. మొదటిసారి మనం ఎంత మంది ఉన్నామన్న సందర్భాన బీసీలు 47 శాతం ఉన్నామని, రాబోయే రోజుల్లో చట్టసభల్లో ఈ సంఖ్యను ఏ విధంగా పెంచుకోవాలనే కాన్సెప్ట్‌తో ముందుకు వెళితేనే తప్ప భావితరాల వారు మనల్ని ఖచ్చితంగా క్షమించరు అని, అందరినీ నేను వేడుకునేదేమంటే ఎటువంటి భేషజాలకు వెళ్లకుండా ఉదయం నుండి నేను కూడా సబ్జెక్ట్ చాలా రాసుకున్నాను కానీ ఎక్కడ ఏదీ మాట్లాడితే పక్క దారి పడుతుందోననే భయంతో ఏది మాట్లాడకుండా చేతులు జోడించి అందరికీ నమస్కారాలు తెలియజేసుకుంటూ, ఈ బీసీ బిల్లుకు సహకారం అందించాలని కోరుకుంటూ ముగిస్తున్నాను అధ్యక్షా. జైహింద్.

శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం):- ఈరోజు బీసీ కులగణన మీద బిల్లును ప్రవేశపెట్టే కార్యక్రమంలో నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా శ్రీహరి గారు చెప్పినట్లుగా ఉదయం నుండి చాలా మంది సీనియర్లు ఇచ్చిన సుదీర్ఘ ఉపన్యాసాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. ఈరోజు ఈ రాష్ట్ర రెండు సభల్లో చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారు. కులగణన సర్వే చేయడమనేది ఒక ధైర్యమైన కార్యాచరణ. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో కొన్నింటిని ఆచరణలోకి తీసుకొచ్చేటప్పుడు సమస్యాత్మకమైన సంఘటనలు తీసుకోవడంలో ఆలోచన పోతుంది. కానీ స్పష్టమైన ఈ నిర్ణయంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు, బీసీ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు శ్రీధర్ బాబుగారు, ఉత్తమ్ కుమార్‌గార్ల ఆధ్వర్యంలో సబ్ కమిటీని వేసి దానిలో సీతక్క మరియు అన్ని విభాగాల నాయకులను జమకూర్చి ఈరోజు కులగణనకు పూర్తి స్పష్టమైన కార్యాచరణతో 1 లక్షా 3 వేల 8వందల మందికి పైన అధికారులను, సభ్యులను, చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ లెవల్లో 150 కుటుంబాలకు ఒక కమిటీని ఏర్పాటు చేసి సర్వే చేశారు. మొదటిసారి సర్వే జరిపి అసెంబ్లీ పూర్తి కాగానే అనేక మంది నాయకులు, కులసంఘాల వారు, మేధావులు ఇంకా

జరగవలసిఉండే, ఇంకా రావలసి ఉండే, ఇంకా స్పష్టత రావలసి ఉండే, ఇది అన్యాయం, కావాలని చేస్తున్నారనే విధంగా చాలా రకాలుగా విమర్శించారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు తన సామాజిక వర్గం వేరైనా, మొత్తం క్యాబినెట్ నిర్ణయం తీసుకొని పూర్తిగా ఒక స్పష్టమైన నిర్ణయంతో కులగణన జరగాలని, బీసీలపై పూర్తి పారదర్శకంగా ముందుకు పోతామని మరొక్కసారి అవకాశం ఇచ్చి కులగణన జరిపి చారిత్రాత్మక ఘట్టాన్ని ఈరోజు తెరపైకి తీసుకొచ్చారు. ఈ విధంగా చేయాలంటే ఎన్నో ఒత్తిడిలు, ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చి ఉంటాయి. దీనిని విమర్శించని వారు కూడా.., నేను పల్లెల్లో, నియోజకవర్గాలలో తిరుగుతూ ఉంటారు. నా ప్రాంతం లేబర్ ప్రాంతం. ఉదాహరణకు రామగుండం గురించి చెబుతున్నాను. దాదాపు 60 వేల ఎస్సీ ఓట్లు మిగిలినవి బీసీ ఓట్లు ఉంటాయి. అక్కడ చిన్న చిన్న వాళ్ల కూడా..అలా జరుగుతుందంట, ఇలా అవుతుందంట, అలా అవుతుందంట అని ఎప్పుడో స్వాతంత్ర్యం రాకముందు నుండి వినుకుంటూ, చూసుకోవడంలోనే కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి, ఈ ప్రభుత్వం కూడా చేస్తుందా, వెనక్కి పోతదా, వీరు మాట మీద ఉంటారా? అనే చర్చ ప్రజల్లో ఉండేది. కానీ ఈరోజు బిల్లు తీసుకొచ్చిన సంఘటన చూసి ఆనందంతో ప్రతి ఒక్కరు ఈరోజు దీనిని అభినందిస్తున్నారు.

ఇంతకు ముందు మా సోదరులు ఏమన్నారంటే రాహుల్ గాంధీగారి పాదయాత్ర ద్వారా తీసుకున్న నిర్ణయమని, ఈరోజు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం రాగానే వెనక్కి పోకుండా వెంటనే ఈ ధైర్యమైన నిర్ణయాన్ని తీసుకున్నందుకు ఈరోజు భారతదేశం తెలంగాణ వైపు ఒక రోల్ మోడల్‌గా చూస్తున్న విషయాన్ని ఇక్కడి మేధావులంతా గమనించాలి. రాహుల్ గాంధీగారు భారతదేశంలో ఉన్న బలహీన వర్గాల వారికి తెలంగాణ ఒక రోల్ మోడల్ అని అన్నారు.

ఇలాంటి గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఈ అంశంలో ఇక్కడున్న నాయకులందరూ కూడా సమిష్టిగా, కలిసికట్టుగా, రేపటి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసే విధంగా, ఈ దేశానికే దశ, దిశ, చూపించే కార్యాచరణను తీసుకున్నాము. ఇన్ని రోజులు బీసీలు బలహీనులుగా ఉండి ఏ ఉద్యోగాలలో అవకాశాలు లేక సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఎదగలేక ఎన్నో రకాల అవమానాలపాలై, అనేక రకాల ఇబ్బందులకు గురైనారు. రేపు బంగారు భవిష్యత్తు వేసే కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టి, కార్యాచరణలో బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ దీనిని పూర్తిగా సమర్థిస్తూ మాట్లాడారు. చెన్నై, తమిళనాడులలో ఉన్న విధానాల గురించి టిఆర్ఎస్ సభ్యులైన గంగుల కమలాకర్ గారు మరియు ఇతరులు మాట్లాడారు. అందరం కలిసి అందరి అభిప్రాయాలను తీసుకొన్నప్పటికీ, ఈరోజు బీజేపి పార్టీ వారు ఇప్పటి వరకు నిర్ణయం తెలపలేదు. ఇది మంచి పద్ధతే అన్నారు గానీ, మాతో వచ్చి కూర్చుంటామని మాత్రం వారు అనలేదు, దీనిపై స్పష్టమైన వైఖరి ఇవ్వాలి. ఈరోజు అందరం కలిసికట్టుగా.. బీజేపీకి సంబంధించి 8 మంది పార్లమెంటు సభ్యులు, ఇద్దరు సెంట్రల్ మినిస్టర్లు, 8 మంది శాసన సభ్యులున్నారు, రేపు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రిగారితో అపాయింట్‌మెంట్ తీసుకునే బాధ్యత వారిదేనని, ఆ పని మీదనే ఉండి దీనిని ముందుకు తీసుకుపోయే కార్యాచరణను చేయాలని మీ అందరిని కోరుతున్నాను.

మరొక చిన్న విషయం. వివేక్ గారు శివశంకర్‌గారి గురించి మాట్లాడారు. ఎందుకంటే ఆ కుటుంబంతో నేను చాలా దగ్గరగా ఉన్నాను. శివశంకర్ గారు ఇందిరాగాంధీగారికి అత్యంత దగ్గర కుటుంబ సభ్యుల మాదిరిగా ఉండేవారని, emergency సమయంలో, తరువాత వారికి భారతదేశంలో అత్యంత ప్రాధాన్యతను కలిగించి గొప్ప అవకాశం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బీసీలను ప్రోత్సహిస్తూ వచ్చింది. కేంద్ర మంత్రిగా వారి తరువాత మన రాష్ట్రానికి చూసుకుంటే హనుమంతరావుగారు, ఈరోజు మహేశ్ కుమార్ గౌడ్‌గారు మొదలు పొన్నం ప్రభాకర్ గారి వరకు, నాకు గుర్తు ఉండి కొండా సురేఖగారే కాదు, ఆ రోజుల్లో శివశంకర్ గారు ఉన్నప్పుడు వారి యొక్క తాపత్రయం ఎప్పుడు కూడా బీసీలను ముందుకు తీసుకురావాలనే ఆలోచనే ఉండేది.

7.10 రా ఎందుకంటే నేను వాళ్ళ ఇంట్లోనే ఉండేవాడిని. సుధీర్ కుమార్ ఎమ్మెల్యే గారున్నారు. వారి ఇంకో తనయుడు డాక్టర్ వీరయ్య గారు కూడా బీసీ పోరాటం చేస్తూనే ఉన్నారు. బీసీలు, బీసీలు, బీసీలు, బీసీల యొక్క ప్రాధాన్యత వెనకబడిన వారు ముందుకు రావాలని నిరంతరం పోరాటం చేశారు తప్ప, కాంగ్రెస్ పార్టీ తప్పు చేసిందని ఏ రోజు అనలేదు. వారు నికార్సైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ దేశానికి సేవ చేసినటువంటి నాయకులు. ఒక ప్రధానమైన సుప్రీంకోర్టులో, హైకోర్టులో వకీలుగా చేసినటువంటి ఒక గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి. అయినా ఇక్కడ సుధీర్ రెడ్డిగారు కూడా ఉన్నారు. వారికి కూడా బాగా దగ్గర.., వారు కూడా ఉన్నారు. వారి గురించి మాట్లాడుతూ, బుక్‌లో రాసిన అని చెప్పి.., ఆ రోజే నాకు సుధీర్ రెడ్డి అనే వ్యక్తి ఉన్నారని గుర్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 12 మంది బీసీలకు శాసన సభ్యులుగా చేసే అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి. ఇవాళ కాంగ్రెస్ పార్టీ గతంలో గాని, ఇప్పుడు గాని, మరెప్పుడైనా సరే బీసీలకు ప్రధాన్యమైన బాధ్యత కల్పించే ప్రయత్నం చేస్తున్నది. ఇవాళ ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పారు. ఈ రోజు 42 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగ కల్పనలో గాని, ఆర్థికపరంగా గాని చట్టాల అవకాశం వస్తుంది కావచ్చు. కానీ, ఏ ఎన్నిక వచ్చినా 42 శాతం రిజర్వేషన్‌ను ఖచ్చితంగా బీసీలకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ మరియు రాబోయే అసెంబ్లీలో ఎన్నికల్లో శాసన సభ్యులకు కూడా 42 శాతం రిజర్వేషన్‌ను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ డిక్లేర్ చేసిందనే విషయాన్ని కూడా గమనించాలని తెలుపుతున్నాను. అధ్యక్షా, ఇంకా మాట్లాడాలని ఉంది. మా పొన్నం ప్రభాకర్ గారు పొద్దున బ్రేక్ ఫాస్ట్ పెట్టి బీసీలందరం మాట్లాడాలని చెప్పారు. ఇంత పెద్ద బుక్ రాసుకున్నాను అధ్యక్షా. తమరు రెండే నిమిషాలు మాట్లాడాలని అన్నారు. రేవంత్ రెడ్డి గారికి, మంత్రివర్యులకు, కమిటీ సభ్యులకు, అధికారులకు ముఖ్యంగా బీసీ నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందిస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, బలహీన వర్గాలకు సంబంధించినటువంటి వారికి రాజకీయంగా, ఉద్యోపరంగా, విద్యాపరంగా రిజర్వేషన్‌ను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లుపై చాలామంది సభ్యులు సుదీర్ఘంగా మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును సాదరంగా స్వాగతిస్తూ, అభినందిస్తూ, అందరూ కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేయడానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజు ఈ బిల్లు పెట్టడానికి దీని వెనక సుదీర్ఘ ప్రయాణం, కసరత్తు ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందే మా అధినాయకుడైన రాహుల్ గాంధీ గారు ఎన్నికల ప్రచార సభలో గాని, లేకపోతే ఇతరత్రా సభల్లో గాని చాలా సందర్భాల్లో ఈ రాష్ట్ర ప్రజలకు మాటిచ్చారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి రాగానే ఈ రాష్ట్రంలో కులగణను జరిపించి, ఆ జనాభా దామాషా ప్రకారం సమాజంలో ఉన్నటువంటి వనరులను, ఇతరత్రా అవకాశాలను కూడా ఆ దామాషా ప్రకారం తప్పనిసరిగా మొదలు పెడతామని చెప్పిన వారి మాటను గౌరవిస్తున్నాను. వారు చెప్పిన ఆదేశాలను తీసుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఫిబ్రవరి 4, 2024 నాడు మంత్రి మండలి తీర్మానం చేసింది. ఆ తీర్మానానికి అనుగుణంగా ఇదే శాసన సభ ఫిబ్రవరి 16, 2024నాడు ఒక తీర్మానం చేసింది. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు మిగతా బలహీన వర్గాలకు చెందిన వివిధ ప్రజల అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలు రూపొందించి అమలు పరిచే విధంగా తెలంగాణ మంత్రి వర్గం 4.02.2024వ తేదీన చేసిన సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా సామాజిక, ఆర్థిక విద్యాపరమైన ఉపాధి, రాజకీయ కుల సర్వే, కులగణను సమగ్ర ఇంటింటి సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుందని, ఇదే సభ ఆ రోజు తీర్మానం కూడా చేసింది.

దీనిక అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చాలా సైంటిఫిక్‌గా రాష్ట్రంలో ఉన్న ప్రతీ జిల్లాను, ఆ ప్రతి జిల్లాలో ఉన్న 150 కుటుంబాలను ఒక ఎన్యుమరేషన్ బ్లాక్‌గా తీసుకొని, 94,261 ఎన్యుమరేషన్ బ్లాకులతో ప్రతి బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించి, రాష్ట్రంలో సర్వే 6.11.2024నాడు ప్రారంభించి 25.12.2024 నాడు అంటే 50 రోజుల్లో పూర్తి చేయడం జరిగింది.

సర్వే పూర్తి చేసిన తరువాత క్రమంలో సర్వే కాని కొద్ది మంది మిగిలిపోయి ఉంటే, ఆ మిగిలిపోయిన వారికి కూడా మరొక్కసారి అవకాశం ఇస్తే బాగుంటుందని ఇదే నిండు సభ చెప్పిన దానిని గౌరవించి ఈ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఫిబ్రవరి 16 నుండి 28 వరకు మరొక అవకాశం కూడా ఇవ్వడం జరిగింది. ఈ సర్వేలో మొదటి దశలో పాల్గొన్న 3 లక్షల 56 వేల 323 కుటుంబాలకు ముఖ్యంగా ఇంటికి తాళం వేసుకొని ఉన్నవారు, కొంతమంది సర్వేలో చేరడానికి ఇష్టపడనటువంటి వారందరికీ తిరిగి మరొక్కసారి అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ విధంగా మొదటి దశ, రెండవ దశలో పూర్తిగా సంపూర్ణంగా సర్వే చేసిచ్చిన జనాభా అత్యంత సైంటిఫిక్‌గా ఈ రాష్ట్రంలో జరిగిందని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు.

ప్లానింగ్ శాఖ ద్వారా నేను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, బీసీ వెల్ఫేర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్యమంత్రి గారు దీనిని మా ప్లానింగ్ శాఖాధికారులతో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులనే నియమించి, టీచర్ సంఘాలతో మాట్లాడి ఒప్పించి వారిని కూడా నియమించి చాల సైంటిఫిక్‌గా చేశాము. ఈ సర్వే అత్యంత సైంటిఫిక్ సర్వే. For the first time in the History of the entire country, caste census has taken place only in Telangana State. ఈ రోజు దేశంలో ఎవరైనా అత్యంత సైంటిఫిక్‌గా అన్ని కులాలకు సబంధించిన సమగ్ర సర్వే చేశారా అని చెప్పుకోవాలంటే, అది తెలంగాణాలో జరిగిన సర్వేనే ఆధారంగా తీసుకొని భవిష్యత్తులో ఎవరైనా చేస్తే ఈ సర్వేనే ఎట్లా జరిగిందనే దానిని బేస్ చేసుకొని మిగతా రాష్ట్రాల్లో చేసుకునే విధంగా ఇంత సైంటిఫిక్‌గా సర్వే చేసి లెక్కలను సభకు అందించాము. ఆ లెక్కల్లో భాగంగా వచ్చినటువంటి అంశాలను సభ దృష్టికి తీసుకొస్తూ ఈ రోజు కొన్ని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బలహీన వర్గాలకు సంబంధించిన వారికి రిజర్వేషన్లు కల్పించడానికి గతంలో కూడా గత ప్రభుత్వం ఇక్కడి నుండి మేము తీర్మానం చేసి పంపిచాము, కేంద్రంలో ఉందంటే, కేంద్రంలో ఉన్న దానికి సంబంధించిన బిల్లులు కూడా దీనిలో పొందుపరిచి దానిని విత్‌డ్రా చేసుకుంటామని చెప్పడమే కాకుండా, పంపించిన ప్రతిసారి అటు న్యాయస్థానాలు గాని, ప్రభుత్వాలు గాని అడిగేది ఒక్కటే మీరు పంపించే సంఖ్య సహేతుకంగా ఉందా, ఏ బేసిస్‌లో మీరు పంపిస్తున్నారు అని అడిగినప్పుడు ఆ సైంటిఫిక్‌గా ఉందని చెప్పడానికి ఇంతవరకు ఏ సమాధానం లేదు. ఆ సైంటిఫిక్‌గా సర్వే చేసి పంపిచామని చెప్పడానికి ఎటువంటి అవకాశం లేదు కాబట్టి, ప్రతి సందర్భంలో ఎవరు ఏ ప్రయత్నం చేసినా అది వీగిపోతున్నది. అలా వీగిపోకుండా ఉండడం కోసం స్ట్రాంగ్ ఫౌండేషన్ వేయడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సైంటిఫిక్‌గా ఈ రోజు సర్వే చేసి, ఆ లెక్కలను కేవలం ప్రభుత్వం దగ్గర ఉంచుకోవడమే కాకుండా శాసన సభలో కూడా పెట్టి, శాసన సభలో మీ అందరి ఆదేశాలతో తీర్మానం చేసి తద్వారా ఆ సంఖ్య ఆధారంగా గతంలో ఏ రకంగా బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తామని చెప్పిన దానికి ఒక బేస్ చూపించడమే కాకుండా ఈ బేస్ ఏ స్థాయి వరకు ఉందంటే, సర్వేలో 42 శాతం కాదు దానిపైన కూడా ఉంది. అంటే మొదటి దశ, రెండవ దశ కలిపినటువంటి రాష్ట్రస్థాయి బీసీ జనాభా ఫలితాలకు సంబంధించి 2 కోట్ల 37 లక్షల, 668 మంది అంటే 56.36 శాతం సైంటిఫిక్‌గా అత్యంత ప్రణాళికా బద్ధంగా లెక్కలు మేసి ఈ సభకు మొత్తాన్ని ప్రవేశపెట్టి చూపిస్తున్నాము. అయితే ఈ సంఖ్య ఇంత సైంటిఫిక్‌గా ఈ రాష్ట్ర జనాభాల్లో 56.36 శాతం ఉంది కాబట్టి, 42 శాతం రిజర్వేషన్‌ను మేము గతంలో చెప్పిన దానిని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేస్తామని చెప్పడం కోసం ఈ సంఖ్యను సపోర్టింగ్‌గా తీసుకొని ఈ రోజు సభలో ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేసి, ఈ

బిల్లును రేపు కేంద్రానికి పంపించి 9th షెడ్యూల్డులో పెట్టించడం కోసం మనందరం కలిసి ప్రయత్నం చేద్దామని, ఇప్పుడే కాదు అధ్యక్షా గతంలో ఈ సర్వేకు సంబంధించిన సమగ్రమైన సమాచారం ఇక్కడ పెట్టి పాస్ చేసేటప్పుడు ఆ రోజు కూడా ఈ రాష్ట్రం ప్రభుత్వ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. అందులో ఏం చెప్పామంటే, కేవలం ఈ రాష్ట్రంలో చేసిన సర్వే కాకుండా ఇదే రీతిలో కులగణన దేశ వ్యాప్తంగా కూడా జరిగేట్లుగా ఏకగ్రీవ తీర్మానం ఆ రోజు కేంద్ర ప్రభుత్వానికి పంపించాము.

7.20 రా. అంటే ఈ ప్రభుత్వానికి కేవలం ఇక్కడ ఒక్కటే కాదు, అసలు చేసిన సర్వే ప్రకారం వచ్చిన కులగణనకు అనుగుణంగా అన్ని రకాల వెసులుబాట్లు వచ్చేటట్లుగా చేయాలనే సంకల్పం ఉంది కాబట్టే ఈ సభలో ప్రవేశపెట్టిన తరువాత దేశ వ్యాప్తంగా చేయాలని, ఈ రకంగా బీసీలకు న్యాయం జరగాలని చెప్పి ప్రభుత్వం ద్వారా ఆ రోజు తీర్మానం చేయించాము. మీరందరూ కూడా సహకరించి ఎస్, దేశ వ్యాప్తంగా తీర్మానం చేయాలని చెప్పారు. అదే స్థాయిలో ఈ రోజు టిఆర్ఎస్ పార్టీ సభ్యులు కానీ, బీజేపి సభ్యులు కానీ మాట్లాడుతూ మీరు తీర్మానం చేసి పంపిస్తే అది అవుతుందో కాదో, మేము గతంలో పంపించామంటే మీ అందరికీ కూడా ఒకటే చెబుతున్నాము. అవుతుందో కాదో అంటే గతంలో సైంటిఫిక్ లెక్కలు లేవు కాబట్టి రకరకాల అపోహలున్నాయి. ఈ రోజు మనం సంపూర్ణంగా, సపోర్టివ్ డాక్యుమెంట్స్‌తో సహా పంపస్తున్నాం కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో చేయడానికి అవకాశముంది. చేయడానికి అవకాశముంది కాబట్టి అవసరమైతే మనం కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్ళి, ప్రధాన మంత్రి గారిని కలిసి వారిని కూడా మద్దతు కోరదాం, అందరం కలిసి దానికి అవసరమైతే నేనే నాయకత్వం వహిస్తా, మీరందరూ కూడా కలిసి రండి అని ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పారు. అంతేకాదు, నేనే నాయకత్వం వహిస్తా, మీరందరూ రండి అని వట్టి మాట చెప్పడమే కాకుండా బయటకుపోయి వెంటనే ప్రభుత్వాధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు.

సభలో ఈ రోజు మనం ప్రవేశపెట్టిన రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లుకి సభలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలియజేస్తున్నాయి. దీన్ని దేశ వ్యాప్తంగా పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్‌లో ఇంక్లూడ్ చేయించి, ఈ 42% రిజర్వేషన్ తీసుకొని రావడం కోసం మనందరం ప్రయత్నం చేయాలి కాబట్టి మనతోపాటు అందరూ వస్తామంటున్నారు కాబట్టి అందరి తరపున నేను ప్రధాన మంత్రి గారిని అపాయిమెంట్ అడుగుతున్నట్లుగా వెంటనే ఈరోజే లేఖ పంపించండి, వారు ఎప్పుడు సమయం ఇస్తే ఆ సమయానికి అనుగుణంగా నాతో పాటు ఈ సభలో ఉన్న ఫ్లోర్ లీడర్స్ అందరిని ఇంక్లూడింగ్ బీఆర్ఎస్, బీజేపి, సిపిఐ ఇంకా కలిసి వచ్చే రాజకీయ పార్టీలు ఏమన్న ఉంటే వారందరిని కూడా తీసుకొనిపోయి ప్రధాన మంత్రిగారిని కలుస్తానని చెప్పి వారిప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది. అంతేకాదు ప్రధానమంత్రి గారితోబాటు లోక్‌సభలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి సమయం కూడా తీసుకొని వారు మొదటి నుంచి ఇది కావాలని కోరుకుంటున్నారు కాబట్టి వారి నాయకత్వంలో కూడా వివిధ రాజకీయ పార్టీలందరిని కలిసి వారి మద్దతుని, ప్రధానమంత్రి గారిని కలిసి వీరి మద్దతుని అందరిని కలిపి ఏకగ్రీవంగా పార్లమెంట్‌లో 9వ షెడ్యూలో పెట్టించడానికి కావాల్సిన ప్రయత్నాలన్నీ చేద్దామని వారు చాలా స్పష్టంగా ఇప్పటికే చెప్పడం జరిగిందని మనవి చేస్తూ ఇటువంటి చక్కటి బిల్లుని, దశాబ్దాలుగా ప్రజల ఎదురు చూస్తునటువంటి ఈ బిల్లుని, గౌరవ రవాణా శాఖా మంత్రి గారు పొన్నం ప్రభాకర్ గారు ప్రవేశపెట్టిన దీన్ని నేను సంపూర్ణంగా మద్దతూనిస్తూ, ఆహ్వానిస్తూ వారు చేసిన కృషికి కూడా అభినందిస్తూ, ముఖ్యమంత్రి గారు స్పష్టంగా కావాలని తీసుకున్న నిర్ణయానికి వారిని కూడా అభినందిస్తూ, యావత్తు మంత్రి మండలి మొత్తాన్ని చాలా చిత్తశుద్ధితో ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలనే సంకల్పంతో మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని, ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తూ, ఈ బిల్లుని సంపూర్ణంగా మద్దతునివ్వడమే కాకుండా అందరం, రేపు పొద్దున ఇక్కడ మాట్లాడడం ఒక్కటే కాకుండా భవిష్యత్తులో ప్రధానమంత్రి గారు సమయమిస్తే ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కేంద్రం దగ్గరకు అందరం కూడా వెళ్దాము.

ఈ బిల్లు 9వ షెడ్యూల్‌లో ఎట్లా రాదో మనందరం చూద్దాం, ప్రత్యేకంగా వారికి విజ్ఞప్తి చేద్దాం, మన ప్రయత్నమంతా చేసి సాధించి తీసుకొద్దామని మీ అందరికీ కూడా గౌరవ సభాపతి గారి ద్వారా సభలో ఉన్న పెద్దలందరికీ విజ్ఞప్తి చేస్తూ నేను ముగిస్తున్నాను. థ్యాంక్యూ, ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్:- రెండు బిల్లులపై చర్చ ముగిసినది. ఈ బిల్లులపై జరిగిన చర్చలకు సమాధానం ఇవ్వవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, ఈ రోజు తమరి పరిశీలనార్థం సభ ముందు పెట్టిన రెండు బిల్లులకు సంబంధించి దాదాపు 15 మంది గౌరవ సభ్యులు, ముఖ్యమంత్రి గారితో సహా, ఉప ముఖ్యమంత్రి గారితో సహా ఇందులో వారి యొక్క స్పందన, మద్దతు తెలియజేసినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఉదయం ఆది శ్రీనివాస్ గారి నుండి మొదలు పెట్టుకుంటే దాని తరువాత గంగుల కమలాకర్ గారు, హరీష్‌రావు గారు, పాయల్ శంకర్ గారు, మహేశ్వర రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు, కూనంనేని సాంబశివ రావు గారు, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, శంకరయ్య గారు, వివేకానంద గారు, బీర్ల ఐలయ్య గారు, వాకిటి శ్రీ హరి గారు, మక్కన్ సింగ్ గారు, అదే విధంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి గారు మొత్తం 15 మంది సభ్యులు మాట్లాడారు.

ఈ రోజు వాస్తవంగా సంకటహర చతుర్థి. నేను భగవంతుణ్ణి పూజిస్తా. చాలా సంవత్సరాల నుంచి ఉదయం నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఫాస్టింగ్ ఉంటాను. ఈ రోజు విఘ్నేశ్వరుడి పూజ చేశాను. తప్పకుండా ఈ యొక్క బిల్లుకు ఎటువంటి విఘ్నాలు లేకుండా కేంద్రం కూడా దీనికి మద్దతునిచ్చి ఈ తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా ఉండే విధంగా ఈ బిల్లు ఇక్కడ చట్ట రూపం దాల్చి, కేంద్రం కూడా ఆమోదించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

బ్యాక్‌వార్డ్ క్లాస్ అంటే జనరల్‌గా ఒక మామూలుగా దానికి సంబంధించి ఈజీగా తీసివేసే పరిస్థితి నుంచి ఈ రోజు బ్యాక్‌వార్డ్ క్లాస్ అంటే బ్యాక్ బోన్ క్లాస్‌గా, ఈ దేశానికి వెన్నెముకగా ఉంది. వాళ్ళు బాగుంటేనే అంతా బాగుంటుందనే ఆలోచనతో నాయకుడు రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్ర సందర్భంగా గమనించి దేశ వ్యాపంగా 'జితనా ఆబాదీ, ఉత్నా ఇస్సేదారి' అనే దాని మీద ఈ రోజు కులగణన జరగాలని, రాజకీయ పార్టీగా 50% ఉన్న క్యాప్‌ను తొలగించాలనే ఆలోచన మేరకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు సహచర కేబినేట్ సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, అన్ని రాజకీయ పార్టీలు ఈ యొక్క బిల్లుకు సంబంధించి మాట్లాడిన ప్రతి వక్త, ప్రతి రాజకీయ పార్టీ కూడా పూర్తిగా వారి యొక్క సంపూర్ణ మద్దతూ ప్రకటించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు 50% క్యాప్‌కు సంబంధించి మనం కొత్తగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అధ్యక్షా. ఎప్పుడూ కానీ ఒక సీల్ ఒక్కసారి ఓపెన్ అయితే ప్రజాస్వామ్యంలో దానికి సంబంధించి తిరిగి తెరుచుకోవడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు అధ్యక్షా. జనవరి 12, 2019 నాడు దేశ ప్రధాని గారు స్వయంగా 50% కోటాను అధిగమిస్తూ ఈడబ్ల్యూఎస్‌కు సంబంధించి ఒక సవరణ చేసి రాజ్యాంగంలో 103 సవరణ ద్వారా ఈ అవకాశాన్ని కల్పించారు. కాబట్టి తప్పకుండా ఈ రోజు ఇటువంటి సవరణల ద్వారా 76 రాజ్యాంగ సవరణ ద్వారా, పక్క రాష్ట్రమైన తమిళనాడులో కూడా ఈ రోజు 68% రిజర్వేషన్ అమలు జరుగుతోంది. మన రాష్ట్రానికి సంబంధించి ఈ కార్యక్రమానికి చిన్న, చిన్న ఇబ్బందులు, వారు చెప్పిన సలహాలను, న్యాయపరమైన అంశాలను కూడా మళ్ళీ ఏమి ఇబ్బంది లేకుండా ముందుకు పోవడానికి వందల సార్లు దీని మీద న్యాయ పరమైన అంశాలపై చర్చ చేయడం జరుగుతుంది. మనం ఈ రోజు ఏదో ఆధారరహితంగా, ఊహాపూరితంగా, ఎక్కడో కొంచెం ఉన్నదని పోవడం లేదు. డెడికేషన్ కమిషన్ వేయడం, బీసీ కమిషన్, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి 150 ఇళ్ళకు ఒక మనిషిని పెట్టి మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని లెక్కలు జరిపి ప్రామాణికంగా ఎంపైరికల్ డేటాను కలెక్ట్ చేసి, ఆ డేటా

ఆధారంగా మనం ఈ చట్టం చేసుకొని కేంద్రం వద్దకు పోతున్నాము. న్యాయస్థానాలు ముందుకు, ఎక్కడికి వెళ్ళినా మన దగ్గర పక్కా ఆధారమైన లెక్కలతో వెళ్తున్నాము. స్వచ్ఛందంగా మన దగ్గర ఉన్న ఆధారంతో ముందుకుపోతున్నాము కాబట్టి, ఎక్కడా కూడా అటువంటి ఇబ్బంది ఉంటుందని నేను అనుకోవడం లేదు. ఈ రోజు 1994 (45) యాక్ట్ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చిన అనేక అంశాలు ఉన్నవి.

ఇంతకు ముందు బీజేపీ సభ్యులు చెప్పిన దానికి నేను ఏమీ ప్రవోక్ చేయడం లేదు. మండల్ కమిషన్ అన్నారు, కమండల్ అన్నారు. దయచేసి ఈ రోజు అటువంటి ఆలోచన వద్దు, మీరు సానుకూలంగా ఉన్నారు, కానీ ఇదే వేదిక ద్వారా కూడా పార్లమెంట్ సభ్యులు కొంతమంది మంత్రులు మతపరమైన అంశాలను రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి అటువంటి ఆలోచన వద్దు. ఈ రోజు తెలంగాణలోని బలహీనవర్గాల వారందరూ కూడా అన్ని రాజకీయ పార్టీల వైపు చూస్తున్నారు. వాళ్ళ స్టాండ్, వాళ్ళ మాట, వాళ్ళ విధానానికి సంబంధించి ఆలోచన చేస్తున్నారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాహుల్ గాంధీ గారి నిర్ణయం మేరకు రాష్ట్రం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సైనికులుగా, కాంగ్రెస్ ప్రభుత్వంగా, ఆలోచన తీసుకొని ముందుకుపోతుంది. వేరే వారికి లేదని అనడం లేదు. ఇది వాళ్ళకు అవకాశం ఉన్నప్పుడు జరిగిందా, తీర్మానం చేయండి, ఏమైంది అని అప్పుడు ఆనాడు 2019 కంటే, 2017 ముందు తీర్మానం చేసి పంపించినప్పుడు దానికి ఒక మార్గం లేకపోయి ఉండవచ్చు. 2019లో ఎప్పుడైతే ఈడబ్ల్యూఎస్‌కు ఒక అవకాశం వచ్చిందో దానికి మార్గం సుగమం అవుతుందనే ఆలోచనతో న్యాయపరంగా, చట్టపరంగా మనం ఎంపైరికల్ డేటా సేకరణ చేసాం కాబట్టి గతంలో అనేక కోర్టులు, అనేక సందర్భాల్లో ప్రామాణికంగా తీసుకొని అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితి, ఆర్థిక లేక ఇతర సామాజిక పరిస్థితులని ఒక్క లెక్క చేసుకుంటే రాష్ట్రాలకు సర్ది చెప్పమన్నారు. కానీ 50% కోటా అనే మాట మాట్లాడింది కూడా ఓవర్‌కమ్ అయింది కాబట్టి ఈ పరిస్థితుల్లో మనం ముందుకు పోదామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తప్పకుండా స్థానికసంస్థలతోబాటుగా, పంచాయితీ, మున్సిపాలిటీలతోపాటుగా, ఉద్యోగ, విద్యావకాశాల్లో చేయాలనే మాట ప్రకారంగా జరుగుతున్నాయి అధ్యక్షా. నేను ఎక్కువ సేపు మాట్లాడకుండా, ఎందుకంటే చాలా కాలతీతమయింది, చాలా మంది మాట్లాడారు.

7.30 రా. ఒక్కటే మాట. మనందరం కూడా EWS కింద రాష్ట్రంలో 24.8.2021నుండిEWS పది శాతం అమలు చేస్తున్నాము. మన ప్రామాణికాల ప్రకారం కులానికి సంబంధించిన సర్వే జరిగిన తరువాత మార్పు అనేటటువంటిది మారుమోగింది. రాష్ట్రంలో ఐదుగురు శాసనసభ్యుల ద్వారా ఎన్నికకావల్సిన ఎమ్మెల్సీలు వస్తే ఐదు కూడా ఎస్సీ,ఎస్టీ లకు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. రాజకీయ పార్టీలుగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ప్రారంభం రాబోయే కాలంలో బడుగు బలహీన వర్గాలకు సంబంధించి ఒక శుభం జరుగబోతున్న ఒక ఆకాంక్ష, ఒక ఆశ . క్షేత్రస్థాయిలో అనేక మంది స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులు రేపు అనేక విద్యా సంస్థలలో , అనేక మంది స్థానికంగా బలహీన వర్గాలు లాభపడుతారనే ఆలోచనతో ఈ బిల్లు ద్వారా కేంద్రానికి సంబంధించిన దాని మీద ఆలోచన చేస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తప్పకుండా ఈ ఆలోచనతో జరిగే ఈ కార్యక్రమం ఈ ప్రభుత్వ ఉద్దేశాన్ని కొంతవారు రాజకీయపార్టీగా తప్పదు, రాజకీయంగా వారి ఉనికి కోసం వారు కొన్ని అంశాలు చెప్పినప్పుడు సానకూలంగా అనేక సందర్భాలలో.... వినమ్రపూర్వకంగా మీరు అంశాలు చెప్పండి. రాజకీయ అంశాలను లేవనెత్తండి, కానీ బిల్లును మాత్రం కేంద్రానికి ఒక్కటే గొంతుగా ఈ బిల్లును కేంద్రానికి పంపడానికి సహకరిస్తున్న అందరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. తప్పకుండా నేను మీ ద్వారా కోరుతున్నదేమంటే ఏ తమిళనాడు స్ఫూర్తి ఉందో, ఏ తమిళనాడుకు సంబంధించి ఉద్యమాన్ని రాజకీయపార్టీలు ఒకటయ్యాయో, మొన్నటికి మొన్న జల్లికట్టుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పును ఏవిధంగా ఐక్యంగా సాధించుకున్నారో, ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు కూడా ఆనాడు జయలలిత గారు ఢిల్లీలో కూర్చొని ఇస్తావా సస్తావా అని ఏవిధంగా మాట్లాడారో, అదేవిధంగా మనమందరం

కలిసి ఎటువంటి విభేదం,విపక్ష, రాజకీయ భేషజాలు లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, నేను నాయకత్వం వహిస్తున్న ఇటువంటి కార్యక్రమంలో అందరు సానకూలంగా మాట్లాడినారని చెప్పడం జరిగింది.

ఇప్పుడే ఉపముఖ్యమంత్రి గారు చెప్పారు, గౌరవ మంత్రులు చెప్పారు. ఎక్కడ చూసిన రాజకీయ పార్టీ నాయకులు కూడా చెప్పారు. నేను కూడా ఉదయం బలహీన వర్గాలకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులతో కలిసి దాని ద్వారా అన్ని రాజకీయ పార్టీల నాయకులను విజ్ఞప్తి చేసుకొని, తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలకు సంబంధించి ఒక మంచి నిర్ణయం జరుగుతోంది, ఇది రేపు దేశానికి ఆదర్శం కావాలి. రాహుల్ గాంధీ గారు జిత్‌నా ఆబాదీ, ఉత్‌నా ఇస్సేదారీ అని చెప్పారు. ఆ ప్రక్రియ మన రాష్ట్రం నుండి ప్రారంభం అయితే.. ఈ దేశంలోఏర్పడ్డ అతి చిన్న రాష్ట్రం 29వ రాష్ట్రం మన తెలంగాణ, ఇక్కడ నుండి దేశానికి ఒక దిక్సూచి ఇస్తే మన రాష్ట్రం ఒక రోల్ మోడల్ అవుతుందనే ఆలోచనతో ముందుకు పోతున్నాము. తమిళనాడు స్ఫూర్తిని, ఎటువంటి పరిస్థితులలో మరువకుండా అదే పోరాట స్ఫూర్తితో ముందుకు పోదాం. తప్పకుండా సీఎం గారు , కేబినెట్‌తోబాటు చర్చచేసి అనేక రకాలుగా ముందుకు పోతున్న సందర్భంగా మనం తప్పకుండా మనం సాధించుకొని వద్దాము. ఎందుకంటే మా అందరికి ఒక ఆశ ఉంది. ఇవాళ దేశంలో బీసీ ప్రధానమంత్రి గారు మేము సూటు,బూటు అంటే ప్రధానమంత్రి గారిని విమర్శిస్తున్నారని అంటారు. మీది వ్యాపారుస్థుల పార్టీ అని అపోహ కూడా ఉంది. అవన్నీ తొలగాలంటే బీసీలకు సంబంధించి సానుకూలంగా బీజేపి స్పందిస్తారనుకుంటే గతంలో మీరు తెలంగాణకు బలహీన వర్గాల ముఖ్యమంత్రిని ప్రకటించినటువంటి అంశాన్ని కూడా ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను.

ఇవాళ బలహీన వర్గాలకు 42శాతం రిజర్వేషన్ అవకాశం వచ్చిన నాడు భారతీయ జనతాపార్టీ ఇవ్వకపోతే రాజకీయ పార్టీల అంశంగా ఒక వ్యవస్థ ఉద్దేశంగా మాట్లాడినట్లు అవుతుంది కాబట్టి దయచేసి ఇది తెలంగాణ రాష్ట్రంలో ఈబిల్లు ఒక చారిత్రాత్మక నిర్ణయం ఈ బిల్లు. ఈబిల్లు ఒక విద్యార్థి నాయకుడుగా, ఆనాడు మురళీధర్‌రావు కమిషన్‌లో ఒక ఎడ్యుకేషన్ లీడర్‌గా ఉన్నప్పుడు నవసంఘర్షణ సంస్కృతి సంగ్రామ పరిషత్తులో ఉద్యమించాము. అప్పటివరకు రాజకీయ కుటుంబం కాదు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఫలితం కొరకు ఒక ఆకాంక్షతో ఉన్నాము. అటువంటి ఫలితం ఈరోజు ఈ సభ ద్వారా చట్టం ద్వారా మీలాంటి ఒక సభాపతి నాయకత్వాన ఈ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, గౌరవ శాసనసభ్యులు, మిగతా అన్నీ రాజకీయపార్టీలు కాబట్టి తప్పకుండా ఈ బిల్లుకు సంబంధించి మనందరం కూడా చెప్పాము. ఇది భారతీయ జనతాపార్టీకి ఇది ఒక శీల పరీక్షలాంటిది. ఇది వ్యాపారస్థుల పార్టీయా, గతంలో మండలం అంటే కమండలం అని కొట్టిపడేస్తుందా? ఏమేమి చేస్తారనేది తెలంగాణ రాష్ట్ర ప్రజలు చూస్తారు. అందరం గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వాన డిల్లీకి వెళ్లి దీన్ని అనుకూలించే విధంగా అందరూ సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను. ఈరోజు మీముందుకు పరిశీలనకు వచ్చిన వెనుకబడిన తరగుతుల షెడ్యూల్డ్ కులాల, మరియు షెడ్యూల్డ్ తెగల , విద్యాసంస్థలలో సీట్లు మరియు రాష్ట్రనియామకాలు, మరియు పదవుల రిజర్వేషన్ బిల్లును ఆమోదించాల్సిందిగా అర్థిస్తున్నాను. అదేవిధంగా తెలంగాణ వెనుకబడిన తరగతుల గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 & 3

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 & 3 and they are before the House. The question is:

Those who are for Clauses 2 & 3.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

Clause 2 & 3 do stand part of the Bill.

CLAUSE 4

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are two Non-Official amendments to Clause 4. The question is:

"That the amendments given notice of by Sri Akbaruddin Owaisi."

1. **In Sub-Clause (1) of Clause 4:**

The words "shall be Sixty-seven (67) percent" **Substitute** the words "shall be Seventy (70) percent".

2. **Substitute** the following in Sub-Clause (2) of clause 4:

(i) Backward Classes - 42% (including BC-E).

(ii) Scheduled Castes - 18%.

(iii) Scheduled Tribes - 10%

are before the House.

MR. SPEAKER:- The question is:

Those who are for the amendments, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the amendments are lost.

MR. SPEAKER:- The question is:

Those who are for Clause 4, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

Clause 4 do stand part of the Bill.

CLAUSES 5 TO 10, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- There are no amendments to Clauses 5 to 10, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 5 to 10, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

Clauses 5 to 10, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Transport and BC Welfare to move the motion for passing the Bill.

SRI PONNAM PRABHAKAR (MINISTER FOR TRANSPORT & BACKWARD CLASSES WELFARE):- Speaker Sir, I beg to move:

"That the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2025 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Backward Classes, Scheduled Castes, and Scheduled Tribes (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the Services under the State) Bill, 2025 Bill be passed."

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The motion is carried and the Bill is passed.

TELANGANA BACKWARD CLASSES (RESERVATION OF SEATS IN RURAL AND URBAN LOCAL BODIES) BILL, 2025

MR.SPEAKER:- The question is:

*****

"That the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is considered.

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are three Non-Official amendments. The question is:

That the amendments given notice of by Sri Gangula Kamalakar and Sri Thaneeru Harish Rao

Add the following in the Bill:

1. To provide 42% reservation to the B.Cs. in all State Government Contracts.

2. To allocate Rs.20,000/- Crores towards Backward Classes Welfare in this Financial Year Budget.

3. To move B.C. Sub-Plan Budget every year.

are before the House.

MR. SPEAKER:- The question is:

Those who are for the amendments, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

"The Motion is negatived and the Amendments are lost."

CLAUSE 2 TO 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER- There are no amendments to Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

That for Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"Clause 2 to 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR. SPEAKER:- I shall now request the Minister for Transport and BC Welfare to move the motion for passing the Bill.

SRI PONNAM PRABHAKAR (MINISTER FOR TRANSPORT & BACKWARD CLASSES WELFARE):- Speaker Sir, I beg to move:

"That the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025 be passed."

MR.SPEAKE:- Motion moved. The question is:

"That the Telangana Backward Classes (Reservation of Seats in Rural and Urban Local Bodies) Bill, 2025 be passed."

Those who are for the motion.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"The motion is carried and the Bill is passed."

MR.SPEAKER:- Now, the House is adjourned to meet again at 10.00 A.M. on Tuesday, the 18th March, 2025.

(The House, then adjourned at 7.41 P.M. to meet again at 10.00 A.M. on 18th March, 2025.)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."